14-09Pg1exHMNWJQEVK.qxd:14-09Pg1exHMNWJQEVK.qxd 1/1/02 7:07 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

14-9-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 224 పేజీలు: 16 వెల: 8.00


భారీగా ఐపిఎస్‌ల బదలీలు 2లో

భారత్‌పై సుంకాలకు జి-7 దేశాలు సిద్ధం 5లో

వైషమ్యాలు సృష్టించే

# ఉచ్చులో పడొద్దు



## కుట్రలు చేసేవారిని పదేళ్లుగా చూస్తున్నాం
## వారిపై చట్టప్రకారం చర్యలు: డిసిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 13.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అభివృద్ధి దిశగా సంక్షేమ ఫలాలు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్న ఈ తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే విధంగా కుట్రలు మొదలయ్యాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సోషల్ మీడియా 'ఎక్స్' ట్వీట్‌లో పిలుపునిచ్చారు. ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. సామాజిక మాధ్యమాల ముసుగు మార్గంలోనో, యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో, మరో విధంగానో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తులు నైజాన్ని పదేళ్లుగా చూస్తున్నారు. వారి ఉచ్చులోపడి, ఆవేశాలకులోనై, ఘర్షణ వాతావరణానికి తావియ్యవద్దు. అలా ఆవేశాలు చూపిస్తే కుట్రదారుల ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయి..ఖి అని పవన్ కళ్యాణ్ తెలియజేశారు. ఇటీవల మచిలీపట్నంలో చోటు చేసుకున్న ఘటనలు ఇందుకు ఉదాహరణ. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడాడు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి, ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను పసిగట్టాలి. చట్టప్రకారం కేసులుపెట్టి దానిపై ముందుకు వెళ్ళాలి. తొందరపడి మరో మార్గంలో ఘర్షణ పడటం వల్ల సమస్య జటిలం అవుతుంది. ప్రజల మధ్య సామరస్య వాతావరణం చెడగొట్టి రెచ్చగొట్టే నాయకులు బయటకు వస్తారు. ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టాలి కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకొచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు >>2

# శాంతిభద్రతలే ప్రభుత్వ లక్ష్యం

**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని..ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్ధేశం చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 'రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు, నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలం' అని సీఎం అన్నారు.

**ఫ్యాక్షన్‌ను అంతం చేశాం... రౌడీయిజాన్ని రూపుమాపాం:** అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను.

పెట్టుబడులకు అదే కీలకం

వివేకా హత్య, సింగయ్య మృతిని కేస్ స్టడీలుగా చూడండి

రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానం పాటించండి

బదలీ అయిన ఎస్పీలతో విసిలో మాట్లాడిన సిఎం చంద్రబాబు



శనివారం జిల్లా ఎస్పీలతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత, సిఎస్ విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తదితర అధికారులు

వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెల నుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు ఉండేవాళ్లు. దీంతో చాలా మంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో స్థైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్ వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం. నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను, అని సీఎం చంద్రబాబు అన్నారు.

నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడి చేశారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా క్లైమోర్ మైన్లు ఉంటే తొలగించాలని వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా >>2



# ఆరిన సెగల నుంచి శాంతికపోతాలు..

## మణిపూర్ వాసులకు అండగా ఉంటా

### ఘర్షణల అనంతరం తొలిసారి రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని మోడీ

**ఇంఫాల్, సెప్టెంబరు 13:** ఈశాన్యరాష్ట్రంలో ప్రత్యేకించి మణిపూర్ ధైర్యవంతులు, సాహసవంతుల భూమి అని రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధిపథంలోకి తీసుకువస్తామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. పేరులో ఉన్న మణికి ఈశాన్యరత్నం అని అర్థమని ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగిందని ఆందోళన వ్యక్తంచేసిన ప్రధాని ఇపుడు మళ్లీ ఉషస్సు ప్రారంభం అవుతున్నదని, ప్రజలు శాంతిమార్గం ఎంచుకున్నారని, శాంతిచర్చలు షురూ అయ్యాయని నేను ఎప్పటికీ మీతోనే ఉంటానని, కేంద్రం మీ వెంటనే ఉంటుందని తాను హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని తాను అభిలషిస్తున్నట్లు మోడీ చెప్పారు. వర్షంసైతం లెక్క చేయకుండాసభకు వచ్చిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మణిపూర్‌లో చెలరేగిన హింసవల్ల శరణార్థులుగా మారిన వారిని శిబిరాల్లో మోడీ పరామర్శించారు. 2023లో ప్రారంభంఅయిన ఈఘర్షణలు రెండేళ్ల తర్వాత ప్రధాని తొలిసారి రాష్ట్రంలో పర్యటించారు. ఈసందర్భంగా 9వేల కోట్ల విలు వైనప్రాజెక్టులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేసారు. ఈసభలో మోడీ మాట్లాడుతూ ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే భారత ఆర్థిక వ్యవస్థ 7.8శాతం వృద్ధిని నమోదుచేసిందన్నారు. అత్యంత వేగంగా అభివృద్ధిచెందుతున్న ఆర్థికవ్యవస్థగా భారత్‌ఇపుడు ప్రపంచాన్ని ఆకర్షిస్తోందన్నారు. మేకిన్ ఇండియాతో ఎగుమతుల్లో వృద్ధిని నమోదు చేసామని,కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపైనా అధికపన్నులు వేసారన్నారు.

# అమరావతి అభివృద్ధిని అడ్డుకోలేరు..

## విశాఖ, విజయవాడ, తిరుపతి వంటి నగరాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నాం
## పోలవరం -బనకచర్ల లింక్ నిర్మిస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి అభివృద్ధిని ఎవ్వరు ఆపలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.సముద్రంలో కలిసి పోయే మిగుల జలాలను వృధాగా సముద్రంలోకి పోకుండా ఒడిసి పట్టి రాయలసీమకు నీరందించాలన్నదే పోలవరం -బనచర్ల లింక్ ప్రాజెక్టు అన్నారు.నిర్దిష్ట లక్ష్యం రూపొందించుకుని,అన్ని అనుమతులతో ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ కల్పన చేయటంతో పాటు దాన్ని సుసాధ్యం చేసే దిశగా పనిచేయాల్సి ఉందని . భవిష్యత్ తరాల కోసమే విజన్‌ను రూపొందించి అమలు చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇది తన బాధ్యత అని స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ కల్పన చేయటంతో పాటు దాన్ని సుసాధ్యం చేసే దిశగా పనిచేయాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భవిష్యత్ తరాల కోసమే విజన్‌ను రూపొందించి అమలు చేస్తున్నామని.. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్2047 అమలు చేస్తుంటే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర2047 విజన్ సిద్ధం చేసి అమలు చేస్తున్నామని వెల్లడించారు. శరీరానికి పోషకాలు ఎంత అవసరమో సమాజానికి మంచి పాలసీల అవసరం అంతే ఉందని సీఎం అన్నారు. వచ్చే 22 ఏళ్లలో మన రాష్ట్రం ఎక్కడ ఉండాలన్న అంశాన్ని నిర్దేశించేందుకే విజన్ రూపొందించి అమలు చేస్తున్నట్టు వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వ విధానాలపై సమగ్రమైన సమాచార పత్రాన్ని రూపొందించారు.సీఎంవో కార్యాలయం ఈ పత్రాన్ని నేడు సమాచార శాఖ ద్వారా విడుదల చేసింది.వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ ఎలా ఉండబోతోందన్న అంశాన్ని వెల్లడించారు.రాష్ట్రంలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం. 25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా మారింది. 2038 నాటికి భారత దేశం నెంబర్1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాను. ఈ ఏడాది గతేడాది డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగాం. 2028-29 నాటికి రూ. 29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలమని సీఎం పునరుద్ఘాటించారు.. 2029-2034 నాటికి రూ. 57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు రూపొందించాం. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. 2028-29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ. 5,42,985 సాధిస్తాం. 2029- 2034 నాటికి తలసరి ఆదాయం రూ.10.55 లక్షల కోట్లు సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు. నిర్థిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. దీనికి సంకల్పంతో పాటు మెగా డ్రీమ్స్ ఉండాలి. విజన్ 2020 సాకారం అయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదు. భారత్ లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాతరంగా అమలు చేయాలి.సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నామని తెలిపారు.అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు అవసరమే కానీ...సమాజం గురించే ఆలోచించాలి. రాజకీయాలే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు.. విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు. సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలి. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నాను. ఇప్పుడు సంపద సృష్టిస్తున్నాం..పేదలకు అందిస్తున్నాం. ప్రజలందరికీ ప్రయోజనం కలిగేలా మంచి పబ్లిక్ పాలసీలు తీసుకువచ్చాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

విశాఖ, అమరావతి, విజయవాడ, తిరుపతి వంటి నగరాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నాం. అమరావతిలో ప్రారంభించిన ప్రతి పని రాబోయే మూడేళ్లల్లో పూర్తి అవుతుంది. రూ.50 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు పూర్తిఅవుతాయి. ప్రధాని చేతుల మీదుగా ఇవి ప్రారంభం అవుతాయి. 2019లో గెలిచి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తి అయ్యేది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టి పెట్టాం. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేస్తాం. కియా ఫ్యాక్టరీ కోసం గొల్లపల్లి రిజర్వాయరును ఒక్క ఏడాదిలో పూర్తి చేసి నీరిచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టు కాల్వల విస్తరణ పనులు కేవలం 100రోజుల్లో పూర్తి చేసి నీరు ఇచ్చాం." అని సీఎం వివరించారు. అడవితల్లి బాటల్లో కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టిన మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. ఇమామ్‌లకు 10,000, మోజన్లకు 5,000 చొప్పున గౌరవవేతనం ఇస్తున్నామన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామని చెప్పారు. ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

సిబిఐ చార్జిషీటు ఇవ్వకుండా

# కోర్టుకు హాజరు కాలేం


## అయేషామీరా తల్లిదండ్రులు

**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా(ఇప్పటిఎన్టీఆర్) జిల్లా ఇబ్రహీంపట్నంలోని మహిళల వసతిగృహంలో జరిగిన బి.ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో మళ్ళీ సంచలనం సృష్టిస్తుంది. ఈ కేసును పునర్విచారించిన సీబీఐ సత్యంబాబుపై పెట్టిన ఐపీసీ 376, 302 సెక్షన్లపై ఈ నెల 19న విజయవాడలోని సీబీఐ న్యాయస్థానానికి హాజరై ఏమైనా అభ్యంతరాలుంటే చెప్పాలని ఆయేషామీరా తల్లిదండ్రులు షంషాద్‌బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషాలకు సనోటీసులు పంపింది. ఈ కేసులో సీబీఐ నివేదిక వివరాలు తమకు ఇవ్వలేదని, కోర్టు విచారణకు హాజరు కాలేమంటూ ఆయేషా తల్లిదండ్రులు సమాధానం ఇచ్చారు. 2007 డిసెంబరు 27న రాత్రి ఇబ్రహీంపట్నంలోని మహిళల వసతిగృహంలో విద్యార్థిని ఆయేషా మీరా హత్యకు గురయ్యారు.ఈ క్రమంలోనే నందిగామలో ఎస్సీ హాస్టల్ వాచ్‌ఉమెన్ వరలక్ష్మీ హత్యకు గురయ్యారు.అంతకు ముందు నంది గామలో ఓవిద్యార్థినీల వసతగృహంలోను,ఎస్సీ బాలిక సంక్షేమ పాఠశాలల్లో ఆ గంతకుడు ప్రవేశించిన ఆరోపణలు ఉన్నాయి. తరువాత కొద్దినెలలు ఇటువంటి ఘటనలు సద్దుమణిగినా, నంది గామ మహిళా పాలిటెక్నికల్ కళాశాలల్లో ఓ యువకుడుప్రవేశించిన ఘటన చోటు చేసుకుంది. ఆశోక్‌నగర్‌లో రమాదేవి అనే గృహిణిపై హత్యాయత్నం జరిగింది.ఈ కేసుల్లో నందిగామకు చెందిన పిడతల సత్యంబాబు అనే భవన నిర్మాణ కార్మికున్ని 2008 ఆగస్టులో అరెస్టు చేశారు. ఆ సందర్భంలో సత్యంబాబు తనకు తానుగా అయేషా మీరాను హత్య చేసినట్లు అంగీకరించాడని పోలీసులు వెల్లడించారు.దీనిని దళిత సంఘాలు వ్యతిరేకిస్తూ ఆందోళన చేసాయి.ఈ క్రమంలో విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు అతడికి జీవితఖైదు విధించింది.దీనిపై సత్యంబాబు తల్లి మరియమ్మ, ప్రజా సంఘాలు ఏపీ హైకోర్టును ఆశ్రయించాయి.2017మార్చి 31న ఉమ్మడి హైకోర్టు ఈ కేసును కొట్టివేసి సత్యంబాబుని నిర్దోషి అంటూ తీర్పు ఇచ్చింది.సత్యంబాబు నేరస్తుడని కేవలం డిఎన్ఏ పరీక్షలు ఆధారంగా నిర్దారించలేమని, పోలీసు చార్జ్‌షీటులో ఏ అంశాన్ని పోలీసు నిరూపించలేకపోయిందని హైకో ర్టు వ్యాఖ్యానించినట్లు సమాచారం.ఈ క్రమంలో ఆయేషా తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించగా కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. 2018లో పునఃదర్యాప్తు బాధ్యతలు తీసుకున్న సీబీఐ 3 నెలల క్రితం నివేదికను హైకోర్టుకు అందజేసింది.అయితే ఆ నివేదికను తమకు ఇవ్వాలంటూ ఆయేషా మీరా తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ విషయాన్ని దిగువ కోర్టులో తేల్చుకోవాలన్న హైకోర్టు సూ చన మేరకు విజయవాడలోని సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ వేసినా వారికి ఇంతవరకు నివేదిక ఇవ్వలేదు.

కత్తితో పొడిచి

# ప్రియురాలి హత్య

## ప్రేమోన్మాది ఘాతుకం, నెల్లూరులో సంచలనం



సాహితి(ఫైల్)

**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** శనివారం తెల్లవారుజామున నగరంలోని పోస్టల్ కాలనీలో చోటు చేసుకున్న సంఘటన సం చలనంగా మారింది. పోలీసుల కథనం, సేకరించిన సమాచారం మేరకు బుచ్చిరెడ్డిపాలెం మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన గిరిబాబు, శ్రీలక్ష్మి దంపతులకు మైథిలి ప్రియ(23), సాహితిలు ఇద్దరు సంతానం. సాహితి గూడూరులోని విద్యాసంస్థలో ఇంజనీరింగ్ చదువుతూ స్థానిక పోస్టల్ కాలనీలో రూములో అద్దెకు ఉంటున్నారు. అదే గదికి ఎదురుగా అద్దెకు ఉంటున్న బుచ్చిరెడ్డిపాలెం మండలం మినగల్లు గ్రామానికి చెందిన నిఖిల్, మైథిలి ప్రియలు ఒకే కళాశాలలో చదువుతున్న సమయంలో ఒకరినొకరు ఇష్టపడి ప్రేమించుకున్నారు. ఈనెల ఆరో తేదీ మైథిలి పుట్టినరోజు కావడంతో నెల్లూరు లోని తన చెల్లెలి గదికి వచ్చారు. అక్కడే కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరు పుకున్నారు. ఈ క్రమంలో ఈనెల 12వ తేదీ చెల్లెలు సాహితితో కలిసి నిద్రపోయారు. మధ్య రాత్రి మెలకువ వచ్చిన చూడగా అక్క లేకపోవడంతో ఫోన్‌కు కాల్ చేసి ఎక్క డున్నావని అడిగారు. వేరే స్నేహితులతో మాట్లాడుతున్నాను వెంటనే వస్తానని ఆమె చెప్పడంతో సాహితి నిద్రపోయారు. తెల్లవారుజాము సమయంలో నిఖిల్ నుండి ఫోను రావడంతో సాహితిఫోను తీసి అడగగా మీ అక్క పడిపోయి ఉన్నారు, తీసుకెళ్లమని చెప్పి ఫోన్ కట్ చేశాడు. నిఖిల్ గది మెట్ల పైన చలనం లేకుండా రక్త గాయాలతో పడి ఉన్న మైథిలిని చూసి ఏమైందని నిఖిల్‌ను ప్రశ్నించారు. ఇద్దరి మధ్య కొన్ని విషయాలలో వాదోపవాదాలు రావడంతో తానే కోపంతో మైథిలిని కత్తితో పొడి చినట్లు తెలిపాడు. వెంటనే సాహితి తన తల్లిదండ్రులతో పాటు పోలీసులకు సమాచారం అందిం చారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

24న విజయవాడలో

# దళిత రణభేరి

**చిత్తూరుహెల్త్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** దళితులపై దాడులను అరికట్టాలని, సామాజికంగా, ఆర్థికంగా దళితులకు జరుగుతున్న అన్యాయాలను నిరసిస్తూ ఈ నెల 24వ తేదీన విజయవాడలోని గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించతలపెట్టిన 'దళిత రణభేరి' కార్యక్రమంను విజయవంతం చేయాలని రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ కార్యదర్శి కె.ప్రభాకర్ పిలుపునిచ్చారు. చిత్తూరులో శనివారం రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ కార్యదర్శి కె.ప్రభాకర్ దళిత రణభేరి పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు అగ్రకులాలు దళితులకు వ్యతిరేకంగా అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. సంబం ధిత ఉన్మాదుల దాహానికి సామాన్యులైన బహు జన కులాలు ఆహుతి అవుతున్నాయని ఆరోపించారు. డిప్యుటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో సైతం దళితులపై దాడులు ఆగడం లేదని ఆరోపించారు.

# మరో 2రోజులు భారీ వర్షాలు

## పశ్చిమమధ్య, వాయవ్యబంగాళాఖాతం, ఉత్తరాంధ్రతీరంలో అల్పపీడనం
## శ్రీకాకుళం, కోనసీమ, ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పలు జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి.అల్పపీడన ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తున్నాయి.పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్రదక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఛత్తీస్‌గఢ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు ద్రోణి కొనసాగుతోందన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించారు. ఆదివారం శ్రీకాకుళం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.పార్వతీపురం మన్యం జిల్లాలో ఏఎన్‌ఎం, ఆశ వర్కర్ తమ వృత్తి పట్ల నిబద్ధతను చాటుకున్నారు. సాలూరు మండలం తోనాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన గ్రామాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అక్కడి పెద్ద ఏరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఏరుకు అవతలి వైపు గ్రామాలకు వెళ్లడం కష్టంగా మారింది. ఆశా వర్కర్‌తో కలిసి ఏఎన్ఎం సావిత్రి వరద ఉధృతిని చూసి వెనకడుగు వేయకుండా గర్భిణీలకు టీకాలు వేసేందుకు ఏరు దాటి వెళ్లారు. మహిళలైనా భయపడకుండా సమయానికి వెళ్లి గర్భిణీలకు టీకాలు వేసినందుకు వారిని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి అజయ్ అభినందించారు.అల్పపీడనం కారణంగా విజయవాడలో మోస్తరు వర్షం కురిసింది. దీంతో రాకపోకలు సాగించేందుకు పడుతున్న వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతపురం నగరంలో గంటపాటు మోస్తారు భారీ వర్షం కురిసింది. ప్రధాన కూడళ్లు సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్ సమీపంలో నీరు పెద్ద ఎత్తున నిలిచి వాహన రాకపోగాలకు ఇబ్బంది ఎదుర్కుంది.గుంటూరు నగరంలో శుక్రవారం కుండపోత వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి రహదారులు జలమయం అయ్యాయి. బ్రాడిపేట, అరండల్ పేట, లక్ష్మీపురం ప్రాంతాల్లో రోడ్లపైకి వరద చేరింది. మూడు వంతెనలు, కంకరగుంట అండర్ పాస్ వద్ద వాన నీరునిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మహానందిలో భారీ వర్షం కురిసింది. నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న ఆలయ పరిసరాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ఆలయంలోని కోనేరులు పొంగిపొర్లాయి. ఆలయ సందర్శనకు వచ్చిన భక్తులు వర్షంలోనే కోనేట్లో స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. సాధారణ భక్తులు ఇబ్బందులు పడ్డారు.

14-09pg2exHMNWJQE.qxdO/P:14-09pg2exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1





శనివారం తిరుపతికి విచ్చేసిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు స్వాగతం పలుకుతున్న బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి

# తిరుమలలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

**తిరుమల,సెప్టెంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారత సదస్సులో పాల్గోనేందుకు శనివారం రాత్రి లోక్‌సభస్పీకర్ ఓంబిర్లా తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలో బిర్లాకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, డిప్యూటీ ఇఒ భాస్కర్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. నేటి ఉదయం నైవేద్య విరామసమయంలో స్వామివారిని దర్శించుకుని తిరుపతికి వెళతారు.

# భారీగా ఐపిఎస్‌ల బదలీలు

## 14 జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం

**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ స్దాయిలో ఐపీఎస్‌ల బదిలీలు జరిగాయి.రాష్ట్రంలో 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. 7 జిల్లాలకు కొత్త అధికారులను నియమించగా మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేశారు. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగిస్తూ ఆదేశాల్లో పేర్కొన్నారు. పాలనపై పట్టు సాధించేందుకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇటీవలే పలువురు ఐఎఎస్‌లను బదిలీ చేసింది.తాజాగా ఎస్పీల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు పూర్తి చేశారు. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించారు. వీరిలో 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులకు అవకాశమిచ్చారు. మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ అయ్యారు. మిగిలిన 12 జిల్లాలకు ఇప్పుడు ఉన్నవారినే కొనసాగించాలని నిర్ణయించారు. ఎస్పీల బదిలీలను పరిశీలిస్తే బీఆర్ అంబేద్కర్ కోనసీమకు రాహుల్ మీనా, బాపట్లకు ఉమామహేశ్వర్, నెల్లూరుకు అజితా వేజెండ్ల నియమితులయ్యారు. తిరుపతికి సుబ్బారాయుడు, అన్నమయ్య జిల్లాకు ధీరజ్ కునుగిలి, కడప జిల్లాకు నచికేత్, నంద్యాల్ జిల్లాకు సునీల్ షెరాన్ కొత్తగా నియమితులయ్యారు. వీరంతా కొత్తగా జిల్లాలకు ఎస్పీలుగా బాధ్యతలు చేపట్టనున్నారు.ఇప్పటికే ఎస్పీలుగా కొనసాగుతున్న వారిలో ఎఆర్ దామోదర్‌ను విజయనగరం జిల్లాకు, విద్యాసాగర్ నాయుడును కృష్ణాజిల్లాకు, వకుల్ జిందాల్ ను గుంటూరు జిల్లాకు బదిలీ చేశారు. డి. కృష్ణారావును పల్నాడు జిల్లాకు, హర్షవర్ధన్ రాజును ప్రకాశం జిల్లాకు, తుషార్ డూడిని చిత్తూరు జిల్లాకు,సతీష్ కుమార్ ను శ్రీ సత్యసాయి జిల్లాకు బదిలీ చేశారు. శ్రీకాకుళం, పార్వతీపురం,విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలు యథాతథంగా కొనసాగనున్నారు.

## 15 యేళ్ల పెన్షన్ కమ్యుటేషన్ రికవరీ రూల్స్‌పై

# ఎపి ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు

**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగి పదవీ విరమణ చేసిన తర్వాత ఇచ్చే పెన్షన్ నుంచి కమ్యుటేషన్ భాగాన్ని తప్పనిసరిగా 15 ఏళ్ళలో రికవరీ చేయాలన్న నిబంధనను సవాల్ చేస్తూ దాఖలైన కేసులో సుప్రీం కోర్టు ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఏపీ హైకోర్టు ఈ ఏడాది ఏప్రిల్ 28న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బి.అప్పారావు అనే రిటైర్డ్ తహసీల్దార్ దాఖలు చేసిన ఎస్‌ఎల్‌పీపై శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ జేకే మహేశ్వరి,జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.పెన్షన్ కమ్యుటేషన్ కింద తనకు చెల్లించిన రూ.7.55 లక్షల మొత్తాన్ని 8%వార్షిక వడ్డీ కింద రికవరీ చేస్తే 11 ఏళ్ళ 3 నెలల్లో మొత్తం తీరిపోయిందని వివరించారు. అయినప్పటికీ ఏపీ సివిల్ పెన్షన్స్(కమ్యుటేషన్ రూల్స్) 1944 లోని సెక్షన్ 18 కింద 15 ఏళ్ళ పాటు రికవరీ చేయాలన్న నిబంధన పేరుతో మరో 3 ఏళ్ళ 7 నెలల పాటు రికవరీ కొనసాగించడం వల్ల తనకు నష్టం జరిగిందని తెలిపారు. ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధం కాబట్టి దాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆయన పిటీషన్ దాఖలు చేయడంతో ఏపీ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణలో కోర్టు ఈ సెక్షన్ లోని అంశాలను పరిశీలిస్తుంది.

# చర్లపల్లి నుంచి అనకాపల్లికి ఎనిమిది ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, సెప్టెంబరు13, ప్రభాతవార్త:** పండుగ సీజన్ దృష్టిలో పెట్టుకొని సౌత్ సెంట్రల్ రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని చర్లపల్లి నుంచి అనకాపల్లి వరకు ఎనిమిది ప్రత్యేక సర్వీసులను నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. సెప్టెంబరు 13 నుంచి అక్టోబరు 5వరకు ప్రతి శని, ఆదివారాల్లో రాకపోకలు సాగించనున్నాయి. చర్లపల్లి -అనకాపల్లి రైలు (07035), అనకాపల్లి నుంచి చర్లపల్లికి (07036) తిరుగు ప్రయాణ రైళ్లు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.ఈ రైళ్లు ఇరువైపుల జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, రాయనపాడు, ఏలూరు, తాడేపల్లిగూడెం.నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, ఎలమంచిలి స్టేషన్లలో ఆగుతాయి. అలాగే వీటిలో ఫస్ట్ ఏసి, సెకండ్ ఏసి, థర్డ్ ఏసితో పాటు స్లీపర్, జనరల్,సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని వివరించింది.

# దసరా నేపథ్యంలో కాచిగూడ నుంచి రైళ్లు

**హైదరాబాద్, సెప్టెంబరు13, ప్రభాతవార్త:** దసరా పండుగ నేపథ్యంలో కుటుంబంతో కలిసి సొంతూర్లకు వెళ్తుండడంతో ప్రయాణీకులు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఈ నెల 20 నుంచి అక్టోబరు 5వరకు నడపనున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే మధురై ఎక్స్‌ప్రెస్ రైలు ఉందని, మరిన్ని సర్వీసులు అందుబాటులో ఉంటాయని వివరించారు. కాచిగూడ నుంచి రైళ్లు ఆయా జిల్లాలు, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలకు,ఆంధ్రప్రదేశ్‌కు అనేక రైళ్లను నడుపుతున్నారు.వీటికి అదనంగా దసరా, దీపావళి, ఛత్ పండుగల కోసం మరిన్ని రైళ్లను ప్రత్యేకంగా ప్రకటించారు. ప్రయాణీకుల డిమాండ్‌కు అనుగుణంగా రానున్న రోజుల్లో మరిన్ని రైళ్లను నడపనున్నట్లు అధికారులు చెబుతున్నారు.పాత వాటికి అదనం కాచిగూడ నుంచి బికనేర్ (07053), కాచిగూడ నుంచి మురుదేశ్వర్ (07191), కాచిగూడ నుంచి నాగర్‌సోల్ (07055) ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 20 ప్రారంభమవుతాయని వెల్లడించారు.ప్రతి శనివారం కాచిగూడ నుంచి మధురై ఎక్స్‌ప్రెస్ రైలును నడుపుతున్నారు. అది ఈరోడ్, సేలం(తమిళనాడు) మీదుగా వెళుతుంది. పండుగకు ప్రకటించిన కాచిగూడ నుంచి మధురై (07191/07192) ఈనెల 20 నుంచి నవంబరు 26 వరకు అరుణాచలం మీదుగా సేవలు అందిస్తోంది.గోమతినగర్ నుంచి మహబూబ్‌నగర్ (05314/05313)కు ప్రత్యేక రైళ్లను ఈ నెల 28 నుంచి నవంబర్ 3 రాకపోకలు సాగించనున్నాయి. రోజువారీ రైళ్లు 100 కు పైగా నడపనున్నట్లు తెలిపారు.నిత్యం ప్రయాణికులు 47వేల మంది ఉంటారని అంచనా వేస్తున్నారు. పండుగ కోసం ప్రత్యేకంగా 4 రైళ్లు ఉన్నాయని రైల్వేశాఖ పేర్కొంది.

# తిరుచ్చినుంచే టివికెఅధినేత విజయ్ జైత్రయాత్ర!

**తిరుచ్చి, సెప్టెంబరు 13:** తమిళనాడు రాజకీయాల్లో నటుడు టివికె అధినేత విజయ్ తనదైన శైలిలో రాజకీయ ప్రయాణం ప్రారంభించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని, ఆయన స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' టీవీకే పార్టీ తొలి ప్రచార యాత్రను నేడు ప్రారంభించారు. ఈ యాత్ర కోసం ద్రవిడ రాజకీయాల్లో చారిత్రక ప్రాధాన్యమున్న తిరుచ్చి నగరాన్ని వేదికగా ఎంచుకోవడం ఇప్పుడు సర్వత్ర ఆసక్తి రేపుతోంది. తిరుచ్చి నుంచి ప్రత్యేక ప్రచార వాహనంలో బయలుదేరిన విజయ్ అరియలూరులో జరగనున్న భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ పర్యటన కోసం అత్యాధునిక కెమెరాలు, లౌడ్ స్పీకర్లతో పాటు ఎవరూ బస్సుపైకి ఎక్కకుండా ఇనుప రెయిలింగ్‌లతో కూడిన ప్రత్యేక వాహనాన్ని సిద్ధం చేశారు. 'మీ విజయ్, నేను విఫలం కాను', 'తమిళనాడు, విజయ్ వారసత్వం తిరిగొస్తుంది' వంటి నినాదాలతో కూడిన పార్టీ ప్రచార లోగోను కూడా ఆవిష్కరించారు. విజయ్ యాత్రకు పోలీసులు 25 కఠిన నిబంధనలతో కూడిన షరతులతో పోలీసులు అనుమతులు మంజూరు చేశారు. రోడ్‌షోలు, సన్మానాలు, భారీ వాహన కాన్వాయ్‌లపై ఆంక్షలు విధించారు. విజయ్ ప్రచార బస్సును కేవలం ఐదు వాహనాలు మాత్రమే అనుసరించాలని, పార్టీ కార్యకర్తలు ఉదయం 11:25 గంటల కల్లా అరియలూరు పాత బస్టాండ్ వద్దకు చేరుకోవాలని ఆదేశించారు. ప్రజల భద్రత కోసం పార్టీయే బారికేడ్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే యాత్రను నిలిపివేసే అధికారం తమకు ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. ద్రవిడ రాజకీయాల్లో కీలక నిర్ణయాలకు తిరుచ్చి చారిత్రకంగా ఓ వేదికగా నిలిచింది. గతంలో ఏఐఏడీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) తన చారిత్రాత్మక మధ్యాహ్న భోజన పథకాన్ని ఇక్కడి నుంచే ప్రారంభించారు. అంతేకాకుండా, తిరుచ్చిని తమిళనాడుకు రెండో రాజధానిగా ప్రకటించారు. అలాగే, డీఎంకే వ్యవస్థాపకుడు సీఎన్ అన్నాదురై కూడా తన పార్టీ ఎన్నికల్లో పోటీ చేయాలా, వద్దా అనే కీలక నిర్ణయాన్ని తిరుచ్చిలోనే తీసుకున్నారు.

# శాంతిభద్రతలే ప్రభుత్వ లక్ష్యం

>> వ్యవహరించడం వల్లనే హైదరాబాద్‌కు పెట్టబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణం అవుతాయి." అని చంద్రబాబు అన్నారు.

ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు అన్నారు. తరువాత హత్య అన్నారు. తరువాత నాపై నెట్టారు.సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మృతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేదికాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయట పడ్డాక కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటుంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్‌లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నా మనేదిమీరంతా గుర్తుంచుకోవాలి." అని ముఖ్యమంత్రి వివరించారు.

నేడు నేరాల తీరు మారింది. అంటే మీ దర్యాప్తు తీరు కూడా మారాలి. టెక్నాలజీని 100 శాతం ఉపయోగించుకోండి. ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ఇస్తుంది. సీసీ టీవీలు లేకపోతే పాస్టర్ ప్రవీణ్ మృతిని ప్రభుత్వానికి చుట్టేవాళ్లు. ప్రవీణ్ మృతి విషయంలో వాస్తవాలను టెక్నాలజీతో స్పష్టంగా చెప్పగలిగాం. సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైం, క్రిమినల్ పాలిటిక్స్ బిగ్ ఛాలెంజ్‌గా మారాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి క్రిమినల్స్ కు భయం ఉండాలి. తప్పు చేస్తే దొరుకుతాం అనే ఆలోచన వస్తే నేరాలు తగ్గుతాయి. ప్రజా ప్రతినిధులతో సామరస్యంగా, సమన్వయంతో పని చేయండి. తప్పు చేస్తే మాత్రం ఏ పార్టీ వాళ్లను అయినా శిక్షించండి. ఈ విషయంలో రాజీలేదు. మా ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పేదానిలో మంచి ఉంటే పాటించండి. తప్పు ఉంటే చేయమని చెప్పను. మా పార్టీ వాళ్లు చెప్పరు. ఇది కూటమి విధానం." అని సీఎం అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది రియాక్ట్ రీచ్, రెస్పాండ్, రిజల్ట్ అనే విధానంలో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఏదైనా తీవ్రమైన ఘటన జరిగిన వెంటనే కిందిస్థాయి సిబ్బందిపై వదిలేయకుండా వెంటనే రియాక్ట్ అవ్వండి. అవసరమైన మేరకు క్రైమ్ స్పాట్‌కు రీచ్ అయ్యి సాక్ష్యాధారాల సేకరణ, దర్యాప్తులో అవసరమైన చర్యలు చేపట్టండి. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో ఉద్దేశపూర్వకంగా లేక సమాచార లోపంతో జరిగే ప్రచారంపై వెంటనే రెస్పాండ్ అవ్వండి. ముఖ్యంగా ఫేక్ ప్రచారాలని తేలితే కఠిన చర్యలకు వెనుకాడకండి ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఈ సమయంలో రాజకీయ ముసుగులో కొందరు అలజడులు చేయాలని చూస్తున్నారు. ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు. ప్రతిపక్షాలు పర్యటనలు చేసుకోవచ్చు... కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు. నేను వాటికి వ్యతిరేకం కాదు. అయితే చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తామంటే అంగీకరించేది లేదు. ఈ విషయంలో జిల్లా అధికారులు కూడా స్పష్టంగా ఉండాలి. నేడు దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2029లో ఎన్డీఏ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. మోదీ 4వ సారి ప్రధాని అవుతారు. 2047 నాటికి దేశం ప్రపంచంలో నెంబర్ 1 అవుతుంది అనడంలో సందేహం లేదు. అయితే ఈ సమయంలో వచ్చే ప్రతి అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలి అనేదే నా తపన, ఆలోచన. దీనికి అవసరమైన సహకారం అధికార యంత్రాంగం అందించాలి. రాష్ట్రం బాగుంటే మనం అంతా బాగుంటాం. ఈ క్రమంలో అత్యంత ముఖ్యమైనది లా అండ్ ఆర్డర్. అందుకే సుదీర్ఘ కసరత్తు తరువాత అన్ని అంశాలు చూసి మీకు అవకాశం ఇచ్చాను. ప్రూవ్ చేసుకోండి. బెస్ట్ ఫెర్ఫామెన్స్ చూపించండి. ఆల్ ది బెస్ట్. అని సీఎం చంద్రబాబు అన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత,.సీఎస్ కె,విజయానంద్,డీజీపీ హరీస్‌కుమార్ గుప్తా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వచ్చే యేడాది జూన్‌కు భోగాపురం విమానాశ్రయం పూర్తి

## డిసెంబర్‌లో వేలిడేషన్ ఫ్లైట్

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



శనివారం భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయనగరం, సెప్టెంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** భోగాపురంలో నిర్మాణ దశలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయ పనులను కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం పరిశీలించారు. భోగాపురం చేరుకున్న రామ్మోహన్ నాయుడుకు జి.ఎం.ఆర్ అధికారులు క్షేత్ర స్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా విమానాశ్రయం అంతా కలియతిరిగి పనులన్నీ సక్రమంగా సాగుతున్నాయి అన్న సంతృప్తిని రామ్మోహన్ నాయుడు వ్యక్తపరిచారు. అనంతరం నిర్మాణం దశను పూర్తి చేసుకున్న రన్ వేను సైతం పరిశీలించారు. ముందుగా నిర్ణయించుకున్న డి.పి.ఆర్ మేరకు నిర్మాణాలు సక్రమంగా జరుగుతున్నాయని, దేశంలోనే మిన్నగా భోగాపురం ఎయిర్ పోర్ట్ నిలుస్తుందన్న ఆశాభావాన్ని రామ్మోహన్ నాయుడు వ్యక్తం చేశారు. తర్వాత విమానాశ్రయ నిర్మాణ పనులు చేపడుతున్న జిఎంఆర్ అధికారులతో సమీక్ష సమావేశంలో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎక్కడ వరకు జరుగుతున్నాయి. ఏ దశలో ఉన్నాయన్న విషయాలను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు జిఎంఆర్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా తనకున్న సందేహాలను సైతం సమీక్షలో చెప్పి వాటి నుంచి వివరణ తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు జూన్ 2026 నాటికల్లా విమానాశ్రయ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమవుతామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గడిచిన 14 నెలలుగా నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఇప్పటికే ఏడుసార్లు ప్రత్యేకంగా ఈ విమానాశ్రయ నిర్మాణ పనులపై క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మెన్ కర్రోతు బంగారురాజు, ఆర్డీవో డి.కీర్తి, డీఎస్పీ శ్రీనివాసరావు, జిఎంఆర్ సీఈవో కన్వర్ బీర్ సింగ్ కలరా, సిడిఓ కోటేశ్వరరావు, ప్రాజెక్ట్ హెడ్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# రష్యాపై నాటోదేశాలు కూడా ఆంక్షలు విధిస్తేనే ముందుకు

## నాటో దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ లేఖలు

**వాషింగ్టన్,సెప్టెంబరు 13:** రష్యాపై కఠినమైన ఆంక్షలు విధించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకు నాటో మిత్రదేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి కొన్ని షరతులను అంగీకరించాల్సి ఉంటుందని ట్రంప్ అల్టిమేటమ్ ఇచ్చారు.

రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేయడంతో పాటు, నాటో దేశాలు కూడా సొంతంగా ఆంక్షలు అమలు చేస్తేనే తాను ముందుకు వెళతానని తేల్చిచెప్పారు. అంతటితో ఆగకుండా నాటో దేశాలన్నింటికీ ట్రంప్ ఒక లేఖ రాశారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యా, చైనాలకు వ్యతిరేకంగా ఉమ్మడి చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లేఖ వివరాలను తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్ట్ చేశారు. "రష్యాపై కఠిన ఆంక్షలు విధించడానికి నేను సిద్ధం. కానీ నాటో దేశాలన్నీ కూడా అదే పని చేయాలి. మాస్కో నుంచి చమురు కొనడం పూర్తిగా ఆపేయాలి. మీరు సిద్ధమని చెబితే చాలు, నేను రంగంలోకి దిగుతానని ట్రంప్ తన లేఖలో పేర్కొన్నారు. కొన్ని నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని ఆయన "దిగ్భ్రాంతికరం" అని అభివర్ణించారు.

ఈ చర్య మాస్కోపై బేరసారాల శక్తిని తీవ్రంగా బలహీనపరుస్తుందని ఆయన విమర్శించారు. ఇదే సమయంలో చైనాను లక్ష్యంగా చేసుకుని మరో సంచలన ప్రతిపాదన చేశారు. రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగిసే వరకు నాటో దేశాలన్నీ కలిసి చైనాపై 50 నుంచి 100 శాతం టారిఫ్‌లు విధించాలని సూచించారు.

ఇలా చేయడం ద్వారా రష్యాపై చైనాకున్న బలమైన పట్టును విచ్ఛిన్నం చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బైడెన్ పరిపాలనపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఇది ట్రంప్ యుద్ధం కాదు. అప్పుడు నేను అధ్యక్షుడిగా ఉంటే ఇది మొదలయ్యేదే కాదని ఇది బైడెన్, జెలెన్‌స్కీల యుద్ధం. నేను కేవలం దీన్ని ఆపడానికి, వేలాది మంది రష్యన్, ఉక్రెనియన్ల ప్రాణాలను కాపాడటా నికి మాత్రమే ఉన్నానని ఆయన స్పష్టంచేసారు. తాను ప్రతిపాదించిన చర్యలు తీసుకుంటే యుద్ధం త్వరగా ముగుస్తుందని, లేదంటే తన సమయాన్ని, అమెరికా సమయాన్ని, శక్తిని, డబ్బును వృథా చేయవద్దని ట్రంప్ పేర్కొన్నారు.

## మరో 114 రాఫెల్ యుద్ధవిమానాల కొనుగోలు

# మొత్తం అంచనా విలువ రూ.2 లక్షలకోట్లు

## హైదరాబాద్‌లో రాఫెల్ జెట్‌ల ఎం88 ఇంజన్లు, ఓవర్‌హాలింగ్ ఏర్పాటుకు యోచన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** భారత వైమానిక దళం (ఐఎఎఫ్) మరో 114 రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలుకోసం రక్షణశాఖకు ప్రతిపాదనలు అందించింది. ఈ జెట్‌లను ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ట్ ఏవియేషన్, టాటా వంటి భారతీయ అంతరిక్ష సంస్థలు తయారు చేస్తాయి.ఈ ప్రతిపాదన అంచనాలు రూ.2లక్షల కోట్ల వరకు ఉంటుంది. రాబోయే రోజుల్లో రక్షణ కార్యదర్శి నేతృత్వంలోని డిఫెన్స్ ప్రొక్యూర్‌మెంట్ బోర్డు ఈ విషయంపై చర్చించనున్నది. విమానాల భాగాల్లో 60 శాతం భారతదేశంలోనే తయారు చేయనున్నట్లు పేర్కొంది. తెలంగాణలోని హైదరాబాద్‌లో రాఫెల్ జెట్‌ల ఎం88 ఇంజిన్‌ల నిర్వహణ, మరమ్మతుల ఓవర్‌హాల్ ఫెసిలిటీని సైతం ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు వార్తాసంస్థ కథనం ప్రచురించింది.తెలిపింది. భారత వైమానిక దళం తయారుచేసిన 114 రాఫెల్ జెట్‌ల ప్రతిపాదన, స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ కొద్దిరోజుల క్రితం రక్షణ మంత్రిత్వ శాఖకు అందింది. ఈ ప్రతిపాదన డిఫెన్స్ ఫైనాన్స్ సహా దాని కింద ఉన్న వివిధ విభాగాల పరిశీలనలో ఉంది. చర్చల తర్వాత ఈ ప్రతిపాదనను డీపీబీకి ఆ తర్వాత డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్‌కు పంపుతారని రక్షణశాఖ అధికారులను ఉటంకిస్తూ వార్తాసంస్థ నివేదిక తెలిపింది. ఆపరేషన్ సింధూర్‌లో రఫేల్ యుద్ధ విమానాలను వినియోగించిన విషయం విధితమే. ఈ క్రమంలో తాజాగా వాయుసేన ఈ ప్రతిపాదనను తీసుకువచ్చింది. రఫేల్ యుద్ధ విమానాలు స్పెక్ట్రా ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సూట్‌ను ఉపయోగించి.. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ ఉపయోగించిన చైనీస్ పీఎల్15 ఎయిర్‌టుఎయిర్ మిస్సైల్స్‌ను విజయవంతంగా ఓడించాయని రక్షణ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఎయిర్‌ఫోర్స్ వద్ద 36 రఫేల్ జెట్స్ ఉన్నాయి. మరోవైపు, ఇండియన్ నేవి 26 రాఫెల్‌లను కొనుగోలు చేయడానికి ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చింది. అయితే, కొత్త ఆర్డర్ నేపథ్యంలో భారత డిఫెన్స్‌లోకి రఫేల్ జెట్ల సంఖ్య 176కి పెరగనున్నది. ప్రస్తుతం ఐఏఎఫ్ 4.5 జెనరేషన్ విమానాలు అయిన రాఫెల్స్, సుఖోయ్ , హెచ్ఏఎల్ తేజస్‌లను ఉపయోగిస్తోంది. నాల్గవ తరం యుద్ధ విమానాలు అయిన డస్సాల్ట్ మిరాజ్ 2000, మిగ్29లను కూడా వాడుతోంది.

# 23న కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్-2లో బలమైన వాదనలు వినిపిస్తాం

## తెలంగాణనీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** కృష్ణా జలాల వివాద-2 విచారణలో తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటలో చుక్క నీరు కుడా వదులుకునే ప్రసక్తేలేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ నెల 23 నుండి 25 వరకు దేశరాజధాని ఢిల్లీలో జరగనున్న కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తాను స్వయంగా పాల్గొన బోతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో 23 నుండి 25 వరకు జరగనున్న కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్-2 విచారణలో తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన అంశంపై శనివారం రోజున ఆయన నీటిపారుదల శాఖా కేంద్ర కార్యాలయం జలసౌధలో న్యాయనిపుణులు, నీటిపారుదల రంగ నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## వారం - వర్జ్యం

14-09-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
అష్టమి రా.3.07
రోహిణి ఉ.8.42
వర్జ్యం : మ.2.02-3.33
దు.సా.4.29-5.18
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మీ ప్రమేయం లేకపోయినా తగాదాలలోనికి లాగడానికి మీ ఓర్పును రెచ్చగొట్టేవారు అధికమవుతారు.

**వృషభం:** నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. మిత్రులనుండి శుభవార్తలు అందుకుంటారు.

**మిథునం:** సంతాన క్షేమం కోసం, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెద్దమొత్తాలను డిపాజిట్ చేస్తారు.

**కర్కాటకం :**రాజకీయ, కళారంగాల వారు గౌరవ సత్కారాలు అందుకుంటారు.

**సింహం:**డబ్బు కన్నా మానవత్వాన్ని విలువనిచ్చి కొన్ని మంచి పనులు చేస్తారు.

**కన్య :** ఉద్యోగస్తులకు కార్యాలయంలో అనుకూల వాతావరణం ఉంటుంది. వస్తులాభం.

**తుల :** మోకాళ్ళ నొప్పులు, పాదాలనొప్పులు బాధించవచ్చు. తనఖా వస్తువులు విడిపిస్తారు.

**వృశ్చికం:** నూతన వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని మిత్రబృందాలను పెంచుకుంటారు.

**ధనుస్సు:** జీవితభాగస్వామి సలహాతో వ్యాపార విస్తరణ చేస్తారు. వాహన సౌఖ్యం.

**మకరం:** ప్రముఖులను కలుసుకొని కీలక విషయాలపై చర్చిస్తారు. వస్తువులు కొనుగోలు.

**కుంభం:**ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. నూతన విద్య, ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**మీనం :** మాటల చాతుర్యంతో కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉచ్చులో పడొద్దు

>> చేయాలి. ఈ దిశగా ముందుకు వెళ్లాలని జనసేన నాయకులు, శ్రేణులతోపాటు కూటమి నాయకులకు సూచిస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడేవారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలి. వీరి వెనక ఉండి వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసేవారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయాలి. మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ నాయకులకు ఆదేశాలు ఇచ్చాను. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారికి నోటీసులు ఇచ్చి వివరణ ఇవ్వాలని స్పష్టం చేశాం. కుట్రలు చేసేవారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్యయుతంగా, చట్ట ప్రకారమే తిప్పికొడదామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## వరదలలో కొట్టుకుపోయిన మహిళలు

# ఇద్దరు గల్లంతు, ఇద్దరు క్షేమం,

**జీలుగుమిల్లి, సెప్టెంబరు13, ప్రభాతవార్త:** మండలంలోని పూచికపాడులో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పాలడుగుల చెన్నమ్మ (50), పచ్చిశాల వరలక్ష్మి (55) మరో ఇద్దరు మహిళలు తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు వరదలో కొట్టుకుపోయారు. వీరిలో చెన్నమ్మ, వరలక్ష్మి గల్లంతు కాగా, మరో ఇద్దరు మహిళలు వరద నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. వీరంతా కూలి పనులు కోసం అశ్వరావుపేట మండలం చిన్నాపురం వెళ్లి వెనక్కి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గల్లంతైన ఇద్దరు మహిళలు కూడా మృతి చెందినట్లు సమాచారం.

# తిరుపతికి నేడు సిఎం చంద్రబాబు

## మహిళా సాధికారతపై జాతీయసదస్సు ప్రారంభం

**తిరుపతి,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం ఉదయం (నేడు)తిరుపతికి వస్తున్నారు. తిరుపతిలో రెండు రోజులపాటు ప్రతిష్టాత్మకంగా మహిళా సాధికారతపై పార్లమెంట్, శాసనసభ కమిటీల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిధిగా విచ్చేస్తున్నారు. ఆదివారం ఉదయం విజయవాడ నుండి హెలికాప్టర్‌లో తాజ్‌హోటల్ సమీపంలోని హెలిపాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుండి శ్రీకన్వెన్షన్ హాల్‌లో జరిగే ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గోని అనంతరం రాహుల్ కన్వెన్షన్‌లో జాతీయ సదస్సులో ముఖ్యఅతిధిగా హాజరవుతారు. ప్రసంగించిన తరువాత తిరిగి హెలికాప్టర్‌లో విజయవాడకు వెళతారు.తిరుపతిలో దాదాపు ఐదుగంటలు సిఎం గడపనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం,భద్రతపై తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు భద్రత ఏర్పాట్లుపై అధికారులతో సమీక్షించారు.

14-09Pg3exHMNWJQE.qxd:14-09Pg3exHMNWJQE.qxd 1/1/02 6:36 AM Page 1



# అమరావతిపై జగన్ రివర్స్ డ్రామాలు

## బిసి సంక్షేమ మంత్రి సవిత



**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిపై జగన్ రివర్స్ డ్రామాకు తెరతీశారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని అమరా వతిపై మరో జగన్నాటకానికి తెర తీశాడన్నారు. ఒక ప్రకటన విడుదల చేశారు. ఏరు దాటాక తెప్ప తగలేసే రకం జగన్ దన్నారు. 2019 ఎన్నికల సమ యంలో అమరావతే రాజధాని అని, తన నివాసం ఇక్కడే ఉందని ప్రజలను నమ్మబలి కాడన్నారు. అధికారంలోకి రాగానే, మాట మార్చేసి మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెర తీశాడన్నారు. అయి దేళ్లలో ఏ ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా, రాజ ధాని లేని రాష్ట్రానిగా ఏపీని భ్రష్టు పట్టించా డరన్నారు. అమరా వతిని స్మశాన మని, మునిగిపోయే ప్రాంత మని చులకన చేసి జగన్ సహా వైసీపీ నాయకులంతా మాట్లాడార న్నారు. ఆంధ్రుల చిరకాల కలయిన అమరావతి కోసం భూములిచ్చిన రైతులను, మహిళలను పెయిడ్ ఆర్టిస్టులంటూ హేళన చేశార న్నారు. వారిని నిర్బం ధాలకు గురి చేస్తూ, పోలీసు లతో కొట్టించారన్నారు. జగన్ అరాచక పాలనతో విసిగిపోయిన యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఛీ కొట్టి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. నిన్నగాక మొన్న తన నీలి మీడియాలో అమరావతి వేశ్యల నగరమంటూ సభ్య సమాజం సిగ్గుపడేలా తప్పుడు మాటలు ఆడించారన్నారు. ఇన్ని విధాలా అమరావతిపై విషంకక్కిన జగన్..ఇపుడు రాజధానికి అనుకూల మంటూ చెప్పడం మరో జగన్నాటకానికి తెర తీయడమేనన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికిని కాపాడుకోడానికి జగన్ రెడ్డి ఆడుతున్న రివర్స్ డ్రామా అని మంత్రి సవిత మండిపడ్డారు. అయితే కాళ్లు పట్టుకోవడం, లేకుంటే జుట్టు పట్టుకోవడం జగన్ కు అలవాటేనన్నారు. జగన్ ఎన్ని రివర్స్ డ్రామాలు ఆడినా ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.

### జ్యోతిర్లింగ యాత్రకు

# ప్రత్యేక రైలు

**విజయవాడ, సెప్టెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రాల సందర్శనకు వెళ్ళే యాత్రికుల కోసం ఐఆర్‌సీటీసీ జ్యోతిర్లింగ సహిత దక్షిణ యాత్ర' పేఉరుతో భారత్ గౌరవ్ టూరిస్ట్ ప్రత్యేక రైలును నడపనుంది. ఈ నెల 23న రైలు సికింద్రాబాద్‌లో ప్రారంభమై జనగా, వరంగల్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్ళా తిరువణ్ణామలై లోని అరుణాచలేశ్వర ఆలయం, రామేశ్వరం లోని రామనాథస్వామి దేవాలయం, మధురై మీనాక్షి అమ్మ దేవస్థానం, త్రివేండ్రం, తిరుచ్చి, తంజావూరులోని ఆలయాల సందర్శన కల్పించనుంది. టిఫిన్, భోజన ం, రవాణా, హోటల్ గదులతో కలిపి ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్ తరగతిలో రూ.14,10, థర్డ్ ఏసీలో రూ.22,500, సెకెండ్ ఏసీలో రూ.29,500గా నిర్ణయించారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 9701360701, 9281030726లో సంప్రదించవచ్చు.

# తిరుమల సమాచారం

## భక్తులకు సంతృప్తికరంగా సేవలందిస్తాం

- బోర్డుసభ్యులుగా హరిజవహర్‌లాల్, సుదర్శన్‌వేణు ప్రమాణం



**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శ నార్థమ్ వచ్చే భక్తులకు సేవకులుగా తాము సేవలందిస్తామని ఇద్దరు బోర్డు సభ్యులు తెలిపారు. టిటిడి బోర్డుతో కలసి సామాన్యభక్తులకు మరింత సం తృప్తి కరంగా శ్రీవారి దర్శనం చేయిం చడానికే ప్రాధాన్యతనిస్తామని అన్నారు. తిరుమలతిరుపతిదేవస్థానం ధర్మకర్తల మండలిలో సభ్యుడుగా నియమితులైన పారిశ్రామికవేత్త సుదర్శన్‌వేణు, ఎక్స్ అఫిషియోసభ్యుడిగా నియమితులైన దేవాదాయశాఖ కార్యదర్శి హరిజవహర్‌లాల్ శనివారం తిరుమలకు చేరుకున్నారు. ఈ ఇద్దరితో టిటిడి అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, జెఈఒ వీరబ్రహ్మాం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ భాస్కర్, పేష్కార్ రామకృష్ణ వీరికి స్వామివారి తీర్థప్రసాదాలను, చిత్రపటం అందజేశారు. ఇంతటి అదృష్టం ఇచ్చిన స్వామివారికి, మరోసారి పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలో తిరుమలలో ముఖగుర్తింపు సాంకేతికత

- సేవకుడిగా భక్తులతో మమేకమైన టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు శ్రీవేంక టేశ్వర స్వామి దర్శనం కోసం ప్రపంచనలుమూలల నుండి విచే చ్చసే ప్రతి యాత్రికుని ముఖ గుర్తింపు వ్యవస్థను అందుబాటు లోకి తీసుకురావాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ ఆదేశించారు. రియల్ టైమ్‌లో వ్యక్తుల గుర్తింపు, వారి కదలికలపై నిఘా కోసం ఇది ఎంతగానో దోహదపడు తుందన్నారు. టిటిడి ఇఒగా రెండవసారి బాధ్య తలు చేపట్టిన సింఘాల్ శనివారం ఉదయం తిరుమలలో వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ క్యూలైన్లు, లగేజీ కౌంటర్‌లను, శ్రీవారిసేవకుల సేవలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సేవకుడిగా క్యూలైన్లో భక్తులతో మమేకమై అందుతున్న సేవలు, సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. దర్శన టోకెన్లు పొందిన భక్తులు ఎన్ని గంటలకు క్యూలోకి వచ్చారు, టోకెన్ తీసుకున్న సమయం వారికి సేవకులు అందించిన సేవలను తెలుసుకుని భక్తుల సంతృప్తి చెందడం గమనించారు. టిటిడి సేవలు, స్వామివారి దర్శనం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం, మహారాష్ట్రనాందేడ్ ప్రాంతాల శ్రీవారిసేవకులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. శ్రీవారి సేవకులకు మరింత నాణ్యమైన శిక్షణనిచ్చి తద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవికి సూచించారు. శ్రీవారి దర్శనానికి వచ్చి క్యూలైన్లలో, ఆలయం వెలుపల, అఖిలాండం వద్ద తప్పిపోతున్న భక్తులను గుర్తించే ప్రక్రియ మరింత వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు సమీపిస్తుండటంతో ఆయన భద్రత అంశంపై అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌కుచేరుకుని కొండపై సిసి కెమెరాల పనితీరు, భద్రత సిబ్బంది విధులు గమనించారు.

ఈ తనిఖీల్లో టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒలు ఎస్టీవి రామ్‌కుమార్, సురేంద్ర, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్, పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల సూచిక ఫలకాలు తెలుగులో కూడా ఉండేలా సిద్ధం చేయండి

- గుంటూరు వాణిజ్యమండలికి డా.గజల్ శ్రీనివాస్ వినతి పత్రం



**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో, తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ, అభివృద్ధి, విశ్వవ్యాప్తి లక్ష్యంగా వచ్చే ఏడాది జనవరి 3, 4, 5 తేదీలలో గుంటూరులోని శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ (నేషనల్ హైవే) ప్రాంగణంలో, 3వ ప్రపంచ తెలుగు మహా సభలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ గుంటూరు వాణిజ్యమండలి( ఛాంబర్ ఆఫ్ కామర్స్)అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు, ఏల్చూరి వెంకటేశ్వరావు, నాగిరెడ్డి తదితరులను కలసారు. 3 వ ప్రపంచ తెలుగు మహా సభలకు గుంటూరులోని "దుకాణాల సూచిక ఫలకాలు" తెలుగులో కూడా వుండేలా చూడమని కోరారు. ప్రతి వ్యాపార సంస్థ తమ ప్రకటనలు తెలుగు భాషలో ప్రచురించేలా, తమ ఫ్లెక్సీలు, బోర్డులు, సైను బోర్డ్స్ మొదలైనవి తెలుగు అక్షరాలతో , తెలుగు లిపిలో తెలుగు తోరణాల వలె ఉండేలా ప్రోత్సహించగలరని కోరారు. గుంటూరు నగరానికి వచ్చే లక్షలాది తెలుగు భాషాభిమానులకు మన "వ్యాపార సంస్కృతిలో మాతృ భాషకు ఇచ్చే గౌరవం" స్పష్టంగా కనపడేలా చేయాలని మా ఆకాంక్ష అని డా.గజల్ శ్రీనివాస్ అభ్యర్థించారు. ఛాంబర్ ఆధ్వర్యంలో నగరమంతటా స్వాగత తోరణాలు, తెలుగు ప్రచార పదబంధాలు , తెలుగు వెలుగుల ప్రముఖుల చిత్రాల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయమని ప్రార్థిస్తున్నామని, ఈ ప్రయత్నం ఇతర నగరాలకు కూడా స్ఫూర్తి అవుతుందని మేము విశ్వసిస్తున్నామని ఆయన విన్నవించారు గుంటూరు ఛాంబర్ సభ్యులు డా.గజల్ శ్రీనివాస్ అభ్యర్థనను మన్నించి గుంటూరు ను పూర్తి స్థాయిలో వ్యాపార సూచిక ఫలకాలను తెలుగు లిపిలో ఉంచుతామని డా.గజల్ శ్రీనివాస్ కు హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి పరిషత్ సభ్యులుఅన్నాప్రగడ రవి శ్రీనివాస్ , మనోజ్ కమల్ , ఆంధ్ర ప్రదేశ్ తెలుగు సంఘం పూర్వ సభ్యులు డా. కత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మహిళా సాధికారత సదస్సుకు ఏర్పాట్లు పూర్తి : మంత్రి సవిత



**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో తొలిసారిగా జాతీయ మహిళా సాధికారత సదస్సు ను నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ చూపారని, ఈ సదస్సుకు దేశంలోని పార్లమెంటరీ, అసెంబ్లీల్లోని మహిళ ప్రజాప్రతినిదులు, అధికారులు విచ్చేస్తున్నట్లు రాష్ట్రమంత్రి సవిత తెలిపారు. ఈసదస్సుకు అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం పూర్తిచేసిందని, ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా శ్రీవారి ఆశీస్సులు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి పలు పథకాలు అమలుచేస్తున్నారని చెప్పారు. శనివారం ఉదయం నైవేద్యాల విరామసమయంలో తిరుమలకు వచ్చిన మంత్రి సవిత శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆమెకు రిసెప్షన్ ఓఎస్‌డి సత్రానాయక్, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీవారి సేవలో తెలంగాణ జడ్జి నగేశ్



**తిరుమల,సెప్టెంబర్13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని శనివారం ఉదయం నైవేద్యవిరామ సమయంలో తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి జస్టీస్ నగేశ్ బీమపాక కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. కుటుం బంతో కలసి వచ్చిన ఆయనకు ఆలయ అధి కారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అన్నప్రసాదాలకు రూ.44 లక్షలు విరాళమిచ్చిన తమిళ మంత్రి



**తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు ఒకరోజు అన్నప్రసాదం వడ్డనకు అయ్యే 44లక్షలు రూపాయలు విరాళాన్ని తమిళనాడుమంత్రి కెఎన్ నెహ్రూ అందించారు. నవంబర్ 9వతేదీ తన పుట్టినరోజున పూర్తిగా భక్తులకు తనపేరున అన్నప్రసాదాలు వడ్డించాలని కోరుతూ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు శనివారం రాత్రి అందజేశారు.

# అమరావతిపై వైఎస్సార్సీ నేతల దొంగ నాటకాలు: మంత్రి అనగాని



**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా రాజధాని అమరావతిపై మళ్ళీ వైసిపి నేతలు దొంగ నాటకాలు ఆడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. ఈ విషయంలో మూడు ముక్కలాట ఆడిన జగన్‌ను ప్రజలు ఛీదరించుకునానరని మండిప డ్డారు. అమరావతి రాజధాని నిర్మాణం అక్కర్లేదంటూనే గుంటూరు ,విజయవాడ మధ్య నిర్మిస్తామని కబుర్లు చెబుతున్నారని దుయ్య బట్టారు. ఇక్కడి రైతులు, మహిళలపై జగన్ వేధింపులు, పెట్టిన కేసులు ఇంకా మర్చిపోలేదన్నారు. ఆయన గోడ మీద పిల్లి వైఖరిని ప్రజలు గమనిస్తునే ఉన్నారని చెప్పారు. ఐదేళ్ళ పాటు అమరావతిని నిర్లక్ష్యం చేసిన జగన్‌ను వచ్చే ఎన్నికల్లోనూ రాష్ట్ర ప్రజలు ఓడిస్తారని పేర్కొన్నారు. అబద్దాలతో జగన్ ప్రజలను నమ్మించలేరన్నారు. జగన్ వచ్చే ఎన్నికల్లో పులివెందుల్లో గెలిచేపరిస్థితి లేదన్నారు. చంద్రబాబ ఒక విజన్‌తో ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతారన్నారు.

# ఆత్మకూరు గురుకుల పాఠశాలలో విషజ్వరాలపై తక్షణ చర్యలకు మంత్రి ఆదేశం



హాస్టల్‌ను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**ఆత్మకూరు (నెల్లూరు), సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** ఆత్మకూరులోని బాలికల గురుకుల పాఠశాలలో విషజ్వరాల కలకలంపై రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తక్షణమే స్పందించారు. విషజ్వరాల సమాచారం తెలియాగానే మంత్రి అధికారులను అప్రమత్తం చేసి విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఆత్మకూరు గురుకుల పాఠశాల ఘటనలపై నెల్లూరులోని క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్ని స్థాయిల అధికారులతో మంత్రి అత్యవసరంగా గ్రూప్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి చేపట్టాల్సిన చర్యలపై సూచనలకు ఆదేశాలిచ్చారు. మంత్రి ఆదేశాలతో సమాయత్తమైన వైద్యఆరోగ్య, రెవెన్యూ, పోలీసు అధికారులు ఆత్మకూరు గురుకుల పాఠశాలకు వెళ్ళి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఏ ఒక్క విద్యార్థికి కూడా ఇబ్బంది కలగకఉండా చూడాలని మంత్రి ఆనం అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రస్తుతం జ్వరాల బారినపడిన విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛమైన తాగునీటిని విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్‌కలెక్టర్ కార్తీక్, డిఎంఅండ్‌హెచ్ఒ సుజాత, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ ఖాదర్‌వలి, ఆర్‌డిఒ పావని, తహసిల్దార్ పద్మజాకుమారి, జిల్లా బిసికార్పోరేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యాశాఖ, ఐటిడిఎ, గురుకుల పాఠశాలల అధికారులు, జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శేషారత్నం, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, పులిమి శైలజారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ శివకోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలకు నిర్దిష్టమైన ఏకాభిప్రాయం ఉండాలి: మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త :** ఏ ఎండకా గొడుగు కాసే రాజకీయ పార్టీలను ప్రజలు విశ్వసించే రోజులు పోయాయని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖమంత్రి బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూటర్న్ తీసుకోవడానికి ముందు అమరావతి ప్రజలు, మహిళలు, రైతులకు వైసిపి క్షమాపణ చెప్పాలన్నారు. అమరావతిని స్మశానంతో పోల్చిన వైసీపీ నేడు ఏ మోహం పెట్టుకొని అమరావతి రాజధాని అంటుంది. మూడు రాజధానుల పేరిట ఐదేళ్ళ కాలాన్ని వృధా చేసినందుకు జగన్మోహనరెడ్డి సిగ్గుతో తల దించుకోవాలన్నారు.

# విజయవాడలో డయేరియా మూలాలు పరిశీలిస్తున్నాం: మంత్రి నారాయణ



**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** నగరం లోని న్యూరాజరాజేశ్వరీపేటలో డయేరియా మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని తెలిపారు. ఆర్ఆర్ పేటలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డయేరియా మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. నూతన ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ...ఈ సాయంత్రం లేదా సోమవారం ఉదయానికి నీటి పరీక్షల నివేదికలు వస్తాయన్నారు. రిపోర్టులు వచ్చాక అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డయేరియా కారణం తాగునీరా లేదా ఫుడ్ పాయిజన్ అన్నది స్పష్టత రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే 15 వేల వాటర్ క్యాన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 150 మంది చికిత్స తీసుకొని ఇంటికెళ్ళారని వివరించారు. డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ప్రజలెవరూ వదంతులు నమ్మవద్దని సూచించారు.

# తిరుపతి జిల్లాకు కొత్త ఎస్పీగా సుబ్బారాయుడు

**తిరుపతి,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** అంతా ఊహించినట్లే ఐపిఎస్ అధికారుల బదిలీల్లో తిరుపతి జిల్లాకు నూతన ఎస్పీగా మళ్ళీ లంకెల సుబ్బరాయుడు నియమితులయ్యారు. 14 మంది ఐపిఎస్ అధికారుల బదిలీల్లో సుబ్బ రాయుడు తిరుపతికి నియమితుల య్యారు. తెలంగాణారాష్ట్రం నుండి ఇంటర్‌కేడర్‌లో మూడేళ్ళ డిప్యూటేషన్‌పై గత ఏడాది వచ్చిన సుబ్బరాయుడు 2013 పోలీసు బ్యాచ్ అధికారి. గత ఏడాది జూలై 16వ తేదీ తొలిసారిగా తిరుపతి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ప్రజలకు భద్రత కల్పించే విషయంలో ,పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారు. 2025జనవరి 8వతేదీ రాత్రి జరిగిన తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంతో ఉన్నతాధికారుల బదిలీల్లో జిల్లా ఎస్పీ బదిలీ తప్పలేదు. సుబ్బరాయుడును బదిలీ చేస్తూ ,డిజిపి కార్యాలయంలో రిపోర్టుచేయాలని ఈ ఏడాది జనవరి 9న ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆ తరువాత ఆయన్ను ఎర్రచందనం అక్రమరవాణా టాస్క్‌ఫోర్స్ చీఫ్‌గా ప్రభుత్వం నియమించినా ఆయన పెద్దగా సుముఖత చూపలేదు. ముఖ్యమంత్రిచంద్రబాబుకు విశ్వాసమున్న అధికారి.

# ఆకట్టుకుంటున్న రాయలసీమ నృత్యకళోత్సవాలు




**తిరుపతి,సెప్టెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** తిరుపతి మహతి కళాక్షేత్రంలో జరుగుతున్న రాయలసీమ రంగస్థలి నృత్యకళోత్సవాలు కళాకారులను, ఆహుతులను ఆకటుకుంటున్నాయి. నృత్యోత్సవాల్లో రెండవరోజు శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు భీమవరం కళాకారులు ప్రదర్శించిన బుడబుక్కలు జానపదనృత్యం విశేషంగా ఆకట్టుకుంది. గుడివాడ, హైదరాబాద్, విజయనగరం, ఒంగోలు ప్రాంతాల నుండి వచ్చిన నృత్యకళాకారులు ప్రదర్శించిన నృత్యోత్సవాలు జనరంజకంగా నిలిచాయి. కళాకారులకు శ్రీకృష్ణదేవరాయ పురస్కారాలను నిర్వాహకులు రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, ,కళాకారులు కెఎన్ రాజ, విజయభాస్కర్‌రెడ్డి, కోండే చెంగారెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, నాగేశ్వరరావు ,మల్లారపు వాసు ప్రదానం చేశారు.

# ఆలయాల్లో జరిగే వివాహాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

- ప్రతి వివాహం తప్పనిసరిగా రిజిస్టర్ కావాలి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి సమష్టి భాగస్వామ్యం అవసరం



వివాహ రిజిస్ట్రేషన్‌లపై పోస్టరును ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఇతరులు

**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆలయాల్లో జరిగే వివాహాలపై ఆయా ఆలయాల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని.. ప్రతి వివాహం తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వాసవ్య మహిళా మండలి, జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ స్వచ్ఛంధ సంస్థల భాగస్వామ్యంతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మత పెద్దలు.. పేరిట ప్రత్యేక సమావేశం జరిగింది. విజయవాడ నగరంతో పాటు జిల్లాలోని వివిధ దేవాలయాల అధికారులు హాజరైన ఈ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని సమాజ నిర్మాణానికి సమష్టి భాగస్వామ్యం అవసరమన్నారు. బాల్య వివాహ రహిత జిల్లాగా ఎన్‌టీఆర్ జిల్లాను తీర్చిదిద్ది, ఆదర్శంగా నిలపడంలో ప్రతిఒక్కరూ చేయిచేయి కలపాలని పేర్కొన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు నిబద్ధతతో కృషిచేయాల్సి ఉందన్నారు. ఈ వసుధైవ కుటుంబంలో భాగమైన మనందరం బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, బాల్య వివాహాలు జర క్కుండా కలిసికట్టుగా కృషిచేయాల్సి ఉందన్నారు. చట్టాలను గౌరవిస్తూ, నిబంధనలు పాటిస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గళమెత్తాల్సిన అవసర ముందన్నారు. ప్రతి దేవాలయంలో వివాహానికి అర్హత వయసు, వయసు ధ్రువీకరణపత్రాలు, చట్ట నియమ నిబంధనలు తెలియజేసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయాల్లో జరిగే వివాహాలపై ఈవోలు ప్రత్యేకంగా దృష్టిసారించి, పర్యవేక్షించాలని సూచించారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలపై ఫిర్యాదు చేసేందుకు 112 నంబరుతో పాటు ఛైల్డ్ హెల్ప్ లైన్ 1098కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలయాల్లో ప్రదర్శించాల్సిన వివరాలతో కూడిన నమూనా పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆలయాల అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

సమావేశంలో వాసవ్య మహిళా మండలి ప్రెసిడెంట్ డా. బి.కీర్తి, ఎండోమెంట్ ఏసీ షణ్ముఖ నటరాజన్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత ఖరీఫ్ సీజను చివరి దశకు చేరింది. అయినా రైతులకు కష్టాలు తప్పడం లేదు. ప్రధానంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఖరీఫ్ సాగు ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఈ సీజన్లో వరి సాగుతో పాటు పత్తి, మొక్కజొన్న వంటి పంటలసాగు గణనీయంగా జరిగింది. ఈనెలాఖరు నాటికి సాగు టార్గెట్ దాటే అవకాశం ఉంది. సకాలంలో వర్షాలు రాక నాట్లు జాప్యం జరిగినా, తదుపరి కురిసిన వానలతో ఖరీఫ్సాగు జోరందుకుంది. అయితే మళ్లీ భారీవర్షాలు, వరదలతో వేసిన పంట దెబ్బతినడంతో కొందరురైతులు మళ్లీ రెండోసారి విత్తులు నాటారు. వానాకాలం ప్రారంభంలో మే నెలలో వర్షాలు కురిసినప్పటికీ, ఆ తర్వాత నెలన్నర రోజుల పాటు వానలు ముఖం చాటేయడంతో సాగు మందగించింది. జూన్లో వర్షాలు సరిగా కురువక పంటల సాగుకు ప్రతికూలంగా మారాయి. జులై నెలాఖరు, ఆగస్టు ప్రారంభం నుంచి కురుస్తున్న వర్షాలు పంటలకు ప్రాణం పోశాయి. ఈనేపథ్యంలో ఖరీఫ్ సీజను గాను కొన్ని పంటల సాగు ఆశాజనకంగా సాగుతుండగా, మరికొన్ని పంటల పరిస్థితి నిరాశను కలిగిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో అతివృష్టి, మరికొన్నిప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ పంటల సాగు అనుకున్నంత మేర ఫలితాలను ఇస్తాయాలేదా అనేది సందిగ్ధమే అవుతోంది. దీనికి తగినట్లుగా ఇటీవల కాలంలో లేనటువంటి సమస్య ఖరీఫ్ రైతులను వెంటాడుతోంది. ప్రధానంగా యూరియా కొరత రైతులను వేధిస్తోంది. సకాలంలో పంటలకు అవసరమైన యూరియా లభ్యం కాక అన్నదాతల పరిస్థితి ఇప్పటికీ దయనీయగా ఉంది. కొన్నిచోట్ల ఒక్కోబస్తా, రెండేసి బస్తాలు యూరియా సరఫరా చేస్తున్నా, అది సాగు చేసిన పంటలకు సరిపోక రైతుల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. రాత్రి, పగలుయూరియా కోసం సహకార సంఘాలు, ఫెర్టిలైజర్ షాపులు, ఇతర విక్రయ కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.

# సగటు రైతును వీడని ఖరీఫ్ కష్టాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారు. వర్షాభావ పరిస్థితులు, భారీ వర్షాలకు తోడు, యూరియా కొరతతో ఖరీఫ్ కష్టాలు అన్నదాతలను వెంటాడుతున్నాయి. తెలంగాణలో ఈ వానాకాలంలో సాగు 1.27 కోట్ల ఎకరాలకు చేరింది. ఈ సీజన్లో సాధారణ సాగులక్ష్యం 1.34కోట్ల ఎకరాలు కాగా, ఇప్పటికే 96శాతం లక్ష్యం సాధించిందని వ్యవసాయశాఖ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో స్పష్టం చేసింది. ఈ వానాకాలం సీజన్ లో సాగైన పంటల్లో వరి 62.27 లక్షల ఎకరాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తరువాత పత్తి పంట 45.47 లక్షల ఎకరాలతో రెండో స్థానంలో ఉంది. రికార్డు స్థాయిలో మక్కలు 6.27లక్షల ఎకరాలు, కంది 4.78 లక్షల ఎకరాలు, సోయా 3.62 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. పెసర 61వేల ఎకరాలు, జొన్న 34,611ఎకరాల్లో సాగు కాగా, మినుములు 23వేల ఎకరాలు, ఇతర పంటలు 30వేల ఎకరాల్లో సాగయ్యాయి. ఇక వానకాలం సాగులో రాష్ట్రంలో 10.50 లక్షల ఎకరాలతో నల్గొండ టాప్లో నిలిచింది. ఈ జిల్లాలో 5.50 లక్షల ఎకరాల్లో పత్తి, 4.84 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. అలాగే, 7.28 లక్షల ఎకరాలతో సంగారెడ్డి రెండో స్థానంలో, 6.27లక్షల ఎకరాలతో ఖమ్మంజిల్లా మూడో స్థానంలో ఉంది. ఆ తరువాత ఆదిలాబాద్ 5.79 లక్షల ఎకరాలతో నాలుగో స్థానంలోఉండగా ఆ తరవాత స్థానాల్లో నిజామాబాద్ (5.52 లక్షల ఎకరాలు), సూర్యాపేట (5.43 లక్షల ఎకరాలు), కామారెడ్డి (5.43 లక్షల ఎకరాలు), 5.37 లక్షల ఎకరాలతో వికారాబాద్ జిల్లాలు వరుస స్థానాల్లో నిలిచింది. కాగా ఈ ఖరీఫ్ సీజనులో రాష్ట్రంలోని 21 జిల్లాల్లో ఎక్సెస్ వర్షపాతం చూస్తే జులై 20 వరకు 25 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదవడంతో సాగు వెనకబడింది. విత్తనాలు, మొలకలు ఎండిపోవడంతో రైతులు దిగ్భ్రాంతికి గురయ్యారు. అయితే, జులై నెలాఖరు నుంచి కురిసిన వానలు సాగు పుంజుకునేలా చేశాయి. గత నెల రోజుల్లోనే పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలోని పంటలు సాగయ్యే 32 జిల్లాల్లో 21 జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదు కాగా, మరో 11 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. ఫలితంగా దాదాపు అన్ని జిల్లాల్లో పంటల సాగు 100 శాతానికి చేరువైయ్యాయి. 10 జిల్లాల్లో వందశాతం సాగును దాటేశాయి. అయితే ఇటీవల కురిసన వర్షాలు రైతుల్లో ఆశలు రేకెత్తించగా, సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉందనేది వ్యవసాయశాఖ అంచనా. మరోపక్క ఈ ఖరీఫ్ సేద్యానికి 9.80లక్షల టన్నుల యూరియా అవసరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది.



కేంద్రం 9.8లక్షల యూరియా కేటాయించింది. ఈ ఖరీఫ్లో ఆగస్టు నాటికి కేంద్రం నుంచి 8.32 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 5.12 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. అలాగే ఏప్రిల్ 1.70 లక్షల టన్నులు, మే 1.60 లక్షలు, జూన్లో1.70లక్షలు, జులైలో 1.60లక్షలు, ఆగస్టులో 1.70 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీనుండి రాష్ట్రానికి అత్యధిక శాతం యూరియా రావాల్సి ఉంది. సాంకేతిక కారణాలు, రిపేర్లతో మూడు సార్లు షట్డౌన్ అయింది. దీంతో ఆగస్టు వరకు 1.69లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 1.06లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. రామగుండం ఫ్యాక్టరీ సక్రమంగా పనిచేయక పోవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమనేభావన ఉంది. మరోపక్క ఆంధ్రప్రదేశ్లో ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకు 8.21 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేశారు. ఈ సీజనుకు రాష్ట్రానికి 6.22 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. ఇది గతసంవత్సరం కన్నా 10,138 టన్నుల తక్కువ. గత సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 4,69,297 టన్నులు సరఫరా కాగా, ఈ ఏడాది 3,72,246 టన్నుల మాత్రమే కేంద్రం నుండి సరఫరా జరిగింది. రాష్ట్రానికి యూరియా కోత 96 వేల టన్నులకు పైగా ఉంది. ఆగస్టుకి 1 లక్షా 30 వేల టన్నుల యూరియా కేంద్రం సర ఫరా చేయాల్సి ఉండగా, అందింది మాత్రం 49, 485 టన్నులు మాత్రమే. ఆగస్టు నెల కోటాలో ఇంకా కేంద్రం నుంచి 81 వేల టన్నులు రావాల్సిన దానిలో 53 వేల టన్నులు కేంద్రం విడుదల చేసినా ఇంకా 28వేల టన్నులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. దీన్ని గమనిస్తే అదనంగా కేంద్రం యూరియా కేటాయింపు ఎక్కడా కనిపించడం లేదు. 53వేల కేటా యింపుల్లో కూడా కాకినాడ పోర్టు నుండి 17,293 టన్నులు దిగుమతి చేసుకోవటానికి మాత్రమే కేంద్రం జిఒ విడుదల చేసింది. ఇక యూరియా సరఫరాలో ప్రభుత్వాల నిర్లక్ష్య పంట దిగుబడులపై ప్రభావం చూపిస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం నెలకొన్న యూరియా కొరత కారణంగా పత్తి, వరి దిగుబడి 20 నుంచి 30 శాతం తగ్గే అవకాశం ఉన్నదని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. యూరియా కొరత ఇలాగే కొనసాగితే దిగుబడులు 40 శాతం తగ్గినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెప్తున్నారు. ఈ రెండు పంటలకు సకాలంలో యూరియా వేస్తే పంట ఏపుగా పెరిగి దిగుబడికూడా పెరుగుతుంది. లేదంటే సమ స్యలు తప్పవని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పైరు ఎర్రబారడంతో పాటు చీడపీడలు పీడిస్తాయని చెప్తున్నారు. దీనికి తోడు యూరియా కొరతతో ఒకవైపు దిగుబడి తగ్గే ప్రమాదం ఉండగా, మరోవైపు రైతులకు చీడపీడల నివారణ ఖర్చు పెరుగుతున్నది. రెండురాష్ట్రాల్లో ఎకరానికి 23నుంచి 25 క్వింటాళ్ల ధాన్యం ఉత్పత్తి అవుతున్నది. యూరియా కొరత కారణంగా దిగుబడి 30 శాతం తగ్గితే దాదాపు ఏడు క్వింటాళ్ల దిగుబడి తగ్గే అవకాశం ఉంది. అదే జరిగితే ఒక్కో రైతు ఎకరాకు సగటున రూ.17 వేల వరకు నష్టపోతాడు. దిగుబడి తగ్గితే రైతు ఆదాయంలోనూ కోత పడుతుంది. దీనికి తగినట్లుగా చీడపీడల నివారణకు గాను రైతులు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఇదే సమయంలో ఇటీవల రెండు రాష్ట్రాల్లో వర్షబీభత్సం అన్నదాతలకు అపారనష్టాన్ని మిగిల్చింది. ఎక్కడికక్కడ వరదనీటిలో పంటలు కొట్టుకుపోయాయి. పలుచోట్ల పంటపొలాల్లో ఇసుక మేటలు వేశాయి. వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. దీంతో తెలంగాణ వ్యాప్తంగా సుమారు 4.10 లక్షల ఎకరాల్లోని పంటలకు నష్టంజరగ్గా నిబంధనల ప్రకారం ప్రభుత్వం 2.50 లక్షల ఎకరాలే దెబ్బతిన్నట్లు గుర్తించింది. దీంతో వేలాది మంది రైతులకు తీరని నష్టం మిగిలింది. దెబ్బతిన్న పంటల్లో 1.80 లక్షల ఎకరాల్లోని పత్తి చేలు నీట మునిగాయి. అలాగే మరో 1.30 లక్షల ఎకరాల్లో వరిచేలు వరద ముంపునకు గురైంది. ప్రధానంగా రాష్ట్రంలోని మెదక్, సంగారెడ్డి, నల్లగొండ, కొత్తగూడెం, జనగాం, మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట్, ములుగు, ఖమ్మం, నాగర్కర్నూల్, మహబూబ్నగర్, హన్మకొండ తదితరజిల్లాల్లో అత్యధికంగా పంటలు నీట మునిగాయి. ఒక్క ఖమ్మం జిల్లాలోనే 5లక్షలకుపైగా ఎకరాల్లో పంట నీట మునిగింది. వాగులు, వంకలు, చెరువులు, కాల్వలు పొంగిపొర్లడంతో పొలాల్లోకి భారీగా నీరు వచ్చిచేరింది. పత్తి, మిరప, వరి, మొక్కజొన్న, కూరగాయల తోటలకు వర్షాలు, వరదలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అలాగే ఆంధ్రప్రదేశ్లో గత నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా వరి, పత్తి, చెరుకు, మొక్కజొన్న వంటి పంటలకు గణనీయమైన నష్టంజరిగింది. పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాల్లోని లోతట్టుప్రాంతాలు నీట మునగడంతో పాటు, కొన్ని చోట్ల పంట పొలాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఆగస్టు 18, 19 తేదీల్లో కురిసిన భారీ వర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. ●

---

తమిళనాడు

కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే పిల్లలు పుడతారంటారు. తమిళనాట బిజెపి ప్రస్తుతం అదే అభిప్రాయంతో కనిపిస్తోంది. సిపి రాధాకృష్ణన్ గతవారం ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత నుంచి బిజెపిలో ధీమా మరింతపెరిగింది. రాష్ట్రానికి చెందిన బిజెపి సీనియర్ నేత అయిన రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఉండడం వల్ల విజయావకాశాలు మెరుగుపడ్డాయనే పార్టీ నేతలంతా భావిస్తున్నారు. యేడాదిలోగా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రానికి చెందిన నేత ఉపరాష్ట్రపతిగా ఉంటే పార్టీకి ఆ భరోసాయే వేరు. ఆ ప్రభావం అనేక విధాలుగా కనిపిస్తుంది. రాష్ట్రంలో బిజెపి పరిస్థితి ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉంది. సీనియర్ లీడర్లు చాలా కొద్దిమందే ఉన్నారు. అన్నాడిఎంకెతో పొత్తు కొనసాగిస్తున్నది కానీ 2021, 24 ఎన్నికల్లో ఆ పొత్తు వల్ల ఎలాంటి ప్రయోజనం లభించక పోవడంతో ప్రస్తుతం దోలాయమానంలో పడింది. అందుకు ప్రధాన కారణం అన్నాడిఎంకె పరిస్థితి కూడా క్షీణ దశలో ఉండడమే. గతంలో ఎమ్జీఆర్, జయలలిత వంటి కీలకనేతలెందరో ముఖ్యమంత్రులైన అన్నాడిఎంకెలో ప్రస్తుతం ఓ పది సీట్లు గెలిపించగల నేతలు కూడా కరవవడంతో ఆ పార్టీతో పొత్తువల్ల తమకు ఎలాంటి ప్రయోజనం ఉండదనే భావిస్తున్నా పొత్తు మాత్రం కొనసాగుతోంది. బిజెపి అధిష్ఠానం తమిళనాడుపై దృష్టిని కేంద్రీకరించి అధికారంలోకి రావడానికి అవసరమైన పావులు కదుపుతోంది. ప్రధాని మోడీ కూడా తనదృష్టిని, శక్తిని తమిళనాడుపైనే ఎక్కువ కేంద్రీకరించారని ఆయన ఇటీవల రాష్ట్రానికి చేసిన పర్యటనలు, ప్రకటించిన నిధులను చూస్తే స్పష్టమవుతుంది. దక్షిణాదిలో ప్రధానంగా ఏపిలో ఎన్డీయే ప్రభుత్వం ఉంది. అయితే అక్కడ టిడిపి, జనసేన తర్వాత నిలబడవలసిందే. తెలంగాణలో అంతర్గతంగా విపక్ష బిఆర్ఎస్తో సాన్నిహిత్యం పెంచుకున్నదనీ, అందుకే సీట్లు పెరిగాయనీ అంటారు. ఇక మెరుగుపడవలసింది తమిళనాడు లోనే. అధికారంలోకి వచ్చినా రాకపోయినా వచ్చేయేడు జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో కీలక రాజకీయ శక్తిగా మారాలని మాత్రం బిజెపి భావిస్తున్నదనడానికి రాధాకృష్ణన్ను ఉపరాష్ట్రపతి చేయడమే బలమైన ఉదాహరణగా చెప్పవచ్చు.

# కలిసొచ్చే కాలానికి..

**ఎ.వి.వి ప్రసాద్**

ఆయన గెలుపు ఫలితం వెలువడగానే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడైన కె అణ్ణామలై చేసిన ప్రకటన చూస్తే ఎలాంటి వ్యూహంతో వారు కదులుతున్నారో అర్థమవుతుంది. రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఉండగా బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. తమనాయకుడు ఉపరాష్ట్రపతి అయ్యారనే ఆనందంలో ఆయన అలాంటి ప్రకటనచేసిఉండవచ్చు కానీ బిజెపికి అంతటి 'శక్తి సామర్థ్యాలు' ఉన్నాయా? అనే సందేహం కూడా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆ పార్టీకి రాష్ట్రంలో 2.6 శాతం ఓట్లు మాత్రమే ఉన్నాయి. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన సీట్లు కూడా 4మాత్రమే. అన్నాడిఎంకె 66సీట్లు సాధించడంతో, పిఎంకె వంటి పార్టీలతో కలుపుకొని



సిపి రాధాకృష్ణన్

ఎన్డీయె కూటమి మొత్తం 76సీట్లు సాధించగలిగింది. అదే సమయంలో 133 సీట్ల డిఎంకె తో కలిపి ఆ కూటమికి మొత్తం 162సీట్లు లభించాయి. అంటే డిఎంకె కూటమి సమీపంలోకి కూడా ఎన్డీయే కూటమి రాలేకపోయింది. డిఎంకె కూటమిలో కాంగ్రెస్, ఎండిఎంకె, వామపక్షాలు ఉండడంతో సీట్లుకూడా వారికి అధికంగానే వచ్చాయి. అయితే చీలికలు పీలికలుగా ఉన్న అన్నాడిఎంకెతో పొత్తు వల్ల వాస్తవానికి గత ఎన్నికల సీట్లు కూడా ఈసారి వచ్చే అవకాశం లేదనే వాదన వినిపిస్తోంది. అందుకే కొత్తపార్టీ, ప్రజల్లో విశేషాదరణ గల సినీనటుడు విజయ్ సారథ్యంలోని టివికెను తమ కూటమి లోకి ఆకర్షించేందుకు బిజెపి గట్టిగా ప్రయత్నిస్తోంది. ఆ ప్రయత్నం ఫలిస్తే ఎన్డీయే విజయావకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పవచ్చు. కానీ ఒంటరిగానే బరిలోకి దిగుతామని విజయ్ అంటున్నారు. ఎన్నికల వాతావరణం ఏర్పడేసరికి ఆయన అభిప్రాయం మారినా మారవచ్చు. ప్రత్యక్షంగాపొత్తు ఉన్నాలేకపోయినా పరోక్ష మద్దతు అయినాటివికె నుంచి బిజెపికి లభించగలదని పరిశీలకులు భావిస్తున్నారు. అలా విజయ్తో చేతులు కలిపితే బిజెపికి అధికార అవకాశాలు కూడా పెరుగుతాయి. అది విఫలమైతే బిజెపివద్ద 'ప్లాన్ బి' కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మొదటి నుంచి ఆరెస్సెస్లో బలమైన నేతగా ఎదిగిన రాధాకృష్ణన్కు తమిళనాడులోని గౌండర్ కమ్యూనిటీలో చాలా ఆదరణ ఉంది. ఇంతకుముందు గవర్నర్గా బిజెపి రాష్ట్రాల మధ్య సమన్వయకర్తగా కూడా ఆయన ఉన్నారు. మంచి వాగ్ధాటి ఉన్న రాధాకృష్ణన్ పిలుపు ఇస్తే గౌండర్ కమ్యూనిటీతోపాటు ఇతర ఒబిసి వర్గాల్లోకూడా ఎక్కువ ప్రభావమే ఉంటుందనీ, తద్వారా ఓట్లశాతం బాగా పెరుగుతుందనీ బిజెపి భావిస్తోంది. కనీసం 10, 15 శాతానికి ఓట్లు పెంచుకోగలిగితే సీట్లసంఖ్య బాగా పెరుగుతుంది గనుక అధికారానికి దగ్గరవుతుంది. అప్పుడు విజయ్ వంటి పార్టీల మద్దతుతోనైనా అధికారంలోకి వచ్చేఅవకాశం ఉంటుంది. అన్నాడిఎంకెలోని చీలిక వర్గంనేత, మాజీముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం సొంతపార్టీ పెట్టేఆలోచన చేస్తుండటంతో ఆయన మద్దతు కూడా ఉపయోగించుకొని చక్రం తిప్పేందుకు బిజెపి వ్యూహరచన చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఏదిఏమైనా ఈ ఎత్తుగడలన్నీ ఫలించడానికి రాధాకృష్ణన్ సహకారం పూర్తిగాఉంటుందనీ, ఆయనను ఉపరాష్ట్రపతిని చేయడానికి అది ఒకబలమైన కారణమనీ అంటున్నారు. అన్నాడిఎంకె మాజీనేత టిటివి దినకరన్ నాయకత్వంలోని ఎఎంఎంకె పార్టీని తిరిగి కూటమిలోకి రప్పించే యత్నాలను కూడా బిజెపిచేస్తోంది. దానికి కూడా రాధాకృష్ణన్ సహకారం ఉంటుందను కొంటున్నారు. శశికళసహా అన్నాడిఎంకెలోనిమాజీ నేతలందరినీ తిరిగి రప్పిస్తే విజయావకాశాలు బాగా పెరుగుతాయని బిజెపి భావిస్తోంది. ఈ సమీకరణలన్నిటికీ రాధాకృష్ణన్ చాలా ఉపయోగపడతారని వారిఉద్దేశం. రాధాకృష్ణన్సేవలువారికి ఏమేరకు ఉపయోగపడతాయో చూడాలి. ●

---

నేపాల్

ప్రపంచంలోని కొన్ని దేశాల్లో స్థానికతపై ఉద్వేగం, మా ఉపాధి మాకే కావాలంటూ నిరసనలు, స్థానికులకే ప్రాధాన్యం అన్న చందాన మరోదేశం ఇలా ఎవరి సమస్యలతో వారు సతమతం అవుతూ భూగోళాన్ని హింసాత్మకంగా మార్చేసారు. మూడేళ్లగా సాగుతున్న ఉక్రెయిన్ యుద్ధం ఇప్పటికీ కొలిక్కిరాలేదు. పొరుగననే ఉన్న చైనా, పాక్లు సందు దొరికితేచాలు ఎక్కడ చొరబడదామా అన్న ఆలోచనలే. వీటికి భిన్నంగా ఇప్పుడు చిన్న హిమాలయ దేశం నేపాల్లో ఉవ్వెత్తున ఎగిసి పడిన జెన్జడ్ ఉద్యమం చివరకు ప్రభుత్వాన్నే కూలదోసింది. ప్రధాని కెపిశర్మ ఓలి రాజీనామా చేయడంతోపాటు పార్లమెంటురద్దుకు సైతం దారితీసింది. సామాన్య మధ్యతరగతి జీవనప్రమాణాలు మెరుగుకోసం శ్రమిస్తుంటే పాలకుల వారసులు మాత్రం అవినీతి సొమ్ముతో విలాసజీవితాలు అనుభవిస్తున్నారంటూ ఉద్యమకారులు ఆందోళన లేవనెత్తారు. నెపోకిడ్పేరిట లేచిన ఈఉద్యమం చివరకు పార్లమెంటు, మంత్రులు ప్రభుత్వ కార్యాలయాలను సైతం దగ్ధం చేసింది. సైన్యం రంగంలోకి దిగినా పట్టువిడవని విద్యార్థి, యువలోకం కొత్తప్రభుత్వం రావాలని, ఎన్నికలు జరగాలన్న పట్టుదలతోనే నిరసన కొనసాగించారు. మొత్తం 51మందివరకూ చనిపోగా 1300 మందికిపైగా తీవ్ర గాయాలపాలై వివిధ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. అయినా కూడా ఈ జెన్జెడ్ నెపోకిడ్ వ్యతిరేక ఉద్యమాన్ని కొనసాగించింది. నేపాల్లోని వివిధజైళ్ల నుంచి పదివేలమందికిపైగా ఖైదీలు కూడా పరారయ్యారు. వారిని అదుపుచేసేందుకు సరిహద్దుల్లో అప్రమత్తం అయిన దేశాల భద్రతా దళాలు కొందరిని పట్టుకుని అప్పగించాయి. సైన్యంపై తిరగబడిన కొందరిపై నేపాల్ సైన్యం కాల్పులు జరపక తప్పలేదు. వీరిలో రాజకీయ ఖైదీలతో పాటు ప్రమాదకరమైన నేరాలు చేసిన ఖైదీలు కూడా ఉన్నారు. ఇది దేశానికి ముప్పు అని భావించడంతోనే సైన్యం రంగంలోకి దిగి ఎక్కడికక్కడ కట్టడి కార్యాచరణ అమలుచేసింది. రాను రాను ఉద్యమం తారస్థాయికి చేరుకుంటుండటంతో పాలకులు మెట్టుదిగి జెన్జడ్ సూచించిన సుశీలా కర్కినే ప్రధానిని చేయాలన్న డిమాండ్కు తలొగ్గడం వంటి పరిణామాలు చకచకా జరి

# అవినీతిరహిత పాలనకు అడుగులు!

**గన్ని మోహన్**

గాయి. అవినీతి మరకలులేని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కర్కిని ఎంపికచేసి ఆమె ఆధ్వర్యంలోనే తాత్కాలిక ప్రభుత్వం కొనసాగించాలని పట్టుబట్టారు. యువత డిమాండ్లకు దిగివచ్చిన ప్రభుత్వం అప్పటికప్పుడు రాత్రిపొద్దుపోయాక రాష్ట్ర పతిభవన్లో కర్కిచేత ప్రమాణ స్వీకారం చేయించింది. పరిమిత కేబినెట్తో అత్యవసర సమా వేశం నిర్వహించి ముందు పార్లమెంటును రద్దుచేయడం ఆతర్వాత వచ్చే ఏడాది మార్చిలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ప్రకటించడం చకచకా జరిగిపోయాయి. దీనితో ఉవ్వెత్తున ప్రజ్వరిల్లిన హింస ఒక్కసారిగా శాంతించింది. దీనికంతటికీ ప్రధాన మూలం సుశీల కర్కిని ఎంపిక



సుశీలా కర్కి

చేయడమే. అభిశంసన తీర్మానాన్ని సైతం అధిగమించి పదవీ విరమణ వరకూ కొనసాగిన ఏకైక మహిళా ప్రధాన న్యాయమూర్తిగా పేరున్నసుశీల కర్కి ఆనాటి నేపాల్ సమాచార మంత్రినిసైతం జైలుకు పం పించేందుకు వెనుకాడలేదు. ఆమె చీఫ్జస్టిస్గా కొనసాగిన కాలంలో నేపాల్లో అవినీతి రాజ్యమేలింది. అవకతవకల పాలనలతో అట్టుడికిన నేపాల్లో అవినీతిపై ఆమె రాజీలేని వైఖరిని కొనసాగించారు. పాలక నేతలతో సన్నిహిత సంబంధంఉన్న కుటుంబం నుంచే వచ్చినప్పటికీ కర్కికి రాజకీయ నేపథ్యం ఏమీలేదు. న్యాయ వ్యవస్థలో ఆమె అవలంభించిన వైఖరే ఆమెకు పేరుప్రతిష్టలు తెచ్చిపెట్టింది. ఆనాడు అధికారం లోని నేపాలి కాంగ్రెస్ సిపిఎన్ మావోయిస్టు సెంటర్ ఆధ్వర్యంలో ఆమెపై పదవీచ్యుతి తీర్మా నం ప్రవేశపెట్టారు. అవినీతినిరోధకశాఖ చీఫ్ను అవినీతి ఆరోపణలపై ఆమె తొలగించాలని తీర్పుచెప్పడం పాలకులకు సుతరామురుచించ లేదు. ఈప్రతిపాదన ఏకపక్షంగానే సాగి ఆమెను సస్పెండ్ చేసేంతవరకూ దారితీసింది. అయితే ప్రభుత్వ చర్యలు కొరివితో తలగోక్కు నట్లయింది. పెద్దఎత్తున దేశవ్యాప్తంగా నిరసనలు ఎగిసిపడ్డాయి. న్యాయవ్యవస్థ స్వతంత్రత, స్వయం ప్రతిపత్తిని పరిరక్షించుకోవాలంటూ పెద్దఎత్తున ఆందోళన సాగడంతో సుప్రీంకోర్టు సైతం జోక్యం చేసుకోక తప్పలేదు. ఫలితంగా ఆమెపై చేపట్టిన అభిశంసన చర్యలు వెనక్కుపోయాయి. ఆమె సస్పెన్షన్ కూడా కొద్దివారాల్లోనే రద్దయి కర్కి తిరిగిసుప్రీం కోర్టు చీఫ్జస్టిస్గా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత నెలరోజులకు అంటే 2017 జూన్లో ఆమె పదవీ విరమణ చేసారు. ఆమె వెలువరించిన కీలక తీర్పులు పాలకప్రతినిధులకు నిద్ర లేకుండాచేసాయి. ఆనాటి సమాచారమంత్రి జయప్రకాష్ ప్రసాద్ గుప్తాను ఒక అవినీతికేసులో శిక్ష విధించడం అప్పట్లో సంచలనం కలిగించింది. మడమతిప్పని వైఖరితో ఉన్న సుశీలకర్కి అయితే ప్రస్తుత అవినీతి ఊబిలో చిక్కుకున్న నేపాల్ను గాడిలో పెట్టగలరన్న నమ్మకం ఈ జెన్జెడ్లో బలంగా నాటుకుపోయింది. భారత్లోనే చదువుకున్న కర్కి బనారస్ హిందూ వర్సిటీలో ఉన్న సమయంలోనే సహచర విద్యార్థిగా ఉన్న దుర్గాప్రసాద్ సుబేదిని వివాహం చేసుకున్నారు. అయితే ఆనాటి రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో విమానం హైజాక్ కేసులో ఆయన పాలుపంచుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. రెండేళ్ల భారత్లో జైలు జీవితం తర్వాత నేపాల్కు వెళ్లిపోయిన తర్వాత సుబేది ఇకపై వార్తల్లోకి రాలేదు. ఈకేసులోకూడా సుశీలాకు ఎలాంటి మరకలు అంటకపోవడం విశేషం. మొత్తంగా చూస్తే దశాబ్దాల తరబడిజరిగిన అవినీతి పాలనకు వ్యతిరేకంగా ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా జరిగే అవినీతి రహిత పాలనవైపు హిమాలయ దేశం అడుగులు వేస్తోందని చెప్పవచ్చు. ఈక్రమంలో ప్రధానిగా సుశీల కర్కి పాలనతీరు, రాజీలేని ధోరణి, సంస్కరణలే ఇప్పుడు నేపాల్ భవిష్యత్తుకు దిక్సూచి అవుతాయని నిస్సందేహంగా చెప్పుకోగలం. ●

---

# అమెరికా ఆధిపత్యం అంతరించబోతోందా?



సుంకవల్లి సత్తిరాజు

వాణిజ్య పరమైన సుంకాలతో భారత్ను ఇబ్బంది పెడుతున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ప్రస్తుతం దిక్కుతోచని పరిస్థితుల్లో, స్వీయరక్షణలో పడి, డ్యామేజ్ కంట్రోల్ కోసం ప్రయత్నాలు చేస్తున్న సూచనలు కానవస్తున్నాయి. భారత్తో వాణిజ్య ఇబ్బందులు తొలగించుకుంటానని, మోడీ తన మిత్రుడంటూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ సరికొత్త రాగం ఆలపిస్తున్నారు. ఇదే సందర్భంలో భారత్పై నూరు శాతం వాణిజ్య సుంకాలు విధించాలని యూరోపియన్ దేశాలను రెచ్చగొట్టడం ట్రంప్ నిలకడ లేని మనస్తత్వానికి నిదర్శనం. ఇటీవల జరిగిన షాంఘై సహకార సదస్సు అగ్రరాజ్యమైన అమెరికాకు కంటిమీద కునుకు లేకుండా చేసిన మాట వాస్తవమని చెప్పడానికి డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలే నిదర్శనం. ట్రంప్ ఆగ్రహానికి, అసహనానికి, అనుమానానికి, అభద్రతకు, భయానికి అమెరికన్ ఆల్ట్టెక్ సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ ట్రూత్సోషల్ ప్రత్యక్ష నిదర్శనంగా మారింది. భారత్నుఅనేక ఇబ్బందులు పెట్టి, అవమానించి, ట్రేడ్వార్ సాగించిన ట్రంప్ ఇప్పుడు భారత్పై సానుభూతి చూపించడం విడ్డూరం. భారత్, రష్యాలు చైనా చీకటి వ్యూహంలోకి నెట్టబడ్డాయన్న శ్వేతసౌధ విహారి ఆవేదనలో ఎన్నో అర్థాలు ఇమిడి ఉన్నాయి. భారత్, రష్యాలు అమెరికాకు దూరమయ్యాయంటూ ఒక వైపు ఆవేదన వ్యక్తంచేస్తూనే, మరో వైపు భారత్, రష్యాలపై అక్కసు వెళ్లగక్కడం ట్రంప్లోని పరస్పర వైరుధ్య భావాలను, మానసిక వత్తిళ్లను ప్రస్ఫుటం చేస్తున్నాయి. రష్యా, ఇండియాలు అమెరికాను విడిచి పెట్టడం బాధాకరమంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యల్లోని చిత్తశుద్ధిని శంకించవలసిందే. నియంతలతో కలవడం మోడీ చేసిన తప్పిదమంటూ, సిగ్గు చేటంటూ డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదం. ఉక్రెయిన్ రష్యా యుద్ధాన్ని ఆపుతానంటూ ఇటీవల అలాస్కాలో పుతిన్కు రాచమర్యాదలతో స్వాగతం చెప్పినప్పుడు, పుతిన్ తన స్నేహితుడంటూ వల్లె వేసినప్పుడు పుతిన్ నియంత అని ట్రంప్కు తెలియదా? అమెరికాకు అత్యంత ఆప్త దేశమైన ఖతార్ పై ఇజ్రాయిల్ వైమానిక దాడులతో విరుచుపడి, విధ్వంసానికి పాల్పడితే తనకు ఏమీ తెలియదన్నట్టుగా మాట్లాడడం ట్రంప్ విశ్వసనీయతను ప్రశ్నిస్తున్నది. ఎన్నికలు జరపకుండా, యుద్ధం పేరుతో ఎమర్జెన్సీ విధించి పాలన సాగిస్తున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఏ కోవకు చెందిన వాడో ట్రంప్ చెప్పగలరా? ఉగ్రవాదులను భారత్ పై ఉసిగొల్పుతూ, తాను తలచుకుంటే సగం ప్రపంచాన్ని అణ్వాయుధాలతో భస్మీపటలం చేస్తానన్న పాక్ ఆర్మీ ఛీఫ్ అసిమ్ మునీర్ను వైట్హౌస్కు ప్రత్యేక అతిథిగాఆహ్వానించి, అతనితో కలిసి విందారగించిన ట్రంప్ భారత్కు నీతివచనాలు చెప్పడంలో ఎలాంటి ఔచిత్యం కానరావడం లేదు. భారత్ విషయంలో ట్రంప్ ఏ విషయంలోను పరిణితి గల రాజకీయవేత్తగా ప్రవర్తించలేదు. పాక్ వేడుకుంటేనే కాల్పుల విరమణకు అంగీకరించామని భారత్ పదే పదే స్పష్టం చేస్తున్నా, ట్రంప్ మాత్రం తన బెదిరింపులతో, మధ్యవర్తిత్వంతో భారత్ పాక్తో కాల్పుల విరమణకు అంగీకరించిందని, అణుయుద్ధం జరగకుండా తానే ఆపగలిగానని భారత్ను తక్కువ చేసి మాట్లాడడం, భారత్ను వాణిజ్య సుంకాల పేరుచెప్పి బెదిరించి, దారికి తెచ్చానని ప్రగల్భాలు పలకడం అమెరికా అధ్యక్ష స్థానానికున్న విలువను, స్థాయిని ట్రంప్ తగ్గించినట్టుగానే భావించాలి. ఆరు యుద్ధాలను ఆపానంటూ తనకు నోబెల్ శాంతి బహుమతి కావాలంటూ, ట్రంప్ చేస్తున్న ప్రకటనలు విడ్డూరంగా ఉన్నాయి. గాల్వాన్ సంఘటన తర్వాత భారత్ చైనాల మధ్య సుదీర్ఘ కాలం ద్వైపాక్షిక సంబంధాలు సంక్షోభంలో పడ్డాయి. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్కు వీటోహక్కు లేకుండా చైనా ఎప్పటికప్పుడు అడ్డుపడుతూనే ఉంది. కాని ప్రస్తుత పరిస్థితులు మారాయి. చైనా, భారత్ల మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటున్న పరిస్థితులపై డోనాల్డ్ ట్రంప్ నీళ్ళు చల్లి చల్లార్చడమే కాకుండా బద్ధ శత్రువులను మిత్రులుగా మార్చిన వైనం ఆశ్చర్యం కలిగించింది. సరిహద్దు వివాదాన్ని



పక్కన బెట్టి, ఇరుదేశాల మధ్య సఖ్యత, స్నేహం పెంపొందించుకోవాలని మోడీ, షీ జిన్పింగ్లు భావించడం శత్రువులు మిత్రులుగా మారుతున్న క్రమంలో జరుగుతున్న సకారాత్మక ప్రక్రియగా భావించవచ్చు. షాంఘై సదస్సులో మోడీ, పుతిన్, జిన్పింగ్ల స్నేహం చూసి ట్రంప్కు వెన్నులో వణుకు పుట్టింది. ట్రంప్ రెండవ సారి అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండే భారత్ను లక్ష్యంగా చేసుకుని భారత్ ఆర్థిక స్థిరత్వాన్ని, ఎదుగుతున్న భారత్ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి కుటిల ప్రయత్నాలు చేసిబలమైన భారత్ను దూరం చేసుకున్న మాటవాస్తవం. భారత్అమెరికా సంబంధాలు మెరుగుపడుతున్న దశలో, ట్రంప్కు మిత్రుడుగా మోడీ ప్రచారంలోకి వచ్చిన తరుణంలో అమెరికా అధ్యక్ష స్థానంలో కూర్చున్న ట్రంప్ ధోరణిలో మార్పు వచ్చింది. ట్రంప్ విజయానికి దోహదం చేసిన అమెరికాలోని ప్రవాస భారతీయులను సైతం ట్రంప్ ఆశ్చర్యానికి గురిచేసాడు. భారత్పై ప్రతీకార సుంకాలు విధిస్తూ, రష్యా నుండి చమురు కొనుగోలు చేయవద్దని ఆంక్షలు విధించడమే కాకుండా భారత్ పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించాడు. అమెరికా కంపెనీలు భారత్లో పెట్టుబడులు పెట్టవద్దని, భారతీయులను అమెరికా సాఫ్ట్వేర్ కంపెనీల్లో నియమించుకోవద్దని చెబుతూనే, భారత్లో సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్ను నెత్తిన పెట్టుకోవడం వంటి దుశ్చర్యలకు ట్రంప్ పాల్పడ్డాడు. 50శాతం సుంకాలతో భారత్ను ఇబ్బంది పెట్టాలన్న ట్రంప్ ఆలోచన బెడిసి కొట్టింది. ట్రంప్ ధోరణి పట్ల భారత్ విసిగి వేసారింది. షాంఘై సహకార సదస్సులో జిన్ పింగ్, పుతిన్ వంటి దిగ్గజాలతో మోడీ సుహృద్భావ వాతావరణంలో జరిపిన చర్చల పట్ల అమెరికా భీతిల్లింది. మారిన ప్రపంచ రాజకీయ పరిణామాల నేపథ్యంలో అమెరికా ఆధిపత్యానికి బ్రిక్స్ దేశాలు చరమగీతం పాడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. క్వాడ్ కూటమి ఎందుకు ఏర్పడినా, ఇదిచైనాకు వ్యతిరేకంగా ఏర్పడిన కూటమిగానే పేర్కొంటారు. ప్రస్తుతం అమెరికాతో భారత్కు తలెత్తిన విబేధాల దృష్ట్యా, చైనాతో భారత్ సంబంధాలు ఇటీవలి కాలంలో మెరుగైన దృష్ట్యా, ఇక క్వాడ్ కూటమి మనుగడ సాగిస్తుందా? చైనాకు వ్యతిరేకంగా పనిచేసే పరిస్థితి ప్రస్తుతం భారత్కు లేకపోవడంతో ఇక క్వాడ్ కూటమి నిరుపయోగంగా మారే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. మారిన వర్తమాన, రాజకీయ, వాణిజ్య, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో బ్రిక్స్ కూటమి బలపడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనాలతో ఏర్పడిన 'బ్రిక్' దక్షిణాఫ్రికా చేరికతో 'బ్రిక్స్'గా మారింది. ఆ తర్వాత యు.ఎ.ఇ, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, ఈజిప్టు దేశాల చేరికతోబ్రిక్స్ కూటమి 'బ్రిక్స్ప్లస్'గా రూపాంతరం చెందింది. సభ్య దేశాల మధ్య విభిన్న రంగాల్లో పరస్పర సహకారానికి, అభివృద్ధికి ఏర్పడిన బ్రిక్స్ కూటమి ప్రధానఉద్దేశ్యం ప్రపంచాన్ని శాసిస్తున్న అమెరికా డాలర్కు కళ్లెం వేయడమే. డాలర్కు ప్రత్యామ్నాయంగా నూతన కరెన్సీని రూపొందించాలన్న లక్ష్యం సమీప భవిష్యత్తులో సాధ్యపడవచ్చు. ట్రంప్ సాగిస్తున్న ట్రేడ్వార్పట్ల ఆగ్రహంతో ఉన్న పలుదేశాలు బ్రిక్స్ కూటమిలో చేరడానికి సంసిద్ధంగా ఉన్నాయి. బ్రిక్స్పట్ల ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. అమెరికా ప్రతీకార సుంకాలతో ఆగ్రహంగా ఉన్నవర్తమాన ప్రపంచవాణిజ్య పరిణామాల రీత్యా బ్రిక్స్ కూటమి బలోపేతం కావడం ఆవశ్యకమనే ధోరణి నెలకొంది. ఈ పరిణామాలు ట్రంప్కు మింగుడు పడడం లేదు. తలతో ట్రంప్ చేసిన వ్యాఖ్య లు హాస్యాస్పదంగా ఉన్నాయి. రష్యా, ఉత్తర కొరియాలు అమెరికాకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నాయంటూ పేర్కొనడం ట్రంప్లో ఏర్పడిన భయానికి అద్దం పడుతున్నాయి. ఒక అగ్రరాజ్యం ఇంతలా భయపడడం బహుశా ఇదే మొదటి సారేమో. భారత్తో కయ్యానికి కాలుదువ్వి, వాణిజ్య సుంకాలను పెంచిన ట్రంప్ అమెరికా వీసాల విషయంలో కూడా కఠిన నిబంధనలు విధిస్తున్నారు. ఇదే బాటలో ఆస్ట్రేలియా కూడా పయనిస్తున్నది. 27 దేశాలకు సభ్యత్వమున్న యూరోపియన్ యూనియన్ కూడా భారత్తో ట్రేడ్ డీల్ కుదుర్చుకోనుంది. అమెరికా మిత్రదేశాలు భారత్తో ద్వైపాక్షికవాణిజ్య సంబంధాలు కుదుర్చుకోవడానికి సంసిద్ధత వ్యక్తం చేయడం ట్రంప్కు శరాఘాతం. భారత్ ను బెదిరించాలనుకుని భంగపడిన అమెరికా ప్రస్తుతం నిస్సహాయ స్థితిలో ఉంది. ●

14-9Pg5.qxd:14-9Pg5.qxd 1/1/02 6:24 AM Page 1



# భారత్‌పై సుంకాలకు జీ7 దేశాలు సిద్ధం

## భారత్, చైనా సహా రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై భారీగా ఆంక్షలు

### అమెరికా ప్రతిపాదనకు ఆ దేశాలు అంగీకారం




**వాషింగ్టన్, సెప్టెంబరు 13:** రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై ఐరోపా సమాఖ్యతో పాటు, జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. దీనికి జీ7 దేశాలు అంగీకరించినట్లు తెలుస్తోంది. భారత్‌పై భారీగా టారిఫ్‌లు విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్లను జీ7 దేశాలు అంగీకరించినట్లు తెలిసింది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణకు రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై ఐరోపా సమాఖ్యతో పాటు, జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. ఈ టారిఫ్‌ల విధింపునకు తాజాగా జీ7 దేశాలు కూడా అంగీకరించినట్లు సమాచారం. జీ7 దేశాల ఆర్థిక మంత్రులు ఈ సుంకాల విధింపుపై చర్చించారు. ఈ విషయాలను అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ వెల్లడించారు. ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి వారంతా ముందుకురావాలని కోరారు. ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి నిజంగా కట్టుబడి ఉంటే రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ముందుకురావాలని యూఎస్ వాణిజ్య మంత్రి స్కాట్ బెసెంట్ పిలుపునిచ్చారని తెలిపారు. ఇందుకోసం మాస్కో నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై సుంకాలు విధించాలంటూ అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనలను ఉద్ఘాటించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామని జీ7దేశాలు ప్రకటించాయని తెలిపారు. ఉక్రెయిన్ రక్షణకు నిధులు సమకూర్చేందుకు స్తంభించిన రష్యా ఆస్తులను ఉపయోగించే విషయంపైనా సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. క్లిష్ట సమయంలో అమెరికాతో కలిసి ఈ దేశాలు కూడా నిర్ణయా త్మక చర్యలు చేపడుతాయని ఆశిస్తున్నామని వెల్లడించారు.

దీంతో భారత్, చైనాలపై సుంకాల విధింపునకు ఆయా దేశాలు కూడా సిద్ధమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా, రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య(ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జీ7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై 50 శాతం సుంకం విధించడం అంత తేలికైన విషయం కాదని డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. రష్యాపై చర్య తీసుకునేందుకు భారత్‌తో విభేదానికి తాము సిద్ధమయ్యామని అన్నారు. భారత్ రష్యాకు అతిపెద్ద చమురు వినియోగదారని తెలిపారు. ఆ దేశం నుంచి చమురు కొంటున్నారన్న కారణంతోనే నేను భారత్‌పై 50 శాతం సుంకం విధించానని, అది చాలా పెద్ద చర్య అని చెప్పారు. దీంతో భారత్‌తో విభేదాలు వచ్చాయని, అయినా తాను చర్య తీసుకున్నానని చెప్పారు. ఇలాంటి ఎన్నో పనులు చేశానని ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్‌పాక్ ఘర్షణ సహా ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య ఏడు యుద్ధాలను తాను నివారించినట్టు ట్రంప్ మళ్లీ పాత పాట పాడారు.



## జపాన్‌లో లక్షదాటిన శతాధిక వృద్ధుల జనాభా

### ప్రపంచ వ్యాప్తంగా 55వసారి జపాన్ రికార్డు

**టోక్యో, సెప్టెంబరు 13:** జపాన్ కొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఆ దేశంలో వంద ఏళ్లు దాటిన వృద్ధుల సంఖ్య లక్ష దాటినట్లు ప్రభుత్వం వెల్లడించింది. వరుసగా 55వ సంవత్సరం ఆ దేశం కొత్త రికార్డును నమోదు చేసింది. సెప్టెంబర్‌లో శతాధిక వృద్ధుల సంఖ్య 99,763 మందికి చేరుకున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి వెల్లడించారు. అయితే దీంట్లో 88 శాతం మంది మహిళలే ఉండడం గమనార్హం. అత్యధిక కాలం జీవిస్తున్న వారి సంఖ్య జపాన్‌లో అధికం. ఆ లిస్టులో జపాన్ టాప్‌లో ఉంటుంది. ప్రపంచంలోని అత్యంత వృద్ధ వ్యక్తి ఆ దేశంలో జీవిస్తున్నట్లు రికార్డులు ఉన్నాయి. చాలా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల జపాన్ ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తున్నారు. కానీ అక్కడ జనన రేటు తక్కువగా ఉన్నది. జపాన్ నివేదికల ప్రకారం ఆదేశంలో జీవిస్తున్న అత్యంత వృద్ధ వ్యక్తి వయసు 114 ఏళ్లు. యమటో కరియామాకు చెందిన ఆ మహిళను షిగికో కగ్వాగా గుర్తించారు. నారా సిటీకి శివారులో ఈ ప్రాంతం ఉంది. జపాన్ లెక్కల ప్రకారం అత్యంత వృద్ధ మగ వ్యక్తిని కియోటకా మిజునోగా గుర్తించారు. ఆయన వయసు 111 ఏళ్లు. ఇవాటా అతని స్వస్థలం. ఆరోగ్యశాఖ మంత్రి తకమారో పుఖోకా ఈ నేపథ్యంలో వృద్ధులకు కంగ్రాట్స్ చెప్పారు. 87,784 మంది మహిళలు, 11,979 మంది వృద్ధ పురుష జనాభా ఉన్నట్లు మంత్రి తెలిపారు. జపాన్‌లో సెప్టెంబర్ 15వ తేదీన వృద్ధ దినోత్సవం జరుపుతున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నుంచి ఆ వృద్ధులకు ఓ లేఖ, సిల్వర్ కప్ అందిస్తారు. ఈ ఏడాది 52,310 మంది పురస్కారానికి ఎంపికయ్యారు. 1963లో శతాధిక వృద్ధులను లెక్కింపు చేయడం మొదలుపెట్టారు. ఆ సమయంలో 153 మందివందేళ్లు దాటిన వాళ్లు ఉన్నారు. 1981లో ఆ సంఖ్య వెయ్యి దాటింది. 1998 నాటికి ఆ సంఖ్య పది వేలకు చేరుకున్నది. జపాన్‌లో ఒబెసిటీ కేసులు తక్కువ. రెడ్ మీట్ తక్కువగా తింటారు. ఎక్కువగా చేపలు, కూరగాయలు తింటారు. జపాన్ మహిళల్లో ఒబెసిటీ కేసులు మరీ మరీ తక్కువ. దాని వల్లే అక్కడ మహిళల్లో జీవిత కాలం ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగితా ప్రపంచ దేశాలన్నీ తమ డైయిట్‌లో షుగర్, ఉప్పుకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా జపాన్ మాత్రం భిన్నంగా ముం దుకె ళ్లింది. ఉప్పును తగ్గించి తీసుకోవాలని జపాన్‌లో ప్రచారం చేశారు.

కేవలం ఆహారం మాత్రమే కాదు జీవితంలో యాక్టివ్‌గా ఉండేందుకు ఎక్కు వగా వాకింగ్ చేస్తారు. ప్రజా రవాణా వ్యవస్థ మీద ఎక్కువగా ఆధారపడుతారు. జపాన్ వృద్ధ జనాభా లెక్కల్లో కొంత అవకతవకలు ఉన్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఫ్యామిలీ రిజిస్ట్రీల ప్రకారం జపాన్‌లో 2010 నాటికే సుమారు రెం డున్నర లక్షల మంది శతాధిక వృద్ధులు ఉం టారని అంచనా వేస్తున్నారు. కానీ వాళ్లు పెన్షన్ కోసం తప్పుడు లెక్కలు చూపి ఉంటారని కొం దరు భావిస్తున్నారు.

## లాడెన్ మీ దేశంలోనే హతమయ్యాడని మర్చిపోయారా?

### పాకిస్థాన్‌కు ఇజ్రాయెల్ కౌంటర్




**టెల్‌అవీవ్, సెప్టెంబరు 13:** ఐరాసలోని భద్రతా మండలి వేదికగా పాకిస్థాన్ ఇజ్రాయెల్ కౌంటర్ ఇచ్చింది. కరుడుగట్టిన ఉగ్రవాది బిన్‌లాడెన్‌కు పాక్ ఆశ్రయం కల్పించిందని, అక్కడే అతడు హతమయ్యాడని వ్యాఖ్యానించింది. ద్వంద్వ ప్రమాణాలతో వాస్తవాలను మార్చలేరంటూ విమర్శలు చేసింది. గత రెండేళ్లుగా ఇజ్రాయెల్–హమాస్ మధ్య పోరు జరుగుతోంది. కాల్పుల విరమణకు సంబంధించి అమెరికా ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. దీనిని పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చారు.ఆ తర్వాత పాకిస్థాన్ గడ్డపై ఆశ్రయం పొందిన బిన్‌లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని ప్రస్తావించారు. ఖతార్‌పై దాడుల గురించి ఐరాస భద్రతామండలిలో చర్చ సందర్భంగా తమ దేశం పేరు ప్రస్తావించడంపై పాకిస్థాన్ అభ్యంతరం చెప్పింది. అలాగే ఇజ్రాయెల్ దాడిని ఖండించింది. ప్రాంతీయ సుస్థిరతను దెబ్బతీసే దురాక్రమణ అని వ్యాఖ్యలు చేసింది. దాంతో ఐరాసలో పాక్ రాయబారి అసీమ్ ఇఫ్తికార్ అహ్మద్‌ను ఉద్దేశించి ఇజ్రాయెల్ శాశ్వత ప్రతినిధి డానీ డానన్ గట్టి కౌంటర్ ఇచ్చారు.

'విదేశీ గడ్డపైనున్న ఉగ్రవాదిని ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారనే ప్రశ్న అడగకూడదు. అడగాల్సిన ప్రశ్న ఏంటంటే.. అసలు ఉగ్రవాదికి ఆశ్రయం ఎందుకు ఇస్తున్నారు అని. బిన్‌లాడెన్‌ను మట్టుపెట్టేందుకు చేసిన ఆపరేషన్ సరైందే అయినప్పుడు హమాస్ విషయంలో మేం చేసింది కూడా సరైందే' అని సమర్థించుకున్నారు. 9/11 తర్వాత భద్రతామండలి ఒక తీర్మానాన్ని ఆమోదించిందని ఏ దేశమూ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం, నిధులు సమకూర్చడం వంటివి చేయకూడదని పేర్కొందన్నారు. అలా కాదని ఆశ్రయం కల్పిస్తే, మండలి నియమావళిని ఉల్లంఘించినట్లే అవుతుందన్నారు. కాగా అమెరికాలో 2001, సెప్టెంబరు 11న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఉగ్రదాడి జరిగిన 24 యేళ్లు అయిన నేపథ్యంలో భద్రతా మండలి సమావేశమైంది. ఆ చర్చలో భాగంగానే పాకిస్థాన్ ఉగ్రవాదులకు స్వర్గధామమని మరోసారి తేటతెల్లమైంది.

## బ్రిటన్‌లో సిక్కు మహిళపై లైంగిక దాడి

**లండన్, సెప్టెంబరు 13:** బ్రిటన్‌లో దారుణం చోటు చేసుకుంది. ఓల్డ్‌బరీ పట్టణంలో సిక్కు మహిళపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడికి పాల్పడ్డారు. అనంతరం మీ దేశానికి వెళ్లిపో అంటూ బాధితురాలిని బెదిరించారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. దీంతో బాధితురాలి కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా ఈ ఘటన జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌లను పోలీసులు జల్లెడ పట్టారు. ఆక్రమంలో నిందితులను పోలీసులు గుర్తించారు. వారు శ్వేత జాతీయులని స్పష్టం చేశారు. వారి కోసంగాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు వివరించారు. గతవారంలో చోటు చేసుకున్న ఈఘటనపై బ్రిటన్‌లోని ప్రవాస భారతీయులంతా మండిపడుతున్నారు.



### గాజాపై ఇజ్రాయెల్ ఉధృత దాడులు
### 65 మందికిపైగా మృతి

**గాజా సిటీ, సెప్టెంబరు 13:** హమాస్ అంతమే లక్ష్యంగా గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. డ్రోన్లు, వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. తాజాగా శుక్రవారం కూడా గాజాలోని పలు ప్రాంతాలపై ఐడీఎఫ్ దళాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. గాజా నగరంలోని ఉత్తర ప్రాంతంపై ఐడీఎఫ్ కాల్పులు జరిపింది. ఈ దాడిలో 65 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన 14 మంది ఉన్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి. గాజా నగరంలో అట్ ట్యామ్ ప్రాంతంలోని ఇంటిపై జరిపిన దాడిలో వారంతా మరణించినట్లు పేర్కొన్నాయి. అయితే, ఈ దాడులను పాలస్తీనా గ్రూప్ హమాస్ ఖండించింది. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని ఆరోపించింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది.



### రాయ్‌బరేలి అభివృద్ధి సమీక్షలో
### రాహుల్, యుపి మంత్రుల వాగ్వాదం

**లక్నో,సెప్టెంబరు 13:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, యూపీ మంత్రి దినేశ్ ప్రతాప్ సింగ్ మధ్య వాగ్వాదం జరిగింది. రాయ్‌బరేలీ నియోజకవర్గం జిల్లా అభివృద్ధిపై జరిగిన దిశా మీటింగ్‌లో ఆ ఇద్దరి నేతల మధ్య మాటల యుద్ధం సాగింది. సెప్టెంబర్ 11వ తేదీన ఈ ఘటన జరిగింది. దానికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది. నియోజకవర్గా అభివృద్ధి పనులపై చర్చ జరుగుతున్న సయమంలో ఇద్దరి మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. దీంతో ఆ ఇద్దరూ గట్టిగా అరిచారు. తమ వాదనలను వినిపించే ప్రయత్నం చేశారు.ఒకవేళ రాయ్‌బరేలీ నియోజకవర్గం ప్రజల తరపున రాహుల్ గాంధీ పోరాడితే అప్పుడు ఆయనకు మద్దతు ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పారు. కానీ దిశా మీటింగ్ వేదికగా పార్టీ రాజకీయాలు ప్రచారం చేసినా, ప్రభుత్వాన్ని విమర్శించినా ఊరుకునేది లేదన్నారు.

### కేరళ వృద్ధునికి
### రూ.3.72కోట్ల 'సైబర్'టోపీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** డిజిటల్ అరెస్ట్ ఈ మధ్య సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న కొత్త పంథా. తాజాగా కేరళలోని కొల్లాంలో 79 ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు మోసగించారు. కొల్లం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దక్షిణ కేరళ జిల్లాలోని ఓ వృద్ధుడికి జులై 7న వాట్సప్‌లో వీడియో కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి తనను తాను బిఎస్ ఎన్ఎల్ అధికారికగా పరిచయం చేసుకున్నాడు. అక్రమ కార్యకలాపాలకు మొబైల్ నంబరు వినియోగించినందుకు ముంబయి సైబర్ పోలీసులు ఈ నంబర్‌ను ట్రాక్ చేస్తున్నట్లు తెలిపారు.కొద్దిసేపటికే దుండగులు పోలీసు దుస్తుల్లో వాట్సాప్ వీడియో కాల్ చేసి తాము ముంబయి సైబర్ పోలీసులమని పేర్కొంటూ నకిలీఅరెస్టువారెంట్ జారీ చేశారు. దీంతో ఆందోళన చెందిన వృద్ధుడు వారు చెప్పినట్లుగా వివిధఖాతాలకు జులై23 నుంచి ఆగస్టు 29మధ్య 17లావాదేవీలలో రూ. 3.72 కోట్లను బదలీ చేశాడు. వారు డబ్బు తిరిగి పంపకపోవడంతో మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించాడు.

## ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌తో మ్యాచ్‌లేంటి?

### శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే ఆగ్రహం



**ముంబయి, సెప్టెంబరు 13:** ఆసియా కప్‌లో భాగంగా ఆదివారం భారత్‌పాకిస్థాన్ మధ్య జరగనున్న క్రికెట్ మ్యాచ్‌పై శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని ఎగదోసే పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడడం అంటే, అది భారతీయుల భావోద్వేగాలను అవమానించడమే అని వ్యాఖ్యానించారు. సరిహద్దుల్లో మన సైనికులు ప్రాణాలు త్యాగం చేస్తుంటే, పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడడం ఏంటని ప్రశ్నించారు. ఈ మ్యాచ్‌కు వ్యతిరేకంగా మహారాష్ట్ర అంతటా సిందూర్ నిరసనలు చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ముంబయిలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఉద్ధవ్ ఠాక్రే, ఆదివారం జరగనున్న భారత్‌పాక్ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలని, ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రపంచానికి తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీజేపీపై ఉద్ధవ్ ఠాక్రే తీవ్ర విమర్శలు చేశారు. భారత్‌పాక్ క్రికెట్ మ్యాచ్‌ను అనుమతించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేసినట్లు ప్రకటించబోతోందా అని ఆయన ప్రశ్నించారు. మన సైనికులు సరిహద్దుల్లో ప్రాణాలు త్యాగం చేస్తుంటే, మనం పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కార్‌పై మండిపడిన ఉద్ధవ్ ఠాక్రే, దాయాదుల మధ్య జరగనున్న క్రికెట్ మ్యాచ్ దేశభక్తిపై వేసిన ఒక పెద్ద జోక్ అని అభివర్ణించారు. దీనిని బాయ్‌కాట్ చేస్తే, ఉగ్రవాదంపై భారత వైఖరి ఏమిటో ప్రపంచానికి బలమైన సంకేతాన్ని పంపినట్లు అవుతుంది అని ఆయన అన్నారు. బీజేపీ దేశభక్తి పేరుతో వ్యాపారం చేస్తోందని ఆయన విమర్శించారు.

ఒకానొక సమయంలో బాల్ ఠాక్రే దగ్గరకు పాకిస్థాన్ క్రికెటర్ జావేద్ మియాందాద్ వచ్చారు. అప్పుడు కూడా క్రికెట్ మ్యాచ్ గురించే చర్చ జరిగింది. ఆ సందర్భంలో బాల్ ఠాక్రే, పాకిస్థాన్ నేల మీద నుంచి భారత్‌పై ఉగ్రవాద చర్యలు కొనసాగినంత కాలం క్రికెట్ ఆడడం జరగదు అని మియాందాద్ మొహం మీదే చెప్పారని ఈ సందర్భంగా ఉద్ధవ్ తెలిపారు. ప్రస్తుతం భారత విదేశాంగ విధానం చాలా బలహీనంగా ఉందని ఈ క్రికెట్ మ్యాచ్ ద్వారా నిరూపితం అయ్యిందని వ్యాఖ్యానిం చారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కేంద్రం తిరిగి తీసుకోలేక పోయిందని అన్నారు.

## సంక్షిప్తంగా..


### కాంగోలో రెండు పడవ ప్రమాదాలు: 193 మంది జలసమాధి



**కిన్షాస, సెప్టెంబరు 13:** డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో జరిగిన రెండు వేర్వేరు పడవ ప్రమాదాలు 193 మందిని బలి తీసుకున్నాయి. మరి కొం దరు గల్లంతయ్యారని ఆ దేశ మీడియాసహా అధికారులు పేర్కొన్నారు. ఈక్వెటార్ ప్రావిన్స్‌కు 150 కిమీ దూరంలో బుధ, గురువారాల్లో ఈ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం లుకోలెలా భూభాగం నుంచి దాదాపు 500 మందితో ఓ పడవ బయలుదేరింది. ఈ దుర్ఘటనలో 107 మంది చనిపోయినట్లు కాంగో ప్రభుత్వం ప్రకటించింది. 209 మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు. మలాంగే గ్రామానికి చెందిన పడవ సాయంతో ప్రయాణికులను ఒడ్డుకు చేర్చినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నివేదిక ప్రకారం 146 మంది గల్లంతయ్యారని ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ పేర్కొంది. అంతకు ముందు రోజు బసాన్‌కుసు ప్రాంతంలో ఓ పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 86 మంది మృతి చెందారు. అందులో ఎక్కువ మంది విద్యార్థులేనని తెలిసింది.

## 3 నిమిషాల్లో విరిగిన ఎముకలు అతికేందుకు 'బోన్‌గ్లూ'!

### చైనా శాస్త్రవేత్తల అద్భుత పరిశోధనలు



**బీజింగ్, సెప్టెంబరు 13:** వైద్య రంగంలో మరో అద్భుతం వెలుగులోకి వచ్చింది. విరిగిన ఎముకలను అతికించాలంటే గంటల తరబడి సాగే శస్త్రచికిత్సలు, స్టీల్ ప్లేట్లు, స్క్రూలు అవసరం లేకుండా కేవలం మూడు నిమిషాల్లోనే సరిచేసే ఒక ప్రత్యేకమైన 'బోన్ గ్లూ' ను చైనా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఆర్థోపెడిక్స్ విభాగంలో ఇదొక విప్లవాత్మక మార్పుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. తూర్పు చైనాలోని షెజాంగ్ ప్రావిన్స్‌కు చెందిన పరిశోధకులు 'బోన్ 02' పేరుతో ఈ సరికొత్త జిగురును తయారు చేశారు. సముద్రంలోని ఆల్చిప్పలు నీటి అడుగున దేనికైనా బలంగా అతుక్కుపోయే గుణం నుంచి ప్రేరణ పొంది దీన్ని రూపొందించడం విశేషం. ఈ పరిశోధన బృందానికి నాయకత్వం వహించిన సర్ రన్ రన్ షా ఆసుపత్రి అసోసియేట్ చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ లిన్ షాన్‌ఫెంగ్ ఈ ఆవిష్కరణ వివరాలను పంచుకున్నారు. మేము కొత్తగా అభివృద్ధి చేసిన ఈ గ్లూ, కేవలం రెండు లేదా మూడు నిమిషాల్లోనే విరిగిన ఎముకలను అతికిస్తుంది. తీవ్రమైన రక్తస్రావం జరుగుతున్న ప్రదేశంలో కూడా ఇది ఎంతో సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. సాంప్రదాయ పద్ధతుల్లో ఎముకల ఆపరేషన్ చేయాలంటే రోగి శరీరానికి పెద్ద కోత పెట్టి, లోపల స్టీల్ ప్లేట్లు లేదా రాడ్లు అమర్చాల్సి ఉంటుంది. ఇది రోగికి తీవ్ర నొప్పితో పాటు, కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ, ఈ కొత్త బోన్ గ్లూను ఒక సూది ద్వారా సులభంగా విరిగిన ప్రదేశంలోకి ఇంజెక్ట్ చేయవచ్చు. దీనివల్ల పెద్ద కోతల అవసరం ఉండదు, ఆపరేషన్ సమయం గణనీయంగా తగ్గుతుంది. నీరు, రక్తం ఉన్న చోట కూడా ఇది తన పటుత్వాన్ని కోల్పోకుండా ఎముకల మధ్య బలమైన బంధాన్ని ఏర్పరుస్తుంది. ఈ ఆవిష్కరణ భవిష్యత్తులో ఆర్థోపెడిక్ చికిత్సల స్వరూపాన్నే మార్చేస్తుందని పరిశోధకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రోగులకు నొప్పిలేని, సులభమైన చికిత్స అందించి, వారు త్వరగా కోలుకునేందుకు ఇది దోహదపడుతుంది. ప్రస్తుతం మరిన్ని క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, దీని భద్రతను, ప్రభావాన్ని పూర్తిగా నిర్ధారించే పనిలో శాస్త్రవేత్తలు నిమగ్నమై ఉన్నారు.

## కెనడా కార్మిక విధానంలో మార్పులు



**ఒట్టావా, సెప్టెంబరు 13:** తాత్కాలిక విదేశీ కార్మికుల విధానంలో మార్పులపై కెనడా సంకేతాలిచ్చింది. నిర్దిష్ట రంగాలు, ప్రాంతాల్లో ఎవరు పని చేయాలనే నిబంధనల్లో సంస్కరణలు తీసుకురానుంది. ప్రధాని మార్క్ కార్నీ ప్రకటనతో సాఫ్ట్‌వేర్, వైద్యరంగానికి చెందిన విదేశీ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. శ్రమతో కూడిన పనులు చేసే వారికి మాత్రమే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తే తమ భవితవ్యం ప్రమాదంలో పడుతుందని భయపడుతున్నారు. తాత్కాలిక విదేశీ వర్కర్ల కార్యక్రమం ఒక 'కేంద్రీకృత విధానం'గా ఉండాలని పార్టీ కాకస్‌లో కార్నీ వ్యాఖ్యానించారు. అది కార్మిక అవసరాలను లక్ష్యంగా చేసుకొనేలా ఉండాలన్నారు. గృహనిర్మాణం, మౌలిక సదుపాయాలు, సామాజిక సేవారంగాలపై ఒత్తిడిని తగ్గించేలా మార్పులు అవసరమని పేర్కొన్నారు. శాశ్వత నివాసులు కాని వారి వాటాను తగ్గించాలని కార్నీ భావిస్తున్నారు. 2027 చివరికి జనాభాలో వారి వాటాను 7 నుంచి 5 శాతానికి తీసుకురావాలని ప్రణాళిక రచిస్తున్నారు. ఇది కార్యరూపం దాలిస్తే తాత్కాలిక కార్మికుల సంఖ్య భారీగా తగ్గనుంది.

## 13వ అంతస్తుపైనుంచి పడి తల్లీకొడుకు మృతి




**లక్నో, సెప్టెంబరు 13:** తల్లీకొడుకు ఇద్దరూ ప్రమాదవశాత్తు భవనం 13వ అంతస్తు నుంచి కిందపడి దుర్మరణం పాలయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని గౌతమ్‌బుద్ధ నగర్ లో శనివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గౌతమ్‌బుద్ధనగర్‌లోని బిస్రక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోగల ఓ బహుళ అంతస్తుల భవనం 13వ అంతస్తులో దర్పన్ చావ్లా అనే వ్యక్తి తన భార్య, కుమారుడితో కలిసి నివాసం ఉంటున్నాడు. దర్పన్ చావ్లా కుమారుడైన 12 ఏళ్ల దక్ష్‌కు మతిస్థిమితం లేదు. దాంతో తల్లి అతడిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో శనివారం ఉదయం దక్ష్ బిల్డింగ్ పైనుంచి దూకేస్తానని తల్లికి చెప్పి వేగంగా పరుగుతీశాడు. ఆ హఠాత్పరిణామాన్ని ఊహించని తల్లి కొడుకును కాపాడుకునేందుకు అంతే వేగంగా వెంటపడింది. దక్ష్‌ను అందుకునే ప్రయత్నంలో అతడితోపాటు కిందపడింది. ఈ ఘటనలో తల్లీకొడుకు ఇద్దరూ దుర్మరణం పాలయ్యారు.


## మధ్యప్రదేశ్ సిఎంకు తృటిలో తప్పిన ప్రమాదం

**భోపాల్, సెప్టెంబరు 13:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్‌కు శనివారం నాడు తృటిలో ప్రమాదం తప్పింది. ఆయన ఎక్కేందుకు సిద్ధమవుతున్న హాట్ ఎయిర్ బెలూన్ కు మంటలు అంటుకున్నాయి. దీంతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది మంటలను అదుపు చేయడంతో సీఎంకు ప్రమాదం తప్పింది. మంద్‌సౌర్‌లోని గాంధీ నగర్ ఫారెస్ట్ రిట్రీట్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి ఎయిర్ బెలూన్ ఎక్కడానికి సిద్ధమవుతుండగా బెలూన్ దిగువ భాగంలో మంటలు అంటుకున్నట్టు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. భద్రతా సిబ్బంది మంటలను అదుపు చేసి, ముఖ్యమంత్రి ట్రాలీని పట్టుకో వడంతో ఆయన ప్రమాదం నుంచి బయటపడ్డారు. దీంతో వెంటనే ఆయణ్ని అక్కడి నుంచి భద్రతా సిబ్బంది తరలించారు. ప్రమాదం కాదన్న అధికారులు కాగా, ఈ ఘటనపై మంద్‌సౌర్ జిల్లా కలెక్టర్ అదితి గార్గ్ వివరణ ఇచ్చారు. మంటలు వచ్చినట్టు వచ్చిన కథనాలు పూర్తిగా తప్పని అన్నారు. బెలూన్‌ను పరిశీలించేందుకే సీఎం వచ్చారని, సీఎం బెలూన్ ఎక్కలేదని చెప్పారు. మంటలు రావడంపై మాట్లాడుతూ, బెలూన్‌ను లిఫ్ట్ చేసేందుకు అందులోని గాలిని హీట్ చేయడం అనేది స్టాండర్డ్ ప్రాసెస్ అని చెప్పారు. ఏడేళ్ల అనుభవం ఉన్న బెలూన్ పైలెట్ మహమ్మద్ ఇర్ఫాన్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బెలూన్ కోసం ఎల్పీజీ, ఫైర్‌ప్రూఫ్ కెవ్లార్ మెటీరియల్ వాడతామని, పూర్తి భద్రతా ప్రమాణాలకు లోబడి ఈ ప్రక్రియ ఉంటుందని చెప్పారు.

## రష్యాలో తీవ్రస్థాయి భూకంపం
### రిక్టర్‌స్కేలుపై 7.7గా నమోదు

**మాస్కో, సెప్టెంబరు 16:** రష్యాలోని కామ్‌చట్కా ద్వీపకల్పంలో ఇవాళ శక్తివంతమైన భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై ఆ భూకం తీవ్రత 7.7గా నమోదు అయ్యింది. దీంతో అధికారులు సునామీ వార్నింగ్ జారీ చేశారు. అన్ని ఎమర్జెన్సీ సర్వీసులను హై అలర్ట్‌లో ఉంచారు. కామ్‌చట్కా ప్రాంతీయ రాజధాని పెట్రోపవలోస్కీలో భూకంప తీవ్రత 6.3గా ఉన్నట్లు గవర్నర్ వ్లాదిమిర్ సోలోడోవ్ తెలిపారు. బలమైన భూకంపం రావడంతో స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. కీలక ప్రదేశాలను, రెసిడెన్షియల్ బిల్డింగ్‌లను తనిఖీ చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎటువంటి డ్యామేజ్ అయినట్లు రిపోర్టు కాలేదు. నివాసితులు జాగ్రత్తగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు.

## ఇది ప్రధానుల సంప్రదాయం కానేకాదు: ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 13:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. 2023లో ఈశాన్య రాష్ట్రంలో హింసాత్మక ఘర్షణల తర్వాత మోదీ ఇక్కడ పర్యటించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో మోదీ పర్యటనపై విప క్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మణిపూర్ పర్యటనపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్ర విమర్శలు చేశారు. ఘర్షణలు చోటు చేసు కున్న రెండేండ్ల తర్వాత రాష్ట్రంలో మోదీ పర్యటించడం దురదృష్టకరమన్నారు. వయనాడ్ పర్యటనలో ఉన్న ప్రియాంక గాంధీ అక్కడ విలేకరులతో మాట్లాడారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సింది. భారత్ లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదు.

# వచ్చే అక్టోబర్ నాటికి బందరుపోర్టు అందుబాటులోకి తెస్తాం

## : రవాణా రహదారుల భవనాల శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి యం.టి.కృష్ణబాబు



మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కృష్ణబాబు

**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు వచ్చే ఏడాది మార్చినాటికి పూర్తిచేసి పోర్టునుండి కార్యకలాపాలు ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు వేగవంతం చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా రహదారుల భవనాల శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి యం.టి.కృష్ణబాబు తెలిపారు. శనివారం ఉదయం ఆయన అధికారులతో కలిసి బందరుపోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. నార్త్, సౌత్ బ్రేక్‌వాటర్, డ్రెడ్జింగ్, బెర్తులు, రహదారులు, పరిపాలనా భవనాలు, గిడ్డంగుల నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే యంత్రాలు, మానవ వనరులను పెంచి నిర్దేశిత సమయానికి పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రూ.5,500కోట్ల ఖర్చుతో చేపట్టిన పోర్టు నిర్మాణ పనులు వచ్చే ఏడాదికి పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం నిర్దేశించారని, ఈమేరకు బ్రేక్‌వాటర్, బర్తులు, డ్రెడ్జింగ్ పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇక్కడ మొత్తం 16 బెర్తులు నిర్మించాల్సి ఉండగా ఫెజ్ 1లో నాలుగు బెర్తులు పూర్తిచేస్తున్నట్లు చెప్పారు. దీనికి అనుబంధంగా పోర్టుకి రహదారులు అనుసంధానం చేసేందుకు జాతీయరహదారుల సంస్థతోనూ, కేంద్రంతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అమరావతి అవుటర్‌రింగ్‌రోడ్డు వచ్చే ఏడాది మార్చిలోగా అవార్డు జారీచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విజయవాడ నుండి మచిలీపట్నంరోడ్డ అభివృద్ధిపనులు చేపడుతున్నామన్నారు. దీనితోపాటు వినన్నపేట–పెడన రహదారి విస్తరణ కోసం ఇప్పటికే డిపిఆర్‌ను కేంద్రప్రభుత్వానికి పంపించామని ఇవి పూర్తయితే మచిలీపట్నంకు రోడ్ కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. మిగిలిని మూడితో పోల్చితే హార్బర్ పనులు మందకొండిగా సాగుతున్నాయన్నారు,

## వాడపల్లి క్షేత్రానికి లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 13,(ప్రభాతవార్త)** ప్రసిద్ద పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి శనివారం లక్షలాది భక్తులు తరలివచ్చి స్వామివార్ని దర్శించుకున్నారు. రెండవ శనివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ పెరగడంతో మాడ వీదులు జనసంద్రంగా మారాయి. సుమారు లక్షకు పైగా భక్తులు రావడంతో వాడపల్లి క్షేత్రం భక్త జనంతో కిక్కిరిసింది. మాడవీధులన్నీ గోవింద నామ స్మరణతో మారుమ్రోగాయి. ఉదయం సుప్రభా సేవతో మొదలైన స్వామి వారి దర్శనాలు రాత్రి పదిగంటలవరకు కొనసాగాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లలో భక్తులకు మంచినీళ్ల సదుపాయం, చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు, వృద్ధులకు గర్భిణీ స్త్రీలకు ఉచితంగా బ్యాటరీ కార్లలో పార్కింగ్ నుంచి గుడి వరకు వెళ్లే సదుపాయం,మెడికల్ క్యాంపులు తదితర సౌకర్యాలను ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.

# దసరా ఏర్పాట్లు - క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలన



క్యూలైన్లు పరిశీలిస్తున్న కలెక్టర్

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో ఈ నెల 22 నుండి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లను కలెక్టర్ డా లక్ష్మీషా శనివారం ఇఒ వికె శీనా నాయక్ , ఏడిసిపి రామకృష్ణ, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ ఇంజనీర్లు కెవిఎస్ఆర్ కోటేశ్వరరావు, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 22 నుండి జరగబోయే దసరా ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలైన ప్రత్యేక ఖడ్గమాలార్చన (రు.1500), ప్రత్యేక కుంకుమార్చన (రు.1500), ప్రత్యేక చండీయాగం (రు.1500), ప్రత్యేక శ్రీచక్రనవణార్చన (రు.1500) సేవల్లో పరోక్షంగా పాల్గొనటానికి వీలుగా మార్గదర్శకాలను ప్రతిపాదిస్తూ టికెట్లను రూపొందించాలని దేవదాశాఖ కమీషనర్ ఐటి విభాగానికి ఆదేశాలిచ్చారు. అలాగే పైన తెలిపిన ఆర్జిత సేవలన్నింటికి పది రోజులకు గాను రు.11,116లు (ఒక టికెట్‌పై ఒక్కరికి మాత్రమే) రుసుము నిర్ణయిస్తూ ఆదేశాలిచ్చారు. పరోక్ష సేవల్లో పాల్గొనే భక్తులు టికెట్లను దేవస్థానం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా గాని, ఏపి ప్రభుత్వ వెబ్‌సైట్, మనమిత్ర యాప్ ద్వారా గాని విక్రయించటానికి చర్యలు తీసుకోవాలన్నారు. పరోక్ష టికెట్లు పొందిన వారు వర్చువల్‌గా మాత్రమే సేవలో పాల్గొనవలసి వుంటుందని వివరించారు.

# శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు - కదలి వచ్చిన భక్త జనం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. వరుస సెలవులతో తండోప తండాలుగా కడలి తరంగాల్లా భక్తులు కదలి వచ్చా రు. ఆలయంలో వెలసిన శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. కాగా అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలు జరిపారు. వచ్చిన భక్తులు క్యూలైన్లలో నిరీక్షించకుండా ఇఓ డి.బాపిరెడ్డి ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఆలయంలోనూ, పట్టణంలో ఎటు చూసినా భక్తుల సందడికనబడింది. వ్యాపార సంస్థలు హోటళ్ళు కిట కిట లాడాయి. ఉదయం నుంచి ఆలయంలో వరదలా భక్తులు కదలి వచ్చారు.రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకున్న భక్తులకు దర్శనానికి దక్షిణామూర్తి ఆలయం పక్క నుంచి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి సత్వర దర్శనంకు అవకాశం కల్పించారు. విఐపిల తాకిడి అధికమైంది. సామాన్య భక్తులు గంటల తరబడి స్వామి అమ్మవార్ల ధర్శనానికి నిరీక్షించాల్సి వచ్చింది. ఒక్కసారిగా ఆలయానికి భక్తుల వరదలా రావటంతో కొందరు భక్తులు తోసులాటకు అవకాశం కల్గింది. ఆలయంలో ఎవరు సామాన్యభక్తులో ఎవరు విఐపిలో అర్థం కాని పరిస్థితి చోటు చేసుకుంది. ఆలయాధికారులు ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెడుతున్నా దళారులు, అక్రమ సంపాదన పరులు మరో దారి ఎంచుకున్నారు. శనివారం క్యూలైన్లలో ఉన్న సామాన్యభక్తులు అంతరాలయ దర్శనానికి వెళుతున్న వారికి సంబంధించి వారిని ఎందుకు అనుమతిస్తున్నారని ప్రశ్నించటం కనబడింది. ఆలయంలో మధ్యాహ్నం 1గంటకు డ్యూటీలు మారుతారు.



కాళహస్తీశ్వరాలయంలో దర్శనం కోసం నిరీక్షిస్తున్న జనం

షిఫ్టుల్లో పని చేసే వారు మారటం జరుగుతుంది. ఈ సమయంలో పూజలకు కూర్చొన్న భక్తులు అసహనానికి గురౌతున్నారు.

మధ్యా హ్నం డ్యూటీకి వచ్చే వేదపండితులు ఆలస్యంగా రావటంతో భక్తుల్లో అసంతృప్తి చోటు చేసు కుంటుంది. డ్యూటీకి వచ్చే వారు కొంత ముందు వస్తే ఈ సమస్య ఉండదు.

# అమరావతిపై వైఎస్సార్సీ నేతలవి అవాస్తవాలు

## తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 13:** అమరావతి రాజధాని విషయంపై అందితే జుట్టు, అందకపోతే కాలు అన్న చందాన వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ...వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అమరావతి రాజధానిపై తప్పుడు ప్రచారం చేసి, ఇప్పుడేమో అమరావతే రాజధానిగా ఉంటుందనడం వారి నక్కజిత్తులను తెలియజేస్తోంది. అప్పుడేమో అమరావతిని భ్రమరావతి అన్నారు. ఇప్పుడు అమరావతే రాజధానిగా ఉంటుందని నక్క వినయాలు ప్రదర్శిస్తున్నారు. దీన్ని బట్టి మోసానికి ప్రతిరూపం జగన్ అని అనిపిస్తోంది. వైసీపీ నాయకుల మాటలకు విశ్వసనీయత లేదు, మాట మారుస్తారు, మడమ తిప్పుతారు. నక్క జిత్తులను ప్రదర్శిస్తారు. ఇటీవల జరిగిన వేటు న్యూస్ కాంక్లేవ్ లో వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అమరావతి



టిడిపి కార్యాలయంలో మాట్లాడుతున్న తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

రాజధాని మీద కొత్త భాష్యం చెప్పారు. అసలు సజ్జల అర్హత ఏమిటి? గతంలో తాడేపల్లి గొర్రెల స్వామిగా పేరుపొందాడు. ఇప్పుడు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అమరావతే రాజధానిగా ఉంటుందంటున్నారు. 2019 లో జగన్ మాట్లాడిన మాటలను మరోసారి సజ్జల చెప్పారు. 2019లో జగన్ కు అమరావతే రాజధాని గా ఉంచాలని ఆలోచించాడని 2024 లో విశాఖపట్నం రాజధానిగా ఉంటుందని, అక్కడ నుంచి పరిపాలన సాగించాలని అనుకున్నాడని అన్నారు. అయితే ప్రస్తుతం మళ్లీ , 2029 ఎన్నికల తర్వాత అమరావతి నుంచే పరిపాలన సాగిస్తారని చెప్పారు. ఇలా ఇన్ని రకాలుగా మాట్లాడారు. సజ్జల ఈ వేటు న్యూస్ కాంక్లేవ్ కార్యక్రమంలో నాలుక మడతేసే మాటలు మాట్లాడారు. వీటన్నింటిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. విధానపరమైన విధానాలు ప్రకటించే హక్కు సజ్జలకు లేదు. ఒకవేళ మాట్లాడాలంటే జగన్ మాట్లాడాలి. జగన్, సజ్జల లు మోసానికి ప్రతిరూపం. సజ్జల ప్రజల్ని మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారని ఆయన ప్రకటన ద్వారా తెలుస్తోంది. 201419 కాలంలో అసెంబ్లీ లో రాజధాని నిర్ణయం జరుగుతున్నప్పుడు రాజదానికి సంబంధించి జగన్ మాట్లాడుతూ.. అసలే రాష్ట్రం చిన్నదైంది. ప్రాంతాలమధ్య చిచ్చు పెట్టదలచుకోలేదు. రాజధానిని గుంటూరు విజయవాడ మధ్య ఎక్కడైనా పెట్టండి.. కనీసం 30 వేల ఎకరాలకు తగ్గకుండా చూడండి అన్నారు. వైసీపీ సంపూర్ణంగా మద్దతిస్తోందని చెప్పారు. 2019 ఎన్నికలకు వెళ్తున్నప్పుడు అమరావతి ప్రాంతంపై జగన్ కు ప్రేమ ఉంది

## యేడాది అయినా ఎవరికీ దక్కని శివయ్య సేవా భాగ్యం

**శ్రీకాళహస్తి,జూన్ 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ పదవులు తప్ప నామినేటెడ్ పదవులు ఏడాది అయినా దక్కలేదు. ఇక్కడ శాసనసభ్యుడు ఏ నిర్ణయం తీసుకోవాలన్నా, ఇతర పదవులు ఎవరికి ఇవ్వాలనే అంశం శ్రీకాళహస్తీశ్వరుని పాలకమండలి నియామకం మీద ఆధారపడి ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న కీలక నామినేటెడ్ పదవులు ఒక్క శ్రీకాళహస్తీశ్వరాలయమే. అయితే ఏడాదిన్నరగా అదిగో ఇదిగో అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేవస్థానం పదవులకు సంబంధించి ఊరిస్తున్నారు. మహానాడుకు ముందు అన్ని నామినేటెడ్ పదవుల భర్తీ చేస్తామంటూ ప్రకటించారు.కానీ మహానాడు అయి రెండు నెలలు దాటుతున్నా దేవాలయాల పదవుల భర్తీకి మోక్షం లభించలేదు. శ్రీకాళహస్తీశ్వరాలయం పదవిని కష్టకాలంలో తనతో పాటు నడచిన మాజీ శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడుకే అని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పలుమార్లు ప్రకటించారు.

# 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' తో వైసిపిలో వణుకు

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 13:** సూపర్ సిక్స్ సూపర్ హిట్‌తో వైసీపీలో వణుకు పుడుతుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ"సూపర్ సిక్స్ – సూపర్ హిట్" కార్యక్రమం అనంతపురంలో విజయవంతమవడంతో వైసీపీ నేతల్లో వణుకు మొదలైందని వ్యాఖ్యానించారు."కూటమి ప్రభుత్వం తీసుకున్న పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి. అందుకే జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నార్శు అని అన్నారు. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ విజయోత్సాహం :"సెప్టెంబర్ 10న అనంతపురంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, బీజేపీ నేత మాధవు పాల్గొన్న మహాసభలో లక్షలాది ప్రజలు గుమికూడారు. అక్కడ ప్రజలు కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలపై హర్షం వ్యక్తం చేశారు. అదే సమయానికి వైసీపీకి వెన్నులో వణుకు పుట్టింది. 151 సీట్లు గెలిచి అధికారంలోకి వచ్చిన జగన్ పార్టీ ఇప్పుడు 11కి పడిపోయే స్థితిలో ఉందని స్పష్టమైంద్శి అని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం :"ప్రతి నెల ఒకటవ తేదీకి 64 లక్షల మందికి ఇంటి గుమ్మం వద్దకే పెన్షన్లు అందుతున్నాయి. ఇప్పటివరకు ఈ పథకానికి రూ.45 వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేసింది. ఇదే చంద్రబాబు నాయకత్వంలోని నిబద్ధత" అని ఆయన తెలిపారు. స్త్రీ శక్తి పథకం :"మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఇప్పటివరకు ఐదు కోట్ల ప్రయాణాలు జరిగాయి. దీని వలన కుటుంబాలకు 200 కోట్లు ఆదా అయ్యాయి. ఈ పథకం మహిళల జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొచ్చింద్శి అని వివరించారు. దీపం–2 పథకం :"రూ.1704 కోట్లతో 2.45 కోట్ల సిలిండర్లు రాష్ట్ర ప్రజలకు అందించాం. ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఈ పథకం వల్ల పేదలకు ఊరట లభిస్తోంది" అని చెప్పారు. అన్నదాత సుఖీభవ :"జగన్ పాలనలో రైతులకు ఇచ్చింది కేవలం 13,500 రూపాయలే. అందులోనూ 38 లక్షల మందికే పరిమితం.

# లేపాక్షి హస్తకళల ప్రద్రర్శనలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ విద్యార్థులు



లేపాక్షి చిత్ర కళా ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థినిలు

**విజయవాడ, సెప్టెంబర్ 13,ప్రభాతవార్తప్రతినిధి:** లేపాక్షి హస్తకళల డిజైన్ పోటీ, మాస్టర్‌పీసెస్ ఎగ్జిబిషన్‌లో యువ డిజైనర్ల స్వరాలు ప్రతిధ్వనించాయి. జాతీయ డిజైన్ సంస్థ ఆంధ్రప్రదేశ్ కి చెందిన 25 మంది విద్యార్థులు సంప్రదాయ హస్తకళల ఆభిరుచిని ఆస్వాదిస్తూ శనివారం లోతైన అధ్యయనం చేశారు. టెక్స్‌టైల్ డిజైన్, ఇండస్ట్రియల్ డిజైన్, కమ్యూనికేషన్ డిజైన్ వంటి విభాగాల్లో ప్రత్యేకత కలిగిన విద్యార్థులు ప్రదర్శనలోని కళాఖండాలను పరిశీలించి – డిజైన్, నాణ్యత, వినియోగ ప్రయోజనాలు, ప్రజెంటేషన్ అంశాలపై విశ్లేషణ జరిపారు. నైపుణ్యం కలిగిన కళాకారుల ప్రతిభను ప్రశంసించిన వీరు, ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సంప్రదాయాన్ని కాపాడుకుంటూ కొత్త ఆలోచనలు అందించారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి ) ఎండి విశ్వ మనోహరన్ రాష్ట్ర హస్తకళా రంగంలో నూతనత్వాన్ని ప్రవేశపెట్టేందుకు చేపట్టిన భాగస్వామ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సందర్శన నిర్వహింపచేశారు. విద్యార్థులు కళాకారులు, సందర్శకులతో చర్చించి – డిజైన్ మెరుగుదలలు, ఆధునిక ప్యాకేజింగ్, మార్కెటింగ్ వ్యూహాలపై తమ సూచనలు ఇచ్చారు. ఇది మాకు నేర్చుకునే అవకాశం మాత్రమే కాదు, కళాకారుల కృషికి విలువ చేకూర్చే డిజైన్ ఆలోచనలను పంచుకునే అవకాశం కూడా," అని ఒక విద్యార్థి అభిప్రాయపడ్డారు. సంప్రదాయ హస్తకళలను సంరక్షిస్తూ వాటిని గ్లోబల్ మార్కెట్‌కు తీసుకెళ్లే ప్రభుత్వ కట్టుబాటును ఈ ప్రయత్నం ప్రతిబింబిస్తోంది.

విద్యార్థులతో పాటు ఫ్యాకల్టీ డిజైన్ ఫౌండేషన్ విభాగం అధ్యాపకురాలు స్వాతి పాండే సిన్హా కూడా పాల్గొన్నారు.



గాయపడ్డ సెక్షన్ ఆఫీసర్ సుకుమార్

## అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్‌పై ఏనుగు దాడి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స

**పలమనేరు టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పలమనేరు, గంగవరం మండలాల్లో ఒంటరి ఏనుగు బీభత్సం సృష్టించింది. శనివారం తెల్లవారు జామున 6గంటల సమయంలో రొంటకుంట్ల గ్రామం వద్ద నేషనల్ హైవే పక్కనే ఫ్లై ఓవర్ వద్ద ఈ ఏనుగు ప్రత్యక్ష మైంది. వాకింగ్ వెళ్ళే వారు ఈ విషయం గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన సెక్షన్ ఆఫీసర్ సుకుమార్ సిబ్బందితో వెళ్ళి ఏనుగును దూరం నుంచి అడ్డుకున్నారు. సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తరిమి వేయాలని ప్రయత్నించగా ఎదురు తిరిగింది. హటాత్తుగా దాడి చేసి తొండంతో ఎత్తి విసిరి వేసి కాళ్ళతో తొక్కింది. దీంతో కాలు చెయ్యి విరిగి ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. అటవీ శాఖ సిబ్బంది గ్రామస్తులు అరచి కేకలు వేయగా ఏనుగు పరుగులు తీసింది. గ్రామస్తులు తప్పెట్లు, బాణ సంచా కాల్పులతో వెంబడించగా పంట పొలాల వెంబడి దాదాపు 4 గంటల పాటు ముప్పు తిప్పలు పెట్టింది. చివరకు 11 గంటల సమయంలో పాత కీలపట్ల రహదారి నుండి పలమనేరు పక్కనే ఫ్లై ఓవర్ కిందకు వచ్చి గంటా వూరులో ప్రవేశించింది. అక్కడే ఎంబిటి రోడ్డులో ఉన్న బొమ్మల తయారీ దారులు దుకాణాలు వదిలి పరుగులు తీశారు. చివరకు గొబ్బుళ్ళ కోటూరు పక్కనే అటవీ ప్రాంతం లోకి వెళ్ళి పోయింది. గాయపడ్డ సెక్షన్ ఆఫీసర్‌ను అటవీశాఖ వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. కాలు చెయ్యి విరిగినట్లు వైద్యులు ధృవీకరించడంతో మెరుగైన చికిత్స కోసం రూయా ఆసుపత్రి తరలించారు.

# కన్నుల పండువగా గణనాధుని పుష్పపల్లకిసేవ

**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా శనివారం పుష్పపల్లకిసేవను వైభవోపేతంగా నిర్వహించారు. కాణిపాకం బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాల్లో ముఖ్యమైన సేవల్లో పుష్పపల్లకిసేవ ఒకటి. ఈకార్యక్రమానికి శ్రీమతి.కె. భాగ్యలక్ష్మమ్మ, చిగరపల్లె, ఎన్.దామోదర్‌నాయుడు మరియు కుటుంబసభ్యులు కాకర్లవారిపల్లె , కె.మోహన్‌నాయుడు అండ్ బ్రదర్స్, చిత్తూరు, కీ॥శే॥ఆర్. శేషాద్రినాయుడు అండ్ బ్రదర్స్, వి.టి.రాజన్ బ్రదర్స్,తిరువణంపల్లె, ఎం.రామనాథం నాయుడు, తిరువణంపల్లె, జి.కృష్ణమనాయుడు అండ్ సన్స్, అడపగుండ్లపల్లె, ఎ.నరసింహారెడ్డి అండ్ సన్స్,అగరంపల్లె, కీ॥శే॥ఎం.రాజారెడ్డి అగరంపల్లె, కీ॥శే॥యం.శ్రీరాములురెడ్డి అగరంపల్లె, కీ॥శే॥యం.బాలకృష్ణారెడ్డి అండ్ కో చిత్తూరు, మొగిలీశ్వర ఏజన్సీస్, చిత్తూరు, జి.శేషయ్యానాయుడు అండ్ సన్స్ చిత్తూరు, బి. కుమరేం ద్ర చౌదరి, సి.ఎ.చిత్తూరు, యం.మనోహర్‌నాయుడు అండ్ బ్రదర్స్ అడపగుండ్లపల్లె, జి.ఆంజనేయులు నాయుడు అండ్ సన్స్ చింతగుంపలపల్లెలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వారు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు ఘనంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి చందనాలంకారం చేసి వివిధరకాల పుష్పాలతో అలంకరి ంచి ప్రత్యేక పూజలు చేసి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి సిద్ధి, బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలోవుంచి వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల దేశీయ, విదేశీజాతి పుష్పాలు, రంగురంగుల విద్యుద్ధీపాలతో దేధీప్యమానంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసిన ప్రత్యేక పుష్పపల్లకిపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అధిష్ఠింపజేసి మరోమారు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# బాటిల్ మూత గొంతులో ఇరుక్కుని చిన్నారి మృతి

**గుత్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా గుత్తి పట్టణ శివారు ప్రాంతంలో వున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌టిపిసి క్వార్టర్స్‌లో ప్రమాదవశాత్తు ఓ చిన్నారి బాటిల్ మూత మింగి మరణించాడు. వివరాలు ఇలా వున్నాయి. ఏపి ట్రాన్స్‌కోలో ఏడిఇగా విధులు నిర్వహిస్తున్న మౌనిక ఎన్‌టిపిసిలో విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి విధుల నిర్వహణలో వుండగా కుమారుడు రక్షతరామ్‌కు ఆడుకోవటానికి నీటి బాటిల్ ఇచ్చారు. అయితే ఆ చిన్నారి ప్లాస్టిక్ బాటిల్ మూతను నోట్లో పెట్టుకోవడంతో అది కాస్త గొంతులో ఇరుక్కుపోయింది. గమనించిన చిన్నారి తల్లి హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆ బాలుడు మృతి చెందాడు. దీంతో ఆమె రోధనతో ఆసుపత్రి దద్దరిల్లిపోయింది. ముక్కు పచ్చలారని చిన్నారి మృతి ఆసుపత్రి వర్గాలను సైతం కలచి వేసింది. ఈ సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇద్దరు మహిళల అపహరణ యత్నం!

## - మహిళ అప్రమత్తతో బెడిసికొట్టిన రౌడీషీటర్ దురాగతం

**తిరుపతి,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** వివాహేతర సంబంధం కలిగిన ఓ వ్యక్తి చివరకు తల్లీ కుమార్తెలను అపహరణచేసి కారులో తరలిస్తుండగా ,అప్రమత్తమైన మహిళ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బెడిసికొట్టింది. ఈ సంఘటన శుక్రవారం రాత్రి తిరుపతినగరంలో చోటుచేసుకుంది. తిరుపతి నగరంలోని లక్ష్మీపురంకూడలిలో అజీమ్ జిమ్ నిర్వహిస్తున్నాడు. ఇతను నారాయణపురంకు చెందిన ఓ మహిళ(40)తో వివాహేతర సంబంధం కలిగివున్నాడు. వీరిమధ్య చిన్నచిన్న గొడవలు జరిగేవి. భర్తకు విషయం తెలిస్తే నా కాపురం నాశనం అవుతుందని పదపదే ఆమె చెప్పినా వినిపించుకోని అజీమ్ ఇటీవల ఓ కేసులో జైలుకెళ్ళాడు. జైల్లో ఉన్న అజీమ్ నాలుగురోజుల క్రిందట విడుదలై వచ్చాడు. రావడంతోనే మళ్ళీ ఆ మహిళతో ఫోన్‌లో వివాహేతర సంబంధం విషయంగా మళ్ళీ కొనసాగించాలని చూశాడు. తనకు పూర్తిగా సహకరించకుంటే ఈ విషయం భర్తకు చెప్పి కాపురం నాశనం చేస్తానని బెదిరించాడు.అంతేగాక నా మాట వినకుంటే ఇద్దరు పిల్లలను చంపేస్తానని బెదిరించాడని పోలీసులు తెలిపారు.చేసేదిలేక ఆ మహిళ తల్లితో కలసి జిమ్‌వద్దకు వెళ్ళింది. దీన్ని అదనుగా తీసుకున్న నిందితుడు వెంటనే కారులో వారిద్దరినీ బలవంతంగా తీసుకుని వెళ్ళాడు. అప్పటికే అతని పరిస్థితి బాగోలేకపోవడంతో కారును వేగంగా నడిపి తిరుపతిలోని పలు వీధుల్లో నడుపుతూ పార్కింగ్‌లో ఉన్న రెండు కార్లు, ద్విచక్రవాహనాలను ఢీ కొన్నాడు. దీంతో కొంత తేరుకున్న మహిళ తన సెల్‌ఫోన్‌నుండి లొకేషన్‌ను పోలీసులకు, భర్తకు తెలియజేసింది. వెంటనే రాత్రి గస్తీలో ఉన్న అలిపిరి సిఐ రామకిశోర్, సిబ్బంది రంగంలోకి దిగి కారును వెంబడించారు. పోలీసులు రాకతో కారును వదలి పరారవుతున్న అతనిని అదుపులోకితీసుకున్నారు. కారును సీజ్ చేశారు. ఇద్దరు మహిళలను కిడ్నాపర్‌బారినుండి కాపాడారు. పోలీసుల సమయస్పూర్తి, సకాలంలో వేగంగా స్పందించడంతో నిందితుడు కిడ్నాప్ యత్నం బెడసికొట్టింది. అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు.

# జనాభా ప్రాతిపదికగా కాపు రిజర్వేషన్లివ్వాలి

## రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు

**విజయవాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** జనాబా ప్రాతిపదికన కాపులకు రిజర్వేషన్లు ఇవ్వాలంటూ కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12శాతం వున్న కాపులకు ప్రత్యేక రిజర్వేషన్లు 12శాతం కూటమి ప్రభుత్వం ఇవ్వాలన్నారు. బిసిలకు 34శాతం, ఇతర అగ్రకులాల పేదలకు 10శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌లు ఇస్తున్న కూటమి ప్రభుత్వం కాపులపట్ల ద్వంద్వ నీతిని విడనాడి ప్రత్యేక రిజర్వేషన్లివ్వాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్, కోఆర్డినేటర్ జానపాముల నాగబాబు, కో కన్వీనర్స్ బోడ పాటి పెదబాబు, కాకిలేటి హరనాథ్, సోషల్ జస్టిస్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ జంగాల సింగారయ్య యాదవ్, నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## విఆర్‌ఓ అసోసియేషన్ అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్ పథకాలు సూపర్‌హిట్ చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర విఆర్‌వో అసోసియేషన్ అద్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు కోరారు. ఉద్యోగులకు పెండింగ్ డిఎలు, పిఆర్‌సి కమీషన్, ఐఆర్, పాత బకాయిలు విడుదల చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ అమలుకు చిత్తశుద్ధితో కృషి చేసిన ఉద్యోగులకు ఈ దసరా కానుకగా తీపి కబురు చెబుతారని ఆశాభావాని ్న వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి ఓపిఎస్ పై తగు నిర్ణయం ప్రకటించాలని సిఎం చంద్రబాబు నాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కోరారు. ఉద్యోగులకు రు.25వేల కోట్ల బకాయిలు విడుదల చేయకుంటే ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్న జెఎసి వారి భాగోతం మొత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలుసునని, ఆ నేతలు గత ప్రభుత్వ హయాంలో నోరు మెదపకుండా, ఇపుడు కూటమి ప్రభుత్వం గౌరవాన్ని అప్రదిష్ట చేసేలా మాట్లాడుతున్నారన్నారు. వారికి కూటమి ప్రభుత్వం భయపడబోదన్నారు. ఒక సీనియర్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉద్యోగులకు తీపి కబురు చెపుతారన్నారు.

# మెరుగైన రహదారుల కల్పనే లక్ష్యంగా భవిష్యత్తు కార్యాచరణ : మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిర్ధిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతుందని రాష్ట్ర రోడ్లు. భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. రహదారుల మరమ్మతులు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో ఆర్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొత్తం 45,433 కి.మీ ఆర్ బీ శాఖ పరిధిలో రహదారులు ఉండగా.. అందులో దాదాపు 31,854 కి.మీ రహదారులకు మరమ్మతులు చేయాల్సి అవసరం ఉంది.. ప్రస్తుతం రాష్ట్రంలో మరమ్మతులు చేపట్టాల్సి ఉన్న దాదాపు 31,854 కి.మీ రోడ్లకు సంబంధించి.. ఇప్పటికే ఎన్‌డిబి, సీఆర్‌ఎఫ్ ప్లాన్ కింద రద్దు చేయబడిన రహదారులు మరమ్మతులు చేయడానికి వీలు లేకుండా దెబ్బతిన్న సీ కేటగిరీ కింద రహదారులు కలిపి మొత్తంగా 6,333 కి.మీ రోడ్లు ఉన్నాయి.. వీటిలో మరమ్మతులు చేయాల్సి ఉన్న రహదారులు 25,521 కి.మీ మేరకు ఉన్నాయి.. ఈ 25,521 కి.మీ రహదారుల్లో ప్రస్తుతం తీవ్రంగా దెబ్బతిని తక్షణం మరమ్మతులు చేయాల్సిన 5950 కి.మీ రహదారుల మరమ్మతులు చేయడానికి వివిధ డివిజన్ల నుంచి రూ. 620 కోట్ల ప్రతిపాదనలు వచ్చాయి.వాటిలో రూ. 500 కోట్లతో ఆయా మరమ్మతులు పూర్తి చేయడానికి అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసుకోవడం జరిగింది... మిగిలిన 19,571 కి.మీ రహదారులను వార్షిక మెయింటెనెన్స్ కింద అభివృద్ధి చేయాల్సి ఉంది.

# కేంద్ర 8వ వేతన సంఘాన్ని తక్షణం ఏర్పాటు చేయాలి



## - జాతీయ మహాసభల్లో ఎన్‌ఎఫ్‌ఐఆర్ డిమాండ్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 13,ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం తక్షణం 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్ (ఎన్‌ఎఫ్‌ఐఆర్) జాతీయ ప్రధాన కార్యదర్శి డా. మర్రి రాఘవయ్య, దక్షిణ మద్య రైల్వే జోనల్ కార్యదర్శి ఎం భరణి భానుప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఇటీవల న్యూఢిల్లీలో ఎన్‌ఎఫ్‌ఐఆర్ 31వ జాతీయ మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన రైల్వే కార్మికులనుద్దేశించి వారు మాట్లాడుతూ రైల్వేలో ప్రైవేటీకరణ, ఔట్‌సోర్సింగ్ విధానాలకు స్వస్తి పలకాలని కోరారు. ఏటా పెరుగుతున్న నూతన రైలు మార్గాలు, విద్యుదీకరణ, కొత్త రైళ్లవంటి మౌలిక సదుపాయాలకు అనుగుణంగా రైల్వేలో యాక్ట్ అప్రెంటిస్ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులచే వారి వారి విద్యార్హతల మేరకు సబ్‌స్టిట్యూట్‌లుగా నియమించుకుని సిబ్బందిపై పని భారాన్ని తగ్గించాలని సూచించారు. రైల్వే భద్రతా విభాగాలలో, నాన్ సేఫ్టీ కేటగిరీలలోని పోస్టులను భర్తీ చేయాలని, పోస్టుల రద్దు నిర్ణయాలను ఉపసంహరించుకోవడంతో పాటు కొత్త పోస్టుల భర్తీపై ఉన్న నిషేధాన్ని ఎత్తి వేయాలని కోరారు. ఉత్పాదకంతో కూడిన బోనస్ పైగల సీలింగ్‌ను ఎత్తివేయాలని, కోవిడ్–19నెపంతో, 2020జనవరి నుంచి 2021జూన్ వరకు స్థంభింపచేసిన మూడు విడతల కరువు భత్యాన్ని తక్షణం విడుదల చేయాలన్నారు. పాత పెన్షన్ పథకాన్ని తక్షణం పునరుద్ధాటించాలని కోరారు.

# వరదలో జాగ్రత్తలు

వర్షాకాలం ప్రకృతి పునర్జీవనాకి ఒక వరం. అయితే వాతావరణంలో మార్పులవల్ల ఒక్కోసారి కుండపోత వర్షాలు కురవడం శాపంగా మారుతోంది. ఇలా వరుసగా కొన్నిరోజుల పాటు పడే వానలు.. ప్రమాదాలకూ దారి తీస్తుంటాయి. ఇలాంటప్పుడు ముందస్తు సన్నద్ధత ఎంతైనా అవసరం.



తుపాన్లూ, భారీ వర్షాలూ ఉన్నప్పుడు తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. పత్రికలూ, టివిలూ, యాప్స్ వాతావరణ సమాచారాన్ని ముందే చెబుతాయి. వీటి ఆధారంగా బయటకు వెళ్లాలా లేదా అని నిర్ణయించుకోండి.

- వరదలు ఊహించిన ప్రమాదాలను తెస్తాయి. బుదరలా, సాధారణ నీటి ప్రవాహంలా అనిపించినా లోతు, ప్రవాహ తీవ్రత మన అంచనాల్ని తప్పేలా చేస్తాయి. ఆరు అంగుళాల లోతుండి. వేగంగా ప్రవహించే నీటికి పెద్దవాళ్లు సైతం కొట్టుకుపోయే శక్తి ఉంటుంది. రెండు అడుగుల ప్రవాహంలో వాహనాలూ కొట్టుకుపోతాయి.
- వదరనీటిలో కొట్టుకొచ్చే విద్యుత్ తీగలు, వ్యర్థ పదార్థాలతోనూ ప్రమాదాలు తలెత్తవచ్చు.
- ఈ కాలంలో కొన్ని అత్యవసర కిట్లు అవసరం. నిల్వకు వీలైన ఆహార పదార్థాలు, శుభ్రమైన తాగునీరు. ప్రథమ చికిత్స సామగ్రి, కొన్ని మందులు.. ఉంచుకోవాలి. మీరు ఇంటినుంచి వెళ్లలేని, మీ దగ్గరకు ఎవ్వరూ రాలేని పరిస్థితుల్లో ఇవి మీ ప్రాణాల్ని కాపాడతాయి. అదనపు బ్యాటరీలతో టార్చిలైట్లు వంటివీ పెట్టుకోవడం ఉత్తమం.
- ఇంటి పైకప్పు, కిటికీలు, తలుపుల్లో లీకేజీ సమస్యలు ఉంటే పరిష్కరించుకోండి. చెమ్మ ఉంటే జారిపోయే ప్రమాదం ఉంటుంది. పిల్లలూ, పెద్దవాళ్లను అటుగా వెళ్లకుండా చూసు కోండి. మీ చుట్టుపక్కల వరద నీరు నిల్వ ఉండకుండా చూసుకోండి.
- తుపానులూ, వరదల సమయంలో ఎలక్ట్రికల్ వస్తువులను ఉపయోగించకుండా ఉండటం మేలు. కంచెలూ, స్తంబాలు వంటి లోహ వస్తువులూ పిడుగుపాటు నుంచి విద్యుత్‌ను గ్రహిస్తాయి. వీటికి దూరంగా ఉండాలి. మెరుపు తర్వాత ఉరుము పడటానికి 30 సెకన్లకన్నా తక్కువ సమయం ఉంటుంది. ఆ సమయం లోపు సురక్షిత ప్రాంతానికి చేరుకోండి
- బయటకు వెళ్తే బ్యాగులో గొడుగు, వాటర్‌ప్రూఫ్ జాకెట్లు ప్యాంట్లు, బూట్లు ఉండటం మేలు.
- ప్రయాణాల్లో మీ కారు వేగాన్ని తగ్గించండి. సురక్షిత దూరాన్ని పాటించడంవల్ల మీ ముందున్న వాహనం అకస్మాత్తుగా బ్రేకులు వేసినా ప్రమాదం ఉండదు. రాత్రి ప్రయాణాల్ని నివారించండి.
- వరద ప్రమాదం పొంచి ఉంటే ఇంట్లో ఒంటరిగా ఉన్న పెద్దలకు ఆ సమాచారాన్ని తెలియజేసి అప్రమత్తం చేయాలి. అత్యవసర ఫోన్ నంబర్లను సిద్ధంగా ఉంచుకోవాలి.
- వానల్ని చూద్దామనో, తుపాను ప్రభావం తెలుసుకుందామనో.. బయటకు వచ్చే ప్రయత్నం చేయొద్దు. ఆపదల్ని కొని తెచ్చుకున్నట్లవుతుంది. ఇంట్లో ఉండే కావాల్సిన సమాచారం తెలుసుకోండి. ఆపదలో ఆదుకుంటుంది.. రోడ్డు మీద ఎవరో ఏడిపిస్తుంటారు..ఎటువెళ్లినా నీడలా వెంబడిస్తుంటారు. అప్పుడు ఆదుకోవడానికి ఒకరు ఉంటే బాగుండు అనిపిస్తుంది కదా? అన్నీ అమర్చినా ప్రేమగా చూసుకున్నా కట్నం చాల్లేదని వేధింపులు. అకారణంగా చేయిచేసుకోవడాలు.. ఇలాటప్పుడు అండగా నిల్చొనే వారికోసం మనసు వెతుకుతుంది. ఎవరో వచ్చి అన్నిసార్లూ కాపాడటానికి జీవితమేమీ సినిమా కాదు. మనమే నోరువిప్పాలి. సాయాన్ని కోరాలి. ఈసారి ఆపద ఏదైనా '181'కి కాల్ చేయండి. ఏడాదిలో అన్ని రోజులూ, 24 గంటలూ ఈ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు దీన్ని తీసుకొచ్చింది. ఫోన్ చేసి వివరాలందిస్తే మీ దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌కి లేదా అవసరమైన విభాగాలకు సమాచారమిస్తారు. ★

# నేపాల్ మొదటి మహిళా ప్రధాని ..



**సంక్షుభిత సమయంలో ఒక జాతి తమను నడిపే నేతగా ఒక స్త్రీ వైపు చూడటం అరుదు. నేపాల్‌లో ఇప్పుడు అక్కడి యువత అలాంటి ఒక స్త్రీ వైపు చూస్తోంది. అక్కడ ఏర్పడిన ఆపద్ధర్మ ప్రభుత్వానికి అధినేతగా మాజీ జస్టిస్ సుశీలా కర్కి ప్రమాణ స్వీకారం చేసారు. భారతదేశంలో చదువుకుని, టీచర్ స్థాయి నుంచి సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయ మూర్తి వరకూ ఎదిగిన సుశీలా వెరవని వ్యక్తిత్వం. ఆమె రచయిత కూడా ఆమె గూర్చి తెలుసుకుందాం.**

'ఇండియా నేపాల్ దేశాల మధ్య అనుబంధం ఈనాటిది కాదు. దశాబ్దాలది. ప్రభుత్వాల చేస్తుండొచ్చు. కానీ ఇరుదేశాల ప్రజలు ఏనాటి నుంచో స్నేహంగా ఉన్నారు. ప్రధాని మోదీపై నాకు మంచి అభిమానం ఉంది. మా స్నేహితులు, బంధువులు ఎందరో ఇండియాలో ఉన్నారు. మావారు ఎక్కువ కాలం ఇండియాలోనే గడిపారు. భారతీయులు నేపాలీలను ఆదరిస్తూనే ఉన్నారు అన్నారు సుశీల కర్కి. 73 ఏళ్ల ఈ మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేపాల్లో ఏర్పడిన ఆపద్ధర్మ ప్రభుత్వ ప్రధాని.

నేపాల్‌లో ఉద్యమం కొనసాగుతున్న జెన్‌జీ విద్యార్థుల బృందం ప్రమా ఎంపిక అని తేల్చి చెప్పింది. సుశీల కర్కి తన సోషల్ మీడియా అకౌంట్లో దేశ ప బాధ్యతను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాను అని తెలియచేశారు.



నేను బెనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకున్నాను. మా హాస్టల్ నుంచి నిత్యం పారే గంగను చూస్తే దాని ఎండాకాలం హాస్టల్ టెర్రస్ మీద పడుకునేవారం. ఉదయాన్నే గంగను చూసేవారం. అక్కడ నాతో పాటు చదువుకున్న విద్యార్థులు, పాఠాలు చెప్పిన గురువులు ఇంకా స్పష్టంగా గుర్తున్నారు. అన్నారామె. 'మా ఊరు విరాట్‌నగర్ నుంచి భారత్ సరిహద్దు 25 మైళ్ల ఉంటుంది. మేము తరచూ బోర్డర్ మార్కెట్‌కు వెళ్లేవాళ్లం. నాకు హిందీ వచ్చు' అని తెలిపారామె. ప్రభుత్వంలో అవినీతి, మంత్రుల పట్ల వ్యతిరేకత, నయా సంపన్నుల వైఖరి, సోషల్ మీడియాపై నిర్బంధం... వీటన్నింటికీ దరిమిలా నేపాల్‌లో తిరుగుబాటు వల్ల నాయకత్వ మార్పు స్పష్టమైంది. సుశీల కర్కి ఆపద్ధర్మ ప్రధాని అయితే త్వరలో ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వ ఏర్పాటు చేయించి తప్పుకోవడమే ఆమె ప్రధాన బాధ్యత. బాధ్యతకు ఆమె సమర్థురాలని యువత భావిస్తోంది.

**టీచర్ గా మొదలై.....** సుశీలా కర్కి నేపాల్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని నిర్వహించిన ఏకైక మహిళగా ఆ దేశవాసుల్లో గుర్తింపు పొందారు. జూన్ 7, 1952న నేపాల్‌లోని శంకర్‌పూర్‌కు చెందిన ఓ కుటుంబంలో పుట్టిన కర్కి ఏడుగురు పిల్లల మొదటి సంతానం. 1972లో బిరాట్‌నగర్‌లోని మహేంద్ర మొరాంగ్ క్యాంపస్ నుండి బీఏ డిగ్రీ చేసి మన బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి రాజకీయ శాస్త్రం చదివారు. అక్కడ చదువుతున్న సమయంలోనే నేపాలీ కాంగ్రెస్ సభ్యుడు, యువజన విభాగ నాయకుడు దుర్గా ప్రసాద్ సుబేదిని కలుసుకున్నారు. అనంతరం వారిద్దరూ వివాహం చేసున్నారు.

**రచయితగా...** కర్కి 2018లో 'న్యాయ' పేరుతో తన ఆత్మకథ రాశారు. 2019 డిసెబర్‌లో 'కారా' అనే నవల ప్రచురించారు. నేపాల్‌లో 1960నుంచి 90ల మధ్యకాలంలో రాజు కనుసన్నల్లో సాగిన 'పంచాయత్' ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రజల అనుభవాలను ఆమె తన రచనల్లో ఉటంకించారు. ఆపద్ధర్మ అధినేతగా తన ఎంపిక జరిగితే శాంతి నెలకొల్పడం, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు భరోసా ఇవ్వడం తన తొలి ప్రాధాన్యం అని ఆమె అన్నారు. సుశీలా కర్కిది వ్యక్తిత్వం అందరూ అటారు. ఆమె న్యాయనిపుణత, అవినీతి రహిత నేపథ్యం చాలా కేసుల్లో కీలకమైన తీర్పులు ఇచ్చేలా చేసింది. ఒక అవినీతి కేసులో మంత్రిని జైలుకు పంపించడానికి సైతం ఆమె వెనుకాడలేదు. ఇవన్నీ ఆమెకు సానుకూలంగా మారాయని చర్చ సాగుతోంది. ఆ పేరు బయటకు వచ్చాక నేపాల్‌లో ముఖ్యంగా ఖాట్మండులో శాంతి నెలకొనడం ఆమె మాటకు విలువ ఉంటుందనడానికి ఉదాహరణ. ★

# దువ్వెన శుభ్రతకు వెనిగర్ !



**దువ్వెనలో మురికి** పేరుకుని నల్లగా కనిపిస్తే తప్ప దాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాసే ఉండదు కొందరికి. కానీ ఆ నిర్లక్ష్యం మనకి ఎంత చేటు చేస్తుందో తెలుసా? తల్లో చుండ్రు, ఇన్‌ఫెక్షన్లు రావడానికి ఈ మురికే కారణం. అందుకే ఎప్పటికప్పుడు దువ్వెనలని ఇలా శుభ్రం చేసేకుందాం...

- బేకింగ్ సోడాలో కాసిని నీళ్లు కలిపి ఈ మిశ్రమంలో దువ్వెనను కనీసం అరగంట నాననివ్వాలి. ఆపై టూత్ బ్రష్‌తో తేలిగ్గా శుభ్రం చేసేయొచ్చు.
- వెడల్పాటి గిన్నెలో కొద్దిగా షాంపూ వేసి, తగినన్ని నీళ్లు కూడా వేసి ఆ నీటిలో హెయిర్ బ్రష్‌ను ఓ ఐదు నిమిషాలు ఉంచాలి. మురికంతా పోయి దువ్వెన శుభ్రపడుతుంది.
- వెనగర్ సహజ క్రిమిసంహారకం. ఒక బౌల్‌లో కొద్దిగా వెనిగర్ వేసి తగినన్ని నీళ్లు కలిపి దువ్వెనలని ఉంచాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడగాలి. వెనిగర్‌కి బదులుగా నిమ్మరసాన్నీ ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. ఇవి మురికిని తొలగించడంతోపాటు చక్కని పరిమళాన్ని కూడా ఇస్తాయి. ★

# ఆధునిక పద్ధతులకు దూరంగా




సాధారణ కాన్పు లేదా సిజేరియన్... ఏ విధానం ద్వారా జన్మనిచ్చిన బిడ్డపై అమ్మ ప్రేమ మారదు. కానీ... మారిన జీవనశైలి, రకరకాల అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు కో కాన్పులు ఎక్కువయ్యాయి. అయితే, ఈ ఆధునిక ప్రసూతి సాంకేతికత విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నాయి మిషిగన్ స్టేట్ యూనివర్సిటీ తాజా అధ్యయనాలు, సహజకాను శిశువు, తల్లి గర్భాశయ ముఖద్వారం నుండి బయటకు రావటం వల్ల ఈ మైక్రోబ్స్కు ఎక్స్ అవుతుంది. కానీ, ఈ ఆధునిక విధానాల్లో యాంటీబయాటిక్స్ ఉపయోగించటం, సీ సెక్షన్ ప్రసవాలు చేయడం వల్ల తల్లులు, నవజాత శిశువుల్లో మైక్రోబయోమ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ మైక్రోబ్స్ లేదా మైక్రో ఆర్గానిజమ్స్ శిశువుల ఎదుగుదలనూ ప్రభావితం చేయగలవట. ప్రత్యేకించి ఒత్తిడి, సామాజిక ప్రవర్తనతోపాటు ముఖ్యమైన శరీర విధులను నియంత్రించే మెదడు ప్రాంత ఎదుగుదలపై సానుకూల ప్రభావా చూపిస్తాయట. నిజానికి ఈ సూక్ష్మజీవులు శిశువు పుట్టి తర్వాత నుంచే కాదు, గర్భంలో ఉన్నప్పటినుంచే మెదడు ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయట. కాబట్టి, శిశువు ఆరోగ్యకర ఎదుగుదలకు ఇవి కీలకమనీ, సాధ్యమైనంత మేర ఆధునిక ప్రసవ పద్ధతులకు దూరంగా ఉండాలనీ చెబుతున్నారు. ★

# శనగలతో సూపర్ రుచులు

తెల్లటి కాబూలీ శనగలు. గోధుమ రంగు దేశీ శనగలు వేటికవే మహా రుచి. నానబెట్టి మొలకలొచ్చాక తిన్నా, ఉడికించి గుగ్గిల్లు తిన్నా మంచి పోషకాహారం. ఇక శనగలతో చేసే వంటలైతే చేసే వంటలైతే వహ్వా అనిపిస్తాయి. వాటిల్లో మీ కోసం కొన్ని..

## కొబ్బరితో కూర..

**కావలసినవి :** శనగలు- 2 కప్పులు, ఉల్లి తరుగు- అర కప్పు, టొమాటో గుజ్జు, బచ్చలికూర తరుగు, కొబ్బరి కోరు- కప్పు చొప్పున, కొబ్బరి పాలు- అర కప్పు, ఆలివ్ నూనె-1 టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు-1, జీలకర్ర-చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, ధనియాల పొడి, కారం, గరం మసాలా-చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, ఉప్పు-తగినంత, నిమ్మరసం-ఒకటిన్నర చెంచా, కొత్తిమీర తరుగు- అర కప్పు.



**తయారీ :** . ముందు రాత్రి నానబెట్టిన శనగలను నీళ్లు తీసేసి, కడిగి ఉడికించాలి. అడుగు భాగం మందంగా ఉన్నా పాత్రలో నూనె కాగాక.. బిర్యానీ ఆకు, జలలకర్ర అల్లం వెల్లుల్లి ముద్ద, ఉల్లి తరుగులను లేత గోధుమ రగు వచ్చేవరకూ వేయించాలి. అందులో టొమాటో గుజ్జు, ధనియాల పొడి, కారం, గరం మసాలా, పసుపు, ఉప్పు వేయాలి. రెండు నిమిషాలు వేయించి, ఉడికిన శనగలు, కొబ్బరి పాలు, బచ్చలికూర తరుగు, అర కప్పు నీళ్లు జతచేసి ఉడికించాలి. ఆరేడు నిమిషాల తర్వాత కొబ్బరి , నిమ్మరసం, కొత్తమీర తరుగు వేసి.. ఒక నిమిషం ఉంచి దించేయాలి. అన్నం, రొట్టెలు, క్వినోవా.. ఎందులోకైనా సూపర్‌గా ఉంటుందీ కూర.

## హామ్మస్ తాహినీ..

**కావలసినవి :** ఉడికించిన శనగలు-కప్పున్నర, నువ్వులు-ముప్పావు కప్పు, ఆలివ్ నూనె-4 టేబుల్ స్పూన్లు నిమ్మరసం-2 టేబుల్ స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు-2, ఉప్పు-తగినంత, రెడ్ పెప్పర్ ఫ్లేక్స్-అర చెంచా. కొత్తమీర తరుగు-చారెడు, సన్నగా తరిగిన ఉల్లి, టొమాటో, కీరదోస ముక్కలు-అన్నీ కలిపి అర కప్పు, పిటా బ్రెడ్-150 గ్రాములు.



**తయారీ :** ముందుగా నువ్వులను వేయించాలి. వాటికి రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె జతచేసి రుబ్బి, తాహినీ తయారుచేసుకోవాలి. పిటా బ్రెడ్‌ను కాస్త వేడి చేయాలి. మిక్సీ జార్‌లో ఉడికించిన శనగలు, కొన్ని నీళ్లు, మిగిలిన ఆలివ్ నూనె, నిమ్మరసం, వెల్లుల్లి రెబ్బలు ఉప్పు, తాహినీ వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ఒక ప్లేటులోకి తీసి రెడ్ పెప్పర్ ఫ్లేక్స్ కొత్తిమీర తరుగు ఉల్లి టొమాటో, కీరదోస ముక్కలతోగార్నిష్ చేసి. పిటా బ్రెడ్‌తో సర్వ్ చేయాలి.

## ఫలాఫెల్..



**కావలసినవి :** శనగలు-2 కప్పులు, శనగపిండి లేదా మైదా-2 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు-అర కప్పు, వెల్లుల్లి తరుగు-చెంచా, ధనియాల పొడి-2 చెంచాలు, జీలకర్ర చెంచా, మిరియాల పొడి-చెంచా, కారం-అర చెంచా, ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి ముద్ద - అర చెంచా, కొత్తిమీర తరుగు - అర కప్పు, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** శనగలు కడిగి 12 గంటలు నానబెట్టాలి. వీటికి కాసనత గాల తగలాలి కనుక మూత పెట్టకుండా శుభ్రమైన వస్త్రాన్ని కప్పాలి. ఆ నీళ్లు తీసేసి కడిగి మిక్సీ జార్‌లోకి తీయాలి. అందులో శనగ లేదా మైదాపిండి, ఉల్లి, వెల్లుల్లి తరుగు, ధనియాల పొడి, జీలకర్ర, మిరియాల పొడి, కారం, ఉప్పు, పచ్చిమిర్చి ముద్ద, కొత్తిమీర తరుగు వేసికాస్త బరకగా ఉండేలా గ్రేండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని నిమ్మకాయంత ఉండలు చేసి కాగుతున్న నూనెతో వేయించుకుంటే సరిపోతుంది. ఇవి కొబ్బరి పచ్చడితో మరింత కమ్మగా ఉంటాయి.

## పంజాబీ ఛోలే..


**కావలసినవి :** శనగలు-2 కప్పులు, టొమాటో గుజ్జు-రెండున్నర కప్పు, ఉల్లి తరుగు కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద- ఒకటిన్నర చెంచా, యాలకులు -5, బిర్యానీ ఆకులు-2. దాల్చినచెక్క-అంగుళం ముక్క మిరియాలు పావు చెంచా , లవంగాలు -4, ఉప్పు-తగినంత, ఛోలే మసాలా-3 చెంచాలు, గరం మసాలా - పావు చెంచా, కారం-అర చెంచా, కొత్తమీర, తరుగు-అర కప్పు, జీలకర్ర పొడి-ఒకటిన్నర చెంచా, సన్నగా తరిగిన అల్లం పావుచెంచా,మెంతి ఆకుల పొడి-అర చెంచా, నూనె-2 చెంచాలు, నెయ్యి-ఒక టేబుల్ స్పూన్.



**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి నానబెట్టి, ఆ నీళ్లు తీసేయాలి. వాటికి ఐదు కప్పుల నీళ్లు, ఉప్పు జతచేసి కుక్కర్‌లో ఐదు విజిల్స్ వచ్చేవరకూ ఉడికించాలి.కడాయిలో నూనె వేడయ్యాక బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క మిరియాలు, యాలకులు, లవంగాలు వేయాలి. మంచి వాసన వస్తుండగా అల్లం వెల్లుల్లి ముద్ద , ఉల్లి తరుగు వేసి బంగారు రంగు వచ్చేవరకూ వేగనివ్వాలి. అందులో టొమాటో గుజ్జు వేసి ఉడికించాలి. మధ్యలో అడుగంటకుండా కలియబెడుతుండాలి. పావు గంట తర్వాత ఛోలే మసాలా, కారం ఉప్పు, జీలకర్ర పొడి, ఉడికించిన శనగల, కప్పు నీళ్లు ఇంకో ఆరేడు నిమిషాలు ఉడికించాలి. నీళ్లు ఇగిరి, చక్కగా ఉడికిందనుకున్నాక.. నెయ్యి, అల్లం తరుగు, గరం మసాలా, మెంతి ఆకులు పొడి, కొత్తిమీర తరుగు వేసి కలియబెట్ట దించేయాలి. అంతే ఘుమఘుమలాడే పంజాబీ ఛోలే తిని ఆనందించడమే తరువాయి.

## చనా పులావ్ ..

**కావలసినవి :** శనగలు-2 కప్పులు, బాస్మతి బియ్యం-కప్పున్నర, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి-టేబుల్ స్పూన్, ఉల్లిపాయ-1, పచ్చిమిర్చి-4, వెల్లుల్లి రెబ్బలు-4, అల్లం ముద్ద-చెంచా, దాల్చినచెక్క-అంగుళం ముక్క, బిర్యానీ ఆకులు-2, మిరియాలు-అర చెంచా, బ్లాక్ కార్డమం-1, లవంగాలు-5, జీలకర్ర-టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-చారెడు.




**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి కడిగి నానబెట్టాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో నూనె కాగాక.. ఉల్లితరుగును వేయించాలి. అది కాస్త వేగాక, దాల్చినచెక్క బిర్యానీ ఆకులు, మిరియాలు, బ్లాక్ కార్డమం, లవంగాలు జీలకర్ర, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముద్ద వేసి రెండు నిమిషాలు వేగనివ్వాలి. అందులో 8 కప్పుల నీళ్లు శనగలు వేసి కలియతిప్పి.. సెగ పెంచాలి. నీళ్లు మరుగుతున్నప్పుడు కడిగిన బియ్యం, ఉప్పు వేసి మీడియం సెగ మీద ఉడికించాలి. దించే ముందు నెయ్యి కొత్తిమీర వేయాలి. అంతే ఆహా అనిపించే రుచీ, పరిమళాలతో చనా పులావ్ తయారైపోతందుఇ. కీర దోస రైతాతో తింటే అదుర్స్ అనాల్సిందే ! ★

## చెలి చిట్కా

- ఖాళీ అయిన నెయ్యి లేదా నూనె ప్యాకెట్‌లో పప్పులు నిలువ చేసిన ఎంతో కాలం నిలువవుంటాయి.
- వాష్‌బేసిన్ రంధ్రాల్లో వాసనరాకుండా ఉండటానికి బేకింగ్ సోడావేసి వేడి నీరు పోయండి.
- అన్నం మెత్తబడినప్పుడు కొద్దిగా క్యారెట్ కోరు వేయండి. పొడిపొడిగా ఉంటుంది.
- చక్కెరపోసిపాత్ర అడుగుభాగమున లవంగములు వేసి చీమలు రావు. ★

# అందరినీ సమానంగా ప్రేమించే క్రీస్తు



'యూదుల అధికారియైన నీకొదేమను పరిసయ్యు డొకడుం డెను. అతడు రాత్రియందు ఆయనయొద్దకు వచ్చి-బోధకుడా, నీవు దేవుని యొద్దనుంచి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము' (యోహాను 3:1,2), 'అందుకు యేసు అతనితో ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను' (యోహాను 3:3).'యేసు నీతో మాటలాడు చున్న నేనే ఆయనని ఆమె(సమరయస్త్రీ)తో చెప్పెను' (యోహాను 4:26). ఈ రెండు సందర్భాలను గమనిస్తే యేసుక్రీస్తు ఇశ్రాయేలుకు బోధకుడు అయిన నీకొదేముతోను, సమరస్త్రీ తోనూ మాట్లాడాడు. వీరిలో ఒకరు అధికారి (నీకొదేము) మరొకరు ఐదుగురు భర్తలను వదిలేసి ఆరోవ్యక్తితో సహజీవనం చేస్తున్న స్త్రీ. యేసుక్రీస్తు మనసును గమనిస్తే వీరిద్దరితో సమానంగా మాట్లాడారు. ఇశ్రాయేలుకు బోధకుడు అయిన నీకొదేముతో 'రక్షణ' ప్రాముఖ్యత గురించి మాట్లాడాడు. నీకొదేము బోధకుడే కానీ నిజమైన రక్షణ, మారుమనసు అనేది లేదు. నీకొదేము బోధకుడు అని దేవుడు అతడిని విసర్జించనూ లేదు కానీ ఎంతో దయతో రక్షణ గురించి బోధించాడు. దీంతో నీకొదేము యేసుక్రీస్తును విశ్వసించడం మాత్రమే కాదు, ప్రభువు మరణించిన తర్వాత ఆయన మృతదేహానికి అత్తరు పూసి, సమాధిలో పెట్టాడు. ఇక సమరస్త్రీ ఐదుగురు భర్తలను వదిలేసింది. ఆరోవ్యక్తితో పెళ్లి చేసుకోకుండానే సహజీవనం చేస్తున్నది. లోకం దృష్టిలో ఆమె ఒక పాపి. కానీ ప్రభువు దృష్టిలో ఆమె గొప్ప సేవకురాలు. అందుకే ఆమెను దర్శించి, ఆరాధన గురించి చెప్పారు. అంతేకాదు యేసుక్రీస్తు చివరగా తనను తాను బయలుపరచుకున్నాడు. దీంతో ఆ స్త్రీ ఊర్లోకి వెళ్లి, ప్రజలను యేసుక్రీస్తువద్దకు నడిపించింది. ఆ ప్రజలకు ప్రభువు సువార్తను ప్రకటిస్తే, వారిలో అనేకులు యేసుక్రీస్తును విశ్వసించారు. ప్రభువు మనసు మనకు ఉండాలి. నీకోదేము అధికారి అని ఆయనను అందలం ఎక్కించలేదు. సమరస్త్రీ ఓ పాపి అని తృణీకరించనూ లేదు. దేవుడికి ఇద్దరూ అవసరమే. మనం కూడా విశ్వాసంలో బలహీనంగా ఉన్న వారిపట్ల బాధ్యత కలిగి ఉండాలి. వారిని బలపర్చాలి. ధైర్యపర్చాలి. డబ్బు, గొప్పపేరు ఉన్న వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వకుండా అందరితో పాటు వారిని సమానంగా చూడాలి. కానీ నేటి సంఘాల్లో ఇలాంటి ఆప్యాయతలు కొరవడుతున్నాయి. పేదలను ఒకవిధంగా, డబ్బున్న వారిని మరోలా చూస్తున్నాం. కానీ దేవుడికి అందరూ సమానమే. ప్రతివారినీ దేవుడు తన రాజ్యవిస్తరణ కోసంవాడుకుంటాడు. కాబట్టి ప్రభువు చూపిస్తున్న ప్రేమను మనం అందరిపట్ల సమానంగా చూద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్‌లో
# షూటర్ ఇషాకు స్వర్ణం



**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ నింగ్బో-2025 మహిళల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత్ షార్ప్ షూటర్ ఇషా సింగ్ బంగారు పతకం గెలుచుకుంది. దీంతో మహిళల ఎయిర్ పిస్టల్‌లో భారత్ ఇప్పుడు క్లీన్ స్వీప్ పూర్తి చేసి, నాలుగు ప్రపంచ కప్ టైటిళ్లను కైవసం చేసుకుంది. శనివారం చైనాలో జరిగిన ఈ ప్రపంచ కప్ నింగ్బోలో మహిళల ఎయిర్ పిస్టల్ విభాగంలో ఇషా సింగ్ తన సత్తా చాటింది. ప్రపంచ కప్‌ను సవాలుతో ఆరంభించిన తర్వాత, మొదటి నాలుగు రోజుల్లో భారత్ షూటర్లు ఎవరూ ఫైనల్స్‌కు చేరుకోలేక టోర్నీ నుండి నిష్క్రమించారు. కానీ ఈషా, రిథమ్ సంగ్వాన్ ఇద్దరూ ఒకే ఈవెంట్‌లో ఫైనల్‌కు అర్హత సాధించడం ద్వారా పొడి స్పెల్‌ను అధిగమించారు. అయితే, రిథమ్ పతకాన్ని కోల్పోయి ఫైనల్‌లో ఐదవ స్థానంలో నిలిచింది. ఇషా మాత్రం దీన్ని పూర్తిగా ఉపయోగించుకుని తన సొంత ఫేవరెట్ అయిన యావో క్వియాన్క్సన్‌ను 0.1 తేడాతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫలితంగా భారత్ ఇప్పుడు 2025 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ సర్క్యూట్‌లో మహిళల ఎయిర్ పిస్టల్‌లో క్లీన్ స్వీప్‌ను పూర్తి చేయగా, ఈ సీజన్‌లోని నాలుగు బంగారు పతకాలను గెలుచుకుంది. ఈ విభాగంలో మొదటి మూడు బంగారు పతకాలను లిమా (పెరూ), బ్యూనస్ ఎయిర్స్ (అర్జెంటీనా) మరియు మ్యూనిచ్ (జర్మనీ) లలో వర్ధమాన తార సురుచి సింగ్ గెలుచుకున్నారు.

## హాంకాంగ్ ఓపెన్‌లో ఫైనల్‌కు
# సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** హాంకాంగ్ ఓపెన్ 2025లో చైనీస్ తైపీకి చెందిన జంటను ఓడించి భారత్ బ్యాడ్మింటన్ జోడీ టైటిల్ పోరుకు సిద్ధమైంది. శనివారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి ద్వయం చైనీస్ తైపీ జోడీ బి. లిన్-సికె చెన్‌లను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. వరుస గేమ్‌ల విజయంతో వారు ఈ టైటిల్ షాట్‌ను ముగించారు. ప్రపంచ 9వ ర్యాంక్‌లో ఉన్న ఈ జోడీ చైనీస్ తైపీకి చెందిన బింగ్‌వీ లిన్ మరియు చెన్ చెంగ్ కువాన్‌లను 2-11-7, 21-15 తేడాతో ఓడించి ఆరు సెమీఫైనల్ ఓటముల తర్వాత ఈ సీజన్‌లో తమ తొలి ఫైనల్‌కు చేరుకుంది. ఎనిమిదో సీడ్ ఇండియన్స్ జట్టు చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్ మరియు వాంగ్ చాంగ్ మరియు చైనీస్ తైపీకి చెందిన ఫాంగ్‌చిహ్ లీ మరియు ఫాంగ్‌జెన్ లీల మధ్య జరిగే మరో సెమీఫైనల్ విజేతతో తలపడనుంది. కాగా సాత్విక్, చిరాగ్ లకు ఈ ఫలితం మరొక శిఖరాగ్ర ఘర్షణకు ఒక అడుగు మాత్రమే ఉంది.




## మహిళల హాకీ ఆసియా కప్..
# జపాన్ చేతిలో భారత్ డ్రా

**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025 జపాన్ చేతిలో భారత్ డ్రా గా ముగిసింది. హాంగ్జౌలో శనివారం జరిగిన చివరి సూపర్ 4 మ్యాచ్‌లో భారత మహిళల జట్టు జపాన్ చేతిలో 1-1తో డ్రాగా ముగించింది. భారత మహిళల హాకీ జట్టు జపాన్‌పై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. చైనా, కొరియాను ఓడించినా లేదా మూడు గోల్స్ కంటే తక్కువ తేడాతో ఓటమిని తప్పించుకున్నా, భారత్ మహిళల ఆసియా కప్ ఫైనల్‌కు చేరుకుంటుంది. జపాన్‌తో ఇప్పుడు జరిగిన మ్యాచ్‌లో బ్యూటీ డంగ్ డంగ్ (7వ నిముషం) ద్వారా భారత్ తొలి గోల్ చేసింది. అయితే షిహో కొబయకావా (58) జపనీస్ తరఫున గోల్‌ను సమం చేసింది. పోటీ ప్రారంభంలో భారత్ మెరుగైన ఆరంభాన్ని అందించింది. ఇషికా చౌదరి గోల్ ఫ్రేమ్‌ను తాకింది. ఆ తర్వాత జపాన్ దాడిలో కొన్ని ఎత్తుగడలను వేసింది. కానీ భారత్ బ్యూటీ డంగ్ డంగ్ (7) కొట్టడంతో వెనక్కి తగ్గింది. దీంతో ముంతాజ్ ఖాన్ షాట్‌ను నెట్‌లోకి మళ్లించి 1-0తో స్కోరును సాధించింది. భారత్ దాడిని కొనసాగించి మొదటి క్వార్టర్ చివరి క్షణాల్లో తొలి పెనాల్టీ కార్నర్‌ను సంపాదించింది. రెండవ క్వార్టర్‌లో జపాన్ సమం చేసే లక్ష్యంతో బరిలోకి దిగి మొదటి కొన్ని నిమిషాల్లోనే ముందంజలో ఉంది. జపాన్ కూడా పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. కానీ భారత్ తిరిగి ఆధిక్యంలోకి రావడం ప్రారంభించింది. మూడవ క్వార్టర్‌లో జపాన్ రక్షణకు వ్యతిరేకంగా భారతదేశం ముందుండి ఆడింది. విరామ సమయానికి భారత్ 1-0 ఆధిక్యంలో ఉంది. చివరి క్వార్టర్‌లో జపాన్ సమం చేసే లక్ష్యంతో దాడికి దిగింది. ప్రత్యర్థులపై ఒత్తిడి తీసుకురావడానికి వరుసగా పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుంది. చివరి నిమిషాల్లో, జపాన్ షిహో కొబయకావా (58) ద్వారా గోల్ చేసి 1-1తో ఆధిక్యాన్ని సమం చేసింది.

## సుదీర్ఘ విరామం తర్వాత..
# నేడే హై ఓల్టేజ్ మ్యాచ్
### భారత్, పాకిస్థాన్ మధ్య హోరాహోరీ




**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య జరగబోయే హైవోల్టేజ్ మ్యాచ్ కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తుంది. చిరకాల ప్రత్యర్థులైన ఈ రెండు జట్ల మధ్య ఈ నెల 14వ తేదీ ఆదివారం రాత్రి 8 గంటలకు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ జరగనుంది. టీమిండియా, పాకిస్తాన్ రెండు జట్లు గ్రూప్-ఏ లో ఉన్నాయి. ఇది ఈ రెండు జట్లకు రెండవ మ్యాచ్. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా తన మొదటి మ్యాచ్‌ను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తో ఆడింది. ఆ మ్యాచ్‌లో టీం ఇండియా 9 వికెట్ల తేడాతో గెలిచింది. అలాగే పాకిస్తాన్ తొలి మ్యాచ్ ఒమన్‌తో జరిగింది. ఇందులో పాక్ 7 వికెట్లు తేడాతో గెలుపొందింది. ఇప్పుడు ఒకే గ్రూప్‌లోని ఈ రెండు బలమైన జట్లు ముఖాముఖిగా తలపడుతున్నాయి. ఆసియా కప్‌లో తొలి మ్యాచ్‌లో విజయం నమోదు చేసి జోష్‌లో ఉన్న భారత్ అదే ఊపుతో పాకిస్తాన్‌ను చిత్తు చేసే పట్టుదలతో ఉంది. యూఏఈపై భారీ తేడాతో నెగ్గి ఏకంగా +10.483 రన్ రేట్ సాధించింది. అయితే మొదటి మ్యాచ్‌లో ప్రత్యర్థి పసికూన కాబట్టి, ఆ మ్యాచ్ పెద్దగా కిక్ ఇవ్వలేదు. అయితే ఇప్పుడు జరిగే భారత్, పాక్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ ఉత్కంఠకలిగిస్తోంది. ఈ సారి పాక్ మ్యాచ్ కోసం ఖరారు చేసిన భారత జట్టులో ఐదుగురు యువ ఆటగాళ్లు ఉన్నారు. వీరు పాకిస్తాన్‌తో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ ఐదుగురు ఆటగాళ్ల జాబితాలో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్, జితేష్ శర్మ ఉన్నారు. వీరితో పాటు యువ సంచలనాలు తిలక్ వర్మ, రింకూ సింగ్ కూడా పాక్‌తో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. యుఏఈతో జరిగిన ఆసియా కప్‌లో మొదటి మ్యాచ్‌లో ఈ ఐదుగురు ఆటగాళ్లలో ముగ్గురికి అవకాశం లభించింది. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజూ శాంసన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉన్నారు. ఇక పాక్‌తో జరిగే మ్యాచ్‌లో భారత ప్లేయింగ్ ఎలెవన్ బ్యాట్స్‌మెన్లుగా శుభ్ మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్) ఇక ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, బౌలర్లుగా కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా ఉండనున్నారు. మరోపక్క పాకిస్తాన్ జట్టులో సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రర్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫకార్ జమాన్, హ్యారీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ టలట్, ఖుష్దిల్ షా, మహమ్మద్ హారీస్(కీపర్), మహమ్మద్ నవాజ్, మహమ్మద్ వసీం జూనియర్, సహిబ్జాదా ఫర్హాన్, సయీమ్ అయుబ్, సల్మాన్ మిర్జా, షాహిన్ షా అఫ్రిది, సుఫ్యన్ మోఖిమ్ ఉన్నారు.



## ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్..
# ఫైనల్‌కు మీనాక్షి

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మహిళా బాక్సర్ మీనాక్షి ఫైనల్‌కు చేరింది. లివర్‌పూల్‌లో శనివారం జరిగిన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మినాక్షి హుడా ఆధిపత్య ప్రదర్శన ఇచ్చింది. మాజీ ఆసియా ఛాంపియన్‌షిప్ మరియు ప్రపంచ కప్ రజత పతక విజేత అయిన మీనాక్షి , 48 కిలోల సెమీఫైనల్లో ప్రపంచ మాజీ ఛాంపియన్ రజత పతక విజేతపై 5-0 తేడాతో ఆధిపత్య విజయాన్ని నమోదు చేసింది.

జైస్మిన్ లంబోరియా, నుపుర్ షెయోరాన్ వరుసగా 57 కిలోలు, +80 కిలోల సెమీఫైనల్స్‌లో ఒమైలిన్ అల్కాల, సెయ్మా డుజ్టాస్‌లను ఓడించిన ఒక రోజు తర్వాత, మినాక్షి చివరినాలుగు బౌట్‌లో మంగోలియాకు చెందిన ప్రపంచ రజత పతక విజేత అల్టాంట్‌సెట్సెగ్ లుట్సైఖాన్‌పై విజయం సాధించి బంగారు పతక పోటీకి చేరిన మూడవ భారతీయ మహిళగా నిలిచింది. 52 కిలోల బరువు విభాగంలో 2022 ఆసియా ఛాంపియన్‌షిప్‌ల రజత పతక విజేత, లాంగ్ రేంజర్ మినాక్షి ప్రారంభంలోనే దాడి చేసింది. బలమైన కుడి దెబ్బతో ఆల్టాంట్‌సెట్సెగ్‌ను నేలకూల్చింది. మంగోలియన్ క్రీడాకారిణి స్ట్రెయిట్ షాట్లు కొట్టడం ద్వారా తన దూకుడును ప్రదర్శించింది. కానీ మినాక్షి అద్భుతమైన కదలిక, శక్తి, ఖచ్చితత్వంతో మరో ఏకగ్రీవ రౌండ్‌ను గెలుచుకుని ఫైనల్‌కు దూసుకెళ్లింది. 24 ఏళ్ల ఈ భారతీయ క్రీడాకారిణి కజకిస్తాన్‌కు చెందిన పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత నజీమ్ కైజైబేతో టైటిల్ కోసం జరిగే పోరులో తలపడనుంది.

# ఫోన్‌పేకు ఆర్బీఐ రూ.21 లక్షల జరిమానా

**ముంబయి, సెప్టెంబరు 13:** యూపీఐ చెల్లింపుల రంగంలో అగ్రగామిగా కొనసాగుతూ, త్వరలో ఐపీఓకు రాబోతున్న ఫోన్‌పే సంస్థకు అనూహ్య పరిణామం ఎదురైంది. నిబంధనల ఉల్లంఘన కారణంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ఈ సంస్థకు రూ. 21 లక్షల జరిమానా విధించింది. ప్రీపెయిడ్ పేమెంట్ సాధనాలకు (పీపీఐ) సంబంధించిన నిబంధనలను ఫోన్‌పే పాటించలేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. ముఖ్యంగా కంపెనీకి చెందిన ఎస్క్రో ఖాతాలో ఉండాల్సిన రోజువారీ నిల్వ, కస్టమర్లు, వ్యాపారులకు చెల్లించాల్సిన మొత్తం కంటే తక్కువగా ఉన్నట్లు ఆర్బీఐ తన తనిఖీల్లో గుర్తించింది. అంతేకాకుండా ఈ నిధుల కొరత విషయాన్ని తమ దృష్టికి తీసుకురావడంలో కూడా ఫోన్‌పే విఫలమైందని కేంద్ర బ్యాంకు పేర్కొంది. ఈ ఉల్లంఘనల నేపథ్యంలోనే పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్స్ చట్టం2007 కింద ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. 2023 అక్టోబర్ నుంచి 2024 డిసెంబర్ మధ్య కాలంలో ఫోన్‌పే కార్యకలాపాలపై విస్తృత స్థాయిలో ఆర్బీఐ తనిఖీలు నిర్వహించిది. నిబంధనల ఉల్లంఘనలపై ఎందుకు జరిమానా విధించకూడదో చెప్పాలంటూ కంపెనీకి నోటీసులు జారీ చేసింది. ఫోన్‌పే ఇచ్చిన సమాధానం, విచారణలో వారి వాదనలు విన్న తర్వాత ఈ నెల 10న ఈ జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. అయితే, ఈ జరిమానా కేవలం నియంత్రణాపరమైన చర్య మాత్రమేనని, దీనివల్ల ఫోన్‌పే వినియోగదారుల లావాదేవీలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని ఆర్బీఐ స్పష్టం చేసింది. కాగా, ఈ ఏడాది చివరిలో ఐపీఓకు వెళ్లేందుకు ఫోన్‌పే సన్నాహాలు చేసుకుంటోంది. ఇందుకోసం జేపీ మోర్గాన్, సిటీ గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కూడా చేసుకుంది. ఇలాంటి కీలక సమయంలో ఆర్బీఐ జరిమానా విధించడం పరిశ్రమ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇక, ప్రస్తుతం దేశంలో యూపీఐ చెల్లింపుల మార్కెట్‌లో ఫోన్‌పే సుమారు 48.64 శాతం వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే.






## ఈ యేడాది
## టోకు ధరల
## సూచీ ద్రవ్యోల్బణం
# 3.2%
### క్రిసిల్‌రేటింగ్స్ అంచనా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం ఈ ఆర్థికసంవత్సరంలో 3.2శాతంగా ఉంటుందని క్రిసిల్ రేటింగ్స్ అంచనావేసింది. అంతకుముందు సంస్థ చూపిన 3.5 అంచనాలకంటే మరికొంత తగ్గవచ్చని తాజా నివేదికలో ప్రస్తావించింది. రిటైల్‌ద్రవ్యోల్బణం 140 బేసిస్ పాయింట్లు క్షీణత ఈ ఆర్థికసంవత్సరంలో ఉంటుందని ఫలితంగా ఎంపిసి కమిటీలో రెపోరేట్లు సడలించే అవకావం ఉందని అంచనావేసింది. ఆర్బీఐ ఈ ఏడాది 25 బేసిస్ పాయింట్లు కోత విధించే ఛాన్స్ ఉందని తెలిపింది.

తక్కువ ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల తగ్గింపు వంటివి దేశీయ డిమాండ్‌ను పెంచి ఆర్థికవ్యవస్థను గ్లోబల్ సమస్యలనుంచి బయటపడేస్తాయని క్రిసిల్ చెపుతోంది. ఖరీఫ్ సీజన్‌లో సగటుకంటే ఎక్కువ కురిసిన వర్షపాతంతో ఉద్యానవన, ఆహార ఉత్పత్తుల ప్రాంతాలకు కొంత నష్టం జరిగే అవకాశం ఉంది. అంటే పంజాబ్ లాంటి ఆహారోత్పత్తుల రాష్ట్రాలకు ఈప్రమాదం ఉంది. ఆగస్టునెల రిటైల్‌ద్రవ్యోల్బణం 2.1శాతంగా నమోదయింది. జులైలో 1.6శాతంనుంచి స్వల్పంగా పెరిగినప్పటికీ ఆర్బీఐ అంచనాలనున మించి పోలేదు. ఆహార ద్రవ్యోల్బణం మరికొంతపెరగడంతో టోకుధరలసూచీపైనా ఈప్రభావం ఉండవచ్చని క్రిసిల్ విశ్లేషించింది.




## నష్టాలను తగ్గించుకుంటున్న ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్!

**ముంబయి, సెప్టెంబరు 13:** ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ 2025 సంవత్సరంలో 20,493 కోట్ల రాబడులు ఆర్జించిందని కంపెనీ ప్రకటించింది. ముందు ఏడాదికంటే 14శాతం రాబడులు పెంచు కోగలిగింది. దీనివల్లనికరనష్టాన్ని 37శాతం తగ్గించుకుని 1494 కోట్లకు చేరగలిగినట్లు సంస్థక ంపెనీల రిజిస్ట్రారుకు నివేది కిచ్చింది. 2024లో కంపెనీ రాబడులు 21శాతం పెరిగాయి. గడచిన రెండు సంవత్సరాల్లో కూడా రాబడులు క్రమేపీ 20 శాతం పెరుగుతూ వచ్చాయని చెపుతోంది. ఫ్లిప్‌కార్ట్ అనుబంధ విభాగంగా ఉన్న ఇంటర్నెట్ సంస్థ నష్టాలనుంచి ఇపుడిపుడే అధిగమిస్తున్నట్లు వివరించింది. నిజానికి ఫ్లిప్‌కార్ట్ ఆదాయం మొత్తం మార్కెట్‌ప్లేస్ కార్యకలాపాలు, ఈకామర్స్, లాజిస్టిక్స్, వ్యాపార ప్రకటనలనుంచే ఆర్జిస్తోంది. వాణిజ్యప్రకటనలద్వారా 27శాతం వృద్ధిని సాధించి 4973 కోట్లనుంచి 6317 కోట్లకు పెంచుకోగలిగింది. రాబడులు కూడా 7751 కోట్లవరకూ చేరింది. లాజిస్టిక్స్ సేవల్లో మాత్రం తగ్గుదల నమోదయింది. 6838 కోట్లనుంచి 4224కోట్లకు పడిపోయింది. ఇక వ్యయాలపరంగా కూడా 8శాతంపెరిగాయి. 22,311 కోట్లకు చేరింది. ఉద్యోగులకు మేలుచేసే ప్రయోజనాలఖర్చులు 8శాతం తగ్గి 4748 కోట్లకు చేరాయి. ఇక మార్కెటింగ్ ఖర్చులు మాత్రం 37శాతం పెరిగి 4100 కోట్లకు చేరాయి. జులైలో ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగులకు ఇఎస్ఓపి ప్రకటించింది. 50 మిలియన్ డాలర్ల విలువైన వాటాలను బైబాక్‌చేసింది. దీనివల్ల ఏడువేల మంది ఉద్యోగులకు మేలుజరగనున్నది.

# వడ్డీరేట్లు తగ్గించిన మూడు బ్యాంకులు!

**ముంబయి, సెప్టెంబరు 13:** దేశంలో మూడు బ్యాంకులు వడ్డీరేట్లను సవరించాయి. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించగా ఐడీబీఐ కూడా ఎంసీఎల్ఆర్ సవరించింది. ఈనెల 12వ తేదీనుంచే వడ్డీరేట్లు అమలు చేస్తున్నట్లు బ్యాంకులు ప్రకటించాయి. ఎంపిక చేసిన వేర్వేరు కాలపరిమతులపై ఇది వేర్వేరుగా ఉంటుంది. ఇక్కడ లోన్ వడ్డీ రేట్లు తగ్గితే ఇప్పటికే ఫ్లోటింగ్ రేటుపై లోన్ తీసుకున్న వారు.. తమ లోన్ ఈఎంఐ తగ్గించుకోవచ్చు లేదా టెన్యూర్ తగ్గించుకోవచ్చని చెప్పొచ్చు. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంసీఎల్ఆర్ రేట్లను 15 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించింది. ఇక్కడ ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ 10 బేసిస్ పాయింట్లు తగ్గి 7.95 శాతం నుంచి 7.85 శాతానికి చేరింది. ఒక నెల ఎంసీఎల్ఆర్ 7.95 శాతంగా ఉండగా3 నెలల ఎంసీఎల్ఆర్ 8.35 శాతం నుంచి 8.20 శాతానికి చేరింది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.65 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ 8.80 శాతంగా ఉంది. ఇది సెప్టెంబర్ 12 నుంచి అమల్లోకి వచ్చింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వేర్వేరు టెన్యూర్లపై 5 బేసిస్ పాయింట్ల వరకు



ఎంసీఎల్ఆర్ తగ్గించింది. ఇప్పుడు ఇక్కడ వ్యయాధారిత సగటు వడ్డీరేటు(ఎంసిఎల్ఆర్) 8 శాతానికి తగ్గింది. ఒక నెల, 3 నెలలు, 6 నెలల ఎంసీఎల్ఆర్ వరుసగా 8.3 శాతం, 8.45 శాతం, 8.70 శాతంగా ఉన్నాయి. ఎక్కువగా కన్జూమర్ లోన్ ఏడాది ఎంసీఎల్ఆర్‌తో లింక్ అయి ఉంటుంది. ఏడాది, రెండేళ్ల ఎంసీఎల్ఆర్ 8.85 శాతంగా ఉండగా 3 ఏళ్ల ఎంసీఎల్ఆర్ 8.90 శాతంగా ఉంది. ఇది సెప్టెంబర్ 15 నుంచి అమల్లోకి రానుంది. ఐడీబీఐ బ్యాంక్ ఎంసీఎల్ఆర్ ఓవర్‌నైట్ 8.05 శాతంగా ఉంది. ఒక నెల ఎంసీఎల్ఆర్ 8.05 శాతం, ఒక నెల ఎంసీఎల్ఆర్ 8.20 శాతం, 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.50 శాతం, 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.70 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ 8.75 శాతం, రెండేళ్లు, మూడేళ్ల ఎంసీఎల్ఆర్ వరుసగా 9.30 శాతం, 9.70 శాతంగా ఉన్నాయి.

## బీహార్‌లో రూ.26,482 కోట్లతో
# అదానీ పవర్ ప్రాజెక్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ఆదానిపవర్ బీహార్‌లో 2400 మెగావాట్ల పవర్‌ప్లాంట్ ఏర్పాటుకోసం 26,482 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించింది. 25 ఏళ్లపాటు విద్యుత్‌సరఫరా ఒప్పందం బీహార్ రాష్ట్ర విద్యుదుత్పత్తి కంపెనీతో జరిగిందని ఈ ఒప్పందంతో విద్యుత్ ప్లాంట్ నిర్మాణం మరింత వేగంగాపూర్తి చేయనున్నట్లు ప్రకటించింది. కొత్తప్రాజెక్టును భాగల్పూర్ జిల్లాలోని పీర్‌పైంటిలో స్థాపిస్తుంది. పిపిఎ ఒప్పందం బిఎస్‌పిజిసిఎల్‌నుంచి ఆదానిపవర్‌కు అందింది. ఆదానిపవర్ అతితక్కువ సరఫరారేటును కోట్‌చేయడంతో ఈ ప్రాజెక్టును దక్కించుకుంది. కిలోవాట్‌కు 6.075 రూపాయలు వంతున కోట్‌చేసింది. అంతేకాకుండా ఈ పవర్‌ప్లాంట్ ఏర్పాటుకోసం మూడు800 మెగావాట్ల ప్రాజెక్టులు శరవేగంగాపూర్తిచేస్తుంది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్ పద్ధతిలో జరుగుతుంది. 60 నెలల్లో ఈప్లాంట్ ప్రారంభం కావాలని షరతులు ఉన్నాయి.

# ఆరుకోట్లకుపైగా ఐటిరిటర్నుల దాఖలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ప్రస్తుత ఆదాయపు పన్ను అసెస్‌మెంట్ సంవత్సరానికిగానున ఆరుకోట్లకుపైగా ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలుచేసినట్లు ఐటిశాఖ ప్రకటించింది. ఈనెల 15వ తేదీ రిటర్నుల దాఖలుకు చివరితేదీగా ప్రకటించిన సంగతి తెలిసిందే. పన్నుచెల్లింపుదారులను అభినందిస్తూ ఈమేరకు ఐటిశాఖ సోషల్‌మీడియాలో ట్వీట్‌చేసింది. పన్నుచెల్లింపుదారులకు ఐటిఆర్ ఫైలింగ్‌లో సాయంచేసేందుకుగాను హెల్ప్‌డెస్క్ 24 గంటలుపనిచేస్తుందని మొబైల్‌కాల్స్, లైవ్‌చాట్స్, వెబ్‌ఎక్స్ సెషన్లు ట్విట్టర్, ఎక్స్ వంటి వాటిలో సాయం చేస్తున్నట్లు తెలిపింది. 2025-26 సంవత్సరానికి ఇప్పటివరకూ ఐటిఆర్ దాఖలుచేయనివారు సత్వరమే దాఖలుచేయాలని, చివరినిమిషం వరకూ వేచి ఉండవద్దని సూచించింది. గతమేనెలలోనే గడువుతేదీని జులై 31వరకూ పొడిగించి ఆ తర్వాత ఈనెల 15వరకూ పొడిగించింది. ఆదాయపు పన్ను దాఖలు ఫారాల్లోవచ్చిన మార్పులు కోసమే ఈ విధంగా గడువును పొడిగించినట్లు తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



## బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డాకి ఘన స్వాగతం

విశాఖపట్నం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

సారథ్యం బహిరంగ సభలో పాల్గొనడానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నడ్డా కి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌తో పాటు ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో బీజేపీ నాయకులతో కలసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి.ఎం.రమేష్ పుష్ప గుచ్చం అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

# ఉత్తరాంధ్రకు ఆయువుపట్టు

# భోగాపురం విమానాశ్రయం..




# గురువు దైవంతో సమానం

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు -విశాఖలో ఘనంగా బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ కార్యక్రమం -179 మంది ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లకు పల్లా శ్రీనివాసరావు సత్కారం**







విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభావార్త

విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మార్చే శక్తి. ఆ శక్తిని రూపకల్పన చేసే గురువు స్థానం సమాజంలో అపూర్వం. "గురువు దైవంతో సమానం" అన్న మాట శాశ్వత సత్యమని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఏయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ విశాఖపట్నం%-%అనకాపల్లి జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల క్యాంపస్ పరిధి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన "బెస్ట్ స్కూల్ టీచర్స్ అవార్డ్స్" కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమాన్ని

# మధురవాడకు మహర్ధశ



మధురవాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడలో రూ. వెయ్యి కోట్లతో రెండు కీలకమైన ప్రాజెక్టులు మొదలు కాబోతున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 6వ వార్డులో రూ. 1.72 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లకు వైభవ్ నగర్ లో శనివారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.535 కోట్ల ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐ.ఎఫ్.సి.) నిధులతో 38 ఎం.ఎల్.డి. సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంటు.. 400 కిలో మీటర్ల పొడవున సీవేజ్ లైన్.. నిర్మాణం చేపట్టనున్నట్టు చెప్పారు. ఇందులో రూ.498 కోట్లు ఐ.ఎఫ్.సి. ఇస్తుండగా, మిగిలిన మొత్తాన్ని జీవీఎంసీ భరిస్తుందని వివరించారు. భవిష్యత్‌లో మధురవాడకు తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా రూ.500 కోట్లతో భారీ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ఇవి కాకుండా మధురవాడ జోన్‌లో రూ.120 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు తదితర మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ప్రారంభమైన తర్వాత మధురవాడ అభివృద్ధి పుంజుకుంటుందన్నారు. భీమిలిలో ప్రధానమైన 10వ పేజీలో

### సత్యనారాయణస్వామి ఆలయం ఘాట్ రోడ్డులో

# వీధిలైట్ల ఏర్పాటుకు శంకుస్థాపన




విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 36వ వార్డు పరిధిలో గల శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవాలయానికి వెళ్లే ఘాట్ రోడ్డు వద్ద స్ట్రీట్ లైట్లు కొరకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ శనివారం 36 వార్డ్ పరిధిలో సత్యనారాయణ స్వామి ఆలయం ఘాట్ రోడ్లో లైట్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అని చెప్పారు. ఘాట్ రోడ్‌లో 16.80 లక్షలతో ఫోల్స్, లైట్‌లు ఏర్పాటు చేసామని అన్నారు. సత్యనారాయణ స్వామి దేవాలయం విశాఖపట్నంలో ముఖ్యమైన దేవాలయం, ఎక్కువమంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు అని పేర్కొన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలని దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాము అని చెప్పారు. ఘాట్ రోడ్లో లైటింగ్ ఏర్పాటు, మిగిలిన సదుపాయాలు కల్పించి దేవాలయం రూపురేఖలు త్వరలో మారుస్తాము అన్నారు. భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాము అని పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో వెనకాడే ప్రసక్తే లేదు అన్నారు. గతంలో కమ్యూనిటీ హాల్స్ సచివాలయాలకు కేటాయించారని. అవసరమైన చోట నూతన కమిటీ హాల్స్ నిర్మిస్తాము తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, గ్రామాలకు ఆర్చులు రెండు, మూడు నెలల్లో సమకూరుస్తాము ఇప్పటికే అన్ని పనులకు టెండర్లు పూర్తయినాయి అని చెప్పారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరిజోన్స్, జనసేన నాయకులు మాసిపోగురాజు, ఆలయ ఈవో టి.రాజగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విశాఖలో నడ్డా బహిరంగ సభ

**సభకు రైల్వే గ్రౌండ్లో అన్ని ఏర్పాట్లు పూర్తి -నగరం మొత్తం కాషాయమయం -రాష్ట్ర, కేంద్ర మంత్రులు రాక -కేడర్‌కు మార్గనిర్దేశం చేయనున్న జేపీ నడ్డా, మరింత ఉత్సాహంతో క్యాడర్ -సారధ్యం ముగింపు సభను విశాఖలో విజయవంతం చేస్తాం : రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్**






## మంత్రి కందుల దుర్గేష్‌కు 'విజయ్‌మోహన్' జ్ఞాపిక అందజేత




# మిల్లీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో క్యాంపస్ డ్రైవ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మిల్లీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, విశాఖపట్నం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ ద్వారా 25 మంది సివిల్ విద్యార్థులకు ఉపాధి అవకాశం కల్పించారు. "అన్ని సాఫ్ట్వేర్ విభాగాల్లోనూ ప్లేస్మెంట్లు కల్పించడం ద్వార విద్యార్థులను ప్రోత్సహించడంమే మిల్లీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ లక్ష్యం" అని శనివారం జరిగిన క్యాంపస్ డ్రైవ్ ప్రారంభోత్సవంలో మిల్లీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరదా రవికుమార్ అన్నారు. ఈ క్యాంపస్ డ్రైవ్ను ల్యాండ్స్కేప్ మోడలింగ్ టెక్నాలజీలో అగ్రగామి సంస్థలలో ఒకటైన ఎల్ఈఓ 3డి ఉద్యోగ నియామకానికి నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ మేనేజర్ మాట్లాడుతూ "ఈ డ్రైవ్లో 175 మంది బి.టెక్ సివిల్ విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో లో మంచి నైపుణ్యం ఉన్న 25 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు" అని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "ప్రస్తుతం జరుగుతున్న ఈ క్యాంపస్ డ్రైవ్ కేవలం ఐటి స్ట్రీమ్కే కాకుండా మెకానికల్, సివిల్ విద్యార్థులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మిల్లీనియం చేస్తున్న కృషిలో భాగం" అన్నారు. మిల్లీనియం తరచూ పేరెన్నికగన్న కంపెనీలతో కలసి క్యాంపస్ డ్రైవ్లను నిర్వహిస్తుందని, వందలాది విద్యార్థులు ఇప్పటికే ఉద్యోగాలు పొందారని గుర్తుచేశారు. ప్రస్తుత తరం విద్యార్థులు పోటీతో కూడిన ఉద్యోగ మార్కెట్ను ఎదుర్కోవాలంటే అవసరమైన నైపుణ్యాలపై ఎక్కువ దృష్టి 10వ పేజీలో



## మిల్లీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో క్యాంపస్ డ్రైవ్

9వ పేజీతరువాయి ..

పెట్టాలని సూచించారు. మిల్లీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్‌తో పాటు క్యాంపస్ డ్రైవ్స్/ఇంటర్వ్యూలకు అవసరమైన సిఆర్టి ట్రైనింగ్ కూడా ఇస్తున్నామని వివరించారు. విద్యార్థులలో ఆప్టిట్యూడ్ నైపుణ్యం పెంచడానికి వంటి ప్రయత్నం అత్యధిక కూడా మిల్లీనియం చేపట్టిందని పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా మిల్లీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ జాబ్ ఫెయిర్స్, క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహిస్తూ ఇప్పటివరకు 5,50,000 మందికి పైగా విద్యార్థులకు ప్లేస్మెంట్లు అందజేసింది, భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విశాఖపట్నంలో ల్యాండ్మార్క్ మోడలింగ్ సొల్యూషన్స్ అగ్రగామి సంస్థ. ఇందులో మంచి కెరీర్ అవకాశాలు ఉన్నాయి" అని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శివ హరికృష్ణ అన్నారు. సివిల్ రంగంలో అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, సివిల్, మెకానికల్ సాఫ్ట్‌వేర్ కోర్సుల కు మిల్లీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఒక విశ్వసనీయ శిక్షణ కేంద్రం" అని అన్నారు. ఈ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినందుకు ఆయన మిల్లీనియం మేనేజ్మెంట్లు అభినందించారు. తర్వాత ఇద్దరూ కలిసి ఎంపికైన విద్యార్థులందరినీ అభినందించారు. నుండి టెక్నికల్ రిక్రూటర్ సంతోష్ కుమార్, మిల్లీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ నుండి హెచ్.ఆర్ మేనేజర్ బి.దివ్య జ్యోతి, హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ జి.సాగర్ పాల్గొన్నారు.

## మధురవాడకు మహర్దశ

9వ పేజీతరువాయి ..

మూడు రోడ్ల విస్తరణ.. జీవీఎంసీలో భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాల విలీనం ప్రతిపాదనలు తొందర్లోనే కార్యరూపం దాల్చనున్నాయని వెల్లడించారు. జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, వి.ఎం.ఆర్.డి.ఎ కమిషనర్లతో మున్సిపల్ మంత్రి పి.నారాయణ సమావేశం కానున్నారన్నారు. అనంతపురం కూటమి సభ విజయవంతం కావడంతో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన 17 మెడికల్ కాలేజీల్లో ఐదు మాత్రమే పూర్తయ్యాయని.. రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి ఖర్చు చేసిన రూ.500 కోట్లతో నర్సీపట్నం మెడికల్ కాలేజీని పూర్తి చేసి ఉండవచ్చన్నారు. జగన్మోహన్ రెడ్డి వైఖరి మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో వైసీపీ సింగిల్ డిజిట్ కు పరిమితమవుతుందని చెప్పారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు వైజాగ్ ఆయన లో రెండు పార్కుల గేట్లకు తాళాలు వేసిన విషయం స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే తాళాలు తీసి.. నిర్వహణ బాధ్యతను కాలనీ అసోసియేషన్‌కు అప్పగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, కూటమి నాయకులు దాసరి శ్రీనివాస్, లొడగల జానకిరామ్, గంటా నూకరాజు, శాఖరి శ్రీనివాస్, అక్కరమాని వెంకట్రావు, పిల్లా వెంకట్రావు, కె.అచ్యుతరావు, నాగోతి సత్యనారాయణ, మామిడి దుర్గారావు, మొల్లి లక్ష్మణరావు, చెట్టుపల్లి గోపీ, బోయి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి త్రైక్వాండో పోటీలను ప్రారంభించిన గంటా

మధురవాడ జాతరలోని శిల్పారామంలో 9వ రాష్ట్ర స్థాయి త్రైక్వాండో పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఆనంద్ త్రైక్వాండో అండ్ మార్షల్ ఆర్ట్స్, వైజాగ్ అమెచ్యూర్ త్రైక్వాండో అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బౌట్ ను ప్రారంభించి పోటీలను తిలకించారు.

## విశాఖలో 14న సారథ్యం బహిరంగ సభ

### బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో పాటు, రాష్ట్ర నేతల హాజరు



విశాఖపట్నం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

విశాఖలో సారథ్యం బహిరంగ సభను ఆదివారం నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఈసభకు పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో పాటు , రాష్ట్రనేతలు హాజరవుతున్నారు. విశాఖలోని రైల్వే మైదానం వేదిక ఈ సభ జరగనుంది. సారథ్యం బహిరంగ సభలో విశాఖలోని పార్టీ ప్రతికార్యకర్త ను భాగస్వామ్యం చేస్తున్నట్లు మాధవ్ తెలిపారు. కడప నుంచి సారథ్యం యాత్ర చాయ్‌పే చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది కేంద్ర ప్రభుత్వం పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుతున్నాయి. అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభవిజయవంతమైంది అని మాధవ్ పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామా ఆడిరదని, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా జగన్ వ్యవహరించారని మండిపడ్డారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్ష్యదారులకు సత్వర న్యాయం

### ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు చిన్నంశెట్టి రాజు -రాజీ మొత్తం రూ.25 కోట్లు -రూ.4,40,04,750లు నష్టపరిహారం అందజేత -185 సివిల్ కేసులు, 10,190 క్రిమినల్ కేసులు, 239 ప్రీ లిటిగియేషన్ కేసులు రాజీ

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు ఇందు నిమిత్తం ఉమ్మడి విశాఖ జిల్లాలో 36 లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు చిన్నంశెట్టి రాజు కక్ష్యదారులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. విశాఖపట్నం జిల్లా కోర్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్ బెంచిలను కక్ష్యదారులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. మోటార్ ప్రమాద కేసులు రెండు బెంచ్లు కలిపి 124 కోసులు పరిష్కరించబడ్డాయి, నష్టపరిహారం కింద రూ.4,40,04,750, 185 సివిల్ కేసులు, 10,190 క్రిమినల్ కేసులు, 239 ప్రీ లిటిగియేషన్ కేసులు రాజీ చెయ్యడంలో ఉమ్మడి విశాఖ జిల్లా రాష్ట్రంలో 4వ స్థానం దక్కించుకుంది. కేసులు రాజీ కాగా, రాజీ మొత్తం దాదాపు రూ.25 కోట్లుగా ఉంది. (రాత్రి 7-30 గంటల సమయం వరకు) న్యాయ మూర్తులు, విశాఖపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయ వాదులు, పోలీసులు అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు, బ్యాంక్ అధికారులు, డెట్ రికవరీ ట్రైబ్యునల్ (డిఆర్టి), పారా లీగల్ వాలంటీర్లు, జీవీఎంసీ, ఇతర భాగస్వామ్య శాఖల (స్టేక్ హోల్డర్స్) సహకారంతో జాతీయ లోక్ అదాలత్ విజయ వంతంగా జరిగిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు తెలియజేశారు.

## గురువు దైవంతో సమానం

9వ పేజీతరువాయి ..

అపుస్మా చీఫ్ మెంటర్ ఎ.కృష్ణారెడ్డి దీపప్రజ్వలనతో ప్రారంభించగా, మొత్తం 179 మంది ఉపాధ్యాయులు- కరస్పాండెంట్లు సత్కారాలు అందుకున్నారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన శ్రీ పల్లా శ్రీనివాసరావు అవార్డులు ప్రదానం చేసి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

### "ఉపాధ్యాయ సేవలు దైవ కార్యం"

సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ"ఉపాధ్యాయుల కృషి వల్లే సమాజం సుసంస్కృతమవుతుంది. ప్రతిభావంతులైన, నిబద్ధతతో పనిచేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో చేర్చాలని అపుస్మా చేస్తున్న విజ్ఞప్తి సముచితమే. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సత్కరించడం అనేది దైవ కార్యంతో సమానం" అని స్పష్టం చేశారు.

### నారా లోకేష్ కృషికి ప్రశంసలు

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పట్టుదల, దూరదృష్టిని పల్లా శ్రీనివాసరావు ప్రస్తావించారు. "లోకేష్ కృషి ఫలితంగా మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది అభ్యర్థులు ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారు. ఆ అవకాశం వలన శ్రీకాకుళం జిల్లా చిన్న గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గుడ్డాల సూర్యనారాయణ తన జీవిత కాలపు కల అయిన టీచర్ ఉద్యోగాన్ని సాధించారు. సాధారణ గొర్రెల కాపరి కూడా నేడు ఉపాధ్యాయునిగా మారే పరిస్థితి కల్పించింది లోకేష్ పారదర్శకత, పట్టుదల" అని ఆయన అభినందించారు.

### ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా రాష్ట్ర స్థాయి గుర్తింపు రావాలని మాజీ వీసీ ఎం.ముత్యాల నాయుడు చేసిన విజ్ఞప్తిని గౌరవప్రదంగా పరిగణిస్తున్నానని తెలిపారు. "అపుస్మా చేసిన అభ్యర్థనలను తప్పకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి, అలాగే విద్యా-ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తాను" అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు ఎం.వివి. సత్యనారాయణ, కార్యదర్శి యు.సురేష్ కుమార్, కోశాధికారి శేషు, రీజనల్ అధ్యక్షులు ఎం.వి.రావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరావు, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.రాము నాయుడు, సమాచార ప్రతినిధి మహమ్మద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రకు ఆయువుపట్టు

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

భోగాపురంలో నిర్మాణ దశలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయ పనులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం నాడు పరిశీలించారు. భోగాపురం చేరుకున్న రామ్మోహన్ నాయుడుకు జి.ఎం.ఆర్ అధికారులు క్షేత్ర స్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను తెలియపరిచారు. ఈ సందర్భంగా విమానాశ్రయాన్ని అంతటినీ కలియతిరిగి పనులన్నీ సక్రమంగా సాగుతున్నాయి అన్న సంతృప్తిని రామ్మోహన్ నాయుడు వ్యక్తపరిచారు. అనంతరం నిర్మాణం దశను పూర్తి చేసుకున్న రన్ వేను సైతం పరిశీలించారు. ముందుగా నిర్ణయించుకున్న డి.పి.ఆర్ మేరకు నిర్మాణాలు సక్రమంగా జరుగుతున్నాయని, దేశంలోనే మిన్నగా భోగాపురం ఎయిర్ పోర్ట్ నిలుస్తుంది అన్న ఆశాభావాన్ని రామ్మోహన్ నాయుడు వ్యక్తం చేశారు.

తర్వాత విమానాశ్రయ నిర్మాణ పనులు చేపడుతున్న జిఎంఆర్ అధికారులతో సమీక్ష సమావేశంలో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎక్కడ వరకు జరుగుతున్నాయి. ఏ దశలో ఉన్నాయి.. అన్న విషయాలను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు జిఎంఆర్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా తనకున్న సందేహాలను సైతం సమీక్షలో చెప్పి వాటి నుంచి వివరణ తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు జూన్ 2026 నాటికల్లా విమానాశ్రయ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమవుతాము అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గడిచిన 14 నెలలుగా నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని ఇప్పటికే ఏడుసార్లు ప్రత్యేకంగా ఈ విమానాశ్రయ నిర్మాణ పనులపై క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించానని తెలిపారు. ఢిల్లీలో నుంచి కూడా రెండు దఫాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశానని తెలిపారు. నిర్మాణం పనులు, రన్ వే, టెర్మినల్ బిల్డింగ్ తదితర అంశాలను శరవేగంగా పూర్తి చేసుకొని 86% ప్రోగ్రెస్‌తో భోగాపురం వెళుతుందని స్పష్టం చేశారు. వాస్తవానికి ఈ సంవత్సరం సెప్టెంబర్ 10వ తారీఖుకి 79 శాతానికి నిర్మాణ పనులు పూర్తి అవ్వాల్సి ఉండగా ఆ టార్గెట్‌కు ముందుగానే నిర్మాణ పనులు ముందుకు వెళ్తూ ఉన్నాయని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను జిఎంఆర్ సంస్థ ముందుగానే గుర్తించి అందుకు తగ్గట్టుగానే పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. టెర్మినల్ బిల్డింగ్ 79% పనులు పూర్తి చేసుకుందని, యాక్సిస్ రోడ్స్ 68% పనులు పూర్తి చేసుకున్నాయని తెలిపారు. వీటన్నింటిని ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ కన్నా ముందుగానే పూర్తి పటిష్టతతో పూర్తి చేసే దిశగా వెళ్తున్నామని తెలిపారు.

విశాఖ పట్నం నుండి విమానాశ్రయం ను తీసుకుపోతున్నామన్న ఆందోళన ఎవ్వరికి అవసరం లేదని, స్పష్టమైన కార్యాచరణతో మునుపటికంటే వేగంగా, భోగాపురం విమానాశ్రయానికి చేరుకునే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ముందుగానే ఏడు పాయింట్లను ఎంచుకున్నామని, ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, రోడ్డు విస్తరణ చెయ్యడం వంటి అంశాల ద్వారా మరింత వేగంగా భోగాపురం కు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు.విమానాశ్రయానికి రోడ్ కనెక్టివిటిని సైతం పెంచుతున్నామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ డైవర్షన్ రోడ్ ఎక్స్టెన్షన్ ద్వారా విశాఖపట్నం నుంచి సైతం సులభంగా విమానాశ్రయానికి చేరుకునేలా భీమిలి, తాళ్లవలస, పరదేశి పాలెం, ఆనంద పురం, వేపగుంట, వివిధ పాయింట్ల దగ్గర రోడ్డు విస్తరణ, ట్రాఫిక్ తగ్గింపు అంశాలపై దృష్టి సారించామని తెలిపారు. విశాఖపట్నం వాసులు తమ నుంచి ఎయిర్ పోర్ట్ ను దూరంగా తీసుకుపోతున్నారు నా అనుమానం అవసరం లేదని ఈ ఏడు పాయింట్లు క్లియర్ చేయడం ద్వారా మరింత చేరువ అవుతారని అన్నారు.

అలాగే విశాఖపట్నం సిటీ నుండి హైవేకు మెట్రో కారిడార్ నిర్మాణం చెయ్యడం చంద్రబాబు దూర దృష్టి కి నిదర్శనం అని అన్నారు. అది కూడా పూర్తయితే మరింత త్వరగా భోగాపురం కు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. వీటితోపాటు భువనేశ్వర్ నుండి విశాఖపట్నం వరకు ఆరు లైన్ల బీచ్ కారిడార్ కోసం కూడా శరవేగంగా స్పష్టమైన డిపిఆర్ తో ముందుకు వెళున్నామని అది పూర్తయితే మరిన్ని బహుళ ప్రయోజనాలు చేరువవుతాయని స్పష్టం చేశారు. వీలున్నంత తీరానికి దగ్గరగా బీచ్ కారిడార్ నిర్మాణం అవుతుందని.. దీనికి డిపిఆర్ కూడా ఆల్రెడీ ప్రిపేర్ అయిందని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్పోర్ట్ మూడు జిల్లాలకు వినియోగంతో పాటు ఉత్తరాంధ్రకు ఆయువుపట్టుగా నిలుస్తుందని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. దేశంలోనే ఎంత అందమైన ఏర్పాటు తాను ఎక్కడ చూడలేదని ఆనందం వ్యక్తం చేశారు. చాలా చక్కగా నిర్మాణం జరుగుతోందని రామ్మోహన్ నాయుడు తన సంతృప్తిని వ్యక్తం చేశారు. జిఎంఆర్ సంస్థ కూడా స్థానికంగా చెందిన జిఎంఆర్ కు చెందినది కావడంతో మరింత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. స్థానికంగా డ్రైనేజీ, కనెక్టివిటీ రోడ్లు విషయంలో ఫిర్యాదులు అందాయని స్థానిక నాయకత్వం అధికారులకు ఈ సమస్యపై ఇప్పటికే అవగాహన ఉందని.. వీలైనంత వేగంగా వాటిని కూడా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. గతంలో సంవత్సరానికి 36 లక్షల కనెక్టివిటీ తో విశాఖపట్నం ఎయిర్పోర్ట్ ఉండేదని.. కానీ భోగాపురం ఎయిర్పోర్ట్ మొదటి దశ నిర్మాణం పూర్తి అయితే 60 లక్షల కనెక్టివిటీ ఒక సంవత్సరానికి సాధిస్తుందని స్పష్టం చేశారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారి విషయంలో సైతం నారా లోకేష్ చూపించిన తెగువ ప్రసంశనీయం అని, దాదాపు నలభై ఎనిమిది గంటలకు పైగా ఇదే అంశం పై పూర్తిగా సమీక్షను నిర్వహించి.. యాత్రికుల సమస్యను ఒడ్డుకు చేర్చారని తెలిపారు. వారికి సురక్షితంగా విమాన ప్రయాణాన్ని ఏర్పాటు చేసి క్షేమంగా చేర్చడంలో కేంద్ర మంత్రిగా తన పూర్తి తోడ్పాటును అందించానని తెలిపారు. గతంలో కూడా ఇదే తరహాలో దేశ, విదేశాల్లో యాత్రికులు, తెలుగువాళ్ళు చిక్కుకున్న సమయంలో కూడా ఇదే తరహా స్ఫూర్తిని టిడిపి సర్కారు చూపించిందని స్పష్టం చేశారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం ఘన విజయం సాధించిందని, ఇది కూడా జీర్ణించుకోలేని వైసిపి నేతలు.. యధావిధిగా తమపై విషం చిమ్ముతున్నారని ఎద్దేవా చేశారు. బూతులు, రెచ్చగొట్టే మాటల ద్వారా పెట్టుబడిదారులు సైతం భయపడే పరిస్థితికి రాష్ట్రం చేరుకుందని, వారి భయాలను తొలగించే పనిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టారని తెలిపారు.

## భారత నావికాదళం ఆధ్వర్యంలో వైద్య విద్య (సిఎంఈ) కార్యక్రమం



విశాఖపట్నం, 13 సెప్టెంబర్ ప్రభాతవార్త

తూర్పు నావికాదళ కమాండ్ పరిధిలోని ప్రముఖ నావికాదళ ఆసుపత్రి అయిన ఐఎన్‌హెచ్‌ఎస్ కళ్యాణి, "తీవ్రమైన శస్త్రచికిత్స అత్యవసర పరిస్థితుల నిర్వహణలో నమూనా మార్పు" అనే థీమ్‌తో సెప్టెంబర్ 13, 14 తేదీలలో విశాఖపట్నంలో నిరంతర వైద్య విద్య (సీఎం ఈ) 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. శనివారం జరిగిన ప్రారంభ సెషన్‌కు తూర్పు నావికాదళంలోని ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ముఖ్య అతిథిగా సర్జన్ వైస్ అడ్మిరల్ కవితా సహాయ్, డైరెక్టర్ జనరల్ మెడికల్ సర్వీసెస్ (నేవీ) గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆవిష్కరణ సేవ యొక్క స్ఫూర్తిని సూచించే స్మారక చిహ్నాన్ని ఉత్సవంగా విడుదల చేశారు. ఇంటర్ డిసిప్లినరీ సహకారం, స్థితిస్థాపకత మరియు అత్యాధునిక పునరావాసంలో ఒక మైలురాయి అయిన పాలీట్రామా రోగికి బయోనిక్ ఆర్మ్‌ను ప్రదానం చేయడం ఈ సెషన్ యొక్క ముఖ్యాంశం. ఈ కార్యక్రమంలో ఇంటరాక్టివ్ ప్యానెల్ చర్చలు, ఓపెన్ క్విజ్‌లు ఆర్మ్డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ నుండి సీనియర్ అధికారులు వైద్య నిపుణుల సమక్షంలో నిర్వహించిన హ్యాండ్స్-ఆన్ ట్రామా స్కిల్స్ వర్క్‌షాప్ ఉన్నాయి. ఎయిమ్స్ ఢిల్లీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం శ్రీనివాస్ కీలక ప్రసంగం భారతదేశంలో ట్రామా కేర్ యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యం గురించి అందించింది. ఈ కార్యక్రమంలో మూడు సర్వీసుల సీనియర్ ప్రముఖులు, వైద్య అధికారులు ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఉత్సాహంగా పాల్గొన్నారు,

## మంత్రి కందుల దుర్గేష్‌కు..

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

పర్యాటకాభివృద్ధి అంశంపై జరిగిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు వేదిక పంచుకోవడం, ప్రదర్శన ఇవ్వడం జరిగిందని ఏపీ టూర్స్ అండ్ ట్రావలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వినయ్‌మోహన్ వెల్లడిరచారు. ఇటీవల తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్‌కు విజయ్‌మోహన్ జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, ఏపీటీడీఎస్ ఎండీ ఆమ్రాపాలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ హరి ప్రసాద్, ఏపీ టీడీఎస్ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ, టుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీనివాసులు, వెంకట మణిప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు విశాఖలో నడ్డా బహిరంగ సభ

విశాఖపట్నం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ 'సారథ్యం' పేరుతో శనివారం భారీ బహిరంగ సభ నిర్వహి స్తోంది. ఈ సభ విజయవంతం చేసేందుకు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆ పార్టీ నాయకులు ప్రకటించారు. కార్యకర్తలు ఎవరికివారు స్వాగత బ్యానర్లు కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి బలపడేందుకు జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కేడర్ కు మార్గనిర్దేశం చేయనున్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ సహావిపక్షాలు సాధించిన ఓట్లను తమవైపు తిప్పుకోవడం, స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం సభ లక్ష్యమని కమలదళం చెబుతోంది. మరోవైపు, స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేసుకున్నట్టు ప్రకటించిన తర్వాతే నడ్డా విశాఖలో అడుగుపెట్టాలని కామ్రేడ్లు డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై బీజేపీ జాతీయ నాయకత్వం ఇప్పటికే సీరియస్ గా ఫోకస్ పెట్టింది. కూటమిలో భాగస్వామ్యంగా వుంటూనే సంస్థాగతబలోపే తం కీలకమని భావిస్తోంది. ఈ దిశగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. 'సారథ్యం' పేరుతో ఆదివారం రైల్వే గ్రౌండ్లో జరుగుతున్న మీటింగ్ కు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. బీజేపీ ఏపీ నాయకత్వం మొత్తం ఇప్పటికే విశాఖకు చేరుకుంది. సభా ప్రాంగణంతో పాటు నగరంలోని ప్రధాన కూడళ్ళు కాషాయమయం అయిపోయాయి. భారీ హోర్డింగ్స్, బీజేపీ జెండాలతో రెపరెపలాడుతున్నాయి. కేంద్రం,రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుపుతున్న ఎన్డీఏ సాధించిన విజయాలు., ఏపీకి ఇస్తున్న ప్రాధాన్య తను ప్రధానంగా చెప్పబోతోంది బీజేపీ. అదే సమయంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలను నడ్డా నిర్దేశించనున్నారు. ఆ దిశగా ప్రణాళికా బద్ధమైన కార్యా చరణను ప్రకటించే అవకాశం వుంది. ఏపీలో బలోపేతం అవ్వాలంటే విపక్షాల ఓట్లను తమవైపు తిప్పుకోవడం కీలకం అనేది బీజేపీ ఆలోచన. ఆ దిశగానే సారథ్యం సభ జరగనుంది. ఆ పార్టీకి చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఇప్పటికే విశాఖ కు చేరుకున్నారు. సభ ఏర్పాట్లను మంత్రి సత్యకుమార్ పరిశీలించి నాయకత్వానికి సూచనలు చేశారు. ఏపీ మంత్రి సత్యకుమార్, మంత్రి బీజేపీ రాష్ట్ర నాయకత్వం మారిన తర్వాత జరుగుతున్న తొలి బహిరంగ సభ కావడంతో భారీ ఏర్పాట్లు జరిగాయి. రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సారథ్యం పేరుతో ఇప్పటికే జిల్లాల పర్యటనలు పూర్తి చేశారు. చాయ్ పే చర్చ, శోభాయాత్రల ద్వారా స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడం, ఎన్నికల సన్నద్ధత వంటివి ప్రధానంగా టూర్లు నిర్వహించారు.ఈ షెడ్యూల్‌కు ముగింపుగా సారథ్యం ముగింపు సభను విశాఖలో ఆర్గనైజ్ చేస్తోంది. సారథ్యం సభ ముగిసిన తర్వాత స్టేట్ ఆఫీస్ బేరర్స్ మీటింగ్ జరుగుతుంది. ఈ సమావేశం చాలా కీలకమైనదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో కొందరు పనిగట్టుకొని అపోహలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంపై పీవీఎన్ మాధవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మూడు రాజధానుల పేరుతో జగన్మోహన్ రెడ్డి డ్రామాలాడి, ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు.

## బీజేపీలో చేరిన న్యాయవాది 'మళ్ల తులసీరాం'



విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

విశాఖ నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది మళ్ల తులసీరాం శనివారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. విశాఖ పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈ సందర్భంగా మళ్ల తులసీరాంకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రధాని మోడీని ఆదర్శంగా తీసుకుని, బీజేపీకి ఆకర్షితుడినయ్యానని ఈ సందర్భంగా మళ్ల తులసీరాం పేర్కొన్నారు.

## స్పా సెంటర్ల ముసుగులో గలీజ్ పనులు..!

### టాస్క్ ఫోర్స్ పోలీసుల ఎంట్రీతో అంతా బట్టబయలు -గాజువాక చైతన్య నగర్ సీఎంఆర్ సెంట్రల్ సమీపంలో ఎస్.ఎస్ థాయి స్పా సెంటర్‌పై దాడి - నిర్వాహకుడు అరెస్ట్ -రెస్క్యూహోంకు ఐదుగురు యువతులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పేరుకి స్పా సెంటర్లు కానీ లోపల అంతా గలీజ్ దందా నడుస్తోంది. ఓ కస్టమర్ వచ్చినప్పుడు అతనికి సంబంధించిన ఆధార్ కార్డుతో పాటుగా ఒక రిజిష్టార్‌ను సైతం మెయింటైన్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు స్పా సెంటర్లలో సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేయాలి. కానీ గుట్టు చప్పుడు కాకుండా జనావాసాలు ఎక్కువగా ఉండే అపార్ట్‌మెంట్లను ఎంచుకుని అందులో స్పా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు నిర్వహకులు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చేటటువంటి అమ్మాయిలను ఉద్యోగం పేరిట క్రాస్ మసాజ్ లేదా వ్యభిచార కూపంలోకి నెడుతున్నారు. దీంతో చేసేది ఏమీ లేక చాలామంది యువతలు ఇందులో నుండి బయటపడలేక పోతున్నారు.ఈ నేపథ్యంలో విశాఖ నగర టాస్క్ ఫోర్స్ స్పా సెంటర్ల ముసుగులో నడుస్తున్న గలీజ్ దందాలపై ద్రుష్టి పెట్టారు. వరుస దాడులు నిర్వహిస్తూ నిర్వాహకుల పనిపట్టి యువతులను రెస్క్యూ చేస్తున్నారు. శనివారం గాజువాక చైతన్య నగర్ సీఎంఆర్ సెంట్రల్ సమీపంలో ఎస్. ఎస్ థాయి స్పా సెంటర్ పై దాడి చేశారు. దాడి చేసిన స్పా సెంటర్లో వ్యభిచారం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిర్వహకుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఐదుగురు యువతులను గుర్తించి వారిని రెస్క్యూహోంకు తరలించారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను గాజువాక పోలీసులకు అప్పగించారు


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, POTNURU SWAPNA W/O POTNURU NIKESH, previously called KINTALI SWAPNA R/O 16-1-98/2, AMADALAVALASA, SRIKAKULAM now changed my name from KINTALI SWAPNA to POTNURU SWAPNA . Henceforth I will be called as POTNURU SWAPNA for all purposes. (Ro.No.22666)

★ I, NELIPUDI JAYA W/O VISWANADHA KRISHNA RAO previously called VISWANADHA JAYA R/O DI GUVA VEEDHI, BONANGI, VIZIANAGARAM, now changed my name from VISWANA DHA JAYA to NELIPUDI JAYA . Henceforth I will be called as NELIPUDI JAYA for all purposes. (Ro.No. 22671)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కెనరా బ్యాంక్ Canara Bank — సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695, ఇ-మెయిల్ : armvij@canarabank.com

ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారులకు సెక్షన్ 13 (8) క్రింద

REDEMPTION NOTICE

టు :

ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారు పేరు & చిరునామా: మెస్సర్స్ ఈశ్వర్ సంకల్ప్ డెవలపర్స్, డి.నెం.85-12-14-13, బృందావన్ ఎలైట్, ఆల్ బ్యాంక్ కాలనీ, జెకె గార్డెన్స్ ప్రక్కన, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533101. శ్రీ అరిమండ దుర్గా రామకృష్ణారెడ్డి, తండ్రి : అరిమండ కనక రెడ్డి, డి.నెం. 1-100-23/2, ప్లాట్ నెం.236, సెక్టార్-5, ఎమ్‌వీపి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530017. శ్రీ అరిమండ దుర్గా రామకృష్ణారెడ్డి, తండ్రి : అరిమండ కనక రెడ్డి, డి.నెం. 1-99-10/4, ప్లాట్ నెం.294, సెక్టార్ - 5, ఎమ్‌వీపి కాలనీ, విశాఖపట్నం - 530017. శ్రీమతి అరిమండ కళ్యాణి (మెస్సర్స్ ఈశ్వర్ సంకల్ప్ డెవలపర్స్ సంస్థ యొక్క మరణించిన హామీదారు మరియు పార్ట్‌నర్) యొక్క లీగల్ వారసులు : 1. శ్రీ అరిమండ మణికంఠ రెడ్డి, తండ్రి : ఎ. దుర్గా రామకృష్ణారెడ్డి,1-99-10/4, ప్లాట్ నెం.294, సెక్టార్ - 5, ఎమ్‌వీపి కాలనీ, విశాఖపట్నం - 530017. 2. శ్రీ అరిమండ వెంకట లక్ష్మీ నరసింహా రెడ్డి, తండ్రి : ఎ. దుర్గా రామకృష్ణారెడ్డి,1-99-10/4, ప్లాట్ నెం.294, సెక్టార్ - 5, ఎమ్‌వీపి కాలనీ, విశాఖపట్నం - 530017.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం" గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "ది యాక్ట్" గా రిఫర్ చేయబడును) లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మెస్సర్స్ ఈశ్వర్ సంకల్ప్ డెవలపర్స్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని బకాయి రూ.13,37,53,621/- (అక్షరాల పదమూడు కోట్ల ముప్పై ఏడు లక్షల యాభై మూడు వేల ఆరు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + వడ్డీతో కలిపి మెస్సర్స్ ఈశ్వర్ సంకల్ప్ డెవలపర్స్, డి.నెం.85-12-14-13, బృందావన్ ఎలైట్, ఆల్ బ్యాంక్ కాలనీ, జెకె గార్డెన్స్ ప్రక్కన, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533101 వారి లోను ఖాతా యొక్క బకాయి నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద 01.08.2023 తేదీన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీతలు/సంస్థ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.04.01.2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మకంగా/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్టం లోని నియమాల ప్రకారం సదరు లాంఛనాత్మక/భౌతిక స్వాధీనత నోటీసును రెండు స్థానిక వార్తా పత్రికలు అనగా సాక్షి (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) దినపత్రికలలో తేది.07.01.2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.31.08.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.18,48,34,305.36 పై (అక్షరాల పద్దెనిమిది కోట్ల నలభై ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల ఐదు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారి నుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా (సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఏరియా షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, పిడింగొయ్య జాయింట్ సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్ ఏరియా రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, రాజమండ్రి రూరల్ ఏరియా, పిడింగొయ్య గ్రామ పంచాయితీ, వి.ఎల్.పురం ఎస్.నెం.308 మరియు రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వి.ఎల్.పురం ఎస్.నెం.306/1 లోని మొత్తం 10288.55 చ॥గ॥లు విస్తీర్ణంలో 5967.36 చ॥గ॥లు బిల్డర్/డెవలపర్ వాటా లోని 3200 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "ఈశ్వర్ సంకల్ప్ హోమ్స్" నందు 69 ఫ్లాట్స్ (అసంపూరిత ఫ్లాట్స్)తో సి,డి,ఇ,ఎఫ్ & ఎమెనిటీస్ బ్లాక్స్ లోని కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి 89045 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియాతో మరియు సి,డి,ఇ,ఎఫ్ & ఎమెనిటీస్ బ్లాక్స్ లోని స్టిల్ట్ ఫ్లోర్స్ నందు 5520 చ॥అ॥లు కార్ పార్కింగ్ (69 ఫ్లాట్స్‌కు ఒక్కో ఫ్లాట్‌కు 80 చ॥అ॥ల చొప్పున కార్ పార్కింగ్) విస్తీర్ణంతో గల యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ప్రతిపాదిత 40 అ॥ల వెడల్పు మాస్టర్ ప్లాన్ రోడ్డు కొరకు అమ్మకందారులు నెం.1&2 వారు విడిచిపెట్టిన భూమి భాగం - 241.37 అ॥లు, దక్షిణం : ఎస్.నెం.327 లోని ఇతరులకు చెందిన భూమి మరియు డా॥ అరవిందం గారికి చెందిన భూమి భాగం - 391.11 అ॥లు, పడమర : ప్రతిపాదిత 40 అ॥ల వెడల్పు మాస్టర్ ప్లాన్ రోడ్డు కొరకు యజమానులు విడిచిపెట్టిన భూమి భాగం - 223.91 అ॥లు, ఉత్తరం : ఎస్.నెం.306/1 & 308లోని మెస్సర్స్ పీస్ హోటల్స్ లిమిటెడ్ మరియు కృష్ణస్వామి వారికి చెందిన భూమి - 404.99 అ॥లు.

"ఎ,బి,సి,డి,ఇ,ఎఫ్ మరియు ఎమెనిటీస్ బ్లాక్స్" లోని బిల్డర్ వాటాలోని మొత్తం 110 ఫ్లాట్లలో, సి,డి,ఇ,ఎఫ్ మరియు ఎమెనిటీస్ బ్లాక్స్‌లోని 69 ఫ్లాట్లు బ్యాంకునకు తనఖా పెట్టబడ్డాయి. బ్లాక్-సి లో: క్రింది అంతస్తు నందు ఫ్లాట్ నెం.101,102,103,104,106, మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం. 201, 202, 203, 204, 206, నాల్గవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.501, 502, 503, 504, 505, 506. బ్లాక్-డి లో: మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం.201,203,204,206, మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 401, 402, 403, 404, 405, 406. బ్లాక్-ఇ లో: క్రింది అంతస్తు నందు ఫ్లాట్ నెం.101,102,103,104,105,106, మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం.202, 205, రెండవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.301,306, మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.401, 402, 403, 404, 405,406, నాల్గవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.501, 502, 503, 504, 505, 506. బ్లాక్-ఎఫ్ లో: మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం.201,202,203,204,206, రెండవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.301,303,304,306, మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.401,402,403,404,405,406, నాల్గవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.503. ఎమెనిటీస్ బ్లాక్ లో: క్రింది అంతస్తు నందు ఫ్లాట్ నెం.102, మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం.201, రెండవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.302, మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.401, నాల్గవ అంతస్తు నందు ఫ్లాట్ నెం.502.

తేది : 10-09-2025, స్థలం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## రెండో రోజు ఆహ్లాదభరితంగా వైశాఖి నృత్యోత్సవాలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న 17వ వైశాలి నృత్యోత్సవాల్లో రెండో రోజైన శనివారం ఆహుతు లను ఆహ్లారబరుస్తూ భక్తి పారవశ్యంలో ముంచేత్తినట్టు కళా కారులు తమ ప్రదర్శనను ఇచ్చారు. న్యూఢిల్లీకి చెందిన కథక్ నృత్యకారిణి షోవన్ నారాయణ్ తన "త్రయ దర్శనం" అనే పేరుతో స్వయం, పరమాత్మలో విలీనం కావాలనే కోరికతో ఆత్మ యొక్క బహుమితీయ ప్రయాణాన్ని ప్రతిబిం బిస్తుందని తెలియజేస్తూ చేసిన నాట్య ప్రదర్శన ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకుంది. "ఓం: ది కాస్మిక్ డాన్స్ అఫ్ క్రియేషన్", "యశోధర త్యాగం, ఉత్కృష్టత సారాంశం", "సమాపసం: భక్తి పారవశ్యం" వంటి వాటితో కూడిన ప్రదర్శనలు చేశారు. తదుపరి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ కూచిపూడి కళాకారిణికి గీతా నారా యణ్ సుదగాని కృష్ణభగవానుని అవతారాలు, జీవనశైలిని వివరిస్తూ ప్రదర్శించిన నాట్యం ఆహుతు లందరిని ఎంతగానో ఆకట్టుకుంది. కేరళకు చెందిన కె.వి.ముహమ్మద్ గురుక్కల్ తన కలారిపయట్టు ప్రదర్శన కత్తి యుద్ధం మాదిరి నిర్వహించిన నాట్యం ఆహుతులందరిని ఆద్యాంతం కట్టిపడేసింది. తొలుత అతిధులుగా హాజరైన విశ్రాంత ఐఆర్ఎస్ సుదగాని రవిశంకర్ నారాయణ్, విశ్రాంత చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ జె.సిరికుమార్, కళాభారతి అధ్యక్షులు ఎం.ఎన్.ఎస్.రాజు, రైటర్స్ అకాడమి అధ్యక్షులు వి.వి.రమణమూర్తులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఉత్సవ డైరెక్టర్లు కర్ణాటకు చెందిన సాయి వెంకటేష్, మహారాష్ట్రకు చెందిన కాశ్మీరా త్రివేది, తెలంగాణకు చెందిన డాక్టర్ సజని వల్లభనేని, ఎం.భారతి, ఒరిస్సాకు చెందిన జగబందు జెనా, కేరళకు చెందిన అనుపమ మోహన్‌లు పాల్గొన్నారు.

## విశాఖలో నేడు 'నేషనల్ డాగ్ షో'

మాధవధార, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

విశాఖలో నేడు 'నేషనల్ డాగ్ షో' నిర్వహించనున్నారు.విశాఖ కెన్నెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాదిరాజు పాలస్‌లో ఈ డాగ్ షో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిలుగా విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు,గుత్తికొండ శ్రీరామ్ రానున్నారు. ఉదయం 10:30 నిముషాలు నుంచి ఈ డాగ్ షో ప్రారంభం అవుతుంది.దేశం నలుమూలల నుంచి ఊటి, కోడాయికెనాల్, ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా, తమిళనాడు, కలకత్తా, జార్ఖండ్, చత్తీస్ ఘడ్ వంటి వివిధ ప్రదేశాలనుంచి 50 జాతులు, 300 శునకాలు పాల్గొననున్నాయి.

## క్యాన్సర్ నియంత్రణ వ్యాక్సినేషన్ శిబిరానికి అనూహ్యమైన స్పందన

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



సీతమ్మధారలోని లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రి లో లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ 9 నుండి 14 ఏళ్ల వయస్సు గల ఆడపిల్లల కు శనివారం నిర్వహించిన గర్భకోశ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణ ఉచిత వాక్సినేషన్ శిబిరానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈనెల 13 నుండి 16 తేదీ వరకు టీకాలు వేయాల్సి ఉండగా తొలి రోజునే 300 మందికి పైగా ఆడపిల్లలు వ్యాక్సిన్ వేసుకున్నారు. 670మంది ఆడపిల్లలు తమ పేర్లను ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు, చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ ఆడపిల్లల్లో క్యాన్సర్‌ను నియంత్రించేందుకు ఈ వ్యాక్సినేషన్ శిబిరాన్ని నిర్వహించామని చెప్పారు. ఆరు నెలల వ్యవధిలో రెండు డోసులు వేస్తున్నామని ఇది ఖర్చుతో కూడుకున్న పని అయినప్పటికీ సామాజిక సేవా దృక్పథంతో ఉచితంగా వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలియజేశారు. ముందుందు మరిన్ని శిబిరాలు నిర్వహించి ఆడపిల్లలకు ఈ క్యాన్సర్ రాకుండా ఉండేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో లైయన్స్ క్యాన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, లయన్స్ క్లబ్ అఫ్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి రవిచంద్ర, డాక్టర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## 65వ వార్డులో రూ.3 కోట్లతో విస్తరణ..పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన



గాజువాక,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త

జీవీఎంసీ 65వ వార్డు, బీసీ రోడ్డు యాక్సిస్ బ్యాంకు కూడలి నుంచి వికాస్ నగర్ రాజీవ్ ఇండోర్ స్టేడియం వరకు సుమారు రూ.3 కోట్లతో చేపట్టనున్న తారు రోడ్డు విస్తరణ, పునర్నిర్మాణ పనులకు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడుతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏళ్ల నాటి ఈ రహదారి విస్తరణకు నోచుకోక ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని కార్పొరేటర్ తన దృష్టికి తెచ్చారని దీంతో 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అభివృద్ధి, రాజకీయాన్ని వేర్వేరుగా చూడాలని కోరారు. ప్రజలు కోరుకున్న అభివృద్ధి, సంక్షేమాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## యుజిడి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డులో శనివారం తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై ఆదర్శనగర్ కొండవాలు ప్రాంతంలో జీవీఎంసీ నిధులతో సుమారు 36లక్షల రూపాయలు వ్యయంతో యుజిడి పనులకు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జి మద్దిల రాజేష్, బుగత తాత రావు, వేమల వెంకట రావు, సంతోష్ కుమార్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజువాక టీడీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా కోరుకొండ పద్మ



గాజువాక,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

గాజువాక టీడీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా కోరుకొండ పద్మ నియమి తులయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు గాజువాక నియోజక వర్గం తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలుగా కోరుకొండ పద్మలను నియమించడం జరిగిందని గాజువాక టీడీపీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## 87వ వార్డులో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాల పందిరి రాట మహొత్సవం


గాజువాక,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు కణితి రజక సేవ సంఘం యూత్ ఆధ్వర్యంలో బుధవారం పందిరి రాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వార్డు వైఎస్సా ర్సీపీ సీనియర్ నాయకులు ప్రగాఢ వేణుబాబు, ఇల్లపు రాము హాజరై పందిరి రాటను వేసి ఉత్సవ ఏర్పాట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వానరసి వెంకట్రావు, వానరాసి రమేష్, దుర్గాదేవి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో శరన్నవరాత్రుల రాట మహొత్సవం

ఆరిలోవ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ లలితాం బికా దేవి గుడి వద్ద గాంధీ నగర్ గ్రామంలో దసరా శరన్నవరాత్రులు పురస్క రించుకొని ఘనంగా ఉడుపురాట మహొత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మా గ్రామ ఆనవాయితుగా దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు 11వ టిడిపి ఇన్చార్జి రాగతి అచ్యుతరావు, గ్రామ అధ్యక్షులు కాకి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కుందిరి కృష్ణ, టిడిపి వార్డ్ నాయకులు మోదీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారంతా గోతులమయం.. ఇబ్బందులు పడుతున్న వాహనదారులు ప్రజలు



గాజువాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

గాజువాక జోన్ పరిధి వై జంక్షన్ కూడలి నుంచి స్టీల్ ప్లాంట్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో దుర్గా నగర్ వద్ద బారీ గోతులు ఏర్పడడంతో అటువైపు వెళ్ళే ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, విద్యార్థులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ తెలిపారు. దుర్గా నగర్ కూడలి వద్ద గొయ్యి ఏర్పడి సంవత్స రాలు గడుస్తున్నా జీవిఎంసి అధికారులు పట్టించుకోక పోవడం దారుణమని అన్నారు. ప్రతి రోజు కొన్నివేలమంది ఈ రహదారి గుండా ప్రయాణిస్తున్నారు. దుర్గానగర్ కూడలి నుంచి సి.ఎఫ్.ఎల్‌కు వెళ్లే భారీ వాహనాలు ఈ రహదారి గుండానే ప్రయాణిస్తుంటాయి. అలాగే ఈ రహదారి లోనే సుందరయ్య కాలనీ రైల్వే బ్రిడ్జి వద్ద పెద్ద పెద్ద గోతులు ఏర్పడి నీరు నిలిచి పోయింది. దీంతో ఈ రహదారిలో ప్రయాణించే వాహన దారులు ప్రమాద బారిన పడుతున్నారు. చిన్న వర్షం పడినా ఈ రహదారిలో నీరు నిలిచి పోతుంది. ఈ రహదారిలోని గోతులు పూడ్చాలని అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. తక్షణమే అధికారులు స్పందించి గోతులను పూడ్చాలని ఆనంద్ విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐజి నగర్‌లో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

ఆరిలోవ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు ఎస్ఐజి నగర్‌లో శనివారం తూర్పు నియోజకవర్గ సమ న్వయకర్త మొల్లి అప్పారావు నాయ కత్వంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనక రాజు ఆధ్వర్యంలో 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమం చేపట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ పరిపాలనా విధానాలను అలాగే కూటమి పాలనా విధానాలను మహిళలకు గుర్తు చేస్తూ...గత ప్రభుత్వంలో రేషన్ బియ్యాన్ని రేషన్ వాహనం ద్వారా ఇంటి వద్దకే పంపారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల దగ్గరకు వెళ్ళి గంటల తరబడి నిలబడి మోసుకొని తెచ్చుకుంటున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు గమనించి కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. జిల్లా కార్యదర్శి బోండా శ్రీనివాస్, వార్డు కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు, పతివాడ వెంకటలక్ష్మి, యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీ రామ్, గంగుల ఆనంద్, మొల్లి వెంకటరమణ, సారిపల్లి శ్రీను పాల్గొన్నారు.

## గంగమ్మ చెంతకు ప్రిన్స్ యూత్ ఋషి వ్యాస గణేశుడు

### పండుగ వాతావరణంలో ప్రిన్స్ యూత్ కమిటీ విఘ్నేశ్వరుడి నిమజ్జనం

మాధవధార, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



స్థానిక మాధవధార సీతన్న గార్డెన్స్ ప్రాంతం గణపతి బొప్పా మోరియా..' 'జై బోలో గణేష్ మహ రాజ్‌కి జై..' అనే విఘ్నేశ్వరుడి నామస్మరణం మార్మోగింది. వినాయక చవితి ఉత్సవ పూజలలో భాగంగా స్థానిక మాధవధార, సీతాన్న గార్డెన్స్ వద్ద గల ప్రిన్స్ యూత్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఋషి వ్యాస గణపతిని శనివారం అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో కాళీ వేషాలతో, కేరళ వాయిద్యాలు, తీన్ మార్ డప్పులతో గంగమ్మ చెంతకు చేర్చారు. 18 రోజులు పాటు విశేష పూజలు అందుకున్న వినాయకుడికి గ్రామస్తులు, భక్తులు వీడ్కోలు పలికారు. డప్పు చప్పుళ్లు, నృత్యాలు, కేరింతల నడుమ గణపతిని సాగనంపారు. వినాయకుని రూపం పలువురిని ఆకట్టుకునేలా ఉందని ఈ సందర్భంగా పలువురు భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది గణపతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఈ ఏడాది కూడా 18 రోజులు పాటు అత్యంత వైభవంగా గణపతి ఉత్సవాలు విశేష కార్యక్రమాల నడుమ నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామస్తులు, కమిటీ సభ్యుల సహకారంతో అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా లడ్డూ వేలంపాట నిర్వహించారు. పోటీ పడి వేలంపాట పాడిన భక్తులు లడ్డూలను దక్కిం చుకున్నారు. అంబరాన్నంటేలా శోభాయాత్రలతో వెళ్లిరా గణపయ్య, మళ్లీ రా గణపయ్య అంటూ గణనాథుని గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుకూలించిన వర్షాలు ఆనందంలో అన్నదాతలు

పద్మనాభం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త





ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో అనుకూలించడంతో మండలంలో పలుగ్రామాల రైతులు ఆనందోత్సవంలో తేలి యాడుతున్నారు. ఖరీఫ్ సీజను ప్రారంభం నుండి నేటి వరకు వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడంతో చెరువులు, కోనేరులు నిండికుండలా మారాయి. దీంతో ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో రైతులు వరినాట్లు నేటివరకు వేసారు. మండలంలో సుమారు 5650 ఎకరాలలో వరినాట్లు వేసినట్లు అధికారులు తెలిపారు. అయితే కోటి ఆశలతో ఈ సంవత్సరం నాట్లు వేసారు. పంట దశకు వచ్చినంత వరకు సాగునీరు సరిపోతుందని రైతులు దీమా వ్యక్తం చేస్తున్నారు.

## 13వ వార్డులో మహా సమారాధన

ఆరిలోవ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు శివాజీ నగర్ యూత్ నిర్వహించిన వినాయక చవితి పూజా కార్యక్రమంలో భాగంగా శనివారం శివాజినగర్‌లో మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపి యువ నాయకుడు వెలగపూడి ప్రతా పరుద్ర హాజరై ఆయన చేతుల మీదగా అన్న సమారాధన ప్రారంభించారు. స్వామి వారి ప్రసాదం స్వీకరిం చేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు యల్లమిల్లి సురేష్, మజ్జి రమణి, కెల్లా సత్యనారాయణ, వడిసెల శీను తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 76వ వార్డులో సామాజిక భవనం ప్రారంభం

గాజువాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డు గాంధీ నగర్‌లో కాలనీ అసోసి యేషన్, జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్మించిన సామాజిక భవనం శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ గంథం శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవీఎంసీ గతంలో నిర్మించిన జామాజిక భవనాన్ని వినియో గించుకుంటూ మరో అదనపు భవనాన్ని తమ సొంత నిధులతో నిర్మించుకోవడం అభినందనీయమని అన్నారు. దీనిని ప్రతీ ఒక్క అసోసిషన్ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి, గాజువాక ఇంచార్జి ప్రసాదుల శ్రీను, గాంధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జేపీ నడ్డాకు స్వాగతం పలికేందుకై తరలి వెళ్లిన భాజపా శ్రేణులు



గాజువాక,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త

విశాఖలో ఆదివారం జరిగే సారథ్యం ముగింపు సభలో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. గాజువాక బీజేపీ ఇన్చార్జ్ కరణంరెడ్డి నరసింగరావు సారథ్యంలో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో మోదీ పాలన, రాష్ట్రంలో కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. బహిరంగ సభకు గాజువాక నుంచి పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు యార్లగడ్డ రామ్ కుమార్, నేతలు కృష్ణంరాజు, సోంబాబు, ఎల్లాజీరావు, బొత్స దిలీప్, నాగేశ్వరరావు, కట్టా పద్మ, జీలకర్ర భువనేశ్వరి, యువశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## 5,500 మంది వసతి గృహాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లాలో నివాసముంటున్న అందరూ వసతిగృహ విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్య రక్షణకు, ఆరోగ్యవంతమైన భావి భారత పౌరులుగా తయారు కావడానికి అవ సరమైన చర్యలు జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేం ధిర ప్రసాద్ తీసుకున్నారు. వసతి గృహాలలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులపై దృష్టి పెట్టి రాణించగలరని సంక్షేమ, వైద్య అధి కారులకు సూచించి అవసరమైన చర్యలకు ఆదే శాలు చేశారు. తదనుగుణంగా విశాఖ జిల్లాలో గల అన్ని సంక్షేమ వసతి గృహాలలో నివాసం ఉంటున్న ఎస్టి, ఎస్సీ, బీసీ ఇతర కులాలకి చెందిన సుమారు 5,500 మంది విద్యార్థులకు ప్రతీ నెలలో ఒకసారి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లాలోని అం దరూ పీహెచ్సీ, యూపీహెచ్సీ వైద్యాధికారులకు డిఎంహెచ్ఓ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా తేదీ 13 సెప్టెంబర్ రెండవ శనివార నాడు జిల్లాలో గల 28 బీసీ, 23 సాంఘిక సంక్షేమ వసతి గృహాలలోని సుమారు 5,500 మంది 3వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదు వుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేయడమైనది. కళాశాల వసతి గృహాలలోని యువతులకు మహిళా వైద్యాధికారులు తగు ఆరోగ్య సూత్రాలు సూచించారు. దీనితో పాటు అందరు వసతిగృహ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల సుబ్రతా, పోషకాహారం తీసుకోవడం, పరిశుభ్రమైన త్రాగునీరు తీసుకోవడం, కలుషితమైన బయట తినుబండారాలు తీసుకోరాదని తెలియజేయడమైనది.

## నృత్యాలు సంస్కృతికి చిహ్నాలు

### చిన్నారుల ప్రతిభకు చేయూత అవసరం -ఘనంగా జిల్లా స్థాయి డాన్స్ పోటీలు ప్రారంభం



విశాఖపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

విభిన్న నృత్యాలు మన సంస్కృతి సాంప్రదా యాలకు చిహ్నాలుగా నిలుస్తున్నాయని ముఖ్య అతిధి పేర్కొన్నారు. సీతమ్మధార ఏపీఎస్ఈబి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశ మందిరంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ప్రజాపిత బ్రహ్మకుమారిస్వరీయ విశ్వవిద్యాల యం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే జిల్లా స్థాయి నృత్య పోటీలను శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మన చిన్నారుల ప్రతిభకు తగిన చేయూతను అందించి ప్రోత్స హించాల్సి ఉందన్నారు. విశాఖ జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పాల్గొని మాట్లాడుతూ విశాఖ జిల్లాకు చెందిన కళాకారులకు అంత ర్జాతీయ స్థాయి అవకాశాలు వస్తున్నప్పటికికూడా ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడం వల్ల వెనుకంజ వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సేవా సంస్థలు తగిన విధంగా ప్రోత్సహించాలని కోరారు. వాకర్స్ ఇంటర్నేషనల్ ట్రస్టీ డా.కమల్ బేయకిడ్ మాట్లాడుతూ విశాఖలో క్రీడా సాంస్కృతిక ప్రతిభను ప్రోత్స హించటానికి ప్రత్యేక పథకాలు అవసరం అన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారీశ్వరీయం విశ్వవిద్యాలయం ప్రతి నిధి బి కే రామేశ్వరి స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ అంతర్జాతీయ కొరియెఆగ్రాఫర్ ఆర్.నాగరాజుపట్నాయక్, వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ కొండ్రు రామారావు, చ్మైన్ సింహాద్రి రాజు, మహిళా విభాగం ప్రెసిడెంట్ సి సుజని, ప్రముఖ నృత్యదర్శకురాలు డా. విజయవేణి, కె సత్తిరాజు పాల్గొన్నారు.

## కల-కళ కోసం కాదని ప్రజల కోసమని నమ్మిన వ్యక్తి ఆరుద్ర

### రచయిత విమర్శకులు మేడిపల్లి రవికుమార్ -సాహిత్య ప్రియులతో ఘనంగా ప్రారంభమైన ఆరుద్ర శత జయంతి వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



కల కళ కోసం కాదని ప్రజల కోసమని నమ్మిన వ్యక్తి ప్రజాకవి ఆరుద్ర అని రచయిత విమర్శకులు మేడిపల్లి రవికుమార్ అన్నారు. శనివారం ఉదయం నగరంలోని పౌర గ్రంథాల యంలో సాహిత్య అకాడమీ, రైటర్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన ఆరుద్ర శత జయంతి (భాగవతుల సదాశివ శంకర శాస్త్రి) సదస్సు ప్రారంభమైంది. సదస్సులో ఆయన కీలక ఉపన్యాసం చేస్తూ పుట్టినరోజు పండుగే అందరికీ, పుట్టింది ఎందుకో తెలిసేది కొందరికే అని డా.సి.నారాయణరెడ్డి రాశారని, అది అక్షరాల ఆరుద్రకి వర్తిస్తుందన్నారు. కవిత కోసం పుట్టానని, సామాజిక క్రాంతి కోసం కలం పట్టానని ఆరుద్ర అన్నారని, అలా తనకు తానుగా ఆరుద్ర ప్రశ్నించుకున్నారన్నారు. ఆరుద్ర విశాఖలో పుట్టారని, ఇక్కడ వారే ఆరుద్ర కోసం చెప్పాలని చమత్కరించారు. ఆరుద్ర అన్నింట ఉంటారని, వేమన లాగా సామాజిక గాలిలా చొరబడ్డారన్నారు. సమాజానికి చరిత్ర, పురోగతి ఉంటుందని శ్రీశ్రీ చెప్పారని, అది ఆరుద్ర పాటించారన్నారు. ఆరుద్ర ఇంటి పేరు, కులం పేరు వదులుకొని తనను తాను నిరూపించుకున్నారని కొని యాడారు. ఆరుద్ర జమీందారీ కుటుంబం నుండి వచ్చారని, ఏవీఎన్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నప్పుడు స్కూల్ మ్యాగజైన్ కోసం తల్లిదండ్రుల కోసం రాసిన కవిత్వం ఆలోచింపచేసిందన్నారు. ఆ కవిత్వంలో తమ్ముడు కడుపు నొప్పి అంటే, అది ఆకలి నొప్పి అని అన్నయ్య చేత చెప్పించడాన్ని చూడవచ్చని, అప్పటికి ఆయనకి మార్క్సిజం తెలియకపోయినా, సామాజికంగా స్పందించారని తెలిపారు. ఇంట్లో మేనమామ వరసైన మహాకవి శ్రీశ్రీ, కుటుంబం ప్రభావం ఆరుద్రపై ఉందని చెప్పారు. ఆంగ్ల సాహిత్యాన్ని ఏ విధంగా ఇక్కడ సమాజానికి అర్థం చేసుకోవాలని ఆరుద్ర అధ్యయనం చేశారని తెలిపారు. ప్రతి రచయితకు దశలు ఉంటా యని, శ్రీ శ్రీ తరహాలో అభ్యుదయ కవిగా ఆరుద్ర పరిణితి చెందారన్నారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రభావం నుండి శ్రీశ్రీ బయటపడ్డానికి చాలా ఏళ్ళు పట్టిందని, కాని ఆరుద్ర అటువంటి ప్రభావం లేకుండా సామా జికంగా మార్క్సిజానికి లోనయ్యారని వివరించారు. రచనల్లో ఆరుద్ర అనేక ప్రయోగాలు చేశారన్నారు. సైన్స్ అభివృద్ధి చెందుతుందని, సమాజానికి అన్వయించాలని భావించి, ఆరుద్ర చెప్పే వారని తెలిపారు. వర్గ సమా జంలో లోహం ప్రవేశించక మూడు వర్గాలు శ్రామిక వర్గం, మధ్యతరగతి వర్గం, ఉన్నత వర్గం వచ్చాయని, అయితే శ్రామిక వర్గం వైపు ఆరుద్ర నిలబడ్డారని చెప్పారు. తొలి రోజుల నుండి సైంటిఫిక్ దృక్పథం ఆరుద్ర అలవర్చుకున్నారన్నారు. రచనలలో పదాలు వినియోగించడంలో ఆరుద్ర జాగ్రత్తలు తీసుకునే వారన్నారు. తనకు తానుగా మహిళగా భావించుకుని మహిళల అణిచివేతపై రచనలు చేశారని తెలిపారు. దేవదాసిలను పుణ్య స్త్రీలుగా భావించి స్వయంగా వారిని కలిసి ఆరుద్ర గౌరవించారని నాటి సంగతులను గుర్తు చేశారు.

## ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)







వృత్తి రీత్యా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ద్విచక్ర వాహనాలను చోరీకి పాల్పడిన నిందితుని ఫోర్త్ టౌన్ క్రైం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. గణేష్ నగర్ లోని ఈనెల 9న ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు కనిపించ లేదని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు క్రైం డీసీపీ కె. లతామాధురి పర్యవేక్షణలో ఈస్ట్ సబ్ డివిజన్ క్రైం సీఐ సీహెచ్.రాజుల నాయుడు ఆధ్వర్యంలో ఫోర్త్ టౌన్ క్రైం ఎస్ఐ ఏ.విజయ్ కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా చోరీకి పాల్పడినది మధ్యప్రదేశ్ కు చెందిన అర్జున్ సింగ్ గా గుర్తించి, చోరీకి పాల్పడిన ద్విచక్ర వాహనాలను ఎన్ఏడి జంక్షన్ ప్రాంతంలోని స్క్రాప్ దుకాణంలో అమ్ముకుంటూ నిందితుడు పోలీసులకు పట్టుపడ్డాడు. రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, నిందితుడు అర్జున్ సింగ్ ను రిమాండ్ కు తరలించినట్టు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

Main tab page 1 1_Main tab page 1 1.qxd 9/13/2025 10:59 PM Page 1






## రాష్ట్రస్థాయి క్రీడల్లో 70 బంగారు పథకాలు సాధించిన చింతూరు ఈఎంఆర్ఎస్ విద్యార్థులను అభినందించిన ఐటిడీఏ పిఓ

**చింతూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయి ఈఎంఆర్ఎస్ క్రీడల్లో చింతూరు కు చెందిన ఏకలవ్య మోడల్ పాఠశాల విద్యార్థులు 70 మంది బంగారు పథకాలను సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం లక్క వరం లోని ఏకలవ్య మోడల్ పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం. నోక్వాల్ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల ప్రిన్సిపాల్ ధలీప్ సింగ్,విద్యార్థులను అభినందించి మరిన్ని మంచి పథకాలు సాధించాలని కోరారు. మొత్తం పాఠశాల నుంచి 98 మంది విద్యార్థులు నాలుగో ఈ ఎం ఆర్ ఎస్ రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనగా రాష్ట్రస్థాయి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ను ఈ ఎంఆర్ ఎస్ చింతూరు దక్కించుకుంది.70 బంగారు పథకాలతో పాటు 32 రజత పథకాలు 15 కాంస్య పథకాలు సైతం విద్యార్థులు సాధించారు. పథకం సాధించిన 70 మంది విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల పోటీల్లో పాల్గొనటానికి అర్హత సాధించారు. అక్టోబర్ చివరి వారంలో ఒరిస్సాలోని రూర్కేలా లలో జరిగే జాతీయస్థాయి ఈఎంఆర్ఎస్ పోటీలకు ఈ విద్యార్థులు హాజరుకానున్నారు. ఒకే పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థులు బంగారు పథకాలు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తీరిన మంచినీటి కష్టాలు..

**గూడెం కొత్త వీధి సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**





గూడెం కొత్త వీధి మండలం, పెద్దవలస పంచాయతీ, రంపుల బెంట్ల వీధి గ్రామంలో మంచినీటి కష్టాలను తీరాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రావిటీ వాటర్ ట్యాంక్ ఉన్న మంచి నీరు రాకపోవడంతో గ్రామస్తులు నీటి కష్టాలను ఎదుర్కొన్నారని. గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్న సర్పంచ్ కృష్ణ ప్రత్యామ్నాయ ట్యాంక్ కట్టించి నీటి కష్టాలను తొలగించారు. మంచి నీటి కష్టాలను తీర్చిన సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవంతో ,వైస్ ఎంపీపీ ఆనంద్, వైస్ సర్పంచ్ ,స్థానిక వార్డు మెంబర్ కాంతమ్మ ,కూటమి నాయకులు ,వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాగు కాదది రేఖపల్లిలో ఆర్.అండ్.బి ప్రధాన రహదారి

**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త**



మండల కేంద్రం రేఖపల్లి వద్ద ఆర్.అండ్.బి రహదారిపై పెద్ద గొయ్యి ఏర్పడి, కొద్దిపాటి వర్షానికే అక్కడ పెద్ద ఎత్తున వరద నీరు చేరి వాగును తలపిస్తుంది. దీంతో నిత్యం ఆ మార్గం గుండా ప్రయాణించే వాహన దారులు గొయ్యి కారణంగా ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎక్కడో మారు మూల గ్రామంలో ఈ పరిస్థితి నెలకొందంటే, అంతగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. సంభంధిత ప్రదేశం మండల కేంద్రమైన రేఖపల్లి కావటం ఒక విశేషమైతే, అది చింతూరు వి.ఆర్.పురం పాపికొండలు పర్యాటక ప్రాంతానికి వెళ్ళే ప్రధాన రహదారి. నడి రోడ్డుపై గొయ్యి ఏర్పడి నెలల గడుస్తున్నప్పటికి, ఆర్.అండ్.బి శాఖ అధికారులు పట్టించుకోకపోవటం చూస్తే, అసలు ఆర్.అండ్.బి వ్యవస్థ ఉందా ? లేదా అనే సందేశం కలుగుతుంది.

## గంజాయి వద్దు సుమీ.. ప్రత్యమ్నాయమే ముద్దు సామీ...!

**- రాజ్ మా విత్తన పంపిణీలో జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్**

**కొయ్యూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మారుమూల ప్రాంత రైతులు గంజాయి సాగును పూర్తిగా విడనాడి, ప్రత్యామ్నాయ పంటల సాగు వైపే మొగ్గు చూపాలని జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని చీడిపాలెం రైతు సేవాకేంద్రంలో 90 శాతం రాయితీతో రాజ్ మా విత్తనాలను పంపిణీ చేసిన అయన మాట్లాడుతూ రాయితీపై ప్రభుత్వం ఇస్తున్న రాజ్మా విత్తనాలను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రైతుకు 10 కేజీల చొప్పున పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలానికి సంబంధించి 180 క్వింటాళ్ల రాజ్మా విత్తనాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బూదరాళ్ల పంచాయతీ గిరిజనులందరూ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్, సిబ్బంది అలాగే పలువురు రైతులు, టిడిపి నేతలు కూనిశెట్టి చంద్రరావు బూద రాళ్ల వార్డు మెంబర్ సాగిన సంజీవ్, వంతమర్రి నారాయణ, నేత కొర్ర త్రినాధ్ పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా ఎస్పీగా ధీరజ్ బదిలీ

**పాడేరు,సెప్టెంబర్13, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు ఏఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న కునిగిలి ధీరజ్ అన్నమయ్య జిల్లా ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు పాడేరు నుంచి బదిలీ చేసారు.

# టైపాయిడ్.. చికెన్ గున్యా విజృంభణ..

**లాగరాయి పిహెచ్‌సి పరిధిలో జ్వరాలతో ఆరుగ్రామాల్లో ఆదివాసీలు విలవిల... రెండో రోజు కొనసాగిన రాష్ట్ర వైద్య బృందాలు సర్వే**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త**






లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో చికెన్ గున్యా తోబాటు టైపాయిడ్ కూడా అదే స్థాయిలో విజృంభిస్తోంది. ఒక కింధ్ర గ్రామంలో 21 మందికి చికెన్ గున్యా పరీక్షలు జరుపగా, 19 మందికి చికెన్ గున్యా ఉన్నట్లు రాష్ట్ర హెల్త్ జాయింట్ డైరెక్టర్ డి. జనార్ధన్ వెల్లడించారు. శనివారం లాగరాయి పిహెచ్ సి పరిధిలో అరు గ్రామాలకు చెందిన 20 మంది జ్వరాలతో ఉన్నవారికి రక్తపరీక్షలు చేయగా, వారిలో 12 మంది టైపాయిడ్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని జాయింట్ డైరెక్టర్ డా. జనార్ధన్ వెల్లడించారు. లాగరాయి ముగ్గురు, కింధ్ర కాలనీ ఒకరు, కింధ్ర ఒకరు, అనంతగిరి ఒక్కరు, ముంజవరప్పాడు గ్రామంలో ముగ్గురు, లబ్బర్తి గ్రామంలో ఇద్దరు టైపాయిడ్ బారినపడి వైద్యసేవలు పొందారు. రంపచోడవరం ఎమ్మెల్యే అత్త, కింధ్ర పంచాయితీ మాజీ సర్పంచ్ మఠం డియస్స్ మ్మ కూడా టైపాయిడ్ తో లాగరాయి పి. హెచ్. సి లో శనివారం వైద్యసేవలను పొందారు. లాగరాయి, లబ్బర్తి, కింధ్ర గ్రామాల్లో వైద్యశిభిరాలు కొన సాగుతున్నాయి. పి.హెచ్.సి లో అన్ని రకాల మందులు పుష్కలంగా ఉన్నాయని రాష్ట్ర హెల్త్ జాయింట్ డైరెక్టర్ డా. జనార్ధన్ వెల్లడించారు. వింత పురుగు కుట్టి జ్వరం బారినపడి లాగరాయి గ్రామానికి చెందిన కొంతం జగత్ జనని (30) సం. మహిళ కాకినాడ ప్రభుత్వ అసువత్రిలో వైద్య సేవలు పొందుతూ మరణించడంతో అరేళ్ళ బాబు తల్లి ప్రేమ కోసం తల్లడిల్లుతున్నాడు. లాగరాయి రామాలయం ఎదురుగా ఒక గోతుల్లో దోమల లార్వా దశలో ఉండటాన్ని గమనించిన డా. యం. రమేష్ బాబు ( రాష్ట్ర ట్రైబుల్ వెల్ఫర్ నోడల్ ఆఫీసర్) నివారణ చర్యలు చేపట్టాలని మలేరియా సిబ్బందికి సూచించారు.. లబ్బర్తి గ్రామంలో ఓ ఇంటి ఎదురుగా ఉన్న డ్రైనేజీలో లార్వా ను స్టేట్ టీమ్ సూపర్ వైజర్ రామచంద్రుడు చూడగా డా. జనార్ధన్, డా. రమేష్ బాబు పరిశీలించారు. దోమలు మందు పిచికారీపై ఓ ఇంటికి వెళ్లి అడిగి కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని అవగాహన కల్పించారు. లబ్బర్తి గ్రామంలో దుర్గాదేవి ఆలయం ప్రక్కనే ఉన్న చెరువు ఎవరికీ ఉపయోగం కాదని, దోమలు పెరుగుతున్నాయని గ్రామస్తులు రాష్ట్ర వైద్యబృందం దృష్టికి తెచ్చారు. మూడు గ్రామాల్లో దోమలు మందు పిచికారీ చేయిస్తామని డా. జనార్ధన్ అన్నారు. ఒక వైపు దోమలు వల్ల చికెన్ గున్యా, మరొక వైపు నీటి వల్ల టైపాయిడ్ వ్యాదులు విజృంభిస్తున్నాయని అంటున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో బాటు ప్రజలు సహకారం ఉంటేనే వ్యాదులు నియంత్రణ జరిగే అవకాశం కన్పిస్తోంది. ఈకార్యక్రమంలో ఈకార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డా. డి. జనార్ధన్, రాష్ట్ర ట్రైబుల్ నోడల్ ఆఫీసర్ డా. యం. రమేష్ బాబు, అడిషినల్ డి. యం అండ్ హెచ్ ఓ డా. డేవిడ్, రాష్ట్ర హెల్త్ టీమ్ సూపర్ వైజర్స్ హరి, రామచంద్రుడు, జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, లాగరాయి డా. శరత్ చంద్ర, ఎ. యం. ఓ భాస్కరరావు, శ్రీనివాసరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, యం. టి. ఎస్ సోమరాజురెడ్డి, సి. హెచ్. ఓ సత్యవతి, హెల్త్ అసిస్టెంట్స్, ఏ. ఎన్. ఎంలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా డిగ్రీ కళాశాలలో హిందీ దినోత్సవం

**పాడేరు,సెప్టెంబర్13, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో హిందీ దినోత్సవాన్నీ శనివారం ఘనంగా ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.వి. చిట్టి అబ్బాయి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హిందీ భాష ప్రయోజనాన్ని గూర్చి వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ తెలుగు శాఖ అధిపతి డా.టి.ఎన్. రసూల్ జాతీయ భాష అయిన హిందీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. రాజనీతి శాస్త్ర అధిపతి డా. బి రమేష్ బాబు,జంతు శాస్త్ర అధిపతి జి.దామోదరం, రసాయన శాస్త్ర అధిపతి డా. డి.గణేష్, వృక్షశాస్త్రాధిపతి డా.పి.జానకిరావు, ఆంగ్లశాఖాధిపతి పి. కోటేశ్వరరావు, జి.భాస్కర రావు, కె.నిర్మల. హిందీ భాష అవశ్యకతను గూర్చి వివరించారు. తెలుగు అధ్యాపకురాలు ఎం. రాధా కుమారి, డి సునీత, చరిత్ర విభాగం ఈ జయలక్ష్మి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సభ హిందీ శాఖ అధ్యాపకురాలు యు. వారిజ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు హిందీ పద్యాలు, నినాదాలు తన పోస్టర్ల ద్వారా ప్రదర్శించారు. ఇందు గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది.

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన స్మరణ్‌రాజ్

**రంపచోడవరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



రంపచోడవరం ఐటీడీఏ నూతన ప్రాజెక్టు అధికారిగా స్మరణ్ రాజ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం నూతన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారికి ఏపీవో జనరల్ డిఎన్వి రమణ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పురోహితులు అద్దంకి వెంకటేశ్వరరావు, శశాంక్ శర్మ వేదమంత్రాలతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ నూతన ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని ఏడు మండలాల్లో గిరిజన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాలైన సామాజిక పింఛన్లు ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతినెల నిత్యవసర సరుకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరఫరా చేసే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పీహెచ్‌ఓ దేవదానం, జిసిసి డివిజనల్ మేనేజర్ జయశ్రీ, ఏ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ డేవిడ్,డిడి కార్యాలయ సూపర్డెంట్ బి.కిషోర్, ఈ ఈ ఐ.శ్రీనివాసరావు. డిఎల్ డి వో కే. కోటేశ్వరరావు, స్థానిక నాయకులు ఎంపీపీ శ్రీమతి బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కె బాలకృష్ణ,ఎంపీటీసీలు తుర్రం వెంకటేశ్వరరావు, కుంజం వంశీ, ఉలవల లక్ష్మీ, తహసిల్దార్లు కే సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాసరావు, బాలాజీ, దొరడియా డిఈలు చైతన్య, నాగరాజు, గౌతమి, నూతన ప్రాజెక్ట్ అధికారి వారిని మరియాదకపూర్వకంగా తదితరులు కలవడం జరిగింది.

## నేడు ప్రముఖ సినీ నటుడు డా.సుమన్ పాడేరు రాక

**పాడేరు,సెప్టెంబర్13, ప్రభాతవార్త**



ఈ నెల 14 వ తేదీ ఆదివారం ఉదయం 9: 30గంటలకు పాడేరు తలారిసింగి పాఠశాల గ్రౌండ్లో ఇండోర్ స్టేడియంలో జరగనున్న మెగాబెల్ట్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్య ఆతిథిగా ప్రముఖ సినీ నటుడు డా.సుమన్ తల్వార్ హాజరు కానున్నారని రుద్రమ దేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అలాగే పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని కానీ నటుడు సుమన్ దర్శించుకొనున్నారని తెలిపారు.

## 15వ తేదీ నుండి పశువులకు టీకాలు

**హుకుంపేట, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త**



ఈనెల 15 వ తేది నుండి అక్టోబర్15 వరకు పుట్ అండ్ మోత్ వ్యాధులకు ఏడో విడత ఏకాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని పశువైద్యాధికారి పశువైద్యాధికారి కే చరణ్ తెలిపారు. కార్యక్రమం సందర్భంగా నా మాట్లాడుతూ నాలుగు నెలల వయసు పైబడిన అన్ని పెద్ద జంతువులు ఆవులు, ఎద్దులు, గేదెలు తదితర పశువులకు ఉచితంగా ఎఫ్ఎండి టీకాలు వేయబడుతుందన్నారు. జిల్లా మరియు మండలంలో గల పశుసంవర్ధక శాఖ అధికారులు తమ గ్రామాలలో పర్యటించి కీలక కార్యక్రమం నిర్వహిస్తారని ఈ కార్యక్రమానికి రైతులందరూ తప్పనిసరిగా సహకరించి పశువులకు టీకాలు వేయించుకోవాలని కోరారు.

## నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్ అవకాశాలు

**- మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,సెప్టెంబర్13, ప్రభాతవార్త**



పాలకొండ నియోజకవర్గంలోని భామిని మండల కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల కమిటీ సమావేశంలో మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ పార్టీ బలపర్చడంలో శ్రమించిన, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి స్థాయిలోనూ కార్యకర్తలు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తేనే పార్టీపై విశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, గిరిజన సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ బలపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. అలాగే మండల కమిటీలు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీకి పంపించాల్సిందిగా కోరారు. సమావేశంలో నియోజక వర్గ పరిశీలకులు శ్రీకాకుళం జిల్లా డీసిసిబి చైర్మన్ సూర్యనారాయణ, నియోజకవర్గ నాయకులు కర్ణనే అప్పలనాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గొట్టిముక్కల కోటేశ్వరరావు మండల అధ్యక్షులు రవినాయుడు ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి ఆధ్వర్యంలో పాలాభిశేఖం

**చింతూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



చింతూరు బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం నిర్వహించారు. నెక్స్ట్ జనరేషన్ జిఎస్టి సంస్కరణలు సామాన్యులకు, రైతులకు,విద్యార్థులకు, ఎం ఎస్ ఎం లకు అన్ని వర్గాలు ప్రజలకు మేలు చేసే విధంగా జీఎస్టీ సంస్కరణ తీసుకువచ్చిన నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ కు చింతూరు బిజెపి నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు బిజెపి మండల అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఎండి జహంగీర్, ఎస్. కె. యం. జానీ, జనసేన చింతూరు మండల అధ్యక్షులు రాజు, ఎస్టీ సెల్ మోర్చా కార్యదర్శి సుప్రజ, మహిళ బిజెపి నాయకులు బుక్కిలి కన్నమ్మ, సోడిపిచ్చమ్మ, మినప సీతమ్మ. కూటమి నాయకులు కోస ప్రసాద్ రావు, సోడే మధు, బిజెపి నాయకులు శివాజీ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## తస్సార్ పట్టు రైతులకు శాస్త్రవేత్తల అవగాహన సదస్సు

**చింతూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**




తస్సర్ పట్టు రైతులకు పైడిగూడెం కేంద్రంగా గత మూడు రోజులుగా వరంగల్ కు చెందిన శాస్త్రీయ పట్టు పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త రజిత అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. తా స్సర్ పట్టుపురుగుల పెంపకం మెలకువలు, రైతులకు అధిక లాభాలు వచ్చేలా నూతన పద్ధతులు ఆలంబించేలా తదితర అంశాలపై శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు . ఈ కార్యక్రమం ద్వారా రైతులు మరెన్నో మెలకువలు నేర్చుకుని నాణ్యమైన పట్టును తీయడంతో పాటు అధిక లాభాలు వచ్చేలా తర్ఫీదు పొందునున్నారు. ఈ అవగాహన సదస్సులతో పైడిగూడెం తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో పట్టుపురుగులను సాగు చేస్తున్న రైతులు సుమారు 150 మంది పాల్గొన్నారు వీరితోపాటు చింతూరు పట్టు పరిశ్రమ అధికారి జివి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తున్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి

**రంపచోడవరం,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**




ఏజెన్సీలో చదువుకున్న యువతి యువకులకు ప్రైవేట్ సెక్టార్లలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజ్ పేర్కొన్నారు. శనివారం భాను కళ్యాణ మండపం లో అంబుజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో హెచ్డిఎఫ్సి సారథ్యంలో వివిధ రకాలైన శిక్షణ పొందిన యువతి యువకులకు ప్రైవేట్ సెక్టార్లలో ఉపాధి అవకాశాలు కల్పించడం చాలా గొప్ప విషయం అని ఆయన అన్నారు. ఈ అంబుజా ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్లు, ఏసి రిపేర్లు, కంప్యూటర్ శిక్షణ అంబుజ ఫౌండేషన్ అదేవిధంగా హెచ్డిఎఫ్సి సారాధ్యంలో శిక్షణ పొందిన వారికి సొంతంగా ఏసి రిపేర్లు, కుట్టు మిషన్లు, కంప్యూటర్లో శిక్షణ పొందిన వారికి సొంతంగా ఏర్పాటు చేసుకునే వారికి లోన్లు ఏర్పాటు చేయుటకు వెలుగు అధికారులను సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఈ అంబుజా, హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారిలో 70 శాతం యువతీ యువకులు ప్లేస్మెంట్ కి సెలెక్ట్ ఎంపికైన యువతీ యువకులకు ప్రాజెక్ట్ అధికారి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది అదే విధంగా అంబుజా ఫౌండేషన్, హెచ్డిఎఫ్సి బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబుజా ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్, తులసి రామ్, హెచ్డిఎఫ్సి బ్యాంకు ప్రతినిధులు టి మురళీకృష్ణ, జ్యోతి. శిక్షణ పొందిన యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పరజిల్లా పునరావాస కాలనీల్లోని కొండరెడ్లకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి

**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త**



పశ్చిమ గోదావరి జిల్లా, బుట్టాయిగూడెం మండలం, రామన్నగూడెం పోలవరం ప్రాజక్ట్ పునరావాస కాలనీల్లోని కొండరెడ్లకు తుమ్మిలేరు సర్పంచ్ సీతారాంరెడ్డి, ఎంపిటిసి సభ్యులు వాళ్ళ.వేంకటేశ్వర రెడ్డి, కో.ఆపరే టివ్ సొసైటి అధ్యక్షులు గొంది.చంద్రయ్యల చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు. వి.ఆర్.పురం మండలం లోని తుమ్మిలేరు గ్రామ పంచాయతీ పరిధిలోగల పోచవరం, తుమ్మిలేరు, కొండేపుడి, కొల్లూరు, శ్రీరామగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని చొక్కనపల్లి గ్రామాలకు చెందిన సుమారు 562 కుటుం బాలకు చెందిన పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామాల కొండరెడ్లలకు రామన్నగూడెం గ్రామంలో ప్రభుత్వం పునరావాస కాలనీలు నిర్మించి, గత రెండేళ్ల క్రితం పునరావాసం కల్పించిన విషయం పాఠకులకు విదితమే. అయితే ఊరు కాని ఊరు, జిల్లా కాని జిల్లాలో నివసిస్తున్న ఇక్కడి కొండరెడ్లకు అక్కడి అధికారులు ఇప్పటికి స్థానిక గుర్తింపు కార్డులను జారి చేయలేదు. ఇప్పటికి వారికి ఖాళీచేసి వెళ్ళిన ఇక్కడి గ్రామాల అడ్రస్సుతోనే, ఇక్కడి అధికారులు ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు, రేషన్ కార్డు కొనసాగిస్తున్నారు. దీంతో కొండరెడ్లు ప్రతీ నెల నెల రేషన్ సరుకుల కోసం స్తోమతకు మించి రవాణా ఛార్జీలు వెచ్చించి, జిల్లాదాటి ఉసూరు మంటు ఉండూరుకు వచ్చి, రేషన్ సరుకులు తీసుకొని వెళ్లాల్సి వస్తుంది. ఈ పరిణామంతో వారు ఆర్ధికంగా మరింత చితికిపోతున్నారు. గత మూడేళ్లుగా అక్కడి పునరావాస కాలనీల్లో నివాసం ఉంటున్న కొందరెడ్లకు, కూటమి ప్రభుత్వంలో వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు సైతం వారికి ఇక్కడివే చిరునామాతో ఇవ్వటం బాధిత కొండరెడ్లను మరింత సందిగ్ధం లో పడేసినట్లు అయ్యింది. అధికారుల నిర్లక్ష్యానికి అమాయక ఆదివాసీ కొండారెడ్లు, స్థానికంగా ఉంటున్నచోట స్థానికత గుర్తింపుకు నోచుకోక ప్రతీ నెలల రేషన్, పింఛన్లు, పిల్లల చదువులకు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు రామన్నగూడెం లోని పునరావాస కాలనీల్లో నివాసం ఉంటున్న నిర్వాసిత కొందరెడ్లకు, వారు ఉంటున్న చోటే స్థానికత కల్పించి, వారి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కార్యక్రమంలో వి.ఆర్.ఒ గొల్లా.రామిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాదర్శి రేఖడి.మావులయ్య, ఎస్.టి సెల్ రాష్ట్ర కార్యాదర్శి సవలం.రాజేంద్ర ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ వేట్ల.ముత్యాలరెడ్డి, రమణారెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.




## తల్లిని హత్య చేసిన కొడుకు అరెస్టు నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు

**నర్సీపట్నం,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త**



నాతవరం మండలం వైబి.పట్నంలో తల్లిని హత్య చేసిన కొడుకును అరెస్టు చేశామని నర్సీపట్నం డీఎస్పీ పీ. శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో ఈ హత్య కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చిటికెల రామ్మూర్తి నాయుడు తాగుడుకు అలవాటు పడి ఈ నెల 12న తెల్లవారుజామున తల్లిదండ్రులు నిద్రిస్తున్న సమయంలో మద్యం తాగి, పెద్ద కేకలు వేస్తూ తండ్రిని తోసేసి, అనంతరం తల్లిని కిందకు తోసి పూలకుండీతో తలపై బలంగా కొట్టగా దీంతో తల్లి మరణించింది. అనంతరం మెడలో ఉన్న బంగారుతాడు పట్టుకుపోయాడు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో పరారీలో ఉన్న నిందితుడి పట్టుకోవడం కోసం గాలించారు. నాతవరం మండలం గన్నవరం మెట్ట వద్ద సంచరిస్తున్నట్లు సమాచారం తెలుసుకొని సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో నాతవరం పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకొని నిందితుడిని పట్టుకున్నారు. అతని నుంచి 21 గ్రాముల బంగారు తాడు స్వాదీనం చేసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రేవతమ్మ, రూరల్ ఎస్సై పి.రాజారావు, గొలుగొండ ఎస్సై పి.రామారావు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా పంపిణీ

**గొలుగొండ ఆగస్టు 13, ప్రభాతవార్త**



రైతులుకు అందుబాటులో యూరియా పంపిణీ శనివారం ప్రారంభమైంది. మొదటి విడత ఇప్పటికే క్లస్టర్ల పరిధిలో రైతులకు యూరియా అందజేశారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందకుండా రైతు సేవా కేంద్రాల్లో యూరియాని అందుబాటులో ఉంచుతున్నామని మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. జోగుంపేట క్లస్టర్, చీడిగుమ్మల, చోద్యం, లింగంపేట సచివాలయం పరిధిలో 50 మెట్రిక్ టన్నుల యూరియా రైతులుకు అందుబాటులో ఉందన్నారు. శనివారం రైతులకు యూరియాను పంపిణీ చేశారు. 50 మెట్రిక్ టన్నుల యూరియా సేవా కేంద్రానికి చేరిందని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అదనపు యూరియాని కూడా కేంద్రాలకు పంపిస్తుందని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇంకా 60 మెట్రిక్ టన్నుల యూరియా రైతు సేవా కేంద్రాలకు చేరాల్సి ఉందని వీటిలో ఏ ఎల్ పురం, కృష్ణాదేవిపేట, పాకలపాడు కేంద్రాలకు చేరుతుందని ఏవో సుధారాణి తెలిపారు. 11 క్లస్టర్ల పరిధిలో 27 గ్రామపంచాయతీల రైతులకు అంచనాకు అనుగుణంగా యూరియాని రప్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం పటాస్ కూడా కావాలని రైతులకు కోరుతున్నారని ముందుకు కూడా ఇండెంట్ తయారు చేశామని అన్నారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు గండేపల్లి రాము, మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, పిఎసిఎస్ అధ్యక్షుడు భీమిరెడ్డి సత్యనారాయణ, ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు,కామిరెడ్డి గోవింద, సర్పంచ్ జువ్వల దేముడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ శివ, విఆర్ఓ నారాయణమూర్తి, రాజబాబు, గుడివాడ మురళి, గ్రామ మహిళా పోలీస్ లోవ, వ్యవసాయ శాఖ సహాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**గొలుగొండ ఆగస్టు 13, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ఇటీవల నిత్యవసర సరుకులు పంపిణీలో నూతన వరవడిగా ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డలను గొలుగొండ పంచాయితీ శ్రీరాంపురంలో లబ్ధిదారులకు అందజేశారు. కూటమి నాయకులు మండల పార్టీ మాజీ అధ్యక్షులు మండల పార్టీ మాజీ అధ్యక్షులు అడిగేళ్ల అప్పలనాయుడు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఇకపై స్మార్ట్ కార్డులతో సులభ పద్ధతిలో రేషన్ పొందవచ్చని అన్నారు. గత ఐదేళ్లలో అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయకుండా వైసిపి ప్రభుత్వం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి నూతన పద్ధతిలో స్మార్ట్ కార్డు గా కార్డులను మంజూరు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందిస్తూనే అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తుందని ప్రజలు గమనించి ఇది మంచి ప్రభుత్వాన్ని గుర్తించాలని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు గండేపల్లి రాము, రాయపరెడ్డి జమీలు, రాయపరెడ్డి రాము తో పాటు గ్రామ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆది గణపతి వద్ద నేడు గణపతి కల్యాణం.. అన్నసమారాధన

**చోడవరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



చోడవరం హార్డింగ్ రెస్ట్ హౌస్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న 63 అడుగుల ఆది గణపతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణపతి కళ్యాణం కార్యక్రమం నిర్వహించ నున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ నెల 17న స్వామివారి నిమజ్జన కార్యక్రమం కూడా చేపడతామని అదే రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సిడివిఎం ఫౌండేషన్ సద్భావ టీం ఆధ్వర్యంలో ఈ ఆది గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## లక్ష్మీపురంలో భారీ అన్న సమారాధన

**చోడవరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో వినాయక నవరాత్రుల సందర్భంగా అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు సుమారు 4000 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమం అభయ ఆంజనేయస్వామి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాలను కూడా భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శిరీషోళ్ల సత్య రావు, గవర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, అభయ ఆంజనేయస్వామి యూత్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కారు ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలోని ఉపమాక శివారు మన బాల వాణి పాలెం జాతీయ రహదారిపై కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.! నక్కపల్లి నుంచి తుని వైపు వెళుతున్న కారు అదుపుతప్పి రోడ్డు దాటుతున్న అచ్యుతాపురం మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన కర్రీ అప్పారావు (60 )నీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కర్రీ అప్పారావు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సన్నీ బాబు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### నిరుద్యోగ భృతి లేదు.. మహిళలకు 1500 పథకం లేదు.. బాబు షూరిటీ మోసం గ్యారంటీ..

## మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం కాకుండా పాత పద్ధతిలోనే కొనసాగించాలి: కరణం ధర్మశ్రీ







**ఎలమంచిలి,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

పట్టణంలోని ధర్మవరం కనకమహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో శనివారం వైయస్సార్సీపి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ వట్టి మాటలు అయ్యాయని, మహిళలకు 1500 నెలకు వేస్తానని సంవత్సరం నారవుతున్న ఇప్పటికీ అది అమలు కాలేదని, నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను మోసం చేశాడని, రైతులను నట్టేట ముంచారని, ఎంత జరిగితే దీనిని బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనడం తప్ప ఇంకేమని అన్నారు. కొద్దిరోజుల క్రితం అనంతపురంలోని సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాటు చేశారని ఇది సూపర్ హిట్ కాదని సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అని అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒకటో తారీకు నుండి ఐదో తారీకు వరకు మీటింగ్ ఏర్పాటు చేయమంటే అప్పుడున్న సమయంలో మీటింగ్లు పెడితే రారని అందరూ బ్యాంకుల వద్ద ఉంటారని వారిని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అందరూ డి లాగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం కాకుండా పాత పద్ధతిలోనే ఉంచాలని వెంటనే ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు.రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం తీసుకువెళ్లాలని దీనికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మాట్లాడుతూ ధర్మవరం అంటే కాంగ్రెస్ వైయస్సార్ కాంగ్రెస్ అని అంత ఉన్న ఇక్కడ గత సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు కూడా రాలేదని దీనికి కారణం సామాజికగా వర్గ సమీకరణలు ఇప్పుడు మన వర్గ కాపు నాయకుడు కరణం ధర్మశ్రీ వచ్చారని ఆయనది కూడా పక్కనున్న మామిడి వాడ కొత్తూరు ఇక్కడ బంధువులు కూడా ఉన్నారని ఆయనను కూడా వర్గ సమీకరణలో భాగంగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, 8వ వార్డు ఇన్చార్జ్ ప్రకృతి శంకర్, తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ కొటారు కొండబాబు, 10 వార్డు ఇన్చార్జ్ దిగు మూర్తి నానాజీ, కౌన్సిలర్లు రాపేటి సంతోష్, పిల్ల త్రినాథ్, గొంపాన శివ, కో ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి, దాసరి కుమార్, మడుగుల సత్యనారాయణ, పిల్లా రాము, నానేపల్లి చిరంజీవి, కొటారు గోవిందు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్, వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీలు..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



మండలంలోని ఎరువుల దుకాణములు, పురుగుల మందుల దుకాణాల పైన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, వ్యవసాయ శాఖ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి యూరియా, రిజిస్టర్ బిల్ పుస్తకాలు, గోడౌన్ ఎరువుల క్రమబద్ధీకరణ గురించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా మన గ్రోమోర్ సెంటర్ పట్టణంలో కాంప్లెక్స్ ఎరువుల అయినటువంటి ఎరువులను తనిఖీలు చేసి ఫిజికల్ గ్రౌండ్ బ్యాలెన్స్ వ్యత్యాసాలు ఉండటం వలన 19 మెట్రిక్ టన్నుల స్టాక్ విలువ గల ఎరువులను ఏవో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో అమ్మకాలు నిలుపుదల చేయడమైనది. సరి చేసుకున్న ఎడల అమ్మకాలు సేల్ తిరిగి అనుమతి ఇవ్వడం జరుగుతుందని మన గ్రోమోర్ సెంటర్ వారికి అమ్మకాలు సేల్ ఇవ్వడం జరిగినదిని, శ్రీ గాయత్రీ రైతు డిపో, శ్రీ వెంకటన్న రైతు డిపోలో తనిఖీలు నిర్వహించి రిజిస్టర్లు రైతుకు ఇచ్చినటువంటి రసీదును పొందుపరచుకోవాలని విజిలెన్స్ ఎస్సే రవికుమార్ తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ప్రాతిపదికన 70 మెట్రిక్ టన్నుల యూరియా ఇండెంట్ పెట్టడం జరిగింది అని పురుషోత్తపురం, తెరువపల్లి, కృష్ణాపురం, పులపర్తి, కట్టుపాలెం, ఎలమంచిలి మన గ్రోమోర్ సెంటర్ కు యూరియా వస్తుందని మిగతా రైతు సేవా కేంద్రాలు వారు వారం నుంచి పది రోజుల్లో రెండు డబ్బాలు యూరియా ఇండియన్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. అవసరం ఉన్న రైతులు సద్వినియోగంచేసుకోవాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు అప్పలనాయుడు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 933 కేసులు పరిష్కారం

**ఎలమంచిలి ,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**




పట్టణంలోని కోర్టు సముదాయములోని సీనియర్ సివిల్ జడ్జ్ పి విజయ, జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ స్పందన, అదనపు జూనియర్ సివిల్ జడ్జి రమేష్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్అదాలత్ నిర్మించారు. దీనిలో భాగంగా 933 కేసులు పరిష్కార నిమిత్తము 61 38527 రూపాయలు కక్షిదారుల చెల్లించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి సత్యనారాయణ, లోకదాల సభ్యులు, ఏ జి పి, ఎస్ సి జె పివి రమణబాబు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

**అనకాపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం దసరా నవరాత్రుల గోడపత్రికలను మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) సహాయ కమిషనర్ ఆలయ ఈవో కే ఎల్ సుధారాణి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగులరాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మాటిచ్చారు చేసి చూపిస్తున్న ...ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**





అచ్చుతాపురం మండలం మడతూరు గ్రామంలో మూడు నెలల కిందట ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అచ్చుతాపురం లో ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండడంతో ట్రాఫిక్ రద్దీ పెరిగిపోవడంతో మడుతూరు గ్రామం మీదుగా పరిశ్రమలకు వాహనాలు తరలించుటకు మూడు నెలల కిందట పర్యటించారు. వెంటనే సుమారు రెండు కిలోమీటర్ల పైగా గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేసి ట్రాఫిక్ కష్టాలు తీరే విధంగా ప్రజల అందుబాటులో తీసుకువచ్చారు. నేడు ఆ రోడ్డు పురోగతిని పరిశీలించుటకు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి తీరుతానని దానిలో భాగంగానే నేడు పర్యటించడం జరిగిందని నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నమూనా కూడా తయారు చేయించాను ఐదు సంవత్సరాలలో కచ్చితంగా అభివృద్ధి పరుగులు తీయిస్తానని అన్నారు .పరిశ్రమలకు రోడ్డు సదుపాయం ఉన్నట్లయితే ప్రయాణం మరింత వేగవంతం జరుగుతుందని అదేవిధంగా ఏదైనా అనుకోను ప్రమాదాలు జరిగినప్పుడు ఈ విధమైన రోడ్లు ఉన్నట్లయితే తక్షణమే వారిని ఆసుపత్రులు తరలించడానికి మరింత సౌలభ్యం కుదురుతుందని అన్నారు. ఈ రోడ్డును బీటీ రోడ్డుగా ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి ఆవ సోమవారం వరకు రోడ్డు నిర్మాణం చేపడతామని అన్నారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గాజువాక మహిళ ఉపాధ్యక్షురాలుగా గంతకూరు సత్యవతి

**అగనంపూడి ప్రభాతవార్త**



గాజువాక తెలుగుదేశం పార్టీ మహిళా సంఘం ఉపాధ్యక్షురాలుగా అగనంపూడి బీసీ కోలనీ గ్రామానికి చెందిన గంత కోరు సత్యవతి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస రావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి లోకేష్ కు, వాటర్ ఇంచార్జ్ ప్రసాద్ కి, టిడిపి వార్డు అధ్యక్షుడు పదవి ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తానని తెలిపారు.

## మున్సిపాలిటీ పరిధిలో ఆరో వార్డు పరిస్థితి

**ఎలమంచిలి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ ఎలా ఉన్నది అన్నదానికి ఆరో వార్డులోని ఒక వీధిలోని పరిస్థితి. వర్షం పడితే ఈ వీధిలోని నివసించేవారు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను నరికివేసి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. కనీసం పట్టణంలోని వార్డుల్లోనే ఎలాగుంటే విలీనమైన గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉన్నది అనేది అధికారుల పర్యవేక్షణ ఎలా ఉన్నది అన్నది తేటతెల్లమవుతుంది.

## హెల్త్ పాలసీ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలి: "కోసూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



భారత ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ల ద్వారా రోజుకి రెండు రూపాయలు కడితే సుమారుగా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తింప చేస్తుందని చెబుతూ కూటమి నాయకులు ఆధ్వర్యంలో కొంతమంది కార్మికులకు రోజువారి కూలీలకు అవగాహన కల్పిస్తూ ఇన్సూరెన్స్ చేయించే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ ఇన్సూరెన్స్ లో 5 లక్షలు 10 లక్షలు 15 లక్షలు గా మూడు రకాల ఇన్సూరెన్స్ లు కలవు దీనికిగాను సంవత్సరానికి ఒక్కసారిగా 350, 555, 755, రూపాయలు చొప్పున చెల్లించవలసి ఉంటుందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు అన్నారు ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఈ పాలసీని 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపు వ్యక్తులు ఎవరైనా సరే చేయించుకోవచ్చు ఈ పాలసీలో అనుకోకుండా ప్రమాదం ద్వారా అంగవైకల్యం ఏర్పడిన లేదా చనిపోయిన వ్యక్తులకు ఇన్సూరెన్స్ వర్తింపుతుందని ప్రమాదం జరిగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సరే ఇన్సూరెన్స్ వారు పాలసీ తగినట్టుగా నగదు చెల్లిస్తారు అని చెప్పారు ఇది మంచి పాలసీ అని ప్రతి ఒక్కరూ కార్మికులు రోజు వరకు కూలీలు మధ్యతరగతి వారికి ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది నరిసే దిలీప్, నాయకులు దేవవరపు లోవరాజు, నడిగట్ల అప్పన్న, బొక్కు రాంబాబు, కర్రి సుబ్బారావు, కర్రి రవి, దేవరపు బుజ్జి, అప్పన గణపతి, శ్రీనివాసు తదితరులు ఉన్నారు.

## పలు పాఠశాల సందర్శించిన ఏపీటీఎఫ్ నేతలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వివిధ పాఠశాలల్లో ఏపీటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఏపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటపతి రాజు ఆధ్వర్యంలో పలు పాఠశాలలో ఉపాధ్యాయులను కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఏడు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల తహసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి కి సమస్యలపై మెమొరండం అందజేశారు. పెండింగ్లో ఉన్న నాలుగు డిఎల్ ని వెంటనే విడుదల చేయాలని, 12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలని. అయ్యారు ప్రకటించాలని, ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలని, విధానాన్ని యాప్ లో అసెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేయాలని,ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని తాసిల్దార్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ధర్మారావు ,రాష్ట్ర నాయకులు ఢీ కొండలరావు, జిల్లా కార్యదర్శి ఎన్.విజయశ్రీ ,గౌరవ అధ్యక్షుడు ఎస్.ఫాల్గుణరావు , ఉపాధ్యక్షులు డి.నరసింహమూర్తి ,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి. శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ పూర్వ గౌరవ అధ్యక్షులు బి.లక్ష్మణరావు, బి. సింహాచలం, ఏపీటీఎఫ్ నక్కపల్లి బాధ్యులు వై. కృష్ణ, సిహెచ్. అప్పలరాజు, కె రంగబాబు, డి.నాగేశ్వరరావు, బండారు కొండలరావు, కె.రాజేష్, బి.సురేష్, జి. సురేష్, కె. జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## సూపరిటెండెంట్ కుబదిలీ, సన్మానం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి సీహెచ్ సీలో సూపరిటెండెంట్ గాపనిచేస్తున్న డాక్టర్ శిరీషాకు బదిలీ అయింది. గత కొన్నాళ్ల నుంచి నక్కపల్లి 50 పడకల ఆస్పత్రిలో ఉత్తమ సేవలందిస్తున్న ఆమెను ఎలమంచిలి ఆస్పత్రికి బదిలీ చేశారు. శుక్రవారం సాయంత్రం ఆస్పత్రి వైద్యాధికారులు, సిబ్బంది, టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్,ఆసుపత్రి నిర్వహణ బాధ్యులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు, టీడీపీ నేత వెంకటేష్, డాక్టర్ ఈశ్వర ప్రసాద్, డాక్టర్ రవి కిరణ్ మెను సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ శిరీష లాంటి వైద్యులు బదిలీ అవ్వడం చాలా లోటు అని, ఆమె నిర్వహణలో ఆసుపత్రి లో ప్రజలు వైద్య సేవలు పొందారని అన్నారు. అంతకుముందు ఆస్పత్రి వైద్యాధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపీడీవో సీతారామరాజు, టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ వెంకటేశ్ పలు సూచనలు చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులు సంతృప్తి చెందేలా సేవలను విస్తృతపర్చాలని, హోం మంత్రి అనిత ఈ ఆస్పత్రి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన క్షమించేది లేదని పనిచేయడం ఇష్టం లేకపోతే వెళ్ళిపోవచ్చు అని హెచ్చరించారు. ఎవరు విధులు వారు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఇసాక్, హెడ్ నర్స్ వరలక్ష్మీతో పాటు స్వాతి, ఫార్మసిస్ట్ ఇమామ్ తదితరులు ఉన్నారు.

## కిటకిటలాడిన ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం

**నక్కపల్లి,ప్రభాతవార్త**





మండలంలోని ఉపమాక శ్రీ వేంకటేశ్వరస్వామి క్షేత్రం శనిారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ భక్తులతో కిటకిట లాడింది. అనేక ప్రాంతాల నుంచి భక్తులు శ్రీవారి దర్శనం కోసం ఉపమాక తరలివచ్చారు కొండపై వున్న స్వామివారి నిజరూపాన్ని, కింద ఆలయంలో వున్న ఉభయదేవేరులతో కూడిన స్వామివారిని, క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, ఆండాళ్లమ్మవారిని దర్శించు కున్నారు. భక్తుల గోత్రనామాలతో ఆలయ అర్చకులు పూజలు చేశారు. తెల్లవారుజామున కొండపై వున్న స్వామి వారి మూలవిరాట్కు పంచామృతాభిషేకాలు చేసి అలంకరణ చేశారు. దిగువ ఆలయంలో స్వామివారి ఉత్సవ మూర్తులను పట్టుపీతాంబరాలతో అలంకరించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## అధికారులు ఉన్నారు....కానీ మరమ్మత్తులు మరిచారు...

**గూడెం కొత్తవీధి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మండలంలో కురిసిన భారీ వర్షాలకు నూతల గ్రామం మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. గ్రామం నుంచి మండల కేంద్రానికి వచ్చే ఏకైక మార్గమైన ఈ మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో నూతల గ్రామ యువత వారి రోడ్డు నిర్మాణ మరమ్మతులు గ్రామస్తులే చేసుకున్నారనీ. అధికారులు ఈ రోడ్డును మరచిపోవడంతో ఎటువంటి మరమ్మతులు చేయలేదనీ, గ్రామస్తుల ఇబ్బందులను ఏ అధికారి పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు వారి బాటను వారే మరమ్మతులు చేసుకున్నారు. గ్రామస్తులు చేసిన ఈ పనిని ఇతర గ్రామస్తులు అభినందిస్తూ కొనియాడారు.

## అన్నవరం వాగు నుండి తీర వాసులకు విముక్తి ఎన్నటికో

**వి.ఆర్.పురం,సెప్టెంబర్13,ప్రభాతవార్త**



అన్నవరం వాగు నుండి తీర ప్రాంత వాసులకు విముక్తి ఎన్నటికి లభించనుందో అర్థంకాని పరిస్తితి నెలకొంది. వి.ఆర్.పురం చింతూరు రెండు మండలాల నడుమగల 35 కిమీ ఆర్.అండ్.బి రహదారి మార్గంలో, మండల కేంద్రం వి.ఆర్.పురం కు రెండు కిమీ దూరంలో అన్నవరం గ్రామం ఉంది. అన్నవరం ఉమ్మిడివరం రెండు గ్రామాల మధ్య ప్రధాన రహదారి వెంబడి ప్రవహించే ఈ వాగుపై సుమారు 40.ఏళ్ల క్రితం చప్టా నిర్మించారు. కాల క్రమేణ ప్రతీ ఏటా వచ్చే గోదావరి వరదలకు శిధిలావస్థకు చేరిన ఆ చప్టా 2022 గోదావరి వరదలకు పూర్తిగా కూలిపోయింది. దీంతో గత వైసిపి ప్రభుత్వ హయంలో సుమారు రూ 70 లక్షల మేర నిధులు వెచ్చించి, రెండేళ్ల క్రితం తాత్కాలిక చప్టా నిర్మించారు. సినిమా సెట్టింగులా, నాసిరకంగా నిర్మించిన ఆ చప్టా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పేక మేడలా కూలిపోయింది. దీంతో వి.ఆర్.పురం నుండి చింతూరు మార్గంలో రవాణ పూర్తిగా నిలిచిపోయింది. సుమారు 40 గ్రామాల ప్రజలు ప్రతీ రోజు విద్యా, వైద్యం, ఉద్యోగం, వ్యవసాయం, వ్యాపారం, కూలి ఇలా ప్రతీ పనికోసం మండల కేంద్రం వి.ఆర్.పురం కు వెళ్లేందుకు వాగు నీటిలో దిగి వస్తు, పోతు నరక యాతన అనుభవిస్తున్నారు. వాగుపై శాశ్వత వంతెన ఎప్పటికి నిర్మిస్తారో, మా సమస్య ఎన్నటికి తీరుతుందోనని ఆవేదన చెందుతున్నారు. సంబందిత వాగుకు తూర్పు వైపున అడవులు, ఎత్తైన కొండలు ఉన్నాయి. కొద్దిపాటి వర్షానికే భారీ ఎత్తున వాగుకు వరద నీరు వచ్చి చేరుతుంటుంది. ఆ వరద సైతం ఉవ్వెత్తున ప్రవహిస్తుంటుంది. ప్రజలు వాగు దాటే క్రమంలో వాగుకు వరద వచ్చిపడితే ఘోర ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వాగు ప్రమాదకరమైనది అయినందున పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది గస్తీ కాస్తున్నారు. అయినప్పటికి వేళ కాని వేళలో ఏ బాటసారికి ఏ రూపంలో అన్నవరం వాగువద్ద ప్రమాదం జరుగనుందోనని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## రైతు భూములకు న్యాయం జరగాలి...

### - ముఖ్యమంత్రి దృష్టి రైతు సాగుభూమిల సమస్యలు..

**ఎటపాక: సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



తెలంగాణ ఆంధ్ర రాష్ట్రల విభజన తరువాత పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పేరుతో ముంపు మండలాలు ప్రజలు అనేక రకాలుగా అనేక రకాల సమస్యలు తో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ కొందరు మాత్రం భూ ఆక్రమణ దిశగా సాగు భూముల్లో జెండాలు పాతడం చాలా బాధాకరమని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కూటమి పార్టీ నాయకులతో పాటు భూ సాగు రైతులు శనివారం జరిగిన పత్రిక సమావేశం లో తెలిపారు పోలవరం పరిహారం పొందిన,పొందని భూముల్లో ఒక పార్టీ,దాని అనుబంధ గిరిజన సంఘం, ఉద్యమం పేరుతో గత రెండు నెలలుగా జెండాలు పాతుతూ రైతులను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు అని అన్నారు..భూముల్లో జెండాలు పాతుతున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ద్వారా రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్,హోం మంత్రి అనిత ల దృష్టికి తీసుకువెళ్లగా వారు జిల్లా కలెక్టర్,ఎస్పీ లతో మాట్లాడారన్నారు.అనంతరం స్థానిక పోలీస్ లు భూముల్లో జెండాలు పాతే వారిని హెచ్చరించడం జరిగిందన్నారు. ఈ సమస్యకి పరిష్కారం లభించకపోతే ఆత్మ హత్యలే తమకు శరణ్యమని,తాముకూడా ఉద్యమించి డివిజన్ బంద్ కీ పిలుపునిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో యటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు,బీజేపీ రాష్ట్ర నాయకులు పాయం వెంకయ్య,టీడీపీ కి చెందిన పెనుబల్లి సాయిబాబు, చంద్రా రఘు,మండల పీఏసిఎస్ ఛైర్మన్ మాచినేని రాజేష్,వైకాపా కి చెందిన గోడపర్తి నాగేశ్వర రావు,పులుసు భాస్కరరావు,కొండలరావు, బిజెపి నాయకులు బొల్లా ప్రసాద్,మోదుగు పెరమయ్య,రైతులు ఏలూరి వీర భద్రం,ముత్తంగి బాలకృష్ణ,ముత్తంగి బుచ్చి రామయ్య,లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమను నిరాకరించి నయువతి..ఆత్మహత్యకుపాల్పడి నయువకుడు

**పాడేరు,సెప్టెంబర్13, ప్రభాతవార్త**

తన ప్రేమను నిరాకరించిందని మనస్తాపం చెంది ఓ గిరిజన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాడేరు మండలం చింతలవీధి పంచాయతీ ఉబ్బెటిపుట్టు గ్రామం సమీపంలోని ఓ చెట్టు కొమ్మకు తాడుతో ఉరివేసుకోని యువకుడు వేళాడుతుండతంతో స్థానికులు చూసి పాడేరు పోలీసులకు సమాచారం అందించారు. పాడేరు ఎస్ఐ సురేష్ ఘటన ప్రదేశానికి చేరుకుని యువకుడు ఆత్మహత్యకు గల కారణాలపై అరా తీసారు. యువకుడ్ని కిందకు దించారు.శరీర భాగాల్లో ఎక్కడ గాయాలు లేకపోవడంతో యువకుడు ఫ్యాంట్లో ఓ లేఖ రాసి పెట్టుకొని ఉన్నాడని ఎస్ ఐ సురేష్ చెప్పారు.ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకున్న మృతుడు పెదబయలు మండలం గంపరాయి పంచాయతీ అల్లంగిపుట్టు గ్రామానికి చెందిన యువకుడు ఇంటర్మీడియట్ పూర్తి చేసాడు. డిగ్రీ ప్రవేశాలకు పాడేరులో తన బంధువులు ఇంట్లో ఉంటున్నాడు. యువకుడు ఓ యువతిని ప్రేమించాడు.. ఆమె ప్రేమను నిరాకరించిందని మనస్థాపన చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని తెలుస్తోందని ఎస్ఐ తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి జిల్లా ఆసుపత్రికి మృతదేహన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ ఐ సురేష్ తెలిపారు.

## కురసాల కన్నబాబు కుటుంబాన్ని పరామర్శించిన "తోట నగేష్"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ మంత్రి ,ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కురసాల కన్నబాబు కుటుంబాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ,రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ కాకినాడలోని తన ఇంటి వద్ద కలిసి పరామర్శించారు. ఇటీవల కన్నబాబు తండ్రి సత్యనారాయణ మృతి చెందిన విషయం తెలిసినదే.!ఈ మేరకు నగేష్ శనివారం కన్నబాబుని కలిసి పలు విషయాలు మాట్లాడారు.

## జాతీయ లోక్ ఖాదాలతో 1183 కేసులు పరిష్కారం

### - బాధితులకు 69.60 లక్షలు పరిహారం అందజేత 5.34 అపరాద రుసుము వసూలు

**చోడవరం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త**



చోడవరం కోర్టుల సముదాయంలో శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం 1183 కేసులు పరిష్కరించారు. వీటిలో 1171 క్రిమినల్ కేసులు, 12 సివిల్ కేసులు ఉన్నట్టు కోర్టు సిబ్బంది తెలిపారు. ఈ కేసుల్లో జిల్లా కోర్టు పరిధిలో 11 కేసులు, సబ్ కోర్టు పరిధిలో ఒక్క కేసు, శిరిదిరి కోర్టు పరిధిలో 48 కేసులు, తిరినీదిలీ కోర్టు పరిధిలో 95 కేసులు , సెకండ్ క్లాస్ కోర్టు పరిధిలో 1028 పెట్టి కేసులు పరిష్కరించారు. ఈ సందర్భంగా 11 కేసుల్లో బాధితులకు 69 లక్షల 60 వేల రూపాయలు అంద జేయించారు. అలాగే ఐదు లక్షల 34000 అపరాద రుసుముగా వసూలు చేశారు.కార్యక్రమంలో నైన్త్ ఎడిజే కోర్టు జడ్జి ఎం హరి నారాయణ, ఏ ఎస్ జె కోర్టు జడ్జి వి గౌరీ శంకర్రావు, పి జె సి జె, ఏజే ఎఫ్ సీఎం జడ్జ్ నికితా సింగర్ , న్యాయవాదులు పాల్గొన్నారు.

## వాహనతనిఖీల్లో గంజాయి పట్టివేత

**కొయ్యూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



ముందస్తు సమాచారం మేరకు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి పట్టుబడిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మకు వచ్చిన గంజాయి రవాణా సమాచారంపై ఆయన సిబ్బందితో కలసి మండలంలోని చీడిపాలెం జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, బూదరాళ్ళ వైపు నుండి చీడిపాలెం వైపు బైకుపై ఒక ప్లాస్టిక్ గోనెసంచిలో 11.070 కిలోల గంజాయి కలిగిన నాలుగు పాకెట్లను ఇద్దరు వ్యక్తులు తీసుకువస్తుండగా, వారిలో కర్రి పవన్ కుమార్ చేబ్రోల్ అనే వ్యక్తి తప్పించుకొని పారిపోగా, పెరుమల్ల కోవెల జోగేంద్ర అనే వ్యక్తి బైక్, గంజాయితో సహా పట్టుబడ్డాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి, పట్టుబడిన వ్యక్తిని రిమాండ్ కు పంపించినట్టు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ వివరించారు.

## పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా మేముంటాం

### - జీకే వీధి మండల జనసేన పార్టీ నాయకులు

**గూడెం కొత్త వీధి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మండలంలో దేవరపల్లి పంచాయతీ, కోడిసింగి గ్రామంలో మరణించిన సతీష్ కుమార్ జనసేన పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జనసేన పార్టీ నాయకులు. తమతోపాటు నడిచిన తమ పార్టీ కార్యకర్త సతీష్ కుమార్ మరణించడం చాలా బాధాకరమైన విషయమని సతీష్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని మండల జనసేన నాయకులు రెండు నిమిషాల పాటు మోనం వహించారు. సతీష్ కుమార్ కుటుంబానికి తోడుగా జనసేన పార్టీ నాయకులు ఉంటారని అధర్య పడకుండా మనోధైర్యంతో ఉండాలని సతీష్ కుమార్ కుటుంబాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, దేవరపల్లి ఉపాధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి, వంచుల పంచాయతీ ఉపాధ్యక్షులు గుండ్ల రఘువంశి, రింతాడ పంచాయతీ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గబుల్లంగి గణేష్ ,మాచర్ల అనిల్, ఉపాధ్యక్షులు గిరిబాబు ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## 4.8 కోట్ల నిధులతో తాగునీటి పథకాలకు ప్రతిపాదనలు

### - ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ జి కరుణ

**చింతపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



సబ్ డివిజన్ పరిధిలో 150 గ్రామాల్లో రూ 4.8 కోట్ల నిధులతో తాగునీటి పథకాలకు ప్రభుత్వానికి నివేదికలు పంపించామని ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ ఈ జి. కరుణ తెలిపారు. శుక్రవారం సబ్ డివిజన్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతఇస్తుందన్నారు. జల్ జీవన్ మిషన్లో సబ్ డివిజన్ పరిధి కొయ్యూరు చింతపల్లి జికెవిది మండలాలకు 1082 మంచి నీటి పథకాలు మంజూరయ్యాయి అన్నారు. 728 మంచినీటి పథకాల నిర్మాణాలు పూర్తిచేసి ఇంటింటికి కులాయి ఏర్పాటు చేశామన్నారు. 190 మంచి నీటి పథకాలను నిర్మాణ దశలోనూ 174 టెండర్ దశలోనూ ఉన్నాయన్నారు. జల్ జీవన్ మిషన్ మంచినీటి పథకాలకు ప్రతిపాదనలు పంపించామని, డి ఎ జుగా నిధులు విడుదల కాగానే మంచినీటి పథకాల నిర్మాణాలు చేపడతామన్నారు. పీఎం జన్మన్ పథకం లో సబ్ డివిజన్ కి 10 మంచినీటి పథకాలు నిర్మాణానికి 70లక్షలు రూపాయల నిధులు మంజూరయ్యాయి అన్నారు. చింతపల్లి మండలం బలపం పంచాయితీ లో మంచినీటి పథకం నిర్మాణం జరిగిందని మరో తొమ్మిది పథకాలు టెండర్ దశలో ఉన్నాయన్నారు. ప్రధానంగా వ్యాధులు సీజన్ కావడంతో రక్షిత మంచినీటి పథకాలను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించడంతోపాటు శుభ్రం చేయిస్తున్నామన్నారు. ప్రజలు తాగేందుకు ఉపయోగిస్తున్న మంచినీరూ ఏమాత్రం సురక్షితంగా ఉందో ల్యాబ్ లో పరీక్షలు చేయిస్తున్నామన్నారు. గ్రామాల్లో మంచినీటి పథకాలు నిర్వహించేందుకు ఎం ఎల్ హెచ్ పి ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఫీల్డ్ టెస్టింగ్ కిట్లు అందజేస్తున్నామన్నారు. ఆర్డబ్ల్యూఎస్ పరిధి మంచినీటి పథకాలకు ఉచితంగా పరీక్షలు చేస్తున్నామన్నారు. ఇతర ప్రభుత్వ శాఖ మంచినీటి పరీక్షలు చేయించుకునేందుకు 1600 రూపాయల రుసుము ప్రభుత్వానికి చెల్లించాలన్నారు. ప్రజలు సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జికే వీధి చింతపల్లి ఏఈలు గడుతూరి స్వర్ణలత ,వి .కళ్యాణ్ రామ్ పాల్గొన్నారు.

## రంగురాళ్ల తవ్వకాల కొరకు తీసిన గొయ్యి పూడ్చివేత

### - త్రవ్వకాలను ప్రోత్సహిస్తున్న నలుగురు వ్యాపారులపై బైండోవర్ కేసులు - డీఎఫ్ఓ వై.వి నరసింహారావు.

**చింతపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



పెదవలస రేంజ్ పరిధి సిగనాపల్లి రంగురాళ్ల క్వారీలో తవ్వకాలు జరగకుండా అటవీ శాఖ ఉద్యోగులు 24 గంటలు గస్తీ నిర్వహిస్తున్నామని స్థానిక డివిజనల్ ఫారెస్ట్ అధికారి వైవి నరసింహారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ సిగినాపల్లి కొండపై తవ్వకాలకు ఎత్తిన గొయ్యిని కాంక్రీట్ తో అటవీశాఖ ఉద్యోగులు పూడ్చి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలు తవ్వకాలు నిర్వహించేందుకు కూలీలతో ప్రయత్నించారన్నారు. దీంతో అటవీ శాఖ ఉద్యోగులను అప్రమత్తం చేశామన్నారు. ప్రస్తుతం ఫారెస్ట్ సెక్షన్ అధికారి బీట్ అధికారి పర్యవేక్షణలో డివిజన్ పరిధిలోనున్న 20 మంది టాస్క్ ఫోర్స్ బేస్ క్యాంప్ సిబ్బంది పగలు రాత్రి గస్తీ నిర్వహిస్తున్నారు అన్నారు. ప్రతిరోజు 20 మంది చొప్పున నిరంతరం కొండపై గస్తీ నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. క్వారీ పరిసరాల్లో అనుమానాస్పదంగా ఎవరు సంచరించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. క్వారీల్లో తవ్వకాలకు వెళ్ళరాదని క్వారీ పరిసర ప్రాంతాల్లో గిరిజనులకు అవగాహన కల్పించామన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా గతంలో రంగురాళ్ల వ్యాపారం చేపట్టిన నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. వ్యాపారులు క్వారీలో తవ్వకాలు నిర్వహించేందుకు కూలీలను ప్రోత్స హించే అవకాశం ఉందని సమాచారంతో వ్యాపారులను బైండోవర్ చేసామన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం అటవీశాఖ కార్యాలయానికి వచ్చి సంతకాలు చేసే విధంగా ఏర్పాటు చేశామన్నారు. నర్సీపట్నంకు చెందిన వ్యాపారులపై నిఘా పెట్టామన్నారు. ఇప్పటికే కొంతమంది వ్యాపారుల వివరాలు తమ వద్దనున్నాయన్నారు ఈ వ్యాపారులు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని తవ్వకాలను ప్రోత్స హిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓపి నూకరాజు, ఎఫ్బి ఓ బి గోపి పాల్గొన్నారు.

## కిండ్రలో సంచార వైద్యసేవలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త**

కిండ్ర గ్రామంలో శనివారం సంచార వైద్య శిభిరాన్ని నిర్వహించారు. యం. ఎల్. హెచ్. పి. భాగ్యలక్ష్మి 45 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో భాగ్యలక్ష్మీ, ఎఎన్. యం. రాజులమ్మ, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఎల్. టి. కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్స్ అధికారి సత్యనారాయణ, గౌరీశంకర్, 10 మంది ఆశవర్కర్స్ పాల్గొన్నారు.



## కొమరాపురంలో 20.25 మెట్రిక్ టన్నుల యూరియా: ఎ. ఓ చక్రధర్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త**



కొమరాపురం రైతు సేవా కేంద్రానికి 20.25 మెట్రిక్ టన్నుల యూరియా శనివారం వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి చక్రధర్ తెలిపారు. రాజవొమ్మంగి రైతు సేవా కేంద్రంలో 4.05 టన్నులు, జడ్డంగి రైతు సేవా కేంద్రంలో 1.125 టన్నులు, ప్రవేటు డీలర్స్ వద్ద 55. 99 టన్నులు కలిపి 81. 415 మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్లు ఎ. ఓ చక్రధర్ వివరించారు.

## ఖాకీ సేవాభావం.. తొలగిన అడ్డంకం..!

### - రోడ్డుపై పడిన బండరాళ్లను తొలగించిన పోలీసులు

**కొయ్యూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



ఖాకీలంటే విధి నిర్వహణలో కేవలం కర్కశత్వం చూపించడమే కాదు, సేవా భావం కూడా కలిగి ఉంటారని కొయ్యూరు సీఐ శ్రీనివాస్, సిబ్బంది మరోసారి చాటి చెప్పారు. మండలంలోగల చింతపల్లి నర్సీపట్నం రోడ్లో తురబాల గెడ్డ వద్ద శనివారం ఉదయం కొండమీద నుంచి బండరాళ్లు రోడ్ మీద పడిపోవడం వలన వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారి, రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ విషయమై కొయ్యూరు సీఐ శ్రీనివాస్ కు సమాచారం అందిన వెంటనే ఆయన స్పందించి డౌనూరు గ్రామస్తులకు ఫోన్ చేసి, జేసీబీ రప్పించి రోడ్డుకు అడ్డంగా పడి వున్న రాళ్లను తొలిగించి ట్రాఫిక్ ను క్రమబద్దీకిరించారు. దీనితో పోలీసుల సేవాభావానికి, స్పందనకు ప్రయాణికులు ఫిదా అయ్యారు.

## పాడేరు.. రంపచోడవరం రెండో బస్సు సర్వీసుపై సర్వే చేస్తాం.. డి. యం.పి. శ్రీనివాసరావు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో గల రంపచోడవరం నియోజకవర్గం ప్రజలు జిల్లా కేంద్రమైన పాడేరు వెళ్లాలంటే ప్రతీ రోజూ ఉదయం రంపచోడవరం నుండి పాడేరుకు బస్సు సర్వీసు కొనసాగుతుంది. మరొక బస్సు సర్వీసును కొనసాగించాలని ఆదివాసీ నేత ఈకా శ్రీనుబాబు విన్నపంపై రూట్ సర్వే చేస్తామని పాడేరు డిపో మేనేజర్, జిల్లా ప్రజా రవాణా అధికారి పి. శ్రీనివాసరావు తెలిపారు. ప్రతీ రోజూ పాడేరు డిపో నుండి బస్సు మధ్యాహ్నం బయలుదేరి రంపచోడవరం రాత్రి ఎనిమిది గంటలకు చేరుతుంది. పాడేరు జిల్లా కేంద్రంలో కార్యాలయం పనులు కోసం వేళ్ళేవారికి తిరిగి రావడానికి ఒక్క బస్సు సర్వీసు వల్ల రాత్రి వేళల్లో జిల్లా కేంద్రంలో ఉండవలసి వస్తోంది. ప్రతీ రోజు మధ్యాహ్నం బస్సు సర్వీసు సమయాన్ని మార్చాలని, ఉదయం బస్సు సర్వీసు ఒకటి నూతనంగా ఏర్పాటు చేయాలని ఈకా శ్రీనుబాబు డిపో మేనేజర్ ను కోరుతున్నారు.

## హార్టికల్చర్ ద్వారా రైతులకు లాభం. ఏపీడి శ్రీనివాస విశ్వనాధ్

**రంపచోడవరం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అర్హత కలిగిన రైతులు అందరికీ ఉచితంగా ఉద్యానవన అభివృద్ధిలో భాగంగా మొక్కలు పంపిణి చేస్తుందని రంపచోడవరం డ్వామా ఏపీడి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. శనివారం క్షేత్రస్థాయి పరిశీనాలో భాగంగా విశ్వనాధ్ మారేడుమిల్లి పంచాయతీ కొత్త కాలనీ రైతుల పొలాలను పరిశీలించి హార్టికల్చర్ అభివృద్ధిలో భాగంగా డ్వామా ద్వారా ఇచ్చిన మొక్కలను పరిశీలించి చిలకమ్మా తదితర రైతులతో మాట్లాడారు. సందర్భంగా విశ్వనాధ్ మాట్లాడుతూ మారేడుమిల్లి మండలంలో 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను సుమారు 750 ఎకరాలలో దబ్బా, కొబ్బరి, నిమ్మ, జఫ్రా, మామిడి తదితర ఉద్యవన పంటలు అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రత్నకుమారి, ఏపీఓ దసరా మణి కుమారి, జేఈ బర్ల శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ రామిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## రణభేరి జయప్రదం చేయండి

### - యుటిఎఫ్ అల్లూరి జిల్లా అధ్యక్షులు మహేష్ పిలుపు

**పాడేరు,సెప్టెంబర్13, ప్రభాతవార్త**



పాడేరు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో రణభేరి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను యుటిఎఫ్ అల్లూరి జిల్లా అధ్యక్షులు మహేష్ ఆద్వర్యంలో యుటిఎఫ్ నాయకులు శనివారం విడుదల చేసారు. ఈ సందర్భంగా యూటియఫ్ జిల్లా అధ్యక్షులు వి.మహేశ్వర రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో ఏమాత్రం చొరవ చూపకపోవడం తగదన్నారు. అల్లూరి సీతారామరాజు (పాడేరు) రణభేరి కార్యక్రమం ఈనెల 18న అరకు లోయ నుండి ప్రారంభమై వి.మాడుగులలో ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ రణభేరి కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు టి.చిట్టిబాబు,జిల్లా కార్యదర్శులు యమ్.ధర్మా రావు, పి.దేముడు, యస్.కన్నయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు కె.రఘునాథ్, యల్.నారాయణ, సీనియర్ నాయకులు యస్.రాంబాబు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ చాకచక్యం ....తప్పిన ప్రమాదం...

**గూడెం కొత్త వీధి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలం, పెద్దవలస పంచాయతీ, చాపరాతిపాలెం ఘాట్ వద్ద అదుపుతప్పి లోయ వైపు ఒరిగిన భారీ తౌడు లారీ. డ్రైవర్ మెలుకువ కలిగి ఉండటంతో భారీ ప్రమాదాన్ని తృటిలో తప్పించడం జరిగింది. సమాచారం అందిన వెంటనే జెసిబి తో వాహనాన్ని బయటకు తీసే యత్నం చేస్తున్నారు.

## స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

**పాడేరు,సెప్టెంబర్13, ప్రభాతవార్త**



పాడేరు మేజర్ పంచాయితీ గొందురు డిఅర్ డిపో పరిదిలో ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులను పాడేరు వి అర్ ఓ వెంకటలక్ష్మి శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రైస్ కార్డులను జాగ్రత్తగా ఉంచు కోవాలని లబ్ధిదారులు ఈ కార్డులను సద్వినియోగం చేసుకోవాలనీ విఆర్ఓ వెంకట లక్ష్మీ కోరారు.

## 25000 చెల్లించి ఆటో కార్మికులను ఆదుకోవాలి.. కార్మిక సంఘ నాయకుల డిమాండ్..

చీపురుపల్లి సెప్టెంబర్ 13, ప్రభాతవార్త




మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కారణంగా రోడ్డున పడ్డ ఆటో కార్మికులను కూటమి ప్రభుత్వం 25వేల రూపాయలను మంజూరు చేసి ఆదుకోవాలని పలు యూనియన్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 17న రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సంయుక్తంగా నిర్వహి స్తున్న ఆటోలు, టాటా మ్యాజిక్కుల బంద్ విజయవంతం చేయాలని కార్మిక సంఘ నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం నాడు చీపురుపల్లి పట్టణంలోని ఆటో స్టాండ్ వద్ద ఆటో కార్మికులతో నిరసన ర్యాలీ చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కారణంగా రోడ్డును పడ్డ ఆటో, టాటా మ్యాజిక్ క్యాబ్ డ్రైవర్లకు రాష్ట్ర ప్రభు త్వం భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 21, ఈ చలానాల రద్దు, ఆర్టీవో వేధింపులు, ప్రైవేట్ ఫిట్నెస్ సెంటర్ల రద్దు తదితర అంశాల పైన జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17న ఆటో కార్మికుల ధర్నాకు పిలిపిచ్చామని ఈ సందర్భంగా సంఘ నాయకులు వివరించారు. సిఐటియు నాయకులు గౌరనాయుడు, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు ఎన్ అప్పలరాజు రెడ్డి, కార్యదర్శి రెడ్డి నారాయణరావు, గరివిడి చీపురుపల్లి ఆటో సంఘ అధ్యక్షులు మాదుగుల రమణ, రాజాం స్టాండు నాయకులు రామకృష్ణ, మండల రమణ, చీపురుపల్లి గరివిడి మెరకముడుదాం రాజాం లావేరు స్టాండ్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ఈనెల 17 నుండి విశ్వకర్మ జయంతి ఉత్సవాలు..

చీపురుపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఈనెల 17 నుండి చీపురుపల్లి పట్టణంలోని హడ్కో కాలనీలో శ్రీ విరాట్ విశ్వకర్మ వారి జయంతి మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షులు మారోజు చక్రధర్, ప్రధాన కార్యదర్శి పట్నానీశ్వరరావు, ఉపాధ్యక్షులు సర్వసిద్ధి భాస్కరరావు, స్వర్ణకార సంఘ జిల్లా ఉప అధ్యక్షులు కొచ్చర్ల రామకృష్ణ తదితరులు వివరించారు. శనివారం నాడు చీపురుపల్లి ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మహోత్సవాలకు సంబంధించిన గోడపత్రిక విడుదల చేశారు. ఈనెల 17 నుండి 22 తేదీ వరకు నిర్వహించనున్న విశ్వకర్మ వారి జయంతి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని మండల విశ్వబ్రాహ్మణ సంఘం తరపున పిలుపునిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు టి.సత్యనారాయణ, ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న యువత..

గరివిడి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



గరివిడి మండలం చుక్కవలస గ్రామానికి చెందిన శ్రీ అభయాంజ నేయ యూత్ అసోసియేషన్ సభ్యులు నిరుపేద గర్భిణీ మహిళకు హార్దిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. చుక్కువలస గ్రామానికి చెందిన కొవ్వాడ రాము అనే నిరుపేద గర్భిణీ మహిళకు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు రూ.35 వేల వితరణగా అందజేశారు. గ్రామంలో యువత చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

## వాగ్దేవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు

కొత్తవలస, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త




వాగ్దేవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆంధ్ర విశ్వ కళాపరిషత్ మాజీ డైరెక్టర్, డీన్ కెంబూరి చంద్రమౌళి మాటా డుతూ యువత ఎటువంటి వ్యసనాలకు గురికాకుండా మీ జీవితానికి అద్భుతమైన బాటలు వేసుకోవాలని కోరారు. అలాగే వాగ్దేవి విద్యాసంస్థలు దినదినాభివృద్ధి చెందుతూ ఇంత మంచి స్థాయిలో ఉండటం చాలా గర్వించ దగ్గ విషయమని వాగ్దేవి అధినేత కోటిన మహేశ్వరరావు పేర్కొన్నారు. అలాగే కళాశాల డైరెక్ట్ అయిన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా జీవితంపై దృష్టిపెట్టాలని కోరారు. కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథిలకు ఘనంగా సన్మానం చేశారు. ముఖ్య అతిథుల చేతుల మీదు గా ఇంటర్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వాగ్దేవి విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు. కళాశాల అధినేత కోటిన మహేశ్వరరావు, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ రాజ్కుమార్, సురేష్, సతీష్, లక్ష్మణరావు,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజల కోసం ప్రభుత్వాలు పనిచేయాలి..

### జిందాల్ కు వత్తాసు పలకడం సరికాదు.. ఎమ్మెల్సీ ఆరోపణ...

శృంగవరపుకోట,సెప్టెంబర్13, ప్రభాతవార్త



ప్రజల కోసం ప్రభుత్వాలు పనిచేయాలి కాని జిందాల్ సంస్థకు వత్తాసు పలకడం సరికాదని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం మండలంలోని బొడ్డవర గ్రామంలో తన నివాసంలో ఎమ్మెల్సీ రఘురాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జిందాల్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం విఫలమైందని అందువలన డిల్లీలో నిరసనలు తెలియజేశామన్నారు. అక్కడ జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి జిందాల్ సమస్యలు తీసుకెళ్లామని మాకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఇక్కడ పోలీసులు నిరసనలను అడ్డుకుంటే అక్కడ పోలీసులు మాకు సహయ సహకారాలు అందించారన్నారు. అదేవిధంగా బొడ్డవర ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తే ముందుగా ప్రజాభిప్రాయ సేకరణ జరగాలన్నారు.ఎటువంటి ఆరోపణలు లేకుండా ముగ్గురు కార్యదర్శులను మార్చడం వెనుక ప్రభుత్వ ఉద్దేశ్యమేమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఏది ఏమైనా జిందాల్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాకే ఎటువంటి పరిశ్రమలు ఏర్పాటు చేసినా మాకు అభ్యంతరం లేదని అంత వరకు నిర్వాసితులకు అండగా ఉంటూ పోరాటం సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు చల్లా జగన్ భూనిర్వాసితులు పాల్గొన్నారు.

## కందివలస కొండపై ఏనుగుల గుంపు

కొమరాడ, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త



కొమరాడ మండలం కందివలస గ్రామ సమీపంలో ఉన్న కొండపై 9 ఏనుగుల గుంపు ఉన్నట్లు సమీప ప్రాంత ప్రజలు చెప్పన్నారు. శనివారం ఏనుగుల గుంపు ఈ ప్రాంతంకు వచ్చినట్లు గుర్తించమన్నారు. గత కొద్దిరోజులుగా ఏనుగుల గుంపు ఒడిస్సావైపు వెళ్లినట్లు వెళ్లి మరల వెనకకు వచ్చాయి. ఇవి ప్రస్తుతం కందివలస సమీపంలో ఉండడంతో ఈ ప్రాంతంలో ఉన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోనే కూరగాయ పంటలు అధికంగా రైతులు పండిస్తున్నారు. వాటికి తోడుగా మొక్కజొన్న, వరి ,అరటి వంటి పంటలు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం పంట చేతికి అంది వచ్చిన సమయం కావడంతో ఏనుగులు తమ పంటలను నాశనం చేస్తాయన్న భయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ ప్రాంతం నుంచి ఏనుగుల గుంపును తరలించాలని రైతుల కోరుతున్నారు.

## జాతీయ లోక్ అదాలత్లో 337 కేసులు పరిష్కారం..

శృంగవరపుకోట, సెప్టెంబర్13,ప్రభాతవార్త



ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ బి.కనకలక్ష్మి అధ్యక్షతన కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్య క్రమాన్ని శనివారం నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా మొత్తం 337 కేసులను రాజీ ద్వారా పరిష్కరించారు. వీటిలో 324 క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు 02, చెక్ బౌన్స్ కేసులు 09,రెండు మనోవర్తి కేసులను రాజీ పరిష్కారం చేశారు.అలాగే ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి అప్పలనాయుడు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్,పలు న్యూసెన్స్ కేసులను పరిష్కరించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి కనకలక్ష్మి మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమమని కక్షిదారులకు పిలుపునిచ్చారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు జి.సూరిదేముడు, కార్యదర్శి బీవీఎస్ రామారావు,ఏపీపీ రమణమ్మ, ప్రభుత్వ సహాయ న్యాయవాది టీవీఆర్ మూర్తి, ట్రెజరర్ బి.త్రిమూర్తులు, మీడియా సెక్రటరీ డబ్ల్యు.ఎన్.శర్మ, లోక్ అదాలత్ సభ్యులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## మాప్రో మా సమస్యలు పరిష్కరించండి : కార్మికులు

సాలూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



సాలూరు పురపాలిక సంఘం పారిశుధ్య కార్మికులకు ఆగస్ట్ నెలనుండి నేటి వరకు జీతాలు చెల్లించలేదని అలాగే సమస్యలు పరిష్కరించాలని కమీషనర్ టిటి రత్నకుమార్కు పట్టణ మున్సిపల్ యూనియన్ నాయకుల వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతు చనిపోయిన పారిశుధ్య కార్మిక కుటుంబాలకు జీవో 25 ప్రకారం 2 లక్షల చప్పున పరిహారం కౌన్సిల్ ఆమోదం అమలుచేయాలన్నారు. అలాగే శ్యామలాంబ పండగలో పనిచేసిన వర్కర్లందరికి బకాయిలు చెల్లించాలని కోరారు. అంతేకాకుండా వర్షాల కారణంగ రైన్ కోట్లు అలాగే పుస్ కాట్లు, డస్ట్ బిన్లు, చీపుర్లు ఇంకా ఇతర సామగ్రి ఇవ్వాలన్నారు. పట్టణంలో పెరిగిన జనాభాకు తగినంత మంది కార్మికులను పెంచాలని పలు సమస్యలు తెలిపారు. శంకర్,రవి, వెంకటరావు పాల్గొన్నారు.

## ప్రధాని జన్మదిన వేడుకలకు రక్తదాన శిబిరం జయప్రదం చేయండి

బొబ్బిలి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున యువత రావాలని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో విజయనగరం జిల్లా బిజెపి కార్యదర్శి మూగడా అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి కార్యదర్శి రెడ్డి పావని పిలుపుమేరకు బొబ్బిలిలో 17న రక్తదాన శిబిరం జరుగుతుందని దీనికి యువత పెద్ద ఎత్తున హాజరై ప్రధాని జన్మదిన వేడుకలు మంచి స్పందన తిప్పేంత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాడి ఈశ్వరరావు ఆదిలక్ష్మి వల్లపూర్ సాయికుమార్ మధు ఎస్ఎస్ సీనియర్ కార్యకర్త చెలికాని కేశవ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలన్నీ నూరు శాతం బయో గ్రామాలుగా మారాలి ..

గరుగుబిల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



గరుగుబిల్లి మండలం తోటపల్లి లోని జట్టు ట్రస్టు కార్యాలయంలో జరిగిన ఉత్తర కోస్తా బయో గ్రామాల అభివృద్ధి కమిటీ సమావేశంలో రానున్న 3సం.లో 500 గ్రామాలను శతశాతం ప్రకృతి వ్యవసాయ గ్రామాలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. రైతు సాధికార సంస్థ సీనియర్ సిలబస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ డా.డి.పారినాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మానవాళి ఆరోగ్య పరిరక్షణకు, పంటల దిగుబడులు, ఆదాయాలు పెరిగేం దుకు, ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు గాను రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంభించడమే ఏకైక మార్గమని అన్నారు. డా.పారి నాయుడు అధ్యక్షతన బయో గ్రామాల అభివృద్ధి కొరకు చర్చ జరిగింది. రైతు సాధికార సంస్థ ఎక్జిక్యూటివ్ చైర్మన్ విజయ్ కుమార్ ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని పారి నాయుడు తెలిపారు. రీజినల్ థిమాటిక్లిలీడ్ కె.ప్రకాష్ మాట్లాడుతూ ఇంతవరకూ సాధిం చిన పురోగతిని రాబోవు కాలంలో చేయాల్సిన కార్యక్రమాల ప్రణాళికను ముందుగా సిబ్బంది అర్థంచేసుకుని దానికి అనుగుణంగా కృషిచేయాలన్నారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ పి దేవుళ్ళు మాట్లాడుతూ అల్లూరి సీతారావ ంరాజు జిల్లాలో 250 గ్రామాలను బయో గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. డిపిఎం ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ రైతులకు ఆదాయం వచ్చే మార్గాలను ఎంచుకోవాలని తెలి పారు. సిలబస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ తుంబలి శివాజీ, జట్టు ట్రస్టు ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, గులి రాగి ఎన్ఎఫ్ఎ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంటిలు, యూనిట్ ఇన్చార్జ్ జట్టు ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## తెట్టంగి గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

గుర్ల సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలో చట్టంగి గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగు తున్నాయి. గ్రామంలో పారిశుధ్యం పేరుకుపోవడంతో గత కొద్దిరోజులుగా కూలీ లతో పనులు జరుగుతున్నాయి. గ్రామ సర్పంచ్ జమ్ము పార్వతి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు, గ్రామ కార్యదర్శి జరుగుతున్న పారిశు ధ్య పనులను పర్యవేక్షణ చేస్తున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన వంతు చేస్తున్నానన్నారు. చెత్తాచెదారం సుదీర సుదీర ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

బొబ్బిలి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని డిహెచ్వి లక్ష్మీ కుమారి సీనియర్ సివిల్ జడ్జ్ బొబ్బిలి కోర్ట్ అన్నారు. దేశవ్యాప్తంగా లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయంతో పాటు సమయము డబ్బు కూడా ఖర్చు తగ్గుతుందని దీని ద్వారా కోర్టులకు పోలీసులకు కొంత భారం తగ్గుతుందని అన్నారు 1451 కేసులు పరిష్కార చేయ బడ్డాయని అన్నారు. సి హెచ్ ఎల్ వి ప్రసన్నకుమార్ న్యాయవాది. జూనియర్ సివిల్ జడ్జ్ హేమ స్రవంతి జానకిరామ్ ఆర్విబి ఎల్ ప్రసాద్ న్యాయవాది పోలీస్ సిబ్బంది బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సుపథ 22వ వార్షికోత్సవం

లక్కవరపుకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సుపథ ఆశ్రమంలో శనివారం పరమ గురువు, సంఘ సంస్కర్త కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్యులు (మాస్టర్ ఇ.కె.) శతజయంతోత్సవముల సందర్భంగా లక్కవరపు కోట 'సుపథ' ప్రాంగణంలో 22వ వర్షకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతిబా పరీక్షలలో ఎల్ కోట వేపాడ మండలాలకు చెందిన 29 పాఠశాలల నుంచి 573 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిగాగా స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొని సుపథ ఆశ్రమం చేస్తున్న సేవలను కొనియాడారు శ్రీ హరి శర్మను సుపథబృందం ను అభినందించారు. సుపథ వ్యవస్థాపకులు ఆచార్య యూ వి ఏ ఎన్ రాజు మాస్టర్ పాల్గొని సుపథ ఆశ్రమ స్థాపన లక్ష్యంపై మాట్లాడారు. స్థానిక ఉపాధ్యాయులు పతివాడ సతీష్ కుమార్ పెంటపల్లి వాసు వెంకారావు ముమ్మన రమణ గురుబృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఎరువులు అవసరం మేరకు సరఫరా చేశాం : వ్యవసాయ అధికారి ప్రసాదరావు స్పష్టీకరణ

గరివిడి సెప్టెంబర్,13 ప్రభాతవార్త



మండలం లోని 16 రైతు సేవా కేంద్రాలు పరిధిలో గల 38 రెవెన్యూ గ్రామాలకు సాగుకి అవసరం మేరకు యూరియా సరఫరా చేశామని మండల వ్యవసాయాధికారి పక్కి ప్రసాద రావు స్పష్టం చేశారు. ఒక్క కొండదాడి గ్రామానికే యూరియా సరఫరా చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.కొండదాడి కి రెండు రోజుల్లో యూరియా అందిస్తామన్నారు. మండలానికి 417 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామని ఆయన తెలిపారు. మండలంలో 6449 ఎకరాల్లో వరి సాగుకి రైతులు ఉపక్రమించారు.మొక్కజొన్న 2598 ఎకరాల్లో సాగు చేపట్టారు. ఒక్కో ఎకరాకు శాస్త్రీయంగా 25 కిలోలు యూరియా వినియోగించాలి అయితే 45 కిలోల ఎకరాకు వాడడటం వలన కొరత ఉత్పన్నమవుతుందన్నారు.

## కూటమి ప్రభుత్వం వల్ల పేదవాడి బ్రతుకు ప్రశ్నార్థకంగా మారింది : మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి

కురుపాం,సెప్టెంబర్12, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వ నిర్ణయాల వల్ల పేదవాడి బ్రతుకు ప్రశ్నార్థంగా తయారయ్యిందని మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. శనివారం చినమేరంగిలో గల తన అతిథి గృహంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకు వచ్చి ఏడు కాలేజీలు పూర్తిచేసి వైద్య విద్యను అందిం చడం జరిగిందని, కూటమి ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో 10 కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నట్లు క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ మన్యం జిల్లా కాలేజీలు కూడా రద్దు అవుతున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి నిమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూన్నారన్నారు. తన మంత్రి పదవి కోసం మన్యం జిల్లా అభివృద్ధిని కూడా తాకట్టు పెట్టిందని, మంత్రి పార్థసారథి 17 కాలేజీలు వైసీపీ ప్రభుత్వంలో మంజూరయ్యావని స్వయంగా చెబుతున్నారనిన్నారు. హోంమంత్రి అనిత రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ గంజాయి రవాణా, మహిళల పట్ల జరుగుతున్న అరాచకాలపై దృష్టి పెట్టకుండా జగన్మోహన్ రెడ్డి పై లేని పోని మాటల విమర్శించడానికి ఆమె మంత్రిగా ఉన్నట్లు ఉందని ఆమె అన్నారు. ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పిటిసి జి.సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిసార్, వైసీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

## రాజీయే రాజమార్గం : మెజిస్ట్రేట్ విజయ్ రాజ్కుమార్..

### లోక్ అదాలత్లో 577 కేసులు పరిష్కారం

గజపతినగరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



రాజీయే రాజమార్గమని స్థానిక ఫస్ట్ క్లాస్ మున్సిప్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ అన్నారు.శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో మెజిస్ట్రేట్ విజయ్ రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నకు విశేష స్పందన లభించింది. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న చాలా కేసులకు ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం లభించింది. ఏకంగా 577 కేసులు రికార్డ్ స్థాయిలో పరిష్కారం అయ్యాయి. మెజిస్ట్రేట్ విజయ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, అన వసరమైన పంథాలకు, పట్టింపులకు పోకుండా పెద్దల సమక్షంలో చిన్న చిన్న తగాదాలు పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టులను ఆశ్రయించకుండా గ్రామ స్థాయిలోనే కొన్ని సమస్యలు పరిష్క రించుకోవడం ఉత్తమమని అన్నారు. మండల లీగల్ సెల్ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చుని తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి శ్రీనివాసరావు, జె.రిపోతుల జగదీష్, సీనియర్ న్యాయవాదులు ఉప్పలపాటి రమేష్ రాజు, గండి విద్యాసాగర్, దేవుడు బాబు, సాయి శేఖర్ పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండాలి

### రైతు సాధికార సంస్థ కన్సల్టెంట్ (ఆర్వైఎస్ఎస్) ప్రవీణ్ కుమార్

గరుగుబిల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



తోటపల్లి జట్టు సంస్థ కార్యాలయం వద్ద విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీ పురం జిల్లాల నుంచి 50 మంది సహజ వనరుల కేంద్రం (బి.ఆర్.సి) యజమానులకు 4రోజులు శిక్షణా కార్యక్రమం లో భాగంగా మొదటిరోజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగినది. బయో రిసోర్స్ కేంద్రాలలోప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు నాణ్యత బాగా వుండాలన్నా, అందరూ ఆరోగ్యంగా ఉండా లంటే అందుబాటులో బయో రిసోర్స్ కేంద్రాలలో రైతులకు అన్ని రకాలు కాషాయాల, ద్రావణాలు, పెరు గుదలకు కావలిసిన పంచ గవ్య, దశపర్ని, కోడిగుడ్డు నిమ్మరసం, మీనామృతం, నేచర్ పొటాష్ ఇలా వివిధ రకాలు రైతులకు అందుబాటులో ఉండడం వలన ఏ విధమైన రసాయనికి ఎరువులు, పురుగు మందులు ఉపయోగించుకుంటా కషాయాలు, ద్రావణాలు జీవ అమృతాలు ఉపయోగించుకోవడం వలన అధిక దిగు బడులు సాధించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడడం జరుగుతుందని, నేలతల్లిని కాపాడుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడం వల్ల వినియోగదారులకు, ఉత్పత్తిదారులకు ఉపయో గకరంగా ఉంటుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలు తూచా తప్పకుండా తమ యొక్క కేంద్రాలలో అమలు చేసి రైతులు యొక్క ఆర్థిక అభివృద్ధికి సహాయపడాలని సూచించడం జరిగినది.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## స్వర్గీయ ఎం.ఎస్. నాయుడు సేవలు చిరస్మరణీయం

### చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు

మెరకముడిదాం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఓ మారుమూల గ్రామంలో జన్మించి దేశ విదేశాల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన దివంగత సామాజిక సేవకులు మంత్రి శ్రీరాముల నాయుడు సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శనివారం ఎమ్మెస్ నాయుడు స్వగ్రామ మైన పెద మంత్రి పేటలో ఎంఎస్ నాయుడు శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ కు గ్రామములో పుట్టి దేశ విదేశాల్లో పేరు సంపాదించి, తన స్వగ్రామం కోసం స్వచ్ఛంద సేవ చేసి, ఎందరికో దారి చూపించిన ప్రదాత శ్రీరాములు నాయుడు అని అన్నారు. ఇలాంటి మహోన్నత వ్యక్తుల కార్యక్రమానికి హాజరవ్వడం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ముందుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి, అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఎమ్మెస్ నాయుడు అడుగుజాడల్లో ఆయన మేనల్లుడు అయినటువంటి డాక్టర్ హర శ్రీరాములు నడవడమే కాకుండా ఆయన ఆశయాలను కొనసాగించడం విశేషమని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలైన పెద్ద అప్పలమ్మ మరియు చల్ల సన్యాసికి వస్త్రాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ హర శ్రీరాములు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు శ్రీకాకుళంలో ట్రిపుల్ ఐటి ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. దీంతో శ్రీకాకుళం,విజయనగరం విద్యార్థులు ఎంతో లబ్ధి పొందుతున్నారని అన్నారు. తాను శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ కి డైరెక్టర్ గా ఉన్న కాలంలో సంస్థకు 200 ఎకరాలు సమకూర్చడమే కాకుండా, ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించారని కిమిడి కళా వెంకట్రావుని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ హర శ్రీరాములు, శ్రీకాకుళం ట్రి బుల్ ఐటీ ఈరోజు ఈ స్థితిలో ఉంది అంటే డాక్టర్ హర శ్రీరాములు కృషి యే అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ హర శ్రీరాములు మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న స్మశానానికి, ప్రాథమిక పాఠశాలకు రహదారి లేక నరకయాతన పడుతున్నారని తక్షణమే రహదారి ఏర్పాటు చేయాల్సిందిగా ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట్ల మోతిలాల్ నాయుడు, తాడ్డి చంద్రశేఖర్, తాడ్డి శ్రీధర్ , పిసిని రామారావు మాస్టర్, పప్పల కృష్ణమూర్తి, కెంగువ ధనుంజయ, ఎంఎస్ఆర్ కళాశాల సిబ్బంది, శ్రీహర డిగ్రీ కళాశాల అధ్యాపకులు, గ్రామ నాయకులు, మండల నాయకులు కళాశాల విద్యార్థులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో కేసులకు చెక్ : సివిల్ జడ్జి

సాలూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



సాలూరు పట్టణ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించగా జూనియర్ సివిల్ జడ్జి జి. హర్షవర్ధన్ 590 కేసులు పరిష్కరించారు. శనివారం ఉదయం నిర్వహించిన లోక్ అదాలత్ కు మంచి స్పందన లభించింది అలాగే పెండింగ్లో ఉన్న ఎన్నో కేసులకు పరిష్కారం దొరికింది ఈ మేరక సివిల్, క్రిమినల్,గృహహింస కేసులను లోక్ కాదాలత్ సభ్యులు తాడ్డి తిరుపతిరావు,మురళీ ఆధ్వర్యంలో పరిష్కరించ బడ్డాయి.అలాగే లోక్ అదాలత్ ద్వారా సత్వరన్యాయం జరుగుతుందని అలాగే ఖర్చులు తగ్గుతాయని అంతే కాకుండా పోలీసులపై భారం ఇంకా కోర్టు సమయం ఆదా అవుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. బార్ కౌన్సిల్ అధ్యక్షులు టి.జగన్నాధరావు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై దృష్టి సారించాలి

విజయనగరం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి




ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై దృష్టి సారించాలని నగరం లోని ఫోర్ట్ సిటీ పాఠశాల చైర్మన్ కేపీపీ రాజు (శివ) అన్నారు. ఆ పాఠశాలలో దాసన్నపేట ప్రాంతానికి చెందిన దాట్ల హాస్పిటల్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పాఠశాల చైర్మన్ శివ లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం మెరుగుదలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అవసరమైన మేరకు ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సుమారు 200 మంది హాజరయ్యారు. వీరికి దాట్ల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీను, డాక్టర్ శైలజ వైద్య పరీక్షలు నిర్వ హించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరానికి హాజరైన వారందరికీ ఉచితంగా బిపి, షుగర్ పరీక్షల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శివ తోపాటు వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ రొయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి కలసికట్టుగా కృషి చేస్తాం

### జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి

విజయనగరం, సెప్టెంబరు 13 ((ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లా సమగ్రాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి అన్నారు. జిల్లా నుంచి వలసలను నివారించి, ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యంగా జిల్లా ఏయే రంగాల్లో వెనుకబడి ఉందో పరిశీలించి, ఆయా రంగాల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ గా ఆయన శనివారం బాధ్యతలను స్వీకరించారు. కలెక్టర్కు ఇన్ఛార్జి జెసి ఎస్.శ్రీనివాసమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు, కలెక్టరేట్ ఉద్యోగులు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యక్రమాలను ముందుకు నడిపిస్తామని చెప్పారు. జిల్లా అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారని, వారి ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామని అన్నారు. ప్రాజెక్టులు, పరిశ్రమలకు భూసేకరణను వేగవంతం చేస్తామన్నారు. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, దానికి అనుబంధంగా పలు పరిశ్రమలు ఏర్పాటవుతాయని తెలిపారు. ఎగుమతులకు ఎంతో అవకాశం కలుగుతుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో పర్యాటక రంగ పరిశ్రమ అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిపై దృష్టి పెడతామని చెప్పారు. జిల్లా అధికారులు, మండల అధికారులను కలుపుకొని ఒక జట్టుగా సమష్టి కృషితో జిల్లాను ముందుకు నడిపిస్తామని కలెక్టర్ చెప్పారు.



## కలెక్టర్తో అదితి భేటీ

విజయనగరం, సెప్టెంబర్ 13 ((ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన రామసుందర్ రెడ్డితో విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు భేటీ అయ్యారు. ఆయన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో అభినందనలు తెలిపారు.

# మిరాయ్ అందించిన అనూహ్యవిజయం



సూపర్ హీరో తేజ సజ్జా బ్రహ్మాండ్ బ్లాక్ బస్టర్ మిరాయ్. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్ గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. సెప్టెంబర్ 12న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజైన ఈ చిత్రం బ్రహ్మాండ్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకుని అద్భుతమైన కలెక్షన్స్‌తో హౌస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా థాంక్ యూ మీట్ నిర్వహించారు. ఈ మీట్లో సూపర్ హీరో తేజ సజ్జా మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ సినిమాని మీ గుండెల్లో పెట్టి ఆదరిస్తున్న ప్రేక్షకులకు మీడియా వారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మీ సపోర్ట్ వల్లే నేను సినిమాలుచేయగలుగుతున్నాను. ఇక్కడ ఉండగలుగుతున్నాను. ఆడియన్స్, మీడియా అందరూ కలిపి నాకు ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చారని భావిస్తున్నాను. ఈ సినిమాకి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ చాలా ఆనందాన్నిచ్చింది. సినిమా చూసిన ఆడియన్స్ సపరేట్ గా రీల్స్ చేస్తూ ఈ సినిమా గురించి ప్రమోట్ చేస్తుంటే ఆనందంగా అనిపించింది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అందరూ కూడా ఒక మంచి సినిమా ఇవ్వాలని ప్యాషన్ తో చేశారు. జగపతి బాబు ,శ్రియ జయరాంలుచాలా గొప్ప నటులు. మా పాషన్ చూసి మాతో ట్రావెల్ అయ్యారు. చాలా సపోర్ట్ చేశారు. మిరాయ్ అందరికీ నచ్చే సినిమా. అందరూ థియేటర్స్ కి వచ్చి ఎంజాయ్ చేయండి. రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ, ఈరోజు నాకు చాలా హ్యాపీగా ఉంది. దాదాపు12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. నిన్నటి నుంచి అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు డైరెక్టర్ కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా అన్నా సినిమా ఎప్పుడు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. అలాంటి టైమ్‌లో కార్తిక్ రావడం నా అదృష్టం. నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారు. అందరినీ ఇండస్ట్రీలో కలుపుకుంటూ ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను. రితిక అద్భుతంగా చేసింది. తనకు మంచి భవిష్యత్తు ఉంది. మా డైరెక్టర్‌కి హాట్సాఫ్. శ్రీకర్ ప్రసాద్‌కి నేను చిన్నప్పుడు నుంచి పెద్ద ఫ్యాన్ ని. ఆయనతో కలిసి వర్క్ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇకపై వరుస సినిమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ,. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ జర్నీ 2017లో స్టార్ట్ అయింది. గూడచారి మాకు ఫస్ట్ క్రెడిబిలిటీ తీసుకొచ్చింది. ఆ తర్వాత ప్రతి ఏడాదిలో దాదాపు పది సినిమాలు చేసిన సందర్భాలు ఉన్నాయి.మిరాయ్ లాంటి అద్భుతమైన విజయం మాకు మరెన్నో సినిమాలు చేసే గొప్ప ఎనర్జీ ఇచ్చింది. ఈ సినిమాని మా దగ్గరికి తీసుకు వచ్చిన డైరెక్టర్ కార్తీక్‌కి ఈ క్రెడిట్ ఇస్తాను. ఈ సినిమాతో ఆడియన్స్ నుంచి గొప్ప క్రెడిబిలిటీ సంపాదించాము. అది మాకు చాలా ఆనందాన్ని ఇస్తుంది. కార్తీక్ తేజ మనోజ్ ఎక్స్రార్డినరీ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. గౌరహరి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. హిందీలో రిలీజ్ చేయడానికి చాలా ఎంకరేజ్ చేశారు. ఈ సినిమా అద్భుతంగా సపోర్ట్ చేసిన ఆడియన్స్ అందరికీ థాంక్యూ. మా అమ్మాయి కృతి ప్రసాద్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా తన జర్నీ మొదలుపెట్టి ఈ సినిమాతో నిర్మాతగామారారు. తను మాలక్కీ చార్జ్ అని భావిస్తున్నాం. డైరెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. 2021 లో ఈ సినిమా ఐడియా చెప్పాను తేజకి. అప్పటినుంచి ట్రావెల్ అవుతున్నాం. నాలుగేళ్ల జర్నీ అంత ఈజీ కాదు. నన్ను బిలీవ్ చేసిన నిర్మాత విశ్వప్రసాద్‌కి థాంక్యు. మనోజ్ తో కలిసి షూట్ చేయడం మ్యాజికల్‌ఎక్స్పీరియన్స్.

ఈ సినిమాకి రైటింగ్ వెరీ లాంగ్ టైం ప్రాసెస్. రానా నన్ను ఎప్పుడు కూడా ఎంకరేజ్ చేస్తున్నారు. అడగ్గానే ఈ ప్రాజెక్టులో భాగమైన ఆయనకి కృతజ్ఞతలు. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. హీరోయిన్ రితిక నాయక మాట్లాడుతూ, సినిమాకి ఆడియన్స్ నుంచి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. నాకు అద్భుతమైన క్యారెక్టర్ ఇచ్చిన మా డైరెక్టర్ ధన్యవాదములు. నా మనసులో ఎప్పుడూ నిలిచిపోతుంది.మనోజ్, తేజ వెరీ డెడికేటెడ్ చాలా ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ఈ వేడుకలో మిరాయ్ యూనిట్ అంతా పాల్గొన్నారు.


నిధి అగర్వాల్

# ఆంధ్రప్రదేశ్‌లో భారీ ఎత్తున మ్యూజికల్ లైవ్ కన్సర్ట్




ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా భారీ ఎత్తున ఇళయరాజా మ్యూజికల్ లైవ్ కన్సర్ట్ విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నవంబర్ 8న ఇ సైజ్ఞాని ఇళయరాజా మ్యూజికల్ లైవ్ కన్సర్ట్.ఇ సైజ్ఞాని ఇళయరాజా సంగీత విభావరి (లైవ్ కన్సర్ట్) పెద్ద ఎత్తున మొదటిసారి ఆంధ్రప్రదేశ్ లో జరగనుంది. విజయవాడ ఎంజి రోడ్ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నవంబర్ 8వ తేదీ శనివారం నాడు కనీవినీ ఎరుగని రీతిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

విజయవాడలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ట్రెండ్ సెట్టర్స్ లైవ్ సుధాకర్ ఈ లైవ్ కన్సర్ట్ ను నిర్వహిస్తున్నారు. ఈ సంగీత కచ్చేరికి సంబంధించిన పోస్టర్ ను ఇసైజ్ఞాని ఇళయరాజాతో పాటు, ఏపీ ఇండస్ట్రీస్ మినిస్టర్ టీజీ భరత్ విడుదల చేశారు. ఈవెంట్ కు సంబంధించిన టికెట్లను ఇప్పటికే బుక్ మై షో లో పొందుపరచగా మంచి రెస్పాన్స్ దక్కుతోంది. అత్యంత వేగంగా టికెట్లు అమ్ముడు అవుతున్నాయి. ఇంకా లిమిటెడ్ టికెట్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటి వరకు కనీ విని ఎరుగని రీతిలో ఈ సంగీత విభావరి కార్యక్రమం కోసం గట్టి భద్రత, సకల సౌకర్యాలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రెండ్ సెట్టర్స్ సుధాకర్ మాట్లాడుతూ.. "సినీ సంగీతానికి జీవనాడిగా ఉన్న ఇళయరాజాతో కలిసి ఈ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ఇళయరాజా మొదటిసారి ఆంధ్రప్రదేశ్లో నిర్వహిస్తున్న లైవ్ కన్సర్ట్ కావడంతో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నాం. ఈ ఈవెంట్ కు సంబంధించిన టిక్కెట్లను బుక్ మై షో యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు.

80మంది సభ్యుల బృందంతో ఇళయరాజా ఈ లైవ్ కన్సర్ట్ కు హాజరవుతున్నారు. ఏపీలో ఇలాంటి మ్యూజికల్ కన్సర్ట్‌ను ఇంత లార్జ్ స్కేల్ లో నిర్వహించడం ఇదే మొదటిసారి అని చెప్పారు.

# 'బ్యూటీ' ట్రైలర్‌ను విడుదల చేసిన నాగచైతన్య




ఓ మంచి ప్రేమ కథను, అంతకు మించిన కుటుంబ విలువలు, ఫాదర్ డాటర్‌రిలేషన్, ఎమోషనల్ కంటెంట్ తో వస్తున్న చిత్రం'బ్యూటీ'. జీ స్టూడియోస్,మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా 'బ్యూటీ' సినిమాని నిర్మించారు. అలాంటి'బ్యూటీ'చిత్రంనుంచి ఇప్పటికే వదిలిన గ్లింప్స్, మోషన్ పోస్టర్,పాటలు,టీజర్‌ఇలా అనీ హైలెట్ అయ్యాయి.సెప్టెంబర్19నమూవీని విడుదలచేస్తున్న క్రమంలో తాజాగా ట్రైలర్ విడుదల చేసి అంచనాలు పెంచేశారు.

అంకిత్ కొయ్య, నీల జంటగా నటించిన ఈ మూవీని విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ నిర్మించారు. ఇక ఈ సినిమాకు గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్, 'భలే ఉన్నాడే' ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి.సుబ్రహ్మణ్యం అందించారు.

విడుదలతేదీ దగ్గర పడుతున్న సందర్భంగా యువ సామ్రాట్ నాగ చైతన్య తాజాగా బ్యూటీ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ట్రైలర్ విడుదల చేసిన అనంతరం చిత్ర యూనిట్‌కి ఆల్ ది బెస్ట్ తెలిపారు. నాగ చైతన్య రిలీజ్ చేసిన ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకుల మనసుని హత్తుకుంటుంది.

ఎప్పుడైనా నేను నిన్ను కొప్పడితే నన్ను అలా వదిలి పెట్టి వెళ్ళకు, నిన్ను వదిలేసి వెళ్ళడం అంటే.. నా ఊపిరి వదిలేయడమే కన్నా అంటూ హీరో హీరోయిన్లు చెప్పే డైలాగ్ తో ట్రైలర్ ఓపెన్ చేశారు. స్కూటీ కొనిస్తాను అని తండ్రి మాట ఇవ్వడం, మిడిల్ క్లాస్ ఫాదర్ ఎమోషన్స్, క్యాబ్ డ్రైవర్ అయితే క్యాబ్ డ్రైవర్ లా ఉండాలి గానీ కలెక్టర్ లా ప్రామిస్ చేయొద్దు అనే డైలాగ్ ప్రతీ ఒక్కరిని కదిలించేలా ఉంది. ఈ ట్రైలర్ లోని డైలాగ్స్, హీరో హీరోయిన్ల లవ్ ట్రాక్, ఫాదర్ డాటర్ ఎమోషన్, మిడిల్ క్లాస్ కష్టాలుఇలాఅన్నీ కూడా ఆకట్టుకున్నాయి.

ఇక మ్యూజిక్, ఆర్ ఆర్, విజువల్స్ అయితే టాప్ నాచ్‌గా ఉన్నాయి. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి, నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు నటించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీసాయి కుమార్ దారా, ఆర్ట్ డైరెక్టర్‌గా బేబీ సురేష్ భీమగాని, ఎడిటర్ గా ఎస్‌బి ఉద్ధవ్ పని చేశారు.

ఈ సినిమాకు బి.ఎస్.రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. ఇకసెప్టెంబర్ 19న ఈమూవీ నిగ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

తారాగణం : అంకిత్ కొయ్య, నీలఖిపాత్ర,నరేష్, వాసుకి, నందగోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీగౌడ్, ప్రసాద్ బెహరా తదితరులు.

సాంకేతికసిబ్బంది: స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: జె.ఎస్.ఎస్. వర్ధన్,నిర్మాతలు: అడిదాలవిజయ్ పాల్‌రెడ్డి, ఉమేష్‌కుమార్ బన్సాల్ బ్యానర్లు: వానర సెల్యులాయిడ్, జీ స్టూడియోస్ మారుతీ టీమ్ ప్రొడక్ట్,కథ, స్క్రీన్ ప్లే: ఆర్.వి. సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బి.ఎస్. రావుడిఓపి: శ్రీ సాయి



"లిటిల్ హార్ట్స్" టీమ్ ను ఇన్వైట్ చేసి, కంగ్రాట్స్ చెప్పిన హీరో విజయ్ దేవరకొండమౌళి తనూజ్, శివానీ నాగరం జంటగా నటించిన "లిటిల్ హార్ట్స్" సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాకు ప్రేక్షకుల ఆదరణతో పాటు సెలబ్రిటీల ప్రశంసలు లభిస్తున్నాయి. తాజాగా హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టీమ్ ను ఇంటికి ఇన్వైట్ చేసి మీట్ అయ్యారు. విజయ్ ను కలిసిన వారిలో హీరో మౌళి, డైరెక్టర్ సాయి మార్తాండ్, డీవోపీ సూర్య బాలాజీ, మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి, ఇతర టీమ్ మెంబర్స్ ఉన్నారు. "లిటిల్ హార్ట్స్" మంచి సక్సెస్ అందుకున్నందుకు టీమ్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు విజయ్ దేవరకొండ. ఈ ఫొటోస్ ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు హీరో మౌళి తనూజ్. ఈ పోస్ట్ లో విజయ్ దేవరకొండకు మౌళి కృతజ్ఞతలు చెప్పాడు. సోదరుడిలా తమపై విజయ్ ప్రేమ చూపించాడని, ఆయన చెప్పిన మాటల్ని, విశెస్ ను మర్చిపోలేమని మౌళి ఈ పోస్ట్ లో పేర్కొన్నాడు .

# 'లిటిల్ హార్ట్స్' టీమ్‌ను అభినందించిన దేవరకొండ

# 'ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు'19న విడుదల




రాజాకృష్ణ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న తాజా చిత్రం ..ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు... తెలుగులోనే కాదు ప్రపంచ సినిమా చరిత్రలోనే ఎవరు చేయని విధంగా ఒకే షాట్లో సినిమా మొత్తాన్ని తెరకెక్కించి అందరిని ఆశ్చర్యశకితులను చేశాడు ప్రొడ్యూసర్, డైరెక్టర్, హీరో సూపర్ రాజా. ఈ రోజు సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హీరో సూపర్ రాజా మాట్లాడుతూ, క్రియేటివిటీనే బ్యాగ్రౌండ్, కసినే బలం ఈ రెండు ఆయుధాలతో సినిమా పరిశ్రమలో అద్భుతాలు చేయొచ్చు అంటున్నారు. గివ్ అప్ చేయకుండా ప్రయత్నిస్తే ఒక మనిషి ఏం చేయగలడో సెప్టెంబర్ 19న థియేటర్లో చూస్తారు అన్నారు. సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం తన పేరెంట్స్ అని చెప్పారు. అలాగే ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చిందని తెలిపారు. ఎన్నో రోజులు చీకట్లో ఉండి వెలుగు కోసం ప్రయత్నం చేశాను. ఈ ప్రయత్నం ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపుతుందని చెప్పారు. తనను నమ్మి డబ్బులు పెట్టిన తన పేరెంట్స్ అండ్ అన్నయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆయను నమ్మి నటించిన నటీనటులకు, డిస్ట్రిబ్యూట్ చేస్తున్న మైత్రీ వాళ్లకు, ఈవెంట్ చీఫ్ గెస్ట్ గా వచ్చిన అభిమానులకు స్పెషల్ థ్యాంక్స్ చెప్పారు. ఈ సినిమాలో నటించడం చాలా స్పెషల్ ఫీల్ అవుతున్నట్లు హీరోయిన్ చందన పాలంకి తెలిపారు. మొదట సినిమా గురించి చెప్పినప్పుడు ఒకే షాట్ లో ఎలా తీస్తారు అనే భయం ఉండేది కానీ తరువాత సూపర్ రాజా కాన్ఫిడెన్స్ చూసిన తరువాత ఆ భయం పోయిందని, కేవలం సూపర్ రాజాను నమ్మి తన పాత్ర చేసినట్లు చెప్పారు. అలాగే సూపర్ రాజా చాలా స్పాంటేనియస్ యాక్టర్ అని చెప్పారు. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుందని సెప్టెంబర్ 19న థియేటర్లో అందరూ చూడాలని చెప్పారు. ఇలాంటి సినిమా ఎప్పుడు చూసి ఉండరు, ఇలాంటి ఈవెంట్ కూడా ఎప్పుడు జరిగి ఉండదు అని వంశీ గోనె అన్నారు.. సూపర్ రాజా ఎంతో మంది యువతకు ఇన్స్పిరేషన్ అవుతారని చెప్పారు. జీవితంతో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తట్టుకోని నిలబడ్డారు కాబట్టే ఈ రోజు ఇంతమంది అభిమానాన్ని చురొగొన్నారు అని చెప్పారు. తరువాత సినిమా చూశాక షాక్ అయ్యాను అని శశీధర్ చెప్పారు. సింగిల్ టేక్ లో ఈ సినిమా ఎలా చేశారు అనే ఆశ్చర్యం వేసింది అన్నారు. సూపర్ రాజా ఎఫర్ట్ కి, ఆయన క్రియేటివిటీకీ హ్యాండ్సప్ చెప్పారు. అలాగే మంచి కంటెంట్ ను మైత్రీ నవీన్, రవి, విశ్వప్రసాద్ ఎప్పుడూ ప్రొత్సహిస్తారని చెప్పారు. ఇంత కష్టపడి సూపర్ రాజా తెరకెక్కించిన ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు విపరీతంగా నచ్చుతుందని చెప్పారు.

# 'ప్రేమతో దెయ్యం' ట్రైలర్ విడుదల



బి.కె.ఎస్ దర్శకత్వంలో బి గణేష్, బద్దెల శ్రీనివాస్, నవ్యశ్రీ తదితరులు ప్రధానపాత్రల్లో శ్రీ లక్ష్మి హనుమ శివపార్వతి బ్యానర్ పై హరి ఓం తపశ్రిత సమర్పణలో తెరకెక్కిన చిత్రం 'ప్రేమతో దెయ్యం'. చిత్రానికి సంబంధించిన ట్రైలర్ సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా విడుదలయింది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే కథ, కథనాలతో ఈ చిత్రం రూపొందిందని దర్శకుడు బి.కె.ఎస్ తెలిపారు. నిర్మాత బి. కుమారస్వామి మాట్లాడుతూ, ప్రస్తుతం వస్తున్న చిత్రాలకు భిన్నంగా ఈ సినిమాను నిర్మించామన్నారు. సినిమాలో ప్రతీ ఒక్కరినీ కదిలించే సన్నివేశాలు ఉంటాయన్నారు. ఎక్కడా రాజీపడకుండా చిత్రాన్ని అందమైన ప్రదేశాల్లో చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించి ప్రసన్నకుమార్ , అనుపమారెడ్డి టీజర్ ని విడుదల చేయగా, సముద్ర, శివనాగు సాంగ్స్, తుమ్మలపల్లి సత్యనారాయణ ట్రైలర్ ని విడుదల చేశారని చెప్పారు. విజయచిత్ర ఎడిటర్ గుర్రపు విజకుమార్ మాట్లాడుతూ, సినిమా ఆద్యంతం ప్రతీ ఒక్కరినీ అలరిస్తుందని చెప్పారు. ప్రేక్షకులను ఆకట్టునే విధంగా సినిమా ఉంటుందని అన్నారు. నిర్మాత రాజేష్ పుత్ర మాట్లాడుతూ, ఈ సినిమా వినోదాత్మకంగా ఉంటూనే అన్ని వర్గాలవారిని అలరిస్తుందని చెప్పారు. ఈ చిత్రలోని ఇతర పాత్రల్లో దేవి, ఉమారాణి, రామకృష్ణ, రజాక్, మస్తాన్ అలీ, రవి, బాబు, తపశ్రిత, హరి ఓం, హరిచరణ్ నటించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : శేఖర్, సంగీతం : సి.హెచ్. అమ్మ పాండు, ఎడిటింగ్ : డి.ఆర్ శ్యాం కుమార్, బ్యాగ్రౌండ్ మ్యూజిక్ : సిస్సి జస్టిన్, బ్యానర్ : శ్రీ లక్ష్మి హనుమ శివపార్వతి, సమర్పణ: హరి ఓం తపశ్రిత , నిర్మాత: బి. కుమార స్వామి, కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం : బి.కె.ఎస్.